ఒక పదానికి ప్రాచీన కాలంలో ఒక అర్థం ఉండగా అనంతర కాలంలో ఆ అర్థంలో మార్పు రావచ్చు అలా వచ్చే ఈ మార్పును భాషా శాస్త్రజ్ఞులు కొన్ని విధాలుగా విభజించారు.

1) అర్థ వ్యాకోచం :

ఒక పదం పూర్వం పరిమితార్థంలో ఉండి కాలక్రమంలో విస్తృతార్థాన్ని బోధించినట్లయితే దానిని అర్థవ్యాకోచం అంటారు. **ఉదా: చెంబు :** ఈ పదానికి మూల ధాతువు 'కెమ్' పదానికి ఎరుపు అనే అర్థం

ఉంది. ఎ(రని లోహంతో అనగా రాగితో చేసిన ఒక చిన్న పాత్రకి చెంబు అని పూర్వం పరిమితార్థంలో వాడే వారు. కాని అర్థవ్యాకోచం వలన ఈ రోజుల్లో ఏలోహంతో చేసినా అట్టి ఉపయోగం, ఆకారం కలిగిన పాత్రను చెంబు అంటున్నారు.

2) నూనె : పూర్వం నువ్వులనూనెనే నూనె అనేవాళ్ళు. కాని ఇప్పుడు 'నూనె' శబ్దం సామాన్య వాచకంగా వాడబడుతుంది. వేరుశెనగనూనె, కొబ్బరినూనె, విప్పనూనె, వేపనూనె మొదలగునవి.

3) రాక్షసుడు : 'రాక్షసుడు' అనే పదం పూర్వం జాతి వాచకంగా వాడబడేది. కాని ఇప్పుడు క్రూరకర్ముడు, పట్టుదల కలిగినవాడు అనే అర్థంలో వాడబడుతుంది.

4) అవధాని : అవధానం చేసే వ్యక్తినే పూర్వం అవధాని అనేవాళ్ళు. ఇప్పుడు అట్టి పరిమితార్థంలో కాక కుల సూచికార్థంగా విస్తృతి పొందింది. ఉదా: దివాకర్ల వెంకటావధాని.

5) గ్లాసు : గాజుతో చేసిని దానినే పూర్వం గ్లాసు అనేవాళ్ళు. ఇప్పుడు ఏ లోహంతో చేసినా ఆ ఆకారం కలిగినదానిని గ్లాసు అంటున్నాము.

2) అర్థ సంకోచం :

పూర్వం విస్తృతార్థంలో వాడబడిన ఒకపదం ప్రస్తుతం సంకుచితార్థంలో వాడబడుతున్నట్లయితే దానిని అర్థసంకోచము అంటారు.

ఉదా: 1) చీర అనే శబ్దానికి పూర్వం స్త్రీ పురుషులు ఇరువురూ ధరించే వస్త్రం అని అర్థం.

'ఆ ఋషి పుత్రులు గట్టిన

చీరలు మృదులములు' (భారతము, అరణ్య –3, 104) అని నన్నయగారు చీర శబ్దాన్ని సామాన్యార్థంలో ప్రయోగించారు. కాని ఈ రోజుల్లో చీర అనగా స్త్రీల ధరించే వస్త్రము అని పరిమితార్థంలో వాడబడుతుంది.

2) ఉద్యోగం : ఉద్యోగం అనే పదానికి పూర్వం ప్రయత్నం అనే అర్థం ఉండేది. కాని ప్రస్తుతం ఇది ఒక వ్యక్తి చేస్తున్న వృత్తి (Job) అనే అర్థంలో వాడుతున్నారు.

3) ఆరాధ్యుడు : పూర్వం ఈ పదానికి పూజనీయుడు అనే అర్థం ఉండేది. ఈ రోజుల్లో ఈ పదం శైవుల్లో ఒక తెగను సూచించే పదంగా పరిమితార్థంలో వాడబడుతుంది.

4) తద్దినం : తత్ + దినం. అంటే ఆ రోజు అని సామాన్యార్థంలో వాడబడేది. కాని ఈ పదం ఇప్పుడు చనిపోయిన వారికి చేసే కర్మ అనే అర్థంలో వాడబడుతుంది.

5) చాడీ : ఇది మరాఠీ భాష నుండి తెలుగులోనికి వచ్చిన ఆదాన పదం. ఈ పదానికి నింద అనే సామాన్యార్థం ఉండేది. కానీ ఈ పదం ప్రస్తుతం 'కొండెం' అనే పరిమితార్థంలో వాడబడుతుంది.

3) అర్థ గౌరవం :

ప్రాచీన కాలంలో నిందార్థంలో వాడబడిన పదాలు కొన్ని నేడు గౌరవార్థాన్ని సంతరించుకుంటే దానిని అర్థసామ్యం అంటారు.

ఉదా: **1) సభికులు :** ఈ పదానికి పూర్వం 'జూదగాండ్రు' అనే అర్థం ఉండేది. ఈ రోజుల్లో ఈ పదాన్ని సభలోని వారు అనే అర్థంలో గౌరవ సూచికంగా వాడుతున్నారు.

2) ముహూర్తం : 'ముహూర్తం' – అంటే నిమేష కాలం అని అర్థం. ఈ రోజుల్లో ఈ పదాన్ని శుభకార్యాలకు నిర్ణయించబడిన పవిత్రకాలం అనే అర్థంలో వాడుతున్నారు.

3) అదృష్టం : ఈ పదానికి పూర్వం చూడబడనిది అనే అర్థం ఉండేది. కానీ ఈ పదాన్ని ప్రస్తుతం భాగ్యం, మేలు అనే అర్థంలో వాడుతున్నారు.

4) మర్యాద : 'మర్యాద' అనే పదానికి పూర్వం హద్దు అనే అర్థం ఉండేది. ప్రస్తుతం ఈ పదానికి గౌరవం అనే అర్థం ఏర్పడింది.

5) వైతాళికుడు: పూర్వం రాజుని మేల్కొలిపే వారిని వైతాళికులు అనేవారు. ప్రస్తుతం ఈ పదం ప్రజల్ని అజ్ఞానం నుంచి, అమాయకత్వం నుంచి, సనాతన మూఢ సంప్రదాయాల నుంచి మేల్కొలిపే వారు 'వైతాలికులు – అనే అర్థంలో వాడబడుతోంది.

4) అర్థ గ్రామ్యత :

దీనినే 'అర్థాపకర్ష' అని కూడా అంటారు. పూర్వకాలంలో ఉన్న అర్థంక న్నా తరువాతి కాలంలో నిందార్థంలో గానీ, నీచమైన అర్థంలో గానీ వాడబడితే దానిని అర్థగ్రామ్యత అంటారు.

ఉదా: **1) ఛాందసుడు :** ఈ పదానికి పూర్వం వేదవేత్త అనే అర్థం ఉండేది. నేడు ఈ పదాన్ని లోకజ్ఞానం లేనివాడు అనే అర్థంలో వాడుతున్నారు.

2) కంపు : పూర్వం ఈ పదానికి సువాసన అనే అర్థం ఉండేది. నేడు ఈ పదాన్ని దుర్వాసన అనే అర్థంలో వాడుతున్నారు.

3) దేవదాసి : పూర్వం దేవాలయాల్లో పూజలు, నృత్య గానాదుల్ని నిర్వహించటానికి నియమింపబడే భక్తురాలు. కానీ నేడు ఈ పదాన్ని "వేశ్య" అనే అర్థంలో వాడుతున్నారు.

4) కైంకర్యం : పూర్వం ఈ పదాన్ని భగవంతునికి చేసే సేవ, పూజ అనే అర్థంలో వాడేవారు. ఇప్పుడు ఈ పదాన్ని దొంగిలించు, మోసగించు అనే అర్థంలో వాడుతున్నారు.

5) గ్రహచారం : పూర్వం ఈ పదానికి గ్రహాల గమనం అనే అర్థం ఉంది. ప్రస్తుతపు రోజులలో ఈ పదాన్ని దురదృష్టం అనే అర్థంలో వాడుతున్నారు.

5) సభ్యోక్తి :

సభలో కానీ, సంఘాలో కానీ ప్రత్యక్షంగా చెప్పటానికి వీలుకాని పదాల అర్థాన్ని పరోక్షంగా గానీ, నూతన పదబంధకల్పన వల్ల గానీ తెలియ జేసే విధానాన్ని 'సభ్యోక్తి' అంటారు.

ఉదా: **1) చనిపోవు :** అశుభ సూచికంగా భావింపబడే మరణాన్ని తెలపటానికి అనేక సభ్యోక్తులను వాడతారు. కన్నుమూశాడు, కాలధర్మం చెందాడు, కీర్తిశేషుడయ్యాడు మొదలైనవి.

7) మృదూక్తి :

కఠినమైన భావాల్ని, దుఃఖస్ఫోరకమైన అభిప్రాయాలను మృదువైన రీతిలో చెప్పటమే మృదూక్తి.

ఉదా: 1) దీపం ఆరిపోయింది అని చెప్పటానికి దీపం కొండెక్కింది అంటారు.

2) మంగళసూత్రం తెగిపోతే అట్లా చెప్పటానికి బదులు సూత్రం పెరిగిపోయింది అంటారు.

7) లోక నిరుక్తి :

కొంతమంది తనకు బాగా పరిచయమున్న పదాల్ని తనకు పరిచయం లేని పదాల స్థానంలో చేర్చి వ్యవహరిస్తారు. తర్వాత అపరిచితమైన పదమే సామాన్య వ్యవహారంలో బహుళ ప్రచారాన్ని పొందుతుంది. కొత్తగా ఆ పదం కల్పించబడుతుంది. దీనినే లోకనిరుక్తి అంటారు.

ఉదా: **1) మొక్కజొన్న :** ఇది మక్కా – జొన్న. మక్కా నుంచి భారతదేశానికి దిగుమతి అయ్యింది. ఈ పదం వ్యవహారంలో మొక్కజొన్న అయ్యింది.

2) చందమామ : ఈ తెలుగు మాటకు సంస్కృత మూలం చంద్రమాస్. లక్ష్మీదేవి సోదరుడు చంద్రుడు. లక్ష్మీదేవి ఐశ్వర్యానికి, భాగ్యానికి నిదర్శన కాబట్టి ఎప్పుడు ఐశ్వర్యానికి లోటు లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో 'చంద్రమాస్' పదాన్ని చందమామగా గ్రహించారు.

3) చక్రకేళి : చక్రంలా గుండ్రంగా ఉండే అరటిపండని, దీనికి లోకనిరుక్తి. ఈ పదబంధంలోని చక్ర 'శర్కర' శబ్దభవమే గాని చక్ర సంబంధి కాదు. కదళీ శబ్ద భవము కేళి. ఇవి రెండూత కలిసి చక్రకేళీ అయ్యింది.

అర్థ పరిణామ స్వరూప స్వభావాలలో ఇవి కొన్ని తీరుతెన్నులు. భాష అనేక విధాలుగా అభివృద్ధి చెందటానికి వ్యవహర్త ప్రయోగంలో ఎప్పటికప్పుడు నూతనత్వాన్ని అన్వేషిస్తుంటారు అనటానికి అర్థ పరిణామమే సాక్ష్యం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

అంబేద్కర్ దృక్పథంలో - స్త్రీ స్వాతంత్ర్యం

కనపాల జోసఫ్
తెలుగు ఉపన్యాసకులు
ఆంధ్ర క్రైస్తవ కళాశాల
గుంటూరు

స్వాతంత్ర్యం మనదేశానికి వచ్చింది. కాని మన దేశంలో స్త్రీ లకు వచ్చిందా? భారతదేశ సంస్కృతి ప్రకారం స్త్రీ స్వాతంత్ర్యానికి అర్హురాలుగా గుర్తించబడడం లేదు. శాస్త్రాలు ఇలా అన్నాయి "నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి" శతాబ్దాల పూర్వపు ఈ భావనలో ఇంతవరకు ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించుకుంటే ఏమి కనిపించడం లేదు. ఇది ప్రశ్నగానే మిగిలిపోయింది.

బానిసత్వము, దాస్యము స్త్రీల పరంగా ఆధునిక కుటుంబంలో కొనసాగుతూనే ఉంది. ఆధునిక సమాజంలో చట్టాల పరంగా స్త్రీ స్థానం ఎలాంటి మార్పులకు లోనయిందో తరచుగా విశ్లేషించుకుంటూనే ఉన్నాం. సాధికారత కోసం స్త్రీల పై అనేక చర్చలు సాగుతున్నాయి. సాధికారత అంటే ఎంపవర్‌మెంట్. స్త్రీ లకు శక్తి నివ్వడం కాక వీరిని బలోపేతం చేయటం అని అర్థం చేసుకోవాలి. అంతేకాక స్త్రీలను శక్తిమంతులుగా చేయడానికి పూర్వం జరిగిన ప్రయత్నాలేమిటి?అని తెలుసుకోవాలి. అలాగే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక జరిగిన ప్రయత్నాలేమిటో తెలుసుకుంటే అంబేద్కర్‌గారి హిందుకోడ్ బిల్లు అనేది గుర్తుకు వస్తుంది. మన అంబేద్కర్ 1891 నుండి 1956 వరకు స్త్రీ ఆత్మగౌరవంతో పురుషునితో సమానమైన హోదాతో స్వతంత్ర భారతదేశంలో ఉండాలని ఆశించారు. ఆయన నినాదాలు ఏమిటంటే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్యం అనేవి. ఆయన దృష్టిలో "చట్టం ముందు అందరు సమానులే" అని భారతీయులను ఒప్పించిన అంబేద్కర్ స్త్రీ లకు చట్టబద్ధంగానే

హక్కులు సమకూర్చాలనుకున్నారు. స్త్రీలకు కుటుంబంలోనూ ఆర్థిక, రాజకీయ రంగాలలోనూ సముచిత స్థానం లేదని గ్రహించి భారతీయ సమాజంలో ఆ దిశగా ఆలోచించి నిర్మాణాత్మకంగా వారిని శక్తిమంతులను చేసిన ఆయన కృషిని గురించి ఎంత చెప్పినా తక్కువే.

అంబేద్కర్ స్త్రీ అభ్యుదయాన్ని నిజంగా కాంక్షించిన మహనీయుడు. ఎన్నో అవమానాలు సహించి మంత్రి పదవిలో కొనసాగాడు. స్త్రీల హక్కుల కోసమే మంత్రి పదవిని కూడా వదులుకున్నాడు. స్త్రీ సమస్యలను చర్చించడం, దురాచారాలను ఖండించడం, వారి శ్రేయస్సుకు కృషిచేయడం అనేవి యధాలాపంగా మొదటి నుండీ ఆయన కార్యక్రమాలలో చోటుచేసుకున్నాయి.

స్త్రీ ల పరంగా పూర్వ సంస్కర్తలు సమాజ అవసరాల కోసం కొన్ని సంస్కరణలకు పూనుకున్నారు. ఆ కారణం అంబేద్కర్ స్త్రీలను సమాజానికి భిన్నంగా సంస్కరించేలాగా శక్తివంతంగా తీర్చిదిద్దాలనుకున్నారు. భారత రాజ్యాంగం పౌరులందరికి సమాన హోదాను, సమాన అవకాశాలను, సామాజిక, ఆర్థిక పరమైన న్యాయంతో కూడిన వాగ్దానం చేసింది. అవి ఏమిటంటే "కులం, మతం, లింగం పుట్టిన ప్రాంతం వంటి ప్రాతిపదికల మీద ఏ వ్యక్తి వివక్షకు గురి కాకుడదు" అని చెప్పింది. ఆ వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా అంబేద్కర్ కృషి సాగింది. ఇయన తలపెట్టిన అన్ని కార్యక్రమాలలోను స్త్రీలకు మొదటి నుంచి భాగస్వామ్య కలిగించారు. స్త్రీ లకు ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని వాటిని చర్చించేవారు. స్త్రీలలో ఉత్తేజం కలిగించేవారు. వేషభాషల పరంగాను దళిత వర్గాల స్త్రీ లకు సూచనలు ఇచ్చేవారు. స్త్రీ లు గౌరవ ప్రదమైన జీవితంకోసం ప్రయత్నం చేయాలని చెప్పేవారు. బాహ్య ప్రేరణలకంటే అంతరంగ ప్రేరణ అతి ముఖ్యమని అంబేద్కర్ భావించారు.

అంబేద్కర్ కుటుంబంలోని పురుషులు చెడు అలవాట్లకు లోనవుతుంటే వారిని నయానా భయానా మంచి మార్గంలోకి తేవాలన్నారు. భర్త ఎలాంటి వాడయినా సహించి విధేయంగా ఉండక్కర్లేదు అన్నారు. దుర్మార్గులైన భర్తలను వదిలివేయవచ్చుననీ నిర్భయంగా చెప్పారు. అలాంటి సూచన ఇచ్చిన వారు అంబేద్కర్ ఒక్కరే. భర్త అనేవాడు ఎంత దుర్మార్గుడైనా అతనినే అనుసరించాలని ప్రభోదిస్తున్న ధర్మశాస్త్రాలకు ఇది పూర్తి భిన్నంగా ఉంది. భర్తకు భార్య బానిసగా కాకుండా మిత్రురాలుగా ఉండాలన్నారు. ఈ విషయంలో అంబేద్కర్ భావన చాలా ఆధునికమైనది.

బి.యస్.రావు ఆధ్వర్యంలో 1941 లో ఒక కమిటీ వేశారు. దానిలో భారత ప్రభుత్వం హిందూ న్యాయశాస్త్రానికి సవరణలు చేసి దానిని సమకాలీన సమాజావసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దటానికి ప్రయత్నం చేశారు. ఈ కమిటీ దేశమంతా పర్యటించి అభిప్రాయ సేకరణ చేసి హిందూ కోడ్ బిల్లు తయారుచేసింది. అది 1946 నుంచి అలాగే ఉండిపోయింది. దానినిఅంబేద్కర్ పరిశీలించి అసెంబ్లీలో పెట్టాలను కున్నారు. అంబేద్కర్ ఆ బిల్లును పరిశీలిస్తున్నారనగానే దేశంలోని సంప్రదాయవాదులు కంగారు పడ్డారు. దానిని ప్రతిఘటించాలనుకున్నారు. న్యాయశాఖ మంత్రిగా 1951 ఫిబ్రవరి 5న అంబేద్కర్ ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లును పార్లమెంటు ఆమోదించలేదు. ఆ బిల్లులోని ప్రతి అంశాన్నీ సభ్యులు తీవ్రంగా ప్రతిఘటిస్తూ వచ్చారు.

అంబేద్కర్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయశాఖా మంత్రిగా ఉన్నారు. కాంగ్రెస్ వారికి సభలో మెజారిటీ ఉన్నది. అయినా ఆ బిల్లు ఆమోదం పొందలేదు. నిరాశతో నిస్పృహతో ఆక్రోశంతో, ఆవేదనతో ఆయన తన మంత్రి పదవికే రాజీనామా చేశారు. స్త్రీల హక్కులకోసం పోరాడి మంత్రి పదవి వదులుకున్న మహనీయుడు

చరిత్రలో అంబేద్కర్ ఒక్కరే. 1951 ఫిబ్రవరి 5న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆ బిల్లులోని ముఖ్యాంశాలు ఇవి.

1. మగపిల్లలకు తండ్రి ఆస్తిలో ఎంత హక్కు ఉన్నదో ఆడపిల్లలకూ అంతే హక్కు ఉండటం.

2. పిల్లలను దత్తత చేసుకునే హక్కు దత్తత ఇచ్చే హక్కు స్త్రీలకు కలిగించటం.

3. దత్తత విషయంలో దత్తత తీసుకోబడిన వారితోబాటు దత్తత తీసుకున్న తల్లికి ఆస్తిలో భాగం ఉండడం.

4. కులాంతర/మతాంతర వివాహాలు అనుమతించడం.

5. బహుభార్యత్వం రద్దు.

6. భార్యభర్తలు తమ వివాహాన్ని విడాకుల ద్వారా రద్దు చేసుకోగలగటం.

7. వివాహం వలెనే దత్తు కూడా ఏ కులం నుంచి అయినా తీసుకోగలగటం

8. ఒక కుటుంబంలోని భాగస్తులందరికీ ఆస్తిలో నిర్ణీత సమభాగాలు.

ఈ బిల్లు అన్ని వర్గాల స్త్రీలకు ఊరటనిచ్చే బిల్లు. సాధారణంగా సమాజంలో అగ్ర/ సంపన్న వర్గాలకే ఆస్తులూ, దత్తత వ్యవహారాలు ఉంటాయి. శ్రామిక దళిత వర్గాల స్త్రీలకు గిరిజన/ఆదివాసీ స్త్రీ లకూ ఈ బిల్లుతో పనే లేదు. ఈ బిల్లు అగ్రవర్ణాలలో ఆస్తులున్న కుటుంబాలలో నిస్సహాయ స్త్రీలకు కొన్ని హక్కులు కల్పిస్తుంది. అయితే భారత సమాజానికి ఎంత మాత్రంఈ బిల్లు నచ్చలేదు. స్త్రీ ధనం కోసం వితంతు బాలికల ధనం కోసం తాపత్రయపడే వర్ణసమాజం అక్క చెల్లెళ్ళతో ఆస్తి పంచుకోవడానికి ఇష్టపడలేదు. స్త్రీ ల హక్కుల పట్ల వారికి అంత వ్యతిరేకత ఉంది. ఈ భావజాలానికి

కారణం సంప్రదాయం – మను ధర్మం. భారతదేశ సమాజాన్ని మను ధర్మశాస్త్రం సమాజాన్ని నియంత్రిస్తూ ఉన్నది. సంప్రదాయం మను ధర్మం పరస్పర ఆధారితాలు. స్త్రీలు వైదిక కర్మలకు మనువు ప్రకారం అర్హులు కారు. వారికి జరిపే క్రతుకర్మలలో గాయత్రీ మంత్రం చదవకూడదు. శూద్రులకూ ఇవే నియమాలు వర్తించేవి (మనుస్మృతి 9-10). మనుస్మృతి 336 శ్లోకాలలో స్త్రీ పురుష ధర్మాలు చెప్పారు. ఇవి న్యాయ సూత్రాలు కావు గాని వాటిని అనుసరించక పోవడం చట్టరీత్యా శిక్షార్హమవుతుందన్నారు. స్త్రీలకుకామం ఎక్కువ. వారివన్నీ పాపపు ఆలోచనలు. వారు చపల స్వభావాలు. రాత్రింబగళ్ళు వారిని కనిపెట్టి ఉండాలి. వారిపై నిఘా పెట్టాలి. వంశ ప్రతిష్ట స్త్రీల మీదనే ఆధారపడి ఉంది గనుక పుట్టినింట్టినికీ మెట్టిన ఇంటికి కీర్తి తెచ్చేది వారే కనుక వారిని కనిపెట్టి ఉండాలి. వారినెప్పుడూ ఖాళీగా వదలకూడదు. ఏదో పని చెబుతూనే ఉండాలి. (9-26) అంటూ స్త్రీని ఎలా అదుపులో పెట్టాలో మను ధర్మశాస్త్రం చాలా నిర్దేశించింది. అదే భావజాలం ఇప్పటికీ భారతదేశ సమాజాన్ని ఆవరించి ఉంది. ఇంటి పనుల నిర్వహణలో భారతదేశపు పురుషులు సగటున రోజుకు 19 నిమిషాలు మాత్రం కేటాయిస్తున్నారని ఇటీవల సర్వేలు (2014) చెబుతున్నాయి. స్త్రీలు భర్తలు కొట్టటాన్ని సహజంగానే 27 శాతం భావిస్తారట.

ఇటీవల సామాజిక పరిణామం పురుషస్వామ్యం స్త్రీల శ్రమను లైంగికతను ఉత్పత్తి శక్తులను నియంత్రిస్తున్నదని గమనించటం. పితృస్వామిక కుటుంబ నిర్మాణంలో అణచివేతకు గురౌతున్నామన్న ఆలోచన ఈ దేశపు స్త్రీలకు అంతకు ముందు ఉండేది కాదు. తాము చేస్తున్న పనులు తమపట్ల అమలవుతున్న ఆంక్షలు అన్నీ చాలా సహజమైనవి.స్త్రీ లకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలుండేవి పూర్వ యుగంలో అంటారు. వారు శాస్త్ర చర్చలు రాజాస్థానాలలో కూడా చేసే వారంటారు. విదేహ రాజయిన జనకుడి సభలో గార్గి అనే విదూషి యాజ్ఞవల్క్యుడు అనే పండితునితో

వాదించిందట. గార్గి అడిగిన ప్రశ్నలకు యాజ్ఞవల్క్యుడు సమాధానం చెప్పటానికి ఇష్టపడక, "గార్గీ నీవు అడగరాని ప్రశ్నలు అడుగుతున్నావు. చిరకాలం బతకాలనుకునేవాళ్ళం. ఇలాంటి ప్రశ్నలు అడుగకు"అన్నాడట.దానికి గార్గి ఏవో ఇతర విషయాల మీద ప్రశ్నలు వేసి అతని పాండిత్యాన్ని నిర్ధారించిందట. గార్గి అతనిని పండితునిగా ఒప్పుకుంటే సభ అంతా ఒప్పుకున్నట్టే అని భావించారట. అలాంటి ఉన్నత స్థితి నుండి స్త్రీల స్థానం కాలక్రమంలో దిగజారుతూ వచ్చింది. జ్ఞానార్జనకు స్త్రీలను దూరంగా పెట్టారు. విద్యలకు అనర్హులు స్త్రీలు, శూద్రులు అనే నియమం వచ్చింది. ఆస్తి హక్కుకు, చదువులకూ కూడా వారు దూరం అయ్యారు. స్త్రీలు శూద్రులు బలోపేతులవుతారని శాస్త్రాలు సేవా ధర్మంతోనే చెప్పాయి. వారిని నమ్మించాయి. స్త్రీలను బలోపేతం చేసేది వారి పాతివ్రత్యమే అనే నమ్మకం బలంగా వ్యాపించింది.

ధర్మశాస్త్రాలు స్త్రీ లకు ప్రాతివత్యం (పతిసేవ), శూద్రులకు పై వర్గాలను సేవించటం కర్తవ్యాలుగా బోధిస్తూ వెలువడ్డాయి. అందుకు ఉదాహరణలుగా బోలెడంత సాహిత్యం వచ్చింది. ఇతిహాసాలనిండా అవే కథలు భారతంలో ధర్మవ్యాధుని కథ శూద్ర కులాల వృత్తి ధర్మాన్ని బలపరుస్తున్నది. అదే కథలో పాతివ్రత్యం మహిమ గురించీ ఉన్నది. ఒక బ్రాహ్మణ పత్ని ధర్మాన్ని బలపరుస్తున్నది. అదే కథలో పాతివ్రత్య మహిమ గురించి ఉన్నది. ఒక బ్రహ్మణ పత్ని పతిసేవా ధర్మంతోనే ప్రభావ సంపన్నురాలయిందట. కౌశికుడనే బ్రాహ్మణుడు తనపై రెట్టవేసిన కొంగను కోపంతో చూస్తే అది మాడి మసి అయిపోయిందట. ఆ కౌశికుడు ఈ పతివ్రత ఇంటికి వెళ్ళి భిక్ష తేవడం ఆలస్యం చేసింది. కౌశికుడు ఆమెను కోపంగా చూశాడు. "నేనేమీ కొంగను కాను – భస్మమై పోవడానికి" అని ఆమె అన్నది. అప్పుడే పతివ్రతా ధర్మలూ మహిమలూ చెప్పింది. స్త్రీకి బలం పాతివ్రత్యం, ఆమెకు దానితోనే దివ్యదృష్టి, అన్ని

చదువులు – శక్తులు వచ్చేస్తాయి అని అక్కడ తాత్పర్యం. ఇలాంటి భ్రమలతో స్త్రీలు అణచివేతకు గురయ్యారు. ఇంకా గురి అవుతూ ఉన్నారు. మధ్య యుగాలలోను, ఆధునిక యుగాలలోను కూడా ఇలాంటి వారు కనిపిస్తారు. సూర్యుడిని ఉదయించకండా శాసించిన పతివ్రత కథ కూడా ఒకటి ఉంది. ఈ కథ నిశితంగా పరిశీలిస్తే కనిపించే వాస్తవాలు విభ్రాంతి కలిగిస్తాయి. పరస్త్రీ సంగమం కోరిన భర్తను (అతడు వ్యాధిగ్రస్తుడు) గంపలో పెట్టుకుని అర్థరాత్రి తీసుకుని వెళ్తున్నది సుమతి. దారిలో వధ్యస్థానంలో కొరత వేయబడ్డ ఒక నేరగాడికి ఆ గంప తగిలింది. అతని గాయం రేగి, "నా గాయాన్ని రేపిన వాడు తెల్లవారేసరికి చస్తాడు"అని అతడు శపించాడు. సుమతి పతివ్రత. తెల్లవారకుండా, అంటే మర్నాడు సూర్యుడు ఉదయించ కూడదని శాసించింది అంతే. సూర్యుడు ఉదయించ లేదు. లోకాలన్నీ చీకటితో అల్లాడిపోయాయి. అప్పుడు దేవతలంతా సతీ అనసూయను ప్రార్థించి – ఆమె చేత సుమతికి చెప్పించి సమస్య పరిష్కరించారు. ఆ పరిష్కారం ప్రకారం సుమతి తనమాట వెనక్కి తీసుకుని సూర్యుడిని ఉదయించనిచ్చింది. నేరగాని శాపం ప్రకారం సుమతి భర్త (ఇతని పేరు కౌశికుడే) మరణించాడు. అతనిని అనసూయ తన పాతివ్రత్యం మహిమతో బతికించింది. ఈ కథ ప్రకారం పతివ్రతలకు శాపానుగ్రహశక్తి ఉంది. సరే అయితే నేరగాడైనా పురుషునికి శపించే శక్తి ఉన్నది. ఈ శక్తులను ఎలా అర్థం చేసుకోవాలి? అనసూయ వరకూ వెళ్ళకుండా సూర్యుడు ఉదయించగానే చనిపోయే భర్తను సుమతి తన మహిమతోనే బతికించుకుని ఉండవచ్చు కదా? లాంటి ప్రశ్నలకు ఇక్కడ చోటు లేదు. ప్రశ్నించకూడదు అంతే.

ఇలాంటి భావజాలంలో స్త్రీలున్నారు. స్వాతంత్ర్యంలో సేవా ధర్మం స్త్రీ శరీరం కూడా ప్రధానాంశాలే. ఒక్కొక్కసారి స్త్రీ శరీరమే ప్రధానమయింది. సంతానోత్పత్తి కోసమే వివాహం. ఆస్తికి వారసులను ఇచ్చేందుకే స్త్రీ అనే సంగతి స్పష్టంగానే శాస్త్రాలలో

చెప్పారు. క్రతు కర్మకాండలలో పుత్ర కామేష్టి, అశ్వమేధం వంటి యజ్ఞాలలో స్త్రీలు అనుభవించిన లైంగిక హింస చెప్పరానిది. ఆ చరిత్ర అంబేద్కర్‌కు తెలుసు. ఆయన ప్రబోధాలు ఆలోచింప జేసే విధంగా ఉండేవి. అంబేద్కర్ "ఆధ్యాత్మిక చింతన మంచిదే గాని, దానికంటె ముందు భౌతిక అవసరాల గురించి ఆలోచించండి. అవి పొందడానికి ప్రయత్నించండి" అనేవారు.

అంబేద్కర్ దేవుని మీద మానవాతీత శక్తుల మీద ఆధారపడటం కంటే స్వశక్తిని నమ్ముకోండి అని చెప్పేవారు. అంబేద్కర్ కంటే ముందు స్త్రీ ల సమస్యల గురించి పోరాటం చేసిన వారూ, సంస్కరణలు తెచ్చిన వారూ చాలామంది ఉన్నారు. అయితే అవన్నీ మనుధర్మ శాస్త్ర పరిధిలోనే జరిగాయి. అవి సమాజావసరాలకు అనుగుణంగా స్త్రీలను తీర్చిదిద్దాయి తప్ప వారికి హక్కులు ఇవ్వలేదు. ఇవ్వాలనీ అనుకోలేదు. స్త్రీలు పురుషులతో సమంగా పురోగమించాలంటే వారికి హక్కులుండాలని అంబేద్కర్ గుర్తించారు. ఆస్తితోనే పురుషుల పెత్తనానికి బలం వస్తుందనీ గ్రహించారు. కాబట్టే హిందూ కోడ్ బిల్లును సమగ్రం చేసి ప్రవేశపెట్టారు.

అంబేద్కర్ సామాజికంగా, రాజకీయాల పరంగాస్త్రీలు ముందుకు రావాలన్నారు. వారి వల్లనే జరిగే పనులు చాలా ఉన్నాయని అంబేద్కర్ చెబుతుండేవారు. స్వేచ్ఛ అనేది సంపదను అనుసరించి ఉంటుంది. స్త్రీలు తమ సంపదనూ హక్కులను రక్షించుకోగలిగినప్పుడే ఆమెకు విలువ, అప్పుడే ఆమె స్వేచ్ఛనూ గౌరవాన్ని పొందగలుగుతుంది అనేవారు. ఆయన ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు అప్పుడు పూర్తి ఆమోదం పొందకపోయినా అందులోని అంశాలన్నీ కాలక్రమంలో చట్టాలయ్యాయి. ఆ చట్టాలను ఆధునిక స్త్రీలు ఉపయోగించుకోవాలి. ఆ ఫలితాలను అందుకోవాలి. అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం స్వేచ్ఛ మహిళలకు లభిస్తాయి. స్త్రీలను బలోపేతం చేసేవి అవేనన్నారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ గారి నాటకాలు - దళిత దృక్పథం

డా॥ యం. భానుప్రసాద్ కుమార్ బాబు
ఆంధ్రోపన్యాసకులు
ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు.

ఆచార్య ఇనాక్‌గారి అమృతలేఖిని నుండి జాలువారిన అద్భుత దృశ్యకావ్యం మునివాహనుడు.

ఆచార్య ఇనాక్‌గారు ఈ 'మునివాహనుడు' అనే నాటకంలో ఆనాడు సమాజంలో ఉన్న సామాజిక స్థితిగతులను చాలా చక్కగా చూపారు. ఇది నాటక పరిణామంలో వస్తుగతంగా సంస్కరణ స్థానాన్ని సంపాయించుకున్న నాటకమిది. దీనిలో ఆళ్వారుల భక్తితత్త్వ నిరూపణ ఎంతో ఉన్నతంగా ఉంటుంది. ఈ నాటకంలో ఇతివృత్త వైవిధ్యాన్ని వ్యక్తం చేస్తూ అఖిల మానవ సౌభ్రాతృత్వాన్ని సమాజ ఉద్ధరణకు ఉపకరించాలనే దృష్టితో మరియు సామాజిక, మానవతావాదంతో ఈ నాటకాన్ని రచయిత రచించారు. జాతి, వర్ణ, భేదాలకు మానవుడు అతీతంగా ఉండాలని, లోక కల్యాణం కోసం నిరంతరం పాటుపడాలనే తత్త్వాన్ని ప్రభోదించే నాటకం ఇది.

మునివాహనుడు నాటకంలో ఉన్న కథ వైష్ణవ మత సంబంధమైనది. ఇది ప్రసిద్ధ ఆళ్వార్లలో ఒకడైన తిరుప్పాణ్ ఆళ్వారు జీవిత కథ. వైష్ణవ భక్తి ప్రధానమైన కథ. ఆళ్వారు అనగా 'లోతుకు పోయినవాడు' భగవంతుని భక్తికి ఫలితంగా పొందిన పరమానందం. సముద్రం యొక్క లోతును తెలిసినవాడు ఆళ్వారు అని అర్థం.

మునివాహనుడు నాటకంలో ప్రధాన పాత్ర శ్రీ. శ్రీ అంటే 'తురు'గా మారింది. సంగీత వాద్యాలు వాయించు కులం 'పాణ్' అయింది. ఇది తమిళ సంప్రదాయాన్ని అనుసరించి ఇతని పేరు తిరుప్పాణ్ అయింది. ఇతను అస్పృశ్య జాతికి చెందినవాడు.

నాటక పూర్వభాగం :

లోక సారంగమునిని వాహనంగా చేసుకొని శ్రీరంగాలయ ప్రవేశం చేసిన 'తిరుప్పాణాళ్వార్' కథ. ఇది ముని వాహనుడు అనే నాటకంగా రూపొందింది. దీనిలో ఒక దళితుని సామాజిక జీవన పయనమే ఈ నాటకం. వైష్ణవ సంప్రదాయ గ్రంథాలే మునివాహనుడు నాటక రచనకు ఆధారాలు. వైష్ణవ మత ప్రచారానికి ఆళ్వారులు మూల స్తంభాల్లాంటివాళ్ళు. ఈ ఆళ్వార్లు పన్నెండు మంది. వీరిలో తిరుప్పాణాళ్వార్ మునివాహనుడుగా ప్రసిద్ధి చెందాడు. తిరుప్పాణాళ్వార్ శ్రీ మహావిష్ణువు అంశలో జన్మించిన కారణజన్ముడు. అతను దుర్మతి నామ సంవత్సరం, కార్తీక మాస కృష్ణ పక్షం, విదియ రోహిత నక్షత్రంలో పుట్టాని 'మువ్వాయి రప్పడి' గురు పరంపర చెబుతుంది. ఇతని కులం గూర్చిగాని,

తల్లిదండ్రుల గూర్చి గాని మనకు ఆధారాలు లేవు. 'పాణర్' దంపతలు పెంచుకోవడం వల్ల పాణర్ కులస్తుడుగా 'పుర బాహ్యుడుగా' ఈతనిని పరిగణిస్తున్నారు.

శ్రీ రంగంలోని రంగశాయి భక్తుడుగా బాల్యంనుండి ఆయన్ని గానం చేస్తూ కాలం గడుపుతూ, ఆ శ్రీరంగని అనుగ్రహంతో మునివాహనుడై శ్రీ రంగాలయంలో ప్రవేశించి శ్రీరంగనిలోనే ఐక్యమయ్యాడు. ఆ తరువాతి కాలం తమిళనాడులో 'అమలనాదిబిరావ్' అనే గొప్ప ప్రబంధాన్ని రచించిన ప్రముఖ అళ్వారుగా ప్రసిద్ధి చెందాడు.

ఆ తిరుప్పాణాళ్వార్ కథను ఆధారం చేసుకొని ఇనాక్‌గారు ఈ నాటకం రచన చేశారు. ఈ నాటకానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం పొందింది. అంతేకాదు 1978వ సంవత్సరంలో ఇంటర్మీడియేట్ స్థాయి విద్యార్థులకు పాఠ్యాంశంగా నిర్దేశించారు. ఈ నాటకంలో మత ప్రస్తావన అనే విషయం సామాజిక నేపథ్యంలో రచయిత చిత్రీకరించారు.

రచయిత ఈ నాటకంలో అచంచలమైన భక్తి, దీక్ష కలిగిన భక్తునికి పంచముడని అతన్ని కించపరచడంగాని భంగపరచడం గాని చేయకూడదనే మానవతా తత్త్వాన్ని ప్రభోదించాడు.

తిరుప్పాణ్ చదువు సంధ్యలు లేని పంచముడు. అంతేకాదు మహా భక్తుడు, మధుర గాయకుడు, శ్రీరంగనాధుని కనులారా చూడలేని అంటరానివాడు. అయినా తిరుప్పాణ్ భక్తి పారవశ్యం పరమోత్కృష్ణం, సర్వ శ్రేష్ఠం. అతనిది పంచమునుల స్వరం. అతనివి వ్రాతలు లేని పాటలు. అందువల్ల ఆ పాటలు గాలి పాటలు అని, అవి గాలికి పోవలసినవే అని దేవదత్తుడు చెప్పిన మాటల్లో మనకు హరి సంకీర్తనం సర్వాంతర్యామి అనేది కన్పిస్తుంది. పంచములకు ఆలయ ప్రవేశం లేదు. రామానుజాచార్యులు భక్తి కల్గిన వారికి కుల మతాల ప్రసక్తి ఉండకూడదని చెప్పినప్పటికీ మత దురహంకారులు వారు సర్వమత సమానత్వ ప్రబోధాన్ని ప్రక్కకు నెట్టారు.

మత దురహంకారి మానసిక పవిత్రత చెడితే ఓర్చుకోలేడు. ఆనాడు సమాజంలో 'పంచముడు' తపస్సు చేయరాదు, అది వారికి అసాధ్యమనే భావన మత ఛాందసులలో ఎక్కువగా కన్పిస్తుంది. "భగవంతుని అనుగ్రహం ఉంటే ఏటి నీరు అభిషేక జలమవుతుంది. ఆ అనుగ్రహం లేనివాడు నింగిచుక్క నేల పాలవుతుంది. అమృత బిందువు విషబిందువుగా మారుతుంది". అనే భగవంతుని తత్త్వాన్ని చెప్పారు ఇనాక్‌గారు ఈ నాటకంలో. లోకసారంగ మునిలో అగ్రవర్ణాలు అనే అహంకారం కన్పిస్తుంది. అందువల్లే తిరుప్పాణ్‌డు పంచముడని కన్పిస్తాడు.

ఈ నాటకంలో 'మానవసేవే - మాధవసేవ' అనే సంస్కర్తల ప్రభోదన తెలుస్తుంది. మానవునికి దేవునికి మధ్య మలినం లేదు' అనే మాటలలో భగవంతుని గూర్చి చెప్పినా

మానవతావాదం వ్యక్తమవుతుంది. కనుక 'దేవుని కంటని మైలా దేవాలయంన కంటదు' అనే సర్వమత సామాజిక సమానత్వం కూడా మనకు కనబడుతుంది. తిరుప్పాణ్ హరిజనుడైనా మాధవునికి అతను మధ్య మలినమనేది లేదు అన్న సత్యాన్ని వ్యక్తం చేశారు. అయినా మత దురహంకారంతో ఉండే లోక సారంగముని శ్రీరంగనాథుడు చెప్పినదాన్ని ప్రశ్నిస్తూ మా నీతిని నీవు ప్రశ్నించరాదు. ఇది లోకాచారం అని అంధ విశ్వాసంతో చెప్పడం కన్పిస్తుంది. అటువంటి భక్తి కల్గిన పంచముడైన లోక సారంగముని శ్రీరంగనాథుని సూక్తుల వలన సత్యాన్ని గ్రహించి విచక్షణ పొందడం చూస్తాం.

తిరుప్పాణ్ నిత్యసూరి వర్ణమునకు చెందినవాడు. వైకుంఠంన సదా విష్ణుసేవ చేయు నిత్యసూరులలో ఒకడు. ఇతను సామాన్య భక్తుడు కాదు, అళ్వారు, తిరుప్పాణ్ నిద్రించు చున్నాడని, అతనిని నిద్ర లేపవలెనని రాయిని విసిరిన నేను నిద్రయందున్న వాడను, ధ్యానంన నన్ను తిరుప్పాణ్ నిజంగా ఎరుకులో వున్నవాడే. నావంటి తెలివితక్కువ వానికి తెలివి చెప్ప వచ్చిన గురువు అతని మాలవాడు కాదు. అతనికి దూరమైన నేను మాల వాడనైతిని. దైవ సన్నిధిని ఉండే అర్హతను కోల్పోయాను' అని లోక్‌సారంగముని ఎంతో దుఃఖించడం చూస్తాం.

మానవత్వమే మాధవత్వమనే సత్యాన్ని నమ్మి, సర్వజగత్తుకు చాటి చెప్పిన మహనీయుడు తిరుప్పాణ్ అళ్వార్. శ్రీరంగనాథుడు ఈ నాటకంలో మతపరమైన నేపథ్యంతో చైతన్యమూర్తిగా మనకు దర్శనమిస్తాడు. ఈ నాటకంలో భక్తి మానవ సామాజిక సమానత్వంను ప్రతిపాదించాడు. ఇనాక్‌గారు అభ్యుదయ భావాలు కల్గిన నాటక కర్త మనకు కన్పిస్తారు. హరిజనోద్ధరణ, సామాజిక సమ సమాజమే లక్ష్యం.

కులాతీత, మతాతీత వర్గరహిత సామాజిక చైతన్యంతో కూడి సమాజం కావాలన్నదే వీరి ధ్యేయం. ఒక సామాన్య మానవ శక్తిగా సామాజిక పరంతో సంఘటితమై సౌఖ్యంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆధునిక నాటక సాహిత్యంలో ఈ ముని వాహనుడు నాటకానికి నవ్యత్వంతోపాటు క్రాంతి దర్శనత్వం సిద్ధిస్తుందని చెప్పవచ్చు.

ఆచార్య ఇనాక్‌గారు మానవ ప్రవృత్తుల లోతుల్ని మథించిన మహా మనిషి. వీరి నాటక శిల్పంలో సంకీర్ణత, సంభాషణల్లో స్పష్టత మనకు ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. అంతేకాదు ఆయా పాత్ర సన్నివేశం కళ్ళకు కట్టినట్లు చెప్పడం విశేషం. ఈ నాటకంలో మాటలు ఎంతో అద్భుతం. చిన్న చిన్న (అలతి, అలతి) మాటల్లో శక్తివంతమైన, అర్థవంతమైన భావాల్ని చూపారు. ఇనాక్‌గారు భరతముని హృదయ మెరిగినవాడు, కనుకనే ఈ నాటకంలో ఎంతో ఉన్నతంగా మునివాహనుని హృదయాన్ని ఆవిష్కరించి చూపారు.

ఆచార్య ఇనాక్‌గారు ఇంకా సాక్షి, నాగార్జునుడు, కీ, మనలాంటి మనిషి, జైహింద్ అనే నాటకాలు రాశారు. సాక్షి మతపరమైన నాటకం కావడం వల్ల ఎక్కువ ప్రజాదరణకు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

నోచుకోలేదు. 'కీ' నాటకం అందరి మన్ననలను పొందింది. ఇనాక్‌గారి నాటకాలను మత, చారిత్రక, సాంఘిక నాటకాలుగా విభజించవచ్చు.

మతసంబంధ నాటకాలు	:	మునివాహనుడు, సాక్షి
చారిత్రక నాటకం	:	నాగార్జునుడు
సాంఘిక నాటకాలు	:	కీ, మనలాంటి మనిషి, జైహింద్

సాక్షి :

ఇది క్రైస్తవ మతపరమైన నాటకం. దీనిలో ఐదు అంకాలున్నాయి. ప్రతి అంకంలో రంగాలను విభజన చేశారు. ఈ నాటకంలో ఆనాడు క్రైస్తవులు మతప్రచారంలో వాళ్ళు ఎదుర్కొంటున్న కష్టాల్ని ఇనాక్‌గారు చక్కగా చూపారు.

దేవునియొక్క ప్రేమ, కృప ప్రతి ఒక్కరికి కూడా అర్థమయ్యే రీతిలో రచన చేశారు. ఇది క్రైస్తవ మత సాహితీ లోకంలోనే ఒక గొప్ప నాటకంగా చెప్పకోవచ్చు.

ఈ నాటకంలో నాయకుడుకు పాల్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం కష్టాలకు కడగండ్లకు ఓర్చుకొని క్రీస్తు సందేశాన్ని ప్రజలందరికి చెప్పిన తీరు ఎంతో గొప్పది. ఆచార్య ఇనాక్‌గారు మునివాహనుడు నాటకంలో తిరుప్పాణాళ్వార్ జీవిత కథను రాసినట్లే, 'సాక్షి'లో క్రైస్తవ భక్తుడైన పాల్ చరిత్రను కూడా నాటకంలా రచన చేయడం గొప్ప విశేషం.

ఈ నాటక నాయకుడు పాల్ మొదట నాస్తికుడు, తర్వాత గొప్ప విశ్వాసిగా మారి మత ప్రచారంలో అనేక కష్టాలను ఓర్చుకొని క్రైస్తవ మతాన్ని స్థాపించే ప్రయత్నంలో తన ప్రాణాలు పోగొట్టుకున్నాడు. అటువంటి గొప్ప వ్యక్తి చరిత్రను నాటకంగా రచన చేసిన గొప్ప వ్యక్తి ఆచార్య ఇనాక్‌గారు.

నాగార్జునుడు :

ఈ నాటకంలో నాంది, ప్రస్తావనలు లేకుండా నాటక రచన చేయడం నవ్య సంప్రదాయం అవుతుంది. దీనిలో అయిదు రంగాలున్నాయి. ఈ నాటకంలో ధర్మం ఒక్కటే అంగిరసంగా ఉంది. దీనిలో మత సహనం, బౌద్ధ మత ఔన్నత్యం, ఉత్తమ విద్య లక్ష్య, కళా ప్రయోజనాలు మొదలైన విశేషాలను సందేశాత్మకంగా చెప్పారు మన ఇనాక్‌గారు.

దీనిలో నాగార్జునుడు ప్రధాన నాయకుడు. మిగిలిన పాత్రలన్నీ నాయకునికి విధేయతను కల్గి ఉంటాయి. బౌద్ధ మతాన్ని ఆంధ్ర నేలలో వ్యాప్తి చేయడంతోపాటు తెలుగు గడ్డమీద బౌద్ధమత వ్యాప్తికి కేంద్రంగా నిలిపినవాడు నాయకుడైన నాగార్జునుడు.

కీ :

ఈ నాటకంలో ధనకాంక్షతో అక్రమార్జనకు అడ్డదారుల్లో తిరిగే వారిని మేల్కొలిపి కష్టించి పనిచెయ్యాలని హితబోధ చేశారు. అంతేకాదు అడ్డదారుల్లో ధనార్జనకు అలవాటు పడిన వారిని మేల్కొలిపి, భ్రమలు, మోసాలతో ఎక్కువకాలం ఉండలేమని హితవు పలికారు. మానవత్వాన్ని నాశనం చెయ్యాలనుకోవడం అవివేకమవుతుందని హెచ్చరించారు. ఈ నాటకం డబ్బును అడ్డదారుల్లో సంపాయించి సుఖపడాలనే కోరికలున్నవారికి ఇది ఒక గుణపాఠం.

మనలాంటి మనిషి :

దీనిలో సమాజంలో మనకు నిత్యం కనిపించే సంఘటనలే కన్పిస్తాయి. సామాజిక పరమైన రుగ్మతలను అంతం చెయ్యాలనే సత్‌సంకల్పాన్ని రచయితగారు మనకు చూపారు. స్త్రీ సమస్యను కేంద్ర బిందువుగా రచన చేసిన నాటకం. ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని స్త్రీ సమాజంలో ఏవిధంగా హింసకు గురౌతుందో చెబుతూ, స్త్రీ విముక్తికి లేక సమస్యల పరిష్కారాన్ని కూడా రచయిత ఇనాక్‌గారు చక్కగా చెప్పారు. ఈ నాటకంలో సరికొత్త విలక్షణత, విప్లవాత్మకత కన్పిస్తుంది. మనిషికి (స్త్రీ) శీలానికన్నా వ్యక్తిత్వం గొప్పది, ప్రధానమైంది. శీలం పాడైందని గొడవ చేయడం కంటే వ్యక్తిత్వాన్ని కాపాడుకొమ్మని హితవు చెబుతుంది. ఈ నాటకం మనిషి ఉన్నత వ్యక్తిత్వానికి ఊపిరి పోసిందని చెప్పవచ్చు.

జైహింద్ :

మనదేశ సరిహద్దు ప్రాంతమైన చైనాపై జరిగిన యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని ఇనాక్‌గారు ఈ నాటక రచన చేసారు. ఈ నాటకానికి జైహింద్ అనే పేరు పెట్టడంలోనే వారి దేశభక్తి మనకు తెలుస్తుంది. ఎందుకంటే ఇనాక్‌గారు విద్యార్థి దశలో ఎన్.సి.సి.లో ఉన్నారు కనుక ఈ నాటకంలో దేశభక్తి, దైవభక్తి రెండూ రెండు కళ్ళలాగా భారతీయులు భావిస్తారు. దైవాన్ని ఎంతగా ఆరాధిస్తారో, అదే రీతిలో దేశాన్ని కూడా అంత గొప్పగా ప్రేమించి దేశం కోసం ప్రాణాలైనా ఇవ్వడానికి వెనుకాడని ధీరులు భారతీయులు అన్న సత్యాన్ని నిరూపించారు రచయిత ఇనాక్‌గారు.

అపకారికి ఉపకారం చేస్తే ఎప్పడైనా ఉపకారిగా మారతాడన్న సుమతి శతక కర్త మాటల్ని ఆచార్య ఇనాక్‌గారు ఈ నాటకంలో నిరూపించారు. ఈ నాటకమంతా సందేశాత్మకమే వినిపిస్తుంది. జైహింద్ అనే మాట నాటకంలో మారుమ్రోగుతూ దేశభక్తిని చాటుతుంది.

ఆంధ్ర నేలలో నాటకరంగంలో కొంతమంది రచనలు చేస్తే, మరికొంతమంది సాంఘిక రచన చేశారు. కాని ఆచార్య ఇనాక్‌గారు చారిత్రక, సాంఘిక రచనలన్నింటికి

సమతూకంతో ప్రాధాన్యత నిచ్చి రచనలు చేయడం మనం గమనించవచ్చు. శ్రవ్య కావ్యాల్లోనే కాదు దృశ్య కావ్యాల్లో కూడా ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చూపి తన ప్రతిభను చాటిన వ్యక్తి మన పద్మశ్రీ ఇనాక్‌గారు.

పద్మశ్రీ ఆచార్య ఇనాక్‌గారి మునివాహనుడు నాటకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1978వ సం॥లో ఇండర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్యాంశంగా నిర్ధేశించారు. అంటే ఆ నాటకం యొక్క ఔన్నత్యం ఎంత గొప్పదో మనకు అర్థమవుతుంది. అలాగే విద్యార్థులలో మరి ముఖ్యంగా పేద వాళ్ళలో పోరాట పటిమను అలవర్చుకోవడం నేర్పారు.

పద్మశ్రీ ఆచార్య ఇనాక్‌గారు ఏ అంశాన్ని తీసుకున్నా రచన చేసిన దానిలో మానవత విలువలు కన్పిస్తాయి. ఎందుకంటే చిన్నతనంలో తల్లి క్రమశిక్షణ, తాను నిజజీవితంలో సమాజంలో దర్శించి చూసిన వాటిని సహృదయ దృష్టితో అర్థవంతమైన కవితలల్లి, కవితలకు అవధులు లేవు అనిపించారు. వీరి సాహితీ కాలం మరియు వ్యక్తిత్వం తెలుగు సాహిత్య చరిత్రలో కలికితురాయిగా ఉంటుంది. ఒక మారుమూల కుగ్రామంలో పుట్టి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి ఒక గొప్ప సాహితీ దీపికగా ఎదిగి ఒదిగిన సాహితీ స్రష్ట పద్మశ్రీ ఆచార్య ఇనాక్‌గారు ముందు తరాల వారికి ఆదర్శ మూర్తి.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

OM PRAKASH VALMIKI'S JOOTHAN AS A LITERATURE OF PROTEST

Ch. Anita
Lecturer in English
Andhra Christian College
Guntur

Abstract

The protest of an individual is often reflected as social protest. It is a manifestation of human concern and an endeavour to add meaning to human existence by strengthening the concepts of social justice, equality and liberty. A writer who while struggling or confronting the condition of his times and society earns values in a new and fresh way and explores them in the context of real life situations. The present discourse will enable a wider understanding of Dalit sentiments, their dreams and frustrations, their humiliations and their potentials. Om Prakash Valmikis Joothan raises many objections like why Dalits have to rely on upper castes though they work day and night in all the seasons without permanent shelter and unequal play ? Can the subaltern speak ? Will dominant sections allow Dalits to speak in this repressive social System .... etc. Strike one's mind when we read 'Joothan'. Thus Valmiki brought out the voice of minorities by rousing the minds of the readers through empathic elements.

Literature of Protest :

Protest as we know today may not have existed earlier. But the idea represented by this term was known to the people and the poets since time immemorial. They did express their resentment against unjust economic, social and religious situations. In a society, protest provides human alternatives for safeguarding not only ones natural rights but also to ensure social change. Protest is the awareness that arises when man confronts an unjust and inhuman situation, and decides to get rid off it by way of raising his voice against it and acting to remove it. Protest has the quality of identifying itself with the downtrodden and the oppressed. It is a process of upholding human values as they cannot be taken as eternal and unchanging. Protest as a value and as an effective medium will serve its purpose only if it is used with relevance to real situations obtained in actual life processes. Literature is a good medium to reflect such values through protest. Some writers rebelling try to bring in new forces of social change as Albert Camus

commented 'Man, by rebelling, imposed in his turn a limit to history and at this limit the promise of a limit is born'.

In India, from the upanishadic down to the present age 'Varna Vyavasta' continues to be the cornerstone. It was, no doubt, hierarchical because it always differentiated between higher groups and lower groups. The caste system is one expression of this social hierarchy. Literature echoes the need for social change and freedom from the bondage of caste apartheid. Among many protest writings, the writings of the backward classes in India call for minute attention. There is a deep sense of anguish, injury and resentment in their protest movements.

DALIT LITERATURE

Dilit Literature, literature about the Dalits, the oppressed class under Indian caste system forms an important and distinct part of Indian literature. Dalit literature in India it is highly essential to have an ideal of socio-economic and cultural background of India. In some places, the shadows of Dalits were not allowed to fall upon caste Hindu people and they were forced to clean the ground wherever they walked to remove the 'contamination' of their footprints. In rural areas of India, their colonies formed usually a separate enclave on the outskirts of the village, a kilometer or so outside the mainstream of village. But with the inspiration provided by activists–writers in recent times, people who lived on the periphery for centuries are gradually moving into the centre, and their literature is forming an important segment of the mainstream literature.

Protest in literature is a kind of evolution. It is a course of change and the need for reform. Dalit literature is a literature of protest. And a Dalit writer is one who writes with the experience of his community, the pain of his past burdens subverting the history, revitalizing the denigrated spheres of languages and creating an alternate vision of the future. Raising the consciousness of the Dalits, and recovering their self-respect and challenging the traditional Hindu values are the Dalit writers' expressed goals. Dalits rebelled against the exploitative character of Hinduism and the institution of caste and expressed their ideological protest through literature, in the form of poems, dramas and novels. The voice of the Dalits cry is yet to be realised with equality. Much need to be explored and examined to

understand the sentiments of the oppressed and the unheard miseries. Literature is a good platform to let these voices heard for justice and recognition.

Literature is a mouthpiece for the weaker section and the oppressed. To understand the causes and drawbacks of these sections it is worth analyzing Om Prakash Valmiki's Joothan (1992). Protest literature also echoes the religion-politically marginalized minorities. Throughout human history, religion and its beliefs are manifested in art, music and literature. It dominated the reigns of monarchs and kings. In many post-colonial countries religion is above democracy. There are many writers who expose the anarchical hands on minorities in the name of religion. Religion taking the upper hand in democracy result in marginalizing the minority in almost all the spheres of public life. There are literary writers who vehemently present the pathos of minorities. Valmiki is one such contemporary writer who presents the woes of Dalits.

OM PRAKASH VALMIKI'S LIFE AND WORKS

Om Prakash Valmiki (1950) is a prominent figure among the Hindi Dalit writers. Born at Barla, Muzaffarnagar, UP, Valmiki has a master's degree in Arts. He is a forerunner among writers who laid the foundation for Dalit literature in Hindi. He has enriched Hindi literature with his collection of poems Sadiyon Ka Santap (1989), and Bas Bahut Ho Chuka (1997), his short story collection Salam (2000) and Ghuspathiye, and his critical work on the aesthetics of Dalit literature-Dalit Sahitya Ka Saudarya (2001). Among his many published works, Joothan (2003) has been the focus of critical appreciation and debate. Valmiki has the image of a writer who dared to swim against the tide and has also made pioneering attempts to create an attitude of self-criticism among the Dalits. His writing poses very simple but hard-hitting questions and this spirit of interrogation imbues all his work. He at present works at the Ordinance Factory in Dehradun.

OM PRAKASH VALMIKI'S JOOTHAN AS LITERATURE OF PROTEST

Valmiki's Joothan is a novel that echoes the woes of the Dalits or the Subaltern. Autobiographical method of narration is a current trend in expressing oneself-in individual and social life. "The

autobiographical method of narration is characteristically modern western fictional technique”. Valmiki’s Joothan (1997) translated into English by Arun Prabha Mukharjee as Joothan. A Dalit’s Life (2003) pose as naïve yet pregnant with the oracles of an untouchable. Valmiki, was inspired by Ambedkar. His Joothan portrays the element of emancipation. It is a literature of response to the horror of existence perpetuated by the institution of caste-apartheid. He gives a historical account of the life of an untouchable in India of the 1950s.

Joothan is a memoir that adds to the archives of Dalit literature. He speaks of the ground realities and contradictions that had been shut down with thick walls of denial. The title of the novel ‘Joothan’ literally means food left on an eater’s plate, usually destined for the garbage pail in a middle class, urban home. However, such food would only be characterized ‘joothan’ if someone else besides the original eater were to eat it. The word carries the connotations of ritual purity and pollution as ‘jootha’ means polluted. The title encapsulates the pain, humiliation and poverty of Valmiki’s community, which not only had to rely on Joothan but also relish it. Valmiki gives a detailed description of collecting, preserving and eating jootha. His memories of being assigned to guard the drying joothan from crows and chickens, and of his relishing the dried and reprocessed Joothan, burn him with renewed pain and humiliation in the present.

When Valmiki was in Class VI, the headmaster asked Om Prakash to sweep the school and the playground. He writes, “The playground was way larger than my small physique could handle and in cleaning it, my back began to ache. My face was covered with dust. Dust had gone inside my mouth. The other children in my class were studying and I was sitting in his room and watching me. I was not even allowed to get a drink of water. He was badly discriminated for his caste in India.

In the book, Joothan – A Dalit’s Life, Omprakash Valmiki writes, “One can somehow get past poverty and deprivation but it is impossible to get past caste.” With this statement , Valmiki highlights the rigidity of the caste system in India that has resulted in the socio-economic oppression of thousands across India over centuries merely because of the “lesser caste” to which they belong. The title of this autobiographical account, Joothan encapsulates the pain, the humiliation and the poverty of the “untouchable” Chuhra community

of Uttar Pradesh, to which the author belongs. The untouchables or Dalits who were social outcastes not only had to rely on the Joothan of others but also had to relish it. The treatment meted out to them was worse than that to animals. Valmiki describes his childhood in the village in Barla district of Uttar Pradesh. He writes about the ill treatment meted out to him when he was at school because he was an untouchable. Despite the barriers of caste which proved to be a hindrance at every step throughout his years in school and college, Valmiki persevered to get better education and evolved. Both his parents have been portrayed as heroic figures in the text. They desired something better for their child and fought for his safety and growth. One of the most powerful moments in the text is when his mother overturned a basketful of Joothan at a wedding after a high-caste Tyagi humiliated her. His father, Chotan Lal, always stood by Valmiki and told him that he should always do what he desired. It is quite apt that Valmiki has dedicated this text to them. Valmiki highlights the fact that education is not the solution to the ills of the caste system. Omprakash Valmiki constantly stresses on the differences between the Dalits and the caste Hindus, the Savarnas, with respect to their various religious beliefs and customs, he subtly contests the belief that the oppression of the Dalits by the savarnas is justified as per the Hindu religious laws because the pork-eating Dalits living on the outskirs of villages and towns actually do not belong to the Hindu religion.

Valmiki devotes several pages to the ironies that his new identity entails. While in Bombay, he is taken to a Brahmin by a Maharashtrian Brahmin family, indicating the possibility of ‘passing’ if one travels far enough from the place of one’s birth. In western Uttar Pradesh, however, this surname (Valmiki) does not lift him up from his Chuhrahood and the attendant untouchability. Among the Buddhists he is seen as a casteist because he refuses to shed this identity marker as badge of self-assertion, a declaration that he does not want to hide his Dalit identity. In his article “Being called a Hindu is like an abuse to me” Valmiki said. Caste envelopes every aspect of life in India. Valmiki points out the daily dilemmas Dalits face in a caste-based society that makes it almost impossible to shed one’s caste marker and leave behind the stigma attached to it. Though they work day and night unrelentingly, the reward they get is heaps of insults. Valmiki reminds us of the need and importance of struggle and Dalit social

consciousness to make people aware of the struggles they face to make new direction for life, which can organize all the weaker sections.

Joothan is constructed in the form of wave upon wave of memories that erupt in Valmiki's mind when triggered through a stimulus in the present. These are memories of trauma that Valmiki had kept suppressed. He uses the metaphors of erupting lava, explosions, and flooding to denote their uncontrollable character. The text follows the logic of the recall of these memories. Instead of following a linear pattern, Valmiki moves from memory to memory, showing how his present is deeply scarred by his past despite the great distance he has travelled to get away from it. He presents the traumatic moments of encounter with his persecutors as dramatized scenes, as cinematic moments. The event is narrated in the present tense, capturing the intensity of the memory and suggesting that the subject has not yet healed from the past traumas so as to put them behind.

Valmiki places his and his Dalit friends' encounters with upper caste teachers in the context of the Brahmin teacher Dronacharya tricking his low caste disciple Eklavaya into cutting his thumb and presenting it to him as part of his gurudakshina or teacher's tribute. This is a famous incident in the Mahabharata. By doing this, Dronacharya ensured that Eklavya, the better student of archery, could never compete Arjun, the Krshatriya disciple. Indeed, having lost his thumb, Eklavya could no longer perform archery. In high caste telling, the popular story presents a casteless Eklavya as the example of an obedient disciple rather than the Brahmin Dronacharya as a perfidious and biased teacher. When Valmiki's father goes to the school and calls the headmaster a Dronacharya, he links the twentieth century caste based relations to those that prevailed two thousand years ago. By showing his father's ability to deconstruct the story, Valmiki portrays Dalits as articulate objects who have seen through the cherished myths of their oppressors. When in a literature class, a teacher waxes eloquent about this same Dronacharya, Valmiki challenges the teacher, only to be ruthlessly canned.

Valmiki's reconfiguration of the myth also inter-textualizes Joothan with other Dalit texts, which frequently use the character of

Eklavya as representing the denial of education to Dalits. The modern Dalit Eklavya, however, can no longer be tricked into self mutilation. Joothan, gives us a key to how marginalized groups enter the stage of history. Valmiki mocks and rewrites the village pastoral that was long a staple of Indian literature in many languages as well as of the nationalistic discourse of grass root democracy.

Valmiki like many other Dalit writers, demands the status of truth for his writing, taking issues with those find Dalit literature lacking in imagination. Valmiki's insistence that all persons and events in Joothan are true poses a considerable challenge to postmodernist critics who propose that autobiography's truth is 'constructed,' that the autobiographic narrator shapes a presentable self by reprocessing his/her memories in order to fit the present. Dalit autobiography claims the status of truth, of testimony. Naming people and places by their real names is one of the strategies through which Valmiki establishes the status of Joothan as testimony and it give Joothan the status of documented Dalit History. Joothan is a book that voices the demand of the Dalits for their rightful place under the sun. Resolving the problems of Dalit identity is an immensely difficult task. Despite the challenges, the forging of a Dalit identity is of great importance. The fact remains that Dalits still endure discrimination of different kinds; they are still poorer, have less to access to education and less hope of a bright future than the privileged castes. Valmiki says "A manifesto for evolutionary transformation of society and human consciousness, Joothan contrasts its readers with different questions about their own humanity and invites them to join the universal projects of human liberation"

In Joothan the 'self' is depicted not only as an individual with a private career but also as a member of his community with ties and responsibilities to the other members of his community. So, Joothan is a representation of the personal voice and the voice of the people. This book also speaks of identity crisis. Religion, work, hunger and education are some of the main areas Valmiki brings forth in Joothan. The narrator in their autobiographies speaks of education as one of the most important elements in his life, which takes him further to fulfill his dream of freedom. Their autobiographies tell how the Caste Hindus take away every possible step to ensure that the light of knowledge would never infiltrate into the dark ghettos of their victims. Another

important area of protest we find is the use of language. The use of day-to-day language comprehends the writer's background. As the experiences of the outcastes are so unique, the even the standard languages lack the required vocabulary to make them explicit to the general readers. Valmiki too deviated from the mainstream literary genre of language to show his protest against the dominating caste Hindu. Expressive aspects of protest include the use of Dalit vernaculars and also the narrative techniques used by them in their literature.

Literature has now become the most popular and effective trend to bring Dalit consciousness to the people across the globe. Dalit literature is now widely read and has become a new area and outlook of life. The discourse on such studies will add to world literature and peace.

CONCLUSION

In Valmiki's Joothan, we find the element of protest. They act as a mirror, which reflects the suppressed and biased lives of people who are innocent. In this novel we find that it is because of the improper exercise of religious beliefs that people suffer. Literature acts as a mouthpiece for these sections of the people. It is like reflecting through a mirror the pains of humanity as we glide through the pages of Joothan. One can realize the positive aspects of society when the cry of justice is made loud through literature. Protest literature is replete with contemporary societal inequalities, social and religious irresponsibility and opportunistic power politics. Dalit autobiographies are recollections with a motive. They are no mere chronicle for archives of social history. Events are retained selectively. Each narrative is a remake of life through a travelling back which originates in a decision to break away with the prescribed socio-cultural models of interpretation. We find that the narrative reconstruction is nothing less than a creative assertion of one's identity. In Valmiki's Joothan we witness that the past is re-visited, re-composed, re-assessed and recognized in the light that it finally shines at the movement of fulfillment. We find the enemy within the caste and religion. Such literature thus speak about "live and let others live". The voice of minorities can be beautifully brought out by arousing the minds of the readers through empathic elements. Empathic love should be reflected in literature. It must be felt by the readers. One should be responsible

for the outcome of the writings through which one projects the voice of resentments and protests. It should have a comprehensive and holistic approach. It should encompass the elements of unity.

REFERENCES

1) Indian Dalit Literature – Bijender Singh

2) Dalit Literature – Harbir Singh Radhawa etc.

HIGHER EDUCATION AND RESEARCH IN INDIA :: AN OVERVIEW

P. Hema Kanthi
Lecturer in English
Andhra Christian College, Guntur

ABSTRACT

In this paper I have discussed the concepts of higher education in India. The study has tried to trace the higher education in India from the long past. Then I have discussed about Research institutions in various fields.

Key Words : Higher Education, Research

उज्ञयिनीं जगाम । पत्रलेखम् आनेतुम् मेघनाथ नामकं सेनापतिं तत्र नियुक्तवान् । कतिपय दिवसानन्तरं मेघनाथोऽपि पत्रलेखम् आदाय उज्ञयिनीं प्रत्यागतः । पत्र सेखाऽपि पुनः पुनः चन्द्रापीडेन पृष्टा कादम्बर्याः अनुरागं निवेदयामास । चन्द्रापी डोऽपि तच्छृत्वा
चिन्तितो बभूव । कादम्बर्या प्रेषितं लेखञ्च चन्द्रापीडाय ददौ ।

एतावत् पर्यन्तं पूर्वभागः बाणभट्टेन रचितः ।

तत्तनयः उत्तरभागेन कथाम् एवं पूरयामास । उत्तरार्थारम्भे लेखस्य शेषभाग : वर्णिः। पुनः चन्द्रापीडस्यैव चिन्ता बहुधा
वर्णिता । अत्रान्तरे केयुरकः पुनः उज्ञयिनीं आजगाम। कादम्बर्याश्च अनुरागं विर हावस्थां च विस्तरेण चन्द्रापीडम् उक्त्वा सा इदानीं तन्मयीव वर्तते । तदागमनेनैव प्राणाः तस्याः रक्षिताः भवन्ति इत्युवाच । चन्द्रापीडोऽपि विलम्बाय पश्चात्तप्तः सु

चरं चिन्तापरः
अभूत् । केयूरकोऽपि अद्याऽपि तदागमनेव रक्षिता भवत्येव इत्युक्तवान् ।

एवं स्थिते वैशम्पायनः न प्रतिनिवृत्तः किं कथा कार्यमिति विषण्णोऽभूत् । प्रत्यागतं वैशम्पायनं दृष्ट्वा पुनः प्राप्ताशः
''मेघनाथम् आहूय एवम् आदिदेश । यस्यं भूमौ पत्रसेखानयनाय मया त्वं प्रस्थापितः तां भूमिरेव । पत्रसेखामादाय केयूरकेण सह अग्रतो गच्छ । अहमपि वैशम्पायनम् आलोक्य अनुपदमेव तं सा नैः परागः इति ।''

अपि च कादम्बरी स्वानुरागवाक्यमपि पत्रसेखमुखेम सन्दिदेश । ततः पितुः अन्तिकं गत्वा नमश्चक्रे । तारापीडोऽपि
चन्द्रापीडविवाहं प्रति यत्नः करणीयः इति शुकनाशम् आदिदेश। चन्द्रापीडोऽपि वैशम्पायनः वदनीयः इति पितरौ उक्त्वा कादम्बरीं
द्रष्टुं ययौ । क्रमेण गत्वा स्कन्धावारं ददर्श ।

तत्रस्थाः राजपुरुषाः दुःखिताः वैशम्पायनवृत्तान्तं चन्द्रापीडम् एवं उक्तवन्तः । प्रथमम् अहम् गमिष्यामि पश्चात्
स्कन्धावारमकदाय त्वया आगन्तव्यमिति देवः वैशम्पायनम् आदिष्टवान् किल । तदादेशेनैव वयमपि अच्छोदसरस्तीरम् अनुप्राप्ताः । तदानीं वैशम्पायनः अच्छोदसरस्तीरे विहरन् किमपि स्मृतवानिव उन्मत्त इव जातः ।

सुचिरं तस्मन्नेव सरस्तीरे विचचार । तं प्रतिनिवर्तयितुं वयम् बहुधा कृतयत्नाः अपि विफलाः अभवाव । सोऽपि भवद्भिः
गत्वा चन्द्रापीडः सेव्यः इत्यस्मानादिश्य कुत्राऽपि गतः। वयंतु सुचिरं तत्र स्थित्वा तम् अन्विष्याऽपि अदृष्ट्वा प्रतिनिवृत्ताः इति । ततो गच्छन् वैशाम्पायनः सेनाऽपि तम् एवम् उक्तवान् ।

इदमच्छोदं सरः पुराणेषु प्रसिद्धम् । अत्र स्थितः महेश्वरः सेव्यः । अतः अत्रैव वसामि इत्याह । तत् श्रुत्वा चन्द्रापीडः भृशं रुरोद । वैशम्पायनोऽपि ततो ग

तः मन्दिरे महा श्वेतां दृष्ट्वा स्मृतपूर्वजमवृत्तन्तः ताम् उद्दिश्य बहुधा श्रृङ्गारपूर्णानि वाक्यानि जगाद। तां च आलिङ्गितुं कृतयत्नः । महाश्वेता तु तस्मै कुपिता । किमिति शुकवत् भाषसे इति तं वारयामास । अत्रान्तरे चन्द्रोदयो बभूव । साऽपि चन्द्रं दृष्ट्वा स्मरन्ती एवमेव वदति ।

शुकः एनं पूर्वं मयोक्तायां जातौ प्रातया इति चन्द्रं प्रार्थयामास । तत् क्षणे एव वैशम्पायनोऽपि निर्गतासु बभूव । ततः
चन्द्रापीडः महाश्वेता वैशम्पायनगंत वृत्तान्तं जानातीति मत्वा महाश्वेतां द्रष्टुं ययौ । महाश्वेतोऽपि शप्तं चन्द्रापीडसम्बन्धिनं ज्ञात्वा
बहुधा विललाप।

अत्रान्ते चन्द्रापीडः अच्छोदसरस्तीरम् आगतः इति श्रुत्वा तं द्रष्टुम् आगता । वैशम्पायन मरण समनन्तरमेव चन्द्रापीडोऽपि
त्यक्त प्राणाः अभूत् । कादम्बरी स्वप्राणान् त्यक्तुं कृतयत्ना।

अत्रान्तरे चन्द्रः एवं ताम् आश्वासयामास । अहं चन्द्रमाः अनेन अहं शप्तः । पुनरसौ मया प्रतिशब्दः । महाश्वैतात् पूर्वमेव मया समाश्वासिता । वैशम्पायनस्य शरीरं पुण्डरीक रूपेण तया रक्षितं चन्द्रमण्डले वर्तत । चन्द्रपीडः ममांशसम्भूत एव । अतः
स्वयम् अस्य देहः अनश्वरः । ततः शापावसानः प्रतिपालनीयः इति । अत्रान्तरे इन्द्रायुधः सपदि गत्वा अच्छोदसरसि पपात ।
पत्रसेखाऽपि अच्छोदसरसि प्रविष्टा । ततः कपिञ्जलः सरसः बहिः आगत्य स्व कथां महाश्वेताम् एवं जगाद ।

अहम् तं दिव्यपुरुषम् अनुसृत्य सोऽपि पुण्डरीक देहम् एकस्मिन् पर्यङ्के निधाय माम् एवम् उक्तवान् । अहम् एवं चन्द्रमाः, असौ पुण्डरीकः मारितवान् माम् एवं शशाप। ''यथाऽहं त्वया पीडितः तथा त्वमपि जन्मनि जम्मनि प्रिया संयोगम प्राप्य

करिष्यतीति ।'' अहमपि अचिन्तयित्वा त्वमपि मम समदु:खो भविष्यसि इति प्रत्य शपाम् ।

पुनः चन्द्रः एवं जगाद । गौरी मम किरणेभ्यः लब्धजन्म महाश्वेता तस्याः सुता तत् सम्बन्धेन अयं क्षन्तव्यः । किन्तु शापेन द्विः मनुष्यलोके अवश्यम् उत्प त्तव्यम् । तावत् पर्यन्तम् इदम् रक्षामि इति । त्वमपि गत्वा महाश्वेताम् इमाम् कथा म् उक्त्वा ताम्
आश्वासय इति कपिञ्जलम् आदिदेश । प्रतिनिवर्तमानः कपिञ्जलं शशाप । पुनः म नुष्यरूपेण जातस्य चन्द्रापीडस्य अश्वः भविष्यसि । जातस्मरोऽपि भविष्यसि चन्द्रा पीडः मृतोभविष्यति । तदा स्नात्वा पुनः आत्मनः रूपं प्राप्स्यसि इति शापान्तम् अ नुजग्राह ।

अत एव पुण्डरीकस्य शापं चन्द्रस्तं प्रतिकर्तुतुः समर्था इति चन्द्रादेशम् अनु श्रृत्य कपिञ्जलः श्वेतकेतोः अन्तिकं जगाम ।
वैशम्पायनोऽपि महाश्वेतया शप्तः विन्ध्यारण्ये जातः। हारीतेन जाबालेः आश्रमं प्रा पितः ।

जाबासिश्च सर्वामिमां कथाम् उक्त्वा स्वस्यैवाविनयस्य फलम् अनेन अनुभूय ते इति जगाद । तत् वृत्तान्तश्रवणेन शुकः
पुण्डरीकं चन्द्रापीडञ्च द्रष्टुम् उत्सुकोऽपि अजातपक्षत्वात् जाबालिना वारितः । कपिञ्जसोऽपि श्वेतकेतुना आदिष्टः । शुकं द्रष्टुम्
जाबालेः आश्रमम् आजगाम । यदा शुकः स्व कथां श्वेतकेतोः आश्रमम् जगाम।

ततो हारीतः जातविस्मयः पुण्डरीकस्य दुर्बलत्वस्य अल्पायुषश्च कारणं पितरं पप्रच्छ। अयं केवलं कामवत्याः सक्षम्याः जातः अतोऽसौ कामी बभूव । अपि च अयं शोणितमात्र समुत्पन्नः इति दुर्बलः अल्पायुश्च आसीत्। श्वेतकेतुः अस्य आयुष्कर्म निर्वर्त इति। ततोऽयं दीर्घायुः भविष्यति । श्वेतकेतुरपि वार्थक्येन वर्तमानः पुण्डरीकः पुनः किमपि अकार्यं करिष्यतीति मत्वा तत् रक्षणार्थं
लक्ष्मीम् आदिदेश । साऽपि चण्डालकन्या भूत्वा तत्शाप मोचनार्थं भृत्यैः शुकं या

चयित्वा, पञ्जरस्थं कृत्वा शापसमाप्तिहेतोः शूद्कस्य संमुखम् आनिनाय । तद्वृत्तान्त श्रवणान्तरमेव शूद्रकोऽपि मृतः । तदैव तत्र कादम्बरी भावावेशेन चन्द्रापीड देहम् आलिङ्गा।

कादम्बरी - चन्द्रापीडयोः, महाश्वेत - पुण्डरीकयोः च समागमः तत्रैव अभूत् । पत्रलेखा रोहिणी तत्र चन्द्रेण उक्त्वा तारापीडेन अनुगतः चित्ररथः चन्द्रापीडं हेमकूटं नात्वा तत्र राज्य अभिसिषेच ।

उपसंहारः संस्कृत गधकाव्येषु बाणस्य स्थानंम् उत्कृष्टयेव तदर्थ मवे बाणोस्ष्टिं जगत् सत्यम् इति आभाणकम् ।

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

తెలుగు పరిశోధనా! నీ నడకెటు...?

– డా॥ జె.వెంకటరమణ
తెలుగు శాఖ
మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం
మధురై – 625021

తెలుగులో పరిశోధన దిగజారి పోయింది. పరిశోధన కుంటుపడింది. జవం జీవం లేని పరిశోధనలు వస్తున్నాయి. పరిశోధనకు జబ్బుచేసింది. ఇలాంటి ఎన్నో విమర్శలు గత మూడు దశాబ్దాలుగా వస్తూనే ఉన్నాయి. కానీ వచ్చే పరిశోధనల శాతం తగ్గడం లేదు. పెరుగుతూనే ఉంది. కానీ పరిశోధనల్లో పటుత్వం తక్కువగానే ఉంటుంది. దీని వెనుక అనేక కారణాలు ఉన్నాయి. విద్యార్థులనో, పర్యవేక్షకులనో, విశ్వవిద్యాలయాలనో, యు.జి.సి.నో బాధ్యులుగా చూపలేం. ఇదొక సామూహికమైన చర్యగా భావించాలి.

తెలుగు సమాజంలోకి ఆంగ్లేయులు రాకముందే సాహిత్యం, భాషల్లో చాలా పరిశోధన జరిగింది. ఆయా కావ్యాలకు కవులు రాసిన అవతారికల్లో పూర్వ కవుల స్తుతి, నింద, కావ్యలక్షణాలు... ఇలాంటివి ఎన్నో ఉన్నాయి. బ్రౌను లాంటి మహాశయులు ప్రాచీన తెలుగు గ్రంథాలను ముద్రించడానికి పూనుకుని, వాటిని అవగాహన చేసుకోడానికి ఆనాటి ప్రముఖులైన పండితులతో వివరణాత్మకమైన పీఠికలు రాయించారు. అయితే ప్రాచీన కావ్య సంప్రదాయమంతా సంస్కృతంతో ముడిపడి ఉండటం వల్ల అవన్నీ సంస్కృత లాక్షణిక గ్రంథాలను ఆధారం చేసుకునే ఉన్నాయి.

ముఖ్యంగా విశ్వవిద్యాలయాలరాకతో తెలుగులో తొలితరం పరిశోధన కొత్తపుంతలు తొక్కింది. ఆయా విశ్వవిద్యాలయ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పూర్తి భిన్నమైన, కత్తవైన అంశాలను ఎన్నుకొని శాస్త్రీయమైన పరిశోధనలు సాగించారు. అటు ఆంగ్లభాష అధ్యయనం ద్వారా సంక్రమించిన జ్ఞానాన్ని, ఇటు తెలుగు గ్రంథాలలోని విషయాలను, అవసరం కొద్ది మిగిలిన తెలుగు సోదరభాషలను ఆకళింపు చేసుకొని నూతన అంశాలను ఆవిష్కరించారు. చిలుకూరి నారాయణరావు, బిరుదురాజు రామరాజు, దివాకర్ల వేంకటవాధాని, సి.నారాయణరెడ్డి, కొత్తపల్లి వీరభద్రరావు, భద్రిరాజు కృష్ణమూర్తి, పోరంకి దక్షిణామూర్తి... లాంటి వాళ్లు ఎందరో. వారు రాసిన గ్రంథాలు నేటికీ ప్రామాణికంగా వెలుగొందుతున్నాయి. ఆయా ప్రక్రియలలో నూతన పరిశోధనలు ఎలా ఉన్నాయి? అవి ఎలాంటి విలువలతో వెలువడుతన్నాయి? కొత్త ప్రతిపాదనలు, సిద్ధాంతాలను ఏమైనా చేస్తున్నాయా? సమకాలీన తెలుగు సమాజంలో, సాహిత్యంలో వాటి పాత్ర ఏమిటి? ఆయా పరిశోధనల ఫలితాలు ఎలా ఉంటున్నాయి? సమాజ పురోగతిలో వాటిని ఎలా అంచనా వేయాలి? లాంటి ఎన్నో ప్రశ్నలకు మనం సమాధానాల్ని వెతకాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు విశ్వవిద్యాలయాలు పెరిగిపోయాయి. చదువుకోడానికి, పరిశోధనలు చేయడానికి ఎక్కువ మందికి అవకాశం కలుగుతోంది. పైగా యు.జి.సి. జె.ఆర్.ఎఫ్., ఆర్.జె.ఎన్.ఎఫ్. లద్వారా అన్ని సబ్జెక్టులతో పాటు తెలుగులో కూడా పరిశోధన చేసేవారికి ఉపకారవేతనాలూ అందుతున్నాయి. ఇది ఆహ్వానించదగిన పరిణామమే.. కానీ నేడు పరిశోధకులకే కాదు ఆచార్యులకు కూడా పరిశోధనకు, విమర్శకు తేడాతెలీడం లేదు అంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా పరిశోధన ఓ నూతన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాలి లేదా అంతకు ముందున్న సిద్ధాంతాన్ని మరో అంశానికి అనువర్తింపజేసే విధంగా సాగాలి. అయినా నేడు పరిశోధనలు మూసధోరణిలో సాగుతున్నాయి. పరిశోధకులే కాదు, ఆచార్యులు కూడా వీటిపై శ్రద్ధ చూపడం లేదు. ఈ మధ్యకాలంలో వెలుగు చూసిన ప్రమాణాలతో కూడిన ఓ మంచి పరిశోధనా గ్రంథాన్ని చెప్పండి అని... అడిగితే ఏ ఆచార్యులు చెప్పలేని స్థితి.

నిజానికి విశ్వవిద్యాలయాలు వెలుపలే సాహిత్యం, భాష, జానపద రంగాలలో విశేషమైన కృషి జరుగుతోందనే వాదన ఎప్పటి నుంచో ఉందనే ఉంది. ఇక సెమీనార్లని, వర్క్‌షాపులని నిర్వహించి పరిశోధక విద్యార్థులు, ఆచార్యులు విశ్వవిద్యాలయాలలో పత్రసమర్పణ చేస్తారు. వేలకు వేలు ఖర్చు చేస్తారు. లెక్కలు చూపిస్తారు. వాటిలో ముద్రణకు నోచుకునేవి కొన్నే.... వాటినీ బయట ప్రపంచానికి తెలియనివ్వరు. వీటన్నిటి వెనుక కారణాలు వెతికితే...?? పరిశోధక విద్యార్థులు తమతమ పరిశోధనల మీద శ్రద్ధ చూపడం లేదు. అసలు పరిశోధనాంశాన్ని ఎన్నుకునే సమయంలోనే వాటి లోతుపాతులు తెలుసు కోకుండా, అధ్యాపకులు చెప్పారనో, సులభంగా పూర్తిచేయొచ్చనో అంశాన్ని ఎన్నుకుంటున్నారు. విశ్వవిద్యాలయ ఆచార్యులు కూడా తమకు పరిచయం ఉన్న రచయిత పుస్తకాన్నో, తను చేస్తున్న పరిశోధనకు ఉపకరించే అంశాన్నో పరిశోధకులపై రుద్దుతున్నారు. విద్యార్థుల్లో ఈ పరిశోధనల వల్ల ఒరిగేదేమిటి అన్న నిరుత్సాహం. ఉద్యోగం వచ్చేదాకా హాస్టల్లో ఉండొచ్చు అన్నట్లు ఇంకొంత మంది పరిశోధన వైపు మొగ్గు చూపుతున్నారు అన్నది నిజం.

అసలు చాలామంది పరిశోధక విద్యార్థులు నేడు విశ్వవిద్యాలయాలలో ఉండటం లేదు. ఫెలోషిఫ్ తీసుకున్నా బయట ఉద్యోగాలు చేసుకుంటూ తప్పదు అన్నట్లు పరిశోధన గడువు ముగిసే సమయానికి ఏదో రాసి విశ్వవిద్యాలయాలకు సమర్పిస్తున్నారు. ఆచార్యులు కూడా వాళ్లవాళ్ల మధ్య ఉండే సంబంధాల వల్ల సంతకాలు చేసేస్తున్నారు. ఆ పరిశోధనా గ్రంథాన్ని తమకు తెలిసిన మరో పర్యవేక్షకులకు పంపి, తమకు నచ్చిన విధంగా రిపోర్టులు తెప్పించుకుని చేతులు దులుపుకుంటున్నారు. ఇక ప్రైవేటుగా జరిగే పరిశోధనల గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. నేడు వస్తున్న పరిశోధనా గ్రంథాలను చదువుతుంటే ...

ఉదాహరణకు ఓ రచయిత కథల మీద పరిశోధన ఎన్నుకున్న వ్యక్తి... నాలుగో, ఐదో అధ్యాయాలుగా విభజిస్తాడు. మొదటి అధ్యాయం ఆ కథా రచయిత గురించి, రెండో అధ్యాయం తెలుగు కథ పుట్టుపూర్వోత్తరాల గురించి, మూడో అధ్యాయం కథా శిల్పం గురించి రాస్తాడు. మొదటి అధ్యాయాన్ని రచయితను అడిగి తెలుసుకుంటాడు. మిగిలిన వాటిని పాత సిద్ధాంత గ్రంథాల నుంచి ఎత్తి రాస్తాడు. ఇక మిగిలిన ఒక్క అధ్యాయాన్ని ఆ కథలలో కనిపించే ఏవో నాలుగు అంశాలను ప్రస్తావిస్తాడు. వీటికీ పాత గ్రంథాలే కొలమానాలుగా ఉంటున్నాయి. కవిత్వం, నవల, విమర్శ, భాష, జానపదం ఇలా అంశం ఏదైనా అంతకు ముందు జరిగిన పాత పద్ధతినే అనుసరిస్తున్నాడు. కొత్తదనం కాదు కదా పాత విషయాలను కూడా పాతగానే చెప్పేస్తున్నాడు.

దీనికి తోడు వివిధ విశ్వవిద్యాలయాలలో పలువురు పరిశోధకులు ఒకే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాలను సమర్పిస్తున్నారు. పేర్లు మార్పు ఉంటున్నాయి తప్ప, విషయంలో ఏ మాత్రం భేదం ఉండటం లేదు. దళిత కవిత్వంలో ఏదైనా అంశాన్ని ఎన్నుకున్న పరిశోధకులు అంతకు ముందు పూర్వ పరిశోధకులు చెప్పిన దళిత కవిత్వం పుట్టుక- పరిణామాల్ని చెప్పకుండా వదలరు. చారిత్రక నేపథ్యం అనో, సిద్ధాంత భూమిక అనో మరో పాత అధ్యాయాన్నే చెప్తారు. దీనిలోనూ కొత్తగా ఏమీ ఉండదు. పూర్వ పరిశోధనా గ్రంథాల నుంచి ఎత్తి రాయడమే. తన అంశానికి సంబంధించిన పూర్వ పరిశోధనా విశేషాల్ని చెప్పడం అవసరమే కానీ... చివరకు పూర్వ పరిశోధకులు, విమర్శకులు చెప్పిన అంశాలను అన్వయం లేకుండా వాడుతున్నారు. మరో విశేషం ఏమిటంటే ఆదోజ్ఞాపికలు (ఫుట్‌నోట్స్) ఇవ్వకుండా, కొటేషన్స్ తీసేసి సొంత వాక్యాల్లా వాటినే ఉపయోగిస్తున్నారు. పర్యవేక్షకులు సంపూర్ణ జ్ఞానం కలిగిన వారై, ఆయా పుస్తకాలను చదివిన వారైతేనే ఇది ఫలానా పుస్తకం నుంచి చౌర్యం చేశావు అని నిలదీయగలరు. లేకపోతే మామూలే. అదీకాక పరిశోధకులు ఎన్నుకున్న అంశానికి సంబంధించి పరిజ్ఞానం లేని వాళ్లు కూడా పర్యవేక్షకులుగా వ్యవహరించడం మరో విడ్డూరం. నన్నయ మహాభారతంలోని రసచర్చ చేసే విద్యార్థి , భాషాశాస్త్రంలో ప్రముఖులైన వారి దగ్గర పి.హెచ్‌డి చేస్తాడు. వ్యాకరణం సంబంధిత అంశాలకు స్త్రీవాద సాహిత్యంలో పరిజ్ఞానం ఉన్న వారు పర్యవేక్షకులుగా

వ్యవహరిస్తున్నారు.

తెలుగులో పరిశోధన చేసే విద్యార్థికి మరో భాషతో పరిచయం ఉండటం లేదు. చివరకు ఆంగ్లభాషతో కూడా సరీగా రావటం లేదు. అంతేకాదు పరిశోధన చేయడానికి అవసరమైన ఏ కొద్ది పరిజ్ఞానం కూడా ఉండటం లేదు. తెలుగు సాహిత్యంలో ప్రామాణిక పుస్తకాలతో పరిచయం కూడా వారికి ఉండటం లేదు. కొత్త అంశాన్ని తెలుసుకోవాలన్న జిజ్ఞాస పూర్తిగా కొరవడింది. పర్యవేక్షకులే దగ్గర కూర్చోబెట్టుకొని చెప్తుంటే రాసేవాళ్లు కొంతమందైతే, డబ్బులు ఇచ్చి రాయించుకుని, వీళ్ల పేర్లతో విశ్వవిద్యాలయాలకు సిద్ధాంత గ్రంథాలను సమర్పించే వాళ్లు మరికొందరు తయారయ్యారు.

విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు తమతమ ఉద్యోగాల్లో పదోన్నతుల కోసం తమ దగ్గర ఎన్ని ఎం.ఫిల్‌లు., పి.హెచ్‌డిలు అయ్యాయో లెక్క వేసుకుంటూన్నారు. కానీ, వాటిలోని పస ఎంతో అంచనా వేయడం లేదు. తెలుగులో పరిశోధన చేసే వారి సంఖ్య పెరిగింది. కానీ, ఉన్నతమైన పరిశోధనలు వెలువడటం లేదు. ఆఖరకు మెథడాలజీని కూడా పట్టించుకోకుండా పరిశోధనలు వస్తున్నాయి. గ్రంథాల నిండా అక్షర దోషాలు. జరిగింది... జరిగింది అంటూ జరుగుడు వాక్యాలు. కర్త, కర్మ, క్రియ అన్వయం ఉన్న వాక్యాలు అరుదుగా కనిపిస్తున్నాయి. వాక్యానికి వాక్యానికి మధ్య సమన్వయం కుదరదు. చెప్తున్న అంశాన్ని వదిలి ఎటువంటి ఉపశీర్షికలు లేకుండా మరో విషయానికి వెళ్లడం. ఒక చోట చెప్పాల్సిన అంశాల్ని వేరే చోట చెప్పడం. చెప్పిన విషయాలనే మరోచోట చెప్పడం. సరైన విధంగా ఫుట్‌నోట్స్ ఇవ్వక పోవడం, ఒకవేళ ఇచ్చినా ఉపయుక్త గ్రంథసూచిలో అవి ఉండకపోవడం, పరిశోధనకు ఏమాత్రం సంబంధం లేని గ్రంథాలను కూడా లెక్కకోసం ఉ పయుక్తగ్రంథ సూచిలో ఇవ్వడం, ఎం.ఫిల్ అయితే ఇన్ని పేజీలు, పి.హెచ్‌డి అయితే ఇన్ని పేజీలు ఉంటే చాలు అన్న లెక్కలూ లేకపోలేదు... ... ఇలా ఎన్నో నేటి పరిశోధనా గ్రంథాల వెనుక అంతుచిక్కని చిక్కుముడులు.

చాలామంది ఇంతకు ముందు ఎవరూ పరిశోధించని కొత్త అంశాలు ఏమీ లేవంటూ అంటున్నారు. నిజానికి కొత్తవి లేవా, లేక శాస్త్రీయమైన సరికొత్త పంథాలో పరిశోధనలు సాగే విధంగా మన వాళ్లు ఆలోచనలు చేయడం లేదా అనే అనుమానాలు రాకమానదు. నిజమైన నూతన దృక్కోణం ఉండి, పరిశోధన మీద అవగాహన కలిగిన విద్యార్థికి తెలుగులో కొత్త అంశాలకు కొదవే లేదు.

1983లో తెలుగు అకాడమి 'పరిశోధన' సంచిక వేశారు. దీనిలో అప్పటి వరకు జరిగిన పరిశోధనల వివరాలతో పాటు వివిధ ప్రక్రియలపై జరిగిన పరిశోధనా విధానాలపై సమీక్షలు ఇచ్చారు. ఇవి భావి పరిశోధనలకు చాలా దోహదం చేస్తాయి. 1988లో అకాడమి ద్విదశాబ్ది ఉత్సవ సంచిక వేసింది. 'తెలుగు సాహిత్య పరిశోధన-దృక్పథం' పేరిట పుస్తకం వెలువరించింది, పరిశోధనల వివరాలు మాత్రమే ఇచ్చారు. ఇది ఏయే విశ్వవిద్యాలయంలో ఏయే అంశాలపై పరిశోధన జరిగిందో తెలుసుకునేందుకు మంచి ఆధారం.

ఇక మెథడాలజీకి సంబంధించి తెలుగులో జయప్రకాశ్, ఆర్.ఎస్. సుదర్శనం, గంధం అప్పారావు రచనలతో పాటు ఆర్. చంద్రశేఖర రెడ్డి 'సాహిత్య పరిశోధనా పద్ధతులు' కూడా ఉంది. ఇటీవలే పరిశోధకుల కోసం ఆచార్య సుబ్బాచారి ఓ పుస్తకం కూడా రాశారు. ఇవి ఎక్కువ ఉపయోగపడుతుంది. వార్తా పత్రికలు, సాహిత్య పత్రికలలో వచ్చే సాహిత్య అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇక భాష విషయంలో చాలా మంది వ్యవహారిక భాషను వాడడం లేదు. అదే విధంగా పరిశోధనలు భిన్నమైన శైలిలో ఉంటున్నాయి. ఒకే పరిశోధనా వ్యాసంలో అనేక రకాల వాక్యానిర్మాణాలు కనిపిస్తున్నాయి. ఎందుకంటే పరిశోధకులు అనేక రకాల పుస్తకాల్లోంచి విషయాన్ని తీసుకుని వాటిని కోడ్ చేసినట్లు తెలియకుండా తన పరిశోధనలో తనే రాసినట్లు

కలిపేస్తున్నారు. దాంతో ఒకే పరిశోధన అనేక రకాలైన వాక్య నిర్మణాలతో, భిన్నమైన శైలులతో కనిపిస్తుంది. ఆచార్యులకు కూడా సరైన అవగాహన లేక, ఎవరెవరి వాక్యాలను కాఫీ చేశారో తెలియక పోవడంతో అలాగే పరిశోధనలు వస్తుస్తున్నాయి.

పరిశోధన చేసే విద్యార్థిలో నిజాయితీ లేక పోవడం, ఆచార్యులు పట్టించుకోక పోవడం ఇందుకు నిదర్శనం. పరిశోధకులకు వాక్య నిర్మాణంపై అవగాహన లేమి, వ్యవహారిక భాషపై పట్టు లేకపోవడం, పదాలపై నిర్ణయాత్మక శక్తి కొరవడడం వంటివి ఎన్నో కారణాలు.

సాహిత్య యుగాలు, వ్యక్తులు, ప్రక్రియలు, భాష, ఛందస్సు, అలంకారాలు, శాసనాలు, అవధానం, తాత్విక సిద్ధాంతాలు, జానపదం, పత్రికలు, సినిమా పాటలు... ఇలా ఎన్నో రకాలుగా, వాటి మధ్య అంతర్గత అంశాలతో, ప్రభావాలతో ఇప్పటివరకు పరిశోధనలు జరిగాయి. ఉదాహరణకు నేడు కుల, ప్రాంతీయ అస్తిత్వం ఊపందుకుంది. వీటి దృష్టితో ప్రాచీన సాహిత్యాన్ని చూడవచ్చు. ప్రాచీన కావ్యాలలోని మనోవిశ్లేషణ జరగాల్సి ఉంది. కథ, నవల వంటి ఆధునిక ప్రక్రియలలో కనిపించే సామెతలు, నూడికారాలు, జాతీయాలను వెతకవచ్చు. క్షేత్ర పరిశోధన జరగని జానపద వాఙ్మయం ఎంతో మూలన పడిపోయి ఉంది. స్వీయచరిత్రలను సామాజిక, ఆర్థికకోణాల నుంచి పరిశీలించవచ్చు. ఉద్యమ ప్రభావాలతో వచ్చిన రచనలను స్త్రీల భావాజాలం దృష్ట్యా అంచనా వేయాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యానంతరం వచ్చిన తెలుగు సాహిత్యంలో ప్రభుత్వం, రాజకీయాలు, మతాల ప్రస్థావన ఎలా సాగిందో చూడవచ్చు. ఆధునికంగా అభివృద్ధి చెందిన భాషాశాస్త్ర అంశాలను కంప్యూటరీకరించడం.... ప్రాచీన సాహిత్యానికి అన్వయించడం... ఇవి కొత్త పరిశోధనలకు కొన్ని సూచనలు, ఆలోచనలు మాత్రమే...!

ఉబుసుపోకకో, కాలక్షేపానికో, పి. హెచ్‌డి. పట్టాలకోసమో పరిశోధనలు చేసేవాళ్ళు, చేయించే ఆచార్యులకు నిబద్ధత ఎంతో అవసరం. సమాజానికి, సాహిత్యానికి ఆ పరిశోధనల వల్ల కొత్తగా ఏమి అందిస్తున్నామో అనే భావన ముఖ్యం. అధ్యాయాలకు అధ్యాయాలు, ఇతర పరిశోధనల నుంచి ఎత్తి రాయడం మానుకోవాలి. తాను చెప్పే అంశానికి బలాన్ని చేకూర్చే లేదా విభేదించే అంశాన్ని ఇతర రచనల నుంచి తీసకున్నవి తప్ప పరిశోధనలో రాసే ప్రతివాక్యం పరిశోధకుడి సొంతదై ఉండాలి. తాను చెప్పే విషయంపై పూర్తి అవగాహన ఉండాలి. దాన్ని సమర్థించుకునే సామర్థ్యం ఉండాలి. ఏ మాత్రం మెథడాలజీని మర్చిపోకూడదు. అన్నిటికి మించి సశాస్త్రీయమైన దృక్పథం ఉండాలి. ఎన్ని ఏళ్లు పరిశోధన చేశామా అనేకంటే ఎంత కాలం మన పరిశోధన నిలబడుతుంది అనే ఆలోచనతో రాయాలి. నేడు మన రాష్ట్రంలో అంతో ఇంతో మాతృభాష చైతన్యం కనిపిస్తోంది. ఈ చైతన్యం మన విశ్వవిద్యాలయాలలో కూడా కలిగి తెలుగులో ఉన్నతమైన పరిశోధనలు వెలుగుచూడాలని ఆశిద్దాం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

COMMUNICATIVE LANGUAGE TEACHING: AN INTRODUCTION

Dr. John Wesly
Associate Professor of English
Dept of Science and Humanities
Loyola Institute of Technology and Management
Dhulipalla, Satenapalli
Guntur Dist, Andhra Pradesh. India

G. Rajendra Prasad
Assistant Professor of English
Dept of English, Sri Mittapalli College of Engineering
Thummalapalem. Guntur Dist
Andhra Pradesh, India

M. Kavitha
Research Scholar
Dept of English
Acharya Nagarjuna University
Guntur Dist, Andhra Pradesh, India

Abstract

Communicative activities allow student to focus and participate in activities that impact their effectiveness in communication. Students should have proper awareness which is the starting point of giving us wisdom and courage. Poor listening is the key to misunderstanding and the role of a teacher is to educate the student to be a good listener. To effectively communicate, we must realize that we are all different in the way we perceive the world and use this understanding as a guide to our communication with others. This paper introduces communicative language teaching, its objectives and practices.

Key words: communicative language teaching, activities, fluency, objectives, listening skills, communicative activities.

The globalization has created a huge demand for communication skills in English. Further this promoted quality English teaching around the world. Today, people want to learn English, those who know it want to improve their command of English. If they feel that they are not well versed in English, they want to ensure that their children must have a good command of English. There are open opportunities to learn English in many different ways such as internet and the media. The worldwide demand for English has enhanced the demand for quality language teaching but the number of quality English teachers is still

insufficient. The number of teachers, students and institutes has increased but the quality is not of that level as it must be. Even the English teachers don't have that high level of accuracy and fluency. There is a huge demand for English teachers around the world but, employers are not insisting on good communication skills command over vocabulary and fluency in English.

Fluency means the ability to speak the language easily and accurately. Learning the basics of a new language is quite challenging, but mastering the fluency of a new language is difficult. It is however possible to develop fluency in a language that is not our native language with little practice determination, hard work and learning. To achieve the required fluency and mastery on English language one has to possess the following qualities. You should be comfortable with English by taking classes from a qualified teacher. Get a good translation dictionary from English to native language. Expand your vocabulary. Watch movies, documentaries and other material from the television or from the internet. Try to listen as much as you can over the radio or other media. Find an English learning buddy and start speaking to him/her in English thereby practice together makes more comfortable. Don't translate. Study irregular verbs. Learn and study phrases. By doing the above mentioned things one can really improve their command over English language and fluency. Fluency in English is like a passport for success and advancement in many academics and professional fields of today's job market. The demand for appropriate teaching methodology is strongly required. The most of the teachers of English feel that to teach the communicative language to engineers or professional they must be taught English grammar. But there are teachers who feel that the grammar is no longer important in language teaching. Teaching English to engineers is quite a challenging job. There are some fellow teachers who feel that English is an easy subject or sometimes they underestimate both the subject and subject teachers. But perhaps they are mistaken here.

Learning language means learning how to understand and speak it. This is because only a minority of the world's languages is written. A child can write language normally when he is able to speak it. Almost all the children learn to speak their first language well before they go to school. They learn it by listening and interacting with the parents and siblings. In the words of Halliday we use language to:

- Get things,
- To control behaviour,
- To create interaction with others,
- To express personal feelings,
- To learn, to create a world of imagination,
- To communicate information.

Then what should one do to become a good speaker of English? The following are some of the suggestions to students of ESL to attain the language.

- One must have a good knowledge of grammar.
- Should have confidence and excellence in pronunciation.
- Should possess good knowledge of English and be a good listener
- Good writing and reading skills. Communication skills. Fluency of speaking English.
- No fear in speaking English. Should not hesitate in speaking English.
- Should have good listening skills.

A successful communication conveys something to someone. It needs a communicator, listener and idea to convey. If somebody has information he needs some medium to convey the message. If communicator chooses the wrong medium to convey the message the listener can't make any sense. Hence the basic purpose of the communication is not fulfilled. Perhaps the majority of language teachers today feel that it is a herculean task to teach communication skills to the students. The teachers employ different methodology in their classroom to develop the skills and abilities for communicating successfully. The effective communication has to be the sole aim of any course in speaking. Communicative language can be taught effectively by developing communicative competence and grammatical competence in students. Grammatical competence means knowledge of a language i.e. ability to frame sentences in a language. It means to have the knowledge of tenses and sentence patterns. Grammatical competence is an important component of language learning but it is not necessary

that one who masters the rule of grammar or sentence formation in a language can be a successful and meaningful communicator or speaker. To express one's thought or views one needs communicative competence.

Communicative competence means to know how to use language for various purposes and functions, use language according to the situation, when to use formal and informal speech. CLT is understood as a set of principles and goals of language teaching. It is about how learners learn the language, classroom activities, facilities of learning, and roles of the teacher in the classroom. Communicative language teaching makes use of real-life situations that makes communication. Here the teacher sets up a situation to the students some of the objectives headed by communication through conversation, reading, listening and writing. The teacher asks the students to expound some opinions, information, notions of social, cultural, political, sports and other aspects of everyday life. Sometimes the teacher expects a surprised, smile, nervous movement, frozen and angry faces from the student as well. But it is required that the teacher should properly motivate, encourage, strengthen and uplift the student's spirits in this situations. The method of teaching includes, practice of conversations with the classmates, in pairs, repetition of sentences, drills, activities etc. Berns suggest that "language is interaction; it is interpersonal activity and has a clear relationship with society." (Berns 1984: 5)

Some of the objectives of communicative activities

The success of a communicative activity will be determined by the extent to which learners are dependent on the teacher.

- Tasks should be made in a manner that learners gain individuality and independence while learning.
- Teacher's role is to give clear and to the point instructions.
- Teacher should provide the appropriate environment for learners to interact and exchange information.
- Learners should be at ease and have fun while doing the communicative tasks. Activities should be focused on multi-dimensional nature of language.

Communicative activities examples

1. Information gap: this activity involves two or more participants. Each student has some information. They have to negotiate in order to get the missing information.
2. Letter writing: learners may be asked to write a letter, example- seeking loan, permission, and information of any kind.
3. Note taking: students are involved in a listening activity in which they have to take notes, example- write a report.

Communicative Language Teaching Merits

CLT is a holistic approach. It doesn't focus only on the traditional structural syllabus. It takes into consideration communicative dimension of language. CLT provides vitality and motivation within the classroom. CLT is a learner centred approach. It capitalizes on the interests and needs of the learner, where communicating information have taken a new considerable ground. CLT can play an important role in education. Learning a language means be able to express ones views fluently and accurately. Children first learn to listen and speak. Therefore children should be taught to listen first as listening paves the way for speaking. Teachers in communicative classrooms will find themselves talking less and listening more becoming active facilitators of their students learning (Larsen-Freeman 1986) Training for effective oral communication must therefore be preceded by training in listing. The good principal of such teaching is not to force pupil to speak before he is ready for it. On the positive side, adequate practice must be provided in the making of sounds (vowels and consonants) and patterns of stress, rhythm and intonation. Equally important is providing varied opportunities for listing purposefully to the flow of speech.

Conclusion

Communicative language teaching was developed by teachers and applied linguists in 1970s, and has passed through many different phrases. In the beginning the primary concern of the teacher was to develop a syllabus and teaching approach that was easy for the student to learn the language. It also focuses on communicative activities that promote language learning. Later methodologists developed some activities that could be used in the classroom such as group work, task work, information, planning, suggestions, task based activities, role

play etc. The teacher uses real life situations to start communication. They also encourage the learner to speak and listen to the other learners. Learners find and exchange information through activities. Today CLT has become one of the principles of teaching language to the students. In addition it has influenced many other languages that apply teaching approaches to the students.

References

- Halliday, M.A.K. (1975). Learning how to mean: Explorations in the development of language. London: Edward Arnold. (New York: Elsevier, 1977)
- Berns, M.S. 1984. Functional approaches to language and language teaching: Another look. In S. Savignon & M.S. Berns (eds.), *Initiatives in communicative language teaching. A book of readings (pp. 3-21).* Reading, PA: Addison-Wesley.
- Larsen-Freeman, D. 1986. *Techniques and principles in language teaching.* Oxford: Oxford University Press.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

(Viswanadha Vari Nartanasala-Keechaka Patra Chitrana)
విశ్వనాథ వారి నర్తనశాల – కీచక పాత్రచిత్రణ

D SUJATHA,
Lecturer in Telugu,
SBS College,
Ponnuru,Guntur

<u>ఉపోద్ఘాతం:–</u> దశరూపకాలంలో నాటకానికి ప్రథమ స్థానం ఉంది. తెలుగు సాహిత్యంలో ఎందరో మహానుభావులు నాటక రచనకు పూనుకొని వారి రచనల ద్వారా సమాజంలో గొప్ప మార్పును తెచ్చారు. ఆ మహామహుల కోవకు చెందిన వారు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు. 20వ శతాబ్దంలో తెలుగు సాహిత్యాన్ని ఉర్రూతలూగించిన మాన్యులు విశ్వనాథవారు.

“మరల ఇదేల రామాయణం అని ప్రశ్నించిన సమాజానికి ఈ ప్రపంచం తినుచున్న అన్నమే తినుచున్నది. చేసిన సంసారమే చేయుచున్నది. తలచిన రామునే నేను తలచుచున్నాను. నా భక్తి రచనలు నావి, అని ఘాటుగా, ధీటుగా సమాధానం చెప్పిన మహనీయులు విశ్వనాథ.

<u>కవికాలాదులు:–</u> విశ్వనాథ వారు క్రీ.శ.1895వ సంవత్సరంలో కృష్ణా జిల్లా నందమూరులో జన్మించారు. పార్వతి, సోభనాద్రులు వీరి తల్లిదండ్రులు. తిరుపతి వేంకటకవులు వీరి గురువులు. తెలుగులో నూట ఇరవైకి పైగా రచనలు చేసిన ఘనులు వీరు. వీరి రచనలను 1. నవలలు 2. పద్యకావ్యాలు 3. నాటకాలు 4. విమర్శలు 5. ఇతరములు అని ఐదు రకాలుగా విభజించవచ్చు. వీరి నవలల్లో వేయిపడగల తెలుగు సాహిత్యంలోనే అత్యున్నత స్థానాన్ని పొందింది. శ్రీమద్రామాయణ కల్ప వృక్షం అనే పద్యకావ్యానికి అత్యంత గౌరవప్రదమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. కవి సామ్రాట్, పద్మభూషణ, కళాప్రపూర్ణ వీరి బిరుదు.

తెలుగు సాహిత్యంలో తనదైన శైలిని నిర్మించి గొప్ప కవిగా, కవులలోనే అగ్రస్థానంలో నిలిచిన విశ్వనాథ నాటకాలను పౌరాణిక మరియు సాంఘిక నాటకాలుగా విభజించవచ్చు. ఆ పౌరాణిక నాటకాల్లో ఒకటి ‘నర్తనశాల నాటకం’.

<u>ఇతివృత్తం:–</u> ఆంధ్ర మహాభారతంలో తిక్కన ప్రణీతమైన విరాట పర్వంలోని కీచక వధ ఘట్టాన్ని స్వీకరించి విశ్వనాథ నర్తనశాల నాటకాన్ని రసరంజితంగా రచించారు. పాండవులు అజ్ఞాత వాసంలో విరాట మహారాజు కొలువులో ఉన్నప్పుడు మాలిని అనే మారు పేరుతో ద్రౌపది సైరంధ్రిపుర స్త్రీ వేషంలో సుదేష్ణకు సేవలు చేస్తూ

ఉంటుంది. అప్పుడు కీచకుడు తనకు వరసకు అక్క అయిన సుదేష్ణను చూడటానికి వస్తాడు. అక్కడ ఉన్న ద్రౌపదిని చూసి మోహిస్తాడు. సుదేష్ణ మధిర తీసుకురమ్మని సైరంధ్రిని కీచకుని ఇంటికి పంపుతుంది. కీచకుడు ఆమెను తరుముతూ వచ్చినప్పుడు ఉత్తరద్వారా విషయాన్ని గ్రహించిన యుధిష్ఠురుడు భీముని పంపి కీచకుడిని వధింపజేసాడు. ఇది విశ్వనాథ నర్తనశాలలోని ఇతివృత్తం.

పాత్రచిత్రణ:- విశ్వనాథవారి రచనలోని పాత్రలను, 1) ప్రధాన పాత్రలు 2) ఉప పాత్రలు అని రెండు విధాలుగా చెప్పవచ్చు. ఈ నాటకంలో ప్రధాన నాయకుడు కీచకుడు. కీచకుడు, భీముడు, ద్రౌపది ప్రధాన పాత్రలు. సుదేష్ణ, విరాటరాజు, ధర్మరాజు, (కంకు భట్టు) సభాసదులు, వల్లకి, శారద్వదుడు, ఉత్తంతంత్రిపాలుడు మొదలగునవి ఉపపాత్రలు తొమ్మిది అంకాల నాటకం ఇది.

కీచక పాత్ర:- విశ్వనాథ నర్తనశాల నాటకంలోని ప్రతి పాత్రని సన్నివేశానికి, మనోభావాలకు తగిన విధంగా చిత్రించారు. కీచకుని పాత్రను తీర్చిదిద్దిన విధానం గొప్పది. కీచకుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు. సుదేష్ణ ఎంత మందలించినా వినడు. ద్రౌపదితో తన ప్రేమను వ్యకత పరుస్తాడు. నా భర్తలు గంధర్వులు. ఐదుగురు మహాబలశాలులు. వాయు సమానులు. నాపై ఈగ వాలనీయరు అని చెప్పి భయపెట్టదానికి ప్రయత్నిస్తుంది. ఆమె మాటలకు జవాబుగా

“నన్నెందలకు భయపెట్టెదవు?
కనరాక రిపుల నొంచెదు
ననుంగుండొకరుండచేయుండంతియ నాక
న్గొనల విరియించు రక్తిమం
గనుంగొనిన దాక బ్రదుక గలదె రిపులకున్”

నన్నెందుకు అనవసరంగా భయపెడతావు. నా శత్రువులను ప్రశంశిస్తావు. కానరాని శత్రువుని చూపి భయపెడతావు. నన్ను చూస్తే చాలు శత్రువు ఒక్కడు కూడా బ్రతకడు అని తనను తాను ప్రశంసించుకొంటాడు.

“ఓయి ఎంతటి తెలివి మాలిన వాడవు. దాసీ సాంగత్యము ఆయువు క్షీణింప జేస్తుంది” అని ద్రౌపది పలికిన దానికి

“నీ యురోజాగ్రము నందు నిదురలోన
మృత్యుదేవత నైన రానిమ్ము నాకు
భయము లేదే మృగాక్షి! యీ భావము వలనం
గలుగు లాభ మా పూర్వమే కలిగియుంట”

ఆయువు తగ్గినా పరవాలేదు. ఉన్న జీవితం చాలు. నిన్ను పొందుకోవాలేగాని వృత్యు దేవత వచ్చినా

నాకు భయం లేదు. అని తన మనస్సులోని దృఢ నిశ్చయతను, ద్రౌపతిపై తనకున్న ప్రేమ అభిమానాన్ని వ్యక్త పరుస్తాడు. "మహా అగ్నిని చూసి ఫలమని భ్రమిస్తున్నావు" అన్న ద్రౌపది మాటలకు "చెలీ దయ చూడము నీ శరీర స్పర్శ చేతనే పులకింత బ్రహ్మానందము పొందు నాకేల దూర దూరము పోయెదవు" అని తన కోరికను తెలిపాడు. ఆ వ్యామోహమే ఎందరు తనకి నీతి తెలిపినా వినకుండా చేసింది.

విశ్వనాథ రచనలో కీచకుడు గొప్ప ప్రేమికుడు. మృదు స్వభావిగా కనిపిస్తాడు. అంతేకాదు స్త్రీలోలుడు కూడా కాదు. స్త్రీలోలుడైతే తన పరిచారక తనకు అలంకరణ చేయడానికి వస్తుంది. (నర్తనశాలకు వెళ్ళబోయే ముందు) ఆమె కీచకుని అలంకరించబోగా వద్దు మగనాలివి. నన్ను ముట్టుకోవద్దు" అని ఆమెకి ఒక ముత్యాల హారమిచ్చి పంపిచాడు. మరి అటువంటి కీచకుడు ద్రౌపది విషయంలో ఎందుకు తొందర పడ్డాడు. అనేకులు హెచ్చరించినా వినలేదు? అంటే కేవలం అతనికి ద్రౌపదిపై ఉన్న ప్రేమ, ఆమె అందానికి ముగ్ధుడయ్యాడు. వ్యామోహపడ్డాడు. ఆ వ్యామోహం అతన్ని తొందర పెట్టింది.

"కామాతురాణాం నభయం నసిగ్గు" అని పెద్దలు చెప్పిన విధంగా కామ ఆతురత అతన్ని బంధించి వేసింది. నర్తనశాల సంకేత స్థలంగా ద్రౌపది చెప్పిన సమయంలో కూడా అతనిలో అనుమానం రేకెత్తింది. ఈమెకి నిజంగా నాపై ప్రేమ ఉందా? నిజంగా ఒంటరిగా వస్తుందా? గంధర్వులను వెంటబెట్టుకొని వస్తుందా? అని అనేక విధాల ప్రశ్నలు తన మనస్సులో పుట్టినా వాటన్నింటిని కోరిక ప్రక్కకి నెట్టేసింది.

తను చేస్తున్నది తప్పు. నర్తనశాలకు వెళ్ళకుండా ఉండాలి అనుకుంటాడు. కాని తనకు మాటిచ్చాను. వెళ్ళాలి. అక్కడికి వెళ్ళి తను చేసిన దానికి పశ్చాత్తాప పడాలి. క్షమాపణ అడగాలి అనుకుంటాడు. చివరికి అక్కడకి వెళ్ళాక నా మనస్సు అగుతుందా? నేను ఎంత సింహబలుడినైనా నా ప్రవర్తన వల్ల ఇప్పటికే నన్ను జనులు దూషిస్తున్నారు. అని తన మనసులో బాధపడతాడు. కాని ద్రౌపది అందం అతన్ని ఆకర్షించింది. పూర్తిగా వశపరచుకుంది. తిక్కనగారు అన్నట్లు ద్రౌపది అందం అనే ఉచ్చులో పడిన జింకలాగ విలవిల లాడాడు. చివరికి నర్తనశాలలో భీముడి చేతిలో ఘోర మరణం చవిచూశాడు.

<u>**ముగింపు:-**</u> విశ్వనాథ సత్యనారాయణగారు నర్తనశాల నాటకంలో కీచకుని పాత్రను కొంత విలక్షంగా తీర్చిదిద్దారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

గీతకార్మిక స్త్రీల కథలు సామాజిక విశ్లేషణ

ఎస్.శిల్పారాణి,
పరిశోధక విద్యార్థి,
తెలుగుశాఖ,
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

భారతదేశ ప్రగతికి మూలస్తంభాలు చేతివృత్తులు. భారతీయ సాహిత్యంలో చేతివృత్తుల సాహిత్యానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రాచీన సాహిత్యంలో చేతివృత్తుల ప్రస్తావనలేని గ్రంథాలు తక్కువనే చెప్పాలి. ఆదిమకాలం నుండి చేతివృత్తుల వారికి సమాజంలో మంచి గౌరవమే ఉంది. కారణాలేవైనా కానీ అది క్రమేణ తగ్గుకుంటూ వచ్చింది. ఇప్పటికీ ఎన్నో లక్షల కుటుంబాలు చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఈ ప్రపంచీకరణ నేపథ్యంలో చేతివృత్తుల పరిస్థితి మరింత విషమించింది. ఆ క్రమంలోనే చేతివృత్తులపై బలమైన, పదునైన సాహిత్యం వెల్లివిరిసింది.

19వ శతాబ్దం నుండి సమాజంలో ఆధునిక భావాలతో కూడిన సాహిత్యం రావటం మొదలైంది. ప్రధానంగా ఉద్యమధోరణితో ఈ ఆధునిక సాహిత్యం బహుముఖీనతని సంతరించుకుంది. సంఘ సంస్కరణోద్యమ సాహిత్యంతో మొదలై, నేటివరకూ ఎన్నో శాఖలుగా విస్తరించి ఆధునిక గద్య సాహిత్య ప్రక్రియలకు చేరుకుంది. ఈ క్రమంలో వచ్చినదే కథా సాహిత్యం. ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో ఇది గొప్ప ప్రాధాన్యతని కలిగివుంది. ప్రాచీన సాహిత్యంలో గుణాఢ్యుని ‘బృహత్కథ’ దగ్గర నుండి ఈ కథా సంప్రదాయం కనిపిస్తుంది. ఆనాటి కథా స్రవంతిలో సాగిన కథకంటే, నేటి ఉద్యమ నేపథ్యంలో సాగుతున్న కథకి వస్తురీత్యా విశేష ప్రాధాన్యత, విస్తృత నేపథ్యం ఉన్నాయి. ఈ సందర్భంలోనే అస్తిత్వాన్ని కాపాడుకొనే ఎన్నో కథలు వెలువడ్డాయి. అందులో గీత కులస్తుల కార్మిక నేపథ్యంతో తమ జీవితాన్ని చిత్రించిన కథలెన్నో వచ్చాయి. అందునా ప్రత్యేకంగా గీత కార్మిక స్త్రీల జీవితాన్ని విశ్లేషించిన కథలు కూడా రావటం విశేషం. ఈ కథల్లోని గీతకార్మిక స్త్రీల జీవితంలో ఎదుర్కొన్న సమస్యల్ని, అవమానాల్ని, వారిపై లైంగికంగా జరుగుతున్న దాష్టీకాన్ని విశ్లేషించే ప్రయత్నమే ఈ పత్రం ఉద్దేశం.

గీతకార్మిక స్త్రీల కథలు మరింత ఎక్కువగా రాకపోయినా వచ్చిన వాటిలో ప్రధానంగా వారి సమగ్ర జీవిత చిత్రణని విస్తృతంగా వివరించటం కనిపిస్తుంది. ఈ కథా సాహిత్యం ప్రధానంగా కథా సంకలనాల్లో, సాహిత్య పత్రికల్లో కనిపిస్తుంది. ప్రాచీన సాహిత్యంలో గీతకార్మిక స్త్రీలపై వచ్చిన సామెతల్ని ఆధారం చేసుకుంటే వారికి సాహిత్యంలో వున్న ప్రాధాన్యత తెలుస్తుంది. కథా సాహిత్య ప్రక్రియలో వారిపై ఇప్పుడిప్పుడే కథలు రావటం మొదలైంది. వారి జీవిత విధానానికి సంబంధించిన కథలు విస్తృతంగా వచ్చి, వివిధ కోణాల్లో సమగ్ర సమాచారం చరిత్రకు అందవలసిన అవసరం ఎంతైనా ఉంది.

గీతకార్మిక స్త్రీల కథా సాహిత్యాన్ని పరిశీలిస్తే ప్రధానంగా నాలుగు కథలు కనిపిస్తున్నాయి. అవి వరుసగా నారిగాని బతుకు, కుండబద్దలు కొడత, ఊరుమ్మడి బతుకు, కులవృత్తి. ఇవన్నీ ప్రధానంగా గౌడుల కులవృత్తి అయిన ‘కల్లు’ని అమ్మే సందర్భంలో స్త్రీల సామాజిక స్థితిగతుల్ని ఆధారంగా చేసుకొని సాగినవి. ఈ నేపథ్యంలో ఒక్కొక్క కథని ప్రత్యేకంగా పరిశీలిద్దాం.

నారిగాని బతుకు: రచయిత గూడూరి సీతారం. నారిగాని బతుకు అనే ఈ కథ ప్రధానంగా కల్లు అమ్మే స్త్రీలపై జరిగే లైంగికదాడులను తద్వారా సంసారం విచ్ఛిన్నమయ్యే పరిస్థితుల్ని ప్రధాన ఇతివృత్తంగా చేసుకొని సాగిన రచన. ఇందులోని నారయ్య, తనకొడుకు గౌరయ్య, కోడలు, నారయ్య భార్య ఎల్లి, కమ్మరి బాలిగాడు వంటి పాత్రల చుట్టూ తిరుగుతుంది. ఈ కథాంశం.

నారయ్య ఎంతో కష్టజీవి. ఆత్మాభిమానం కలవాడు. కల్లు గీయటంలో వున్న కష్టాన్ని తెలిసినవాడు. స్త్రీల చేత కల్లు అమ్మించటం వల్ల వచ్చే సమస్యలు, తద్వారా ఉత్పన్నమయ్యే వదంతులు, ఒంటరిగా కల్లు అమ్మే స్త్రీలపై తాగుబోతులు చేసే దాడులు వంటివన్నీ నిత్యజీవితంలో తన స్వానుభవంలో ఎరిగిన విషయాలు. అందుకే తన కొడుకైన గౌరయ్యని, కోడలితో కల్లు అమ్మించవద్దని వేడుకుంటాడు. కానీ ఇవేవి తెలియక, తండ్రి మాటని లెక్కచేయని గౌరయ్య మాత్రం తన కల్లు త్వరగా అమ్ముడుపోవాలి, ఎక్కువగా అమ్ముడుపోవాలి అనే తలంపుతో భార్యనో వ్యాపార సాధనంగా ఉపయోగిస్తాడు. ఫలితంగా తన భార్యపై జరిగిన లైంగికదాడితో బుద్ధి తెచ్చుకుంటాడు.

ఈ కథని రచయిత "కండ్లు మూసి తెరిసే వరకే అయిపోయింది. నారిగాని కోడలు కల్లు అంచుతుండగ అంచుతుండగనే, చేతిలోని ఆకును కింద పారేసి దాని కొంగు వట్టి గుంజిండు కల్లు తాగెటోడు అది లబ్బ లబ్బ మొత్తుకుంది"- అనే వాక్యంతోనే మొదలు పెడతాడు. ఈ కథలోని రచయిత చెప్పదలచుకొన్న విషయాన్ని సూటిగా చెప్తాడు. మొదటి వాక్యం ద్వారానే కథలోని చెప్పబోయే విషయమంతా పాఠకునికి అవగతమయ్యే అవకాశం ఉంది. రచన శైలి కూడా క్రమానుగతంగా ఎటువంటి అస్పష్టత లేకుండా హాయిగా సాగుతుంది. ఈ కథ ద్వారా రచయిత ఒక చైతన్యాన్ని రగిలించే ప్రయత్నం చేశాడు.

నారయ్య జీవితం ద్వారా గౌడస్త్రీల సామాజిక పరిస్థితులు, దయనీయ జీవితాన్ని చిత్రిస్తాడు. నారయ్య మొదటి భార్య మరణం తర్వాత సమాజంలో వచ్చిన వదంతులు, రెండవ భార్య కల్లు అమ్మేటప్పుడు కల్లుతాగే వారితో చనువుగా ఉండటం, తాను పెద్ద మనిషిగా ఉండటంవల్ల ప్రభుత్వ పన్నులు ఊరి మీద వసూలు చేస్తే ఆ సొమ్ముతో రెండవ భార్య 'ఎల్లి' కుమ్మరి బాలిగానితో వెళ్ళిపోవటం, మూడో భార్యని కూడా తన ముందే ఒక తాగుబోతు చేయి పట్టుకోవటం వంటి విషయాలు నారయ్య సహించలేకపోతాడు. ఈ పాత్ర ద్వారా రచయిత సమాజంలో గౌడస్త్రీపై జరుగుతున్న దౌర్జన్యాన్ని, దాష్టీకాన్ని చెప్తూనే ఒక చైతన్య వికాసాన్ని కలిగిస్తూ సూటిగా సూచన చేస్తున్నాడు. భార్యల్ని వ్యాపార సాధనాలుగా వాడుకునే గౌరయ్యలాంటి వారిని నారయ్య జీవితం ద్వారా సంసారాల్ని నాశనం చేసుకోవద్దు, అనర్థాలు తెచ్చుకోవద్దని ఈ కథ ద్వారా హెచ్చరిస్తున్నాడు రచయిత.

కుండబద్దలు కొడత: ఆధునిక తెలుగు సాహిత్యంలోని గొప్ప కవి, రచయిత, విమర్శకుడు, దళిత బహుజన రాజ్యాధికారాన్ని కోరే మానవీయుడు బోయజంగయ్య. గౌడుల సామాజిక పరిస్థితుల్ని, సంఘంలో వారికున్న నేపథ్యాన్ని, వారిపై జరుగుతున్న దౌర్జన్యాన్ని మనసులో వుంచుకొని చేసిన అపూర్వ కథా సృష్టే కుండబద్దలు కొడత అనే కథ.

ఇందులోని ప్రధానాంశం కల్లు అమ్మే గౌడస్త్రీ పై జరిగే లైంగికదాడిని గురించి చెప్పటమే అయినా కథలో రంజింపజేసే విషయాలు చాలా వున్నాయి. ఇది కేవలం గౌడస్త్రీకి జరుగుతున్న దౌర్జన్యమే అని నేననుకోను. ఇందులో దొరలు సామాజికంగా దళిత బహుజనులపై ప్రధానంగా సాగిస్తున్న అరాచకంగా తోస్తుంది. అధికార గర్వంతో మదమెక్కి ఊరిపైపడి దొరలు వంశపారపర్యంగా చేస్తున్న దౌర్జన్యానికిది ఉదాహరణగా నిలుస్తుంది. దొర కొడుకులు కల్లుతాగటానికి వచ్చి కల్లు వంపుతున్న గౌడస్త్రీపై తాగిన మత్తులో చేసిన దాడి, దాన్ని ఊరి పెద్దలుగా దొరలు, తమ అనుచరులు చేస్తున్న దారిమళ్లింపు చర్యని గట్టిగా ఎదిరించి నిలబడి, తరతరాలుగా చేస్తున్న దోపిడీల వరుసక్రమాన్ని ఒక స్త్రీ ద్వారా చైతన్యమంతంగా చెప్పిస్తాడు. దొర వ్యవస్థపై చేసిన సామాజిక తిరుగుబాటుగా ఈ కథాంశం కనబడుతుంది. ఇందులోని రాముడు, రంగమ్మ, రాముడితల్లి, దొరలు వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి వారి కుమారులు ప్రధానపాత్రలు.

గీతవృత్తి ద్వారా సంసారాన్ని నెట్టుకొస్తున్న రాముడి తండ్రి చెట్టుపై నుండి కిందబడి మరణిస్తాడు. సంసార బాధ్యతల్ని మీదేసుకొని చైతన్య శంఖారావం పూరించి, పట్టుదలతో ఆత్మగౌరవాన్ని నిలుపుకోటానికి, పొట్టపోసుకోటానికి తన భార్యే చెట్టులెక్కటం నేర్చి, కల్లుతీసి అమ్ముకుంటూ బతుకీడ్చుతుంది. తర్వాత తన కొడుకు రాముడు తల్లి కష్టాన్ని గ్రహించి, తానే కల్లుగీత నేర్చుకుంటాడు. కొన్నాళ్లకి రంగమ్మని వివాహం చేసుకొని హాయిగా కాలంవెల్లదీస్తుంటాడు. రాముడు కల్లుగీసి గంగమ్మతో కల్లు అమ్మిస్తుంటాడు. ఈ క్రమంలోనే దొరల కొడుకులు రంగమ్మపై లైంగిక దాడికి ప్రయత్నించి, పారిపోతారు. దీనితో పంచాయితీ పెట్టించి దోషుల్ని శిక్షించాలన్న వాదనతో ఈ కథ సాగటం, దొరబిడ్డైనా శిక్షార్హుడేనని దొరలకి ఎదురు తిరగటం ఇందులోని ప్రధానాంశం.

రాముడి తల్లి ఇందులోని ప్రధానపాత్ర. ఈ పాత్ర ద్వారానే రచయిత దొరల్ని ఎదిరించే ప్రయత్నం చేయిస్తాడు. "చూడుర్రి! మీరు సికిత్స సేయకుంటే నేను కుండబద్దలు కొడత. నలభయేండ్ల నుండీ నా కడుపల దాగినయన్నీ కక్కేస్తా అప్పుడు సూడు ఎన్ని సంసారాలు గంగపాలు కావాల్నో"– అని గుండె చరుచుకుంటూ అంటుంది రాముడి తల్లి. ఇక్కడ రాముడి తల్లి వారసత్వంగా దొరలు చేస్తున్న దోపిడీని కళ్ళార చూసి, ఏమి చేయలేని నిస్సహాయురాలిగా ఉండి, సందర్భాన్ననుసరించి ఆ విషయాల్ని కుండబద్దలు కొట్టినట్లు దొర వ్యవస్థని, వారు చేసిన దాష్టీకాన్ని బయటపెట్టి, సమాజాన్ని చైతన్య పరిచే వారధిలా కనిపిస్తుంది. దొరలకు ఎదురు నిల్చిన ఇటువంటి వారిని నిరోధించటానికే దొరల అనుయాయులున్నది.వారు ఈ మాటల్ని పూర్తిగా వ్యతిరేకిస్తారు. ఆ సందర్భంలో "పేదోని పెండ్లాం అందరికీ మరదలు! మీ ఇండ్లలో ఆడోళ్ళకు ఇట్ల జరిగితే ఊకుంటారా?" అని నిలదీయటం ద్వారా దొరల్ని, వారి అనుయాయుల్ని కొంత ఆలోశింపజేసే విధంగా, వారి పెద్దరికాన్ని ప్రశ్నించే విధంగా, వారికి జరిగిన అన్యాయాన్ని పరిశీలించాలని వేడుకున్నట్లుగా ఉంది. వేడుతూనే "మీ ఆడోళ్ళందరూ పతివ్రతలేనయే! ఈ ఊరు సంగతి, వూళ్లోళ్ల సంగతి నాకు బాగనే ఎరుక. ఏ తాటికల్లు ఏ దొరసానికి ఏ జీతగాడు మోసిండో, ఏ జీతగాడు తాగిన పైకం కింద ఏ దొరసాని ఎన్ని గింజలు కొలిసిందో అన్నీ ఈ పొట్టలో వున్నాయి. ఏతలప్పుడు, కోతలప్పుడు, నాట్లప్పుడు ఎవరెవరు ఎవరెవరికి కల్లు పోపిచ్చింన్రో, ఎవరి పురుడు ఎవరు చేయించేదో చెప్పితే, ఎందరి పుటకలు బయట పడతాయో చూడండ్రా!" అని

తన ఆర్తిని వ్యక్తం చేయటం లోపల దొరల భార్యలు అక్కడ పని చేసే జీతగాళ్ళని ఏ విధంగా వాడుకుంటారో, దొరల భార్యల పాతివ్రత్యాన్ని, దొరసానులు జీతగాళ్ళతో రహస్యంగా సాగించే వ్యవహారాలన్నీ వివరిస్తాననటం దొరల పరువు ప్రతిష్ఠల్ని మంట గలిపే హెచ్చరింపు చర్యగా కనిపిస్తుంది. తొలుత దొరల్ని న్యాయం అడుక్కున్న రాముడి తల్లి తర్వాత తర్వాత దొరల్ని హెచ్చరిస్తూ చేసిన వ్యాఖ్యలికి దొరలు వెనుకడుగు వేస్తారు. ప్రజలు సంభ్రమాశ్చర్యాలికి గురై, దొరలపై వ్యతిరేకతని పెంచుకుంటారు. ఇదంతా చూస్తున్న రాముడు మాత్రం దొరల కొడుకులపై మరింత కోపంతో తన పదునైన గీతకత్తి తీసుకొని వారు ఆముదం చెట్లవైపు పారిపోయారన్న విషయాన్ని పిల్లవాడి ద్వారా తెలుసుకొని ఆ వైపుగా పరుగుతీస్తాడు. ఇదంతా పల్లెటూళ్ళలో సాధారణంగా జరిగే విషయమే అయినా రచయిత చిత్రించిన తీరు ఈ కథకు ప్రాణకందంగా నిలుస్తుంది.

ఊరుమ్మడి బతుకు: ప్రముఖ నవల, కథా రచయిత కాలువమల్లయ్య తన రచనల ద్వారా దళిత బహుజనుల్ని సంఘటితం చేసి చైతన్యపరిచే రచయిత. ఇతడి "ఊరుమ్మడి బతుకు" కథ. తెలంగాణాలోని గౌడుల జీవన స్థితిగతుల్ని వివరిస్తుంది. మద్యపాన నిషేదం తర్వాత గౌడుల ఆర్థిక స్థితిగతులు, గౌడ స్త్రీలపై జరిగిన దాడులు వివరించటంతోపాటు చేతివృత్తుల ఆధారంగా జీవించే వారు ఎన్ని కష్టాలు పడుతున్నారో, వారికి ప్రభుత్వం అందివ్వాల్సిన చేయూతని తెలియజేయటం. అలాగే బి.సి. కులాల్లో పెత్తందార్లని కులాల్ని కలిపి రిజర్వేషన్లు దోపిడీ చేయాలనుకునే ఉద్దేశాన్ని తెలపటం కూడా రచయిత ఉద్దేశంగా కనబడుతుంది.

నర్సయ్య అనే గీత కార్మికుడు తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లని భరించి కాలం వెల్లదీస్తుంటాడు. అతడి తర్వాత అతని కొడుకు బాలగౌడ్ ఆ గీతవృత్తిని చేపడతాడు. ఇతడు తీసిన కల్లును అమ్మటానికి తన భార్య సరోజని నియోగిస్తాడు. సరోజ కొంచెం తెలివి, ఆత్మాభిమానం గలిగిన స్త్రీ. కల్లు తాగటానికి వచ్చిన వాళ్ళు తన అందం గురించి, తన వస్త్రాల గురించి మాట్లాడినప్పుడు "కుమ్మరోల్లు కుండలమ్ము కుంట బతుకతుండ్రు- మేం కల్లమ్ముకుంట బతుకుతున్నం... కాని ఒళ్ళమ్ముకుంట బతుకతలే"... అని దిమ్మదిరిగే సమాధానం చెప్పటంలో వృత్తికులాలను వరుసగా చెప్పి తర్వాత తమ వృత్తిని గురించి చెప్పటం నిజంగా ఆమె ఆత్మాభిమానానికి, మూర్తిమత్వానికి నిదర్శనం. ఈ విషయాన్ని గమనిస్తున్న నర్సయ్యకి ఒకింత ఆనందం కలిగినా గౌడ స్త్రీలు కల్లమ్ముకునే సందర్భంలో దొరలు, పటేళ్ళ చేతిలో పడి నలిగిపోయిన వైనాన్ని గుర్తు చేసుకోవటంలో సమాజానికి ఆ దౌర్జన్యాల్ని గురించి చెప్పకనే చెబుతున్నట్లుంటుంది. ఆడవాళ్ళు కల్లు అమ్మటం మొదట్నుంచే ఉంది. ఆడవాళ్ళని చూస్తూ ఎక్కువగా కల్లు తాగటం కూడా కనిపిస్తుంది. కానీ నీతిగా వున్న స్త్రీలు కూడా "దొరలు, పటేండ్లు, దేశ్‌ముఖ్‌ల లాంటి వాళ్ళ నెదిరించలేక కొన్నిసార్లు స్త్రీలు లొంగిపోవాల్సి వచ్చేది. ఇంటికి కల్లు తీసుకెళ్ళిన స్త్రీలను దొరలెన్నోసార్లనుభవించేవారు. ఎవరైనా ఇలాంటివి పట్టించుకున్నా కల్లమ్ముకునే వాళ్ళకేం నీతని తేలికగా తీసుకునేవారు"- అని చెప్పటంలో గౌడ స్త్రీల జీవనపోరాటాన్ని గమనించవచ్చు.

తర్వాత బాలగౌడ్ ఇంటికొచ్చి కల్లుతాగుతున్న కొందరు మద్యపాన నిషేదంలో భాగంగా కల్లుని కూడా నిషేదిస్తే బాగుంటుందని సంభాషించుకుంటున్న సందర్భంలో కల్లు కులవృత్తని, మద్యపానం

వల్ల జీవితాలు నాశనమవుతాయని, అవన్నీ సంపాదనే ధ్యేయంగా సాగుతున్న వ్యాపారాలని బాలగౌడ్ అంటాడు. కల్లుగీత వల్ల సంపాదన ఉండదని, బతుకుదెరువు కోసమే ఉన్న ఈ వృత్తిపై ఎన్నో వేల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయన్న సత్యాన్ని వివరిస్తాడు. “దీన్ని బందుజేత్తె వేలకొద్ది కుటుంబాలు బజార్నపడుతాయి. కల్లమ్ముకొని లక్షలు సంపాదించినవాన్ని చూపెట్టుండ్రి. ఏదో బట్ట పొట్టకు గడుత్తది. ఇదో వృత్తిగ వుంది కాబట్టే బందుజేస్తలేరు” అని కల్లు అనేది వృత్తి సంబంధమైనది, దీనిపై వేలకుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని వివరిస్తాడు.

అలాగే కల్లు తీయటంలోని ఉన్న కష్టాన్ని గురించి వివరించే సందర్భంలో తాడిచెట్లక్కటంలోవున్న కష్టం, ఆ క్రమంలో మోకు ఒరుసకపోయి చేతులు, కాళ్ళు కాయలు గాయటాన్ని, ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు ప్రాణాలరచేత బట్టుకొని ఉండటాన్ని చెట్లెక్కే వారి ఆరోగ్య పరిస్థితి కూడా బాగుండాలని ఇలా వరుసగా కల్లుగీయటంలో వున్న కష్టమంతా వివరిస్తాడు. ఎంతటి శ్రమకోర్చితే తమ కడుపునిండుతుందో తెలియజేస్తాడు. ఈ సందర్భంలోనే “పేదోని పెండ్లాం అందరికీ మరదలన్నట్టే చేసిరి. కొందరికి మా ఆడోల్లు కల్లువంచకుంటె లోపలికే పోకపాయె. ఇన్నవమానాలు, కష్టాలు పడుకుంట ఈ పని జేసుకుంట సుఖపడ్తలేం....గివ్వన్నెందుకు ఎవ్వలు తాగకుంటె కల్లు గీసెటోల్లెవ్వల్లు? మాకేమన్న పనిజూపి గవర్నమెంటు గిదన్ని బందు జేసుకోనియ్యి కాదంటున్నమా?”– అని ఇంత కష్టాలు పడి గీసినా మాకు పొట్ట నిండటం లేదు. పైగా మా ఆడవారికి అవమానాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏదైనా దారి చూపితే ఇన్ని కష్టాలు పడవలసిన అవసరం లేదని బాలగౌడ్ వివరిస్తాడు. ఆ తరువాత చేతివృత్తులకి ఆదరణ కరువవటాన్ని చాకలి స్త్రీ అన్నం ఆదుకోవటం ద్వారా తెలియజేస్తాడు. అలాగే రిజర్వేషన్లు వచ్చాక బి.సి.ల్లో కొందరు పై కులాల వారిని కలిపే కుట్ర చేస్తున్న సందర్భాన్ని కూడా ఇక్కడ వివరించటం కనిపిస్తుంది. మొత్తం మీద రచయిత గీతవృత్తిలో వున్న స్త్రీ పురుషుల ప్రధాన సమస్యల్ని వివరిస్తూనే, వారిని చైతన్యపరిచే రిజర్వేషన్లలో కూడా జరిగే దౌర్జన్యాల్ని గురించి తెలియజేయటం కనిపిస్తుంది.

కులవృత్తి: రచయిత నేరెల్ల శ్రీనివాస్ గౌడ్. ఈ కథలోని సారంశం కూడా స్త్రీ పై జరిగే లైంగిక దాడే అయినా, కల్లు అమ్మే స్త్రీలు కల్లు తాగేవారితో చనువుగా మాట్లాడటం వల్ల కూడా వచ్చే సమస్యల్ని, పటేల్ లాంటి వారి కామానికి బలయ్యే గౌడ స్త్రీ జీవితాన్ని, అలాగే కల్లుగీసే పురుషుడు భర్తగా పొందిన స్త్రీ ఎదుర్కొనే సమస్యల్ని, సమాజంలో తనకున్న చులకన భావాల్ని అతిసున్నితంగా వివరించటం కనిపిస్తుంది. విజయలక్ష్మి, నర్సవ్వ, వెంకటిగౌడ్, ధర్మన్న పటేల్ వంటివి ఇందులోని ప్రధానపాత్రలు.

కల్లుతాగటానికి వచ్చిన వారితో కల్లమ్మే నర్సవ్వ నవ్వుతూ మాట్లాడిందన్న ఆరోపణతో, తనపై అనుమానంతో భర్త విడాకులివ్వటం కథా ప్రారంభంలోనే జరుగుతుంది. తర్వాత నర్సవ్వ కూతురు విజయలక్ష్మి పెరిగి పెద్దదై వెంకటిగౌడ్‌ను వివాహం చేసుకుంటుంది. తర్వాత ఆమె కల్లు అమ్మటం ప్రారంభిస్తుంది. తనపై కన్నేసిన ధర్మయ్య పటేల్ తన ఇంటికొచ్చి కల్లివ్వాల్సిందిగా చెబుతాడు. కల్లు తీసుకొని ధర్మయ్య పటేల్ ఇంటికి వెళ్లిన విజయలక్ష్మిపై లైంగిక దాడి చేస్తాడు. అది ఎంత మాత్రమూ నచ్చని విజయలక్ష్మి పెద్దగా ఆర్తనాదం చేస్తూ “రావద్దు సారూ... దగ్గర్కి రావద్దు సారు... మీ అసుంటి

రాచ్చసుల వల్లే మా అసుంటి కొందరాడోళ్ళు కల్లే అమ్మడం లేదు. కొందరాడోళ్ళ జీవితమే నాశనమైపోయింది"– అని ధర్మయ్య పటేల్ లాంటి రాక్షసుడి రాక్షతత్వానికి బలవుతున్న వారి జీవితక్రమాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంలో రచయిత కల్లు అమ్మే స్త్రీలను గురించి ఎదుటివారు ఎలా చులకనగా మాట్లాడుకుంటారో తెలియజేస్తాడు. అంతర్లీనంగా కల్లు అమ్మటం అనేది వారి కులవృత్తి దానిపై ఆధారపడి జీవిస్తున్నారేగానీ, వారికి మనసుంటది వారికి ఆత్మాభిమానం ఉంటుందనే విషయాన్ని చెబుతాడు. ఈ క్రమంలోనే కల్లుగీయటంలోవున్న కష్టాల్ని, గీతకార్మికుల భార్యలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల్ని చూపుతాడు. 'గౌడ స్త్రీ రోజులో మూడుసార్లు ముండరాలు, మూడుసార్లు ముత్తైదువ' అనే సామెతని బట్టి గౌడ స్త్రీకి సమాజంలో వున్న గౌరవం ఎలాంటిదో ఈ కథ ద్వారా తెలియజేయటమే రచయిత ఉద్దేశం.

పై నాలుగు కథల్ని పరిశీలించినప్పుడు గీత కార్మిక స్త్రీలపై జరుగుతున్న దాడులు, అవమానాలు, అనుమానాలు ఒక ఎత్తయితే, సామాజికంగా తన బాధ్యతని గుర్తు చేస్తూ సమాజంలో తను ప్రవర్తించవలసిన తీరును చైతన్యీకరించటం రచయితల అంతర్లీనత. ఈ కథల్లోని భావం ఒక్కటే అయినా కథా కథనరీతిలో ఎంచుకున్న మార్గాలు వేరు. మార్గమేదైనా గౌడ స్త్రీలలో చైతన్యాన్ని కలిగించటం వీరి ప్రధానోద్దేశంగా కనబడుతోంది. కల్లు అమ్మటం ద్వారా అటు సమాజంలోనూ, కొంచెం చనువుగా మాట్లాడటం వల్ల ఇటు ఇంట్లోనూ గౌడ స్త్రీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని వివరించటం పై కథల్లో కనిపిస్తుంది. కానీ సమాజం గౌడ స్త్రీలు కల్లమ్ముకోవటం వలన ఒక చులకన భావాల్ని ఏర్పరుచుకున్నదని, వారిపై లేనిపోని అపవాదులు వేయటం ఎంత వరకు సమంజసమని, వారు కూడా మిగతా స్త్రీల వంటి వారేనని, బ్రతుకు దెరువు కోసం చేస్తున్న పనిని ఎగతాళి చేయక అర్థం చేసుకోవాలని, వారికి మనసు, ఆత్మాభిమానం ఉంటాయన్నది గమనించాలి. ఈ కథల్లో స్త్రీ సమస్యలతోపాటు పురుష సమస్యల్ని, బి.సి. రిజర్వేషన్ల గురించి, ప్రభుత్వాలు అందివ్వాల్సిన సహాయాన్ని గురించి వివరించినా ప్రధాన అంశం మాత్రం స్త్రీల పై జరిగిన లైంగిక దాడులేనని గుర్తెరగాలి. అలాగే గీతకార్మిక స్త్రీలపై జరిగే ఎన్నో చరిత్రకందని సత్యాలు బహిర్గతం కావాలి. ఆ దిశగా ఎన్నో రచనలు రావాలని ఆశిద్దాం.

ఉపయుక్త గ్రంథసూచి:

1. కులపురాణాలు – గౌడ పురాణం పటం కథలు, డా॥ గుడికాడి ఆంజనేయులు, త్రివేణి ప్రచురణలు, హైదరాబాద్, 2009.
2. 'కులవృత్తి' – నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ – సుప్రభాతం వీక్లీ, మార్చి – 2002.
3. 'తెలంగాణ కథా సంకలనం' – కాలువమల్లయ్య (సంపా.), విశాలాంధ్ర పబ్లికేషన్స్ – హైదరాబాద్, 2005.
4. తెలంగాణా కథకులు – కథనరీతులు – సాహిత్యంలో సామాజిక పరిణామాలు – బి.ఎస్. రాములు – 2008.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

RECENT DEVELOPMENTS IN HIGHER EDUCATION

P.Rajasekar
Dept. of English
A.N.R.College, Gudivada

Dr.A.V.V.V.Malleswaramma
Dept. of English
A.N.R.College, Gudivada

Internationalization of Higher Education

"An academic revolution has taken place in higher education in the past half century marked by transformations unprecedented in scope and diversity"[1] (Altbach et al., 2009). On global level, Higher education now is exemplified by immense expansion and wider partaking; the appearance of innovative troupe; further varied contours of HEIs (Higher Educational Institutions), programmes and the learners; broader implementation and more integrated use of communications and didactic technologies; greater internationalisation, contest and gesture mechanisms; growing demands on costs and new forms of financing; as well as new types and roles of ascendancy, including escalating emphasis on presentation, eminence and liability. The most significant of these trends is certainly the thespian expansion of higher education worldwide.

The internationalisation of higher education is the key transformations in the past 25 years in both the Indian and western context. Internationalisation can be defined as "the process of integrating an international, intercultural or global dimension into the purpose, functions or delivery of tertiary education"[2] (Knight, 2003). While student and academic mobility are obviously the most apparent features of internationalisation, they are not the solitary facets. According to Karine Tremblay in the report "Assessment of Higher Education Learning Outcomes" 'the internationalisation procedure visible itself in different ways, and covers the broad gamut of educational programmes and activities that contribute to internationalised learning, ranging from the internationalisation of programmes' content and delivery to the mobility of students and scholars, in addition to intermediate forms of trans-national education such as the cross-border mobility of HEIs and/or their programmes'. Another major form of internationalisation relates to the growing convergence of tertiary (third order) education systems. This progression has taken place in response to numerous inclinations. According to Bennell and Pierce the first one is, as world economies

become progressively more unified, global skills have become continually more vital for operating effectively on a global scale. This has led to rising demands to fit in an international facet into education and training. In the meantime the run in global economic integration has accelerated the internationalisation of the labour market for the highly skilled, and internationally renowned qualifications have risen in consequence in some sectors (2003). The rise of the new economy has provided extra spur since employers in OECD (Organisation for Economic Co-operation and Development) countries increasingly need to look abroad for talent as their own graduates are inadequate to replace those going into be retired. Thus Internationalisation has become a part of a longer term skill development strategy. Demographic trends have also prompted internationalisation. In some OECD countries during 1980s, internationalisation is increasingly seen as a way to reimburse losses and guarantee the capability of some HEIs (Higher Education Institution). By contrast, in many emerging countries internationalisation offers a cost-effective alternative to national provision to increase capacity and meet growing demand on short notice[3] (Van der Wende, 2001). The emergence and rapid expansion of higher education export industries in some OECD countries has heightened awareness on the trade value of internationalisation from a macroeconomic perspective (OECD, 2008).

All forms of internationalisation have developed and grown in importance over the past three decades. The most important aspect of this growth is Student mobility but other forms of internationalisation have also gained momentum. "Long-standing growth in the number of students enrolled outside their country of citizenship. International student mobility has increased tremendously over the past three decades, from 0.8 million students worldwide in 1975 to 4.1 million in 2010. This trend has been accelerating in recent years, driven by large increases in student mobility from China, India and European countries in particular. Escalation is anticipated to persist in the future to arrive at roughly 5.8 million around 2020 (Böhm et al., 2004) and 8 million by 2025" [4](Altbach and Bassett, 2004). A noteworthy improvement is the new European mobility strategy launched at the last Bologna Ministerial conference in Bucharest which sets the specific target of 20% of graduates in Europe to have studied or been trained abroad by 2020 (Bologna Secretariat 2012). "Unlike student mobility, data are scant on the international mobility of academic staff. Available

evidence suggests that the main internationalisation of faculty consists of short-term leave, exchange visits and research collaborations"[5] (Enders and de Weert, 2004).

The internationalisation of curricula gained momentum in the past decade with greater emphasis on the teaching of foreign languages and broader international perspectives in the substantive content of programmes and curricula (Van der Wende, 2001; Harman, 2006). Another significant trend relates to the profound changes in the organisation and configuration of national higher education systems to improve their intelligibility and inter-operability. This fact has been most apparent in Europe. "The Bologna declaration proposed to adopt a system of easily readable and comparable degrees based on a common degree structure, often referred to as the BMD5 structure. Several authors have noted the resemblances between the Bologna degree structure and the American model, hence broadening the convergence movement to intercontinental scale and global relevance"[6] (Douglass, 2006). In addition, the Bologna declaration engaged signatory countries to develop instruments to translate and recognise credits and qualifications earned elsewhere, including in other countries. A major development has been the establishment of the European Credit Transfer and Accumulation System (ECTS), a student-centred system based on the student workload required to achieve the objectives of a programme in terms of the learning outcomes and competencies to be acquired. Meanwhile, the Diploma Supplement was developed as a transcribe tool for the execution of the Lisbon Recognition Convention (Council of Europe, 2005). This is intended to enhance transparency and to facilitate academic and professional recognition of higher education qualifications. Parallel progress is taking place in other world regions with the development of the University Mobility in Asia and the Pacific (UMAP6) Credit Transfer Scheme (UCTS) to promote university student mobility in the Asia Pacific region (Mongkhonvanit and Emery, 2003). To the extent that the key players in international education are involved in either the ECTS or UCTS schemes, the influence of ECTS and UCTS on other countries' practices is likely to increase in the future.

The Diploma Supplement also extends beyond Europe and has been piloted in Australia (OECD, 2008). The past 15 years have also seen the emergence and growing development of off-shore delivery of education

by HEIs. Australia and the United Kingdom pioneered this movement in the 1990s, but the United States has also become a major force in this area and a number of other countries – especially European countries – have joined this trend and, since 2000, set up campuses abroad and other trans-national arrangements (OECD, 2008, OECD, 2004; McBurnie and Ziguras, 2001). Given the obstacles as well as the risks faced by HEIs in setting up campuses in foreign countries, the majority of trans-national operations take the form of joint programmes with foreign HEIs through franchise arrangements with a partner institution in the international students' home country. Of late, virtual HEIs which operate exclusively online have emerged. Recent trends suggest that although programme and institution mobility is not yet that important, these forms of internationalisation are expected to outpace the delivery to international students onshore.

Regarding the ratio of "the number of Indian students going abroad to study is growing at a faster pace than ever before. With the exception of the United Kingdom, student numbers from India to the United States, Australia, Canada, New Zealand and Germany grew faster than overall overseas student numbers to these destinations, according to the latest report by MM Advisory Services in New Delhi"[7]. According to Indian Students Mobility Report 2016, the growth of Indian students heading abroad has been faster than China's "…… 12% growth in 2014, and now clocking an even higher rate of 17.8% – this is the second year in a row that India's [growth] rate has been higher than China".

The IIM-Bangalore study, conducted by Rupa Chanda and Shahana Mukherjee (2012), reveals fascinating details about where Indian students are choosing to study when they go abroad, and why. The study observes that Indian students are looking at countries where "education is considerably cheaper and part-time jobs are easier to secure." But it also says that Indians are less willing than other international students to look outside the big four or five leading study abroad destinations, and that emerging countries trying to recruit more Indian students will have to work on their visibility in this market.

An important reason for many Indians choosing to study abroad is the lack of good institutions in India and growing competition for limited seats amongst the existing institutes….. Moreover, the reservation policy reduces the availability of seats to 'general' category students, thereby weakening the prospects of a majority of students. Such

stringent and often unrealistic requirements put students through extreme levels of pressure and lower their chances of attaining quality education. As India continues to wrestle with the need to increase capacity, the study's findings underline important opportunities and considerations for foreign education recruiters and national educational policy makers. Currently, Indians are mostly looking at the US and UK as study abroad destinations, but well-communicated advantages in the form of scholarships, visa policies, and opportunities to work during and after degree-completion could easily move them to consider other options in North America and Europe (e.g., Canada, Germany, France, Italy, Denmark, Sweden, Ireland).

References:

1.Altbach**,** P. et al. (2009), Trends in Global Higher Education: Tracking an Academic Revolution, Report prepared for the UNESCO 2009 World Conference on Higher Education, UNESCO Publishing, Paris. http://unesdoc.unesco.org/images/0018/001831/183168e.pdf.

2. Knight, J. (2003), "Updated Internationalisation Definition", International Higher Education, Vol. 33.

3. Wende, M. Van der (2001), "Internationalisation Policies: About New Trends and Contrasting Paradigms", Higher Education Policy, Vol. 14, Palgrave Macmillan, Basingstoke, pp. 249- 259. CIHE, Chestnut Hill, pp. 2-3.

4. Altbach, P. and R. Bassett (2004), "The Brain Trade", Foreign Policy, September-October, Washington, DC, pp. 30-31.

5. Enders, J. and E. de Weert (2004), "Science, Training and Career", Higher Education Policy, Vol. 17(2), pp. 129-133.

6. Douglass, J. (2006), "The Waning of America's Higher Education Advantage: International Competitors Are No Longer Number Two and Have Big Plans in the Global Economy", Research and Occasional Paper Series, CSHE.9.06, Center for Studies in Higher Education, Berkeley

7. Yojana Sharma **"Surge in growth of Indian students studying abroad"** University World News 01 June 2016 Issue No:416

http://www.universityworldnews.com/article.php?story=20160601180527213

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

సామెతలు – సంస్కృతీ పరిరక్షణ

– కె. శ్రావణి
పరిశోధక విద్యార్థి
మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం,

"సామ్యత" అనే పదం నుండి వచ్చిన పదం సామెత. పదునైన భావాలను పదునైన మాటలతో చెప్పడం సామెతలు లక్షణంగా ఆర్వీయస్.సుందరంగారు పేర్కొన్నారు. జానపద విజ్ఞానంలోని సాంప్రదాయికమైన అంశాలలో సామెత కూడా ఒకటి. జానపద సాహిత్యంలో ఆటలు, పాటలు, కథలు మొదలైన వాటన్నింటితోపాటు సామెతలకు కూడా ప్రముఖమైన స్థానం ఉంది. జానపద సాహిత్యంలో సామెత అన్నింటికంటే చిన్నదిగా ఉండడం వలన దీనిలో చరిత్రకు సంబంధించిన అంశాలు వెతకడం కష్టం. కాబట్టి వీటిలోని చారిత్రక నేపథ్యం కన్నా మానవ జీవితానుభవసారాన్ని గ్రహించాలి. మానవుడు చూసి అనుభవించే ప్రతి విషయం సామెతల పుట్టుకకు కారణం కావచ్చు. సంఘజీవి మానవుడు తనకు ఊహ తెలిసినప్పటి నుండి తన జీవితంలో పొందిన అనుభవాలు, సంపాదించిన తెలివితేటలు, అనుభవించిన కష్ట సుఖాలు, సమాజంలోని పరిస్థితులు మొదలైన అన్నింటినీ చిన్న మాటలో పొందుపరచాడు. అవే సామెతలుగా చలామణి అవుతున్నాయని చెప్పవచ్చు. ఈ సామెతలు వారసత్వ సంపదగా ఒక తరం నుండి ఇంకొక తరానికి సంక్రమిస్తూ వాటి ఉనికిని కాపాడుకొంటున్నాయి.

సామెతలు అలతిమాటలతో అధికమైన అర్థాన్నిస్తాయి. కొన్ని సామెతలు సూటిగా స్పష్టమైన అర్థాన్నిస్తే మరికొన్ని వ్యంగార్థాలనిస్తాయి. ఎలా ఉన్నా వ్యవహర్తల హృదయాన్ని చేరుతాయి. సామెతలలో సున్నితమైన హాస్యం కూడా ధ్వనిస్తుంది. సామెతల ద్వారా నిత్య జీవితంలోని ఎన్నో అంశాలను తెలుగు భాష, సంస్కృతులలోని అనేక విషయాలను మనం గ్రహించవచ్చు. ఆచారాలు, సాంప్రదాయాలు, నమ్మకాలు మొదలైన అంశాలకు సంబంధించిన జ్ఞానం సామెతల్లో ప్రతిబింబిస్తుంది. జన వ్యవహారం ద్వారానే భాష మనుగడ సాధ్యమవుతుంది. అలాంటి జనుల వ్యవహారం నుంచి సామెతలు పుట్టాయి. కనుక వీటి ద్వారా భాష పరిరక్షణ సాధ్యమవుతుంది.

అసంఖ్యాకంగా ఉన్న, సామెతలను ఈ పరిశోధనా వ్యాసం నిమిత్తం, కొన్ని విధాలుగా విభజించి చర్చించదలచాను. ఈ విభాగాలలోని సామెతల ద్వారా సాంస్కృతిక అంశాలు ఏ విధముగా సామెతలలో ఇమిడి ఉన్నాయో తెలుస్తుంది. సమాజం సంస్కృతీ విడదీయలేని అంశాలు. సమాజంలోని కట్టుబాట్లు, ఆచారాలు, మర్యాదలు, సంప్రదాయాలే సంస్కృతి అనిపించుకుంటాయి. సామెతలు మన సంస్కృతికి ప్రతిబింబాలు.

సాంస్కృతిక పరమైన విభజన:

1. ఆచావరలు, పండుగలకు సంబంధించిన సామెతలు.
2. అలంకరణకు సంబంధించిన సామెతలు
3. బాంధవ్య సూచక సామెతలు
4. ఆహార పదార్థాలకు సంబంధించిన సామెతలు
5. వివాహానికి సంబంధించిన సామెతలు
6. గృహోపకరణాలకు సంబంధించిన సామెతలు
7. వ్యవసాయ సంబంధ సామెతలు
8. కట్టుబాట్లకు సంబంధించిన సామెతలు.

1. ఆచారాలు, పండుగలకు సంబంధించిన సామెతలు:

ఈ విధమైన సామెతలు ప్రాచీన కాలం నుండి పాటిస్తూ ఆచారాలను, జరుపుకుంటున్న పండుగలను గురించి అనేక అంశాలను తెలియజేస్తాయి. పెద్దలు చెప్పే ఆచారాలు పిల్లలకి ఇబ్బందిగా అన్పిస్తాయి. కానీ అలాంటి ఆచారాల వెనుక శాస్త్ర సంబంధమైన రహస్యాలు ఇమిడి వుంటాయి. అలాగే పండుగలకు సంబంధించిన సామెతల ద్వారా ఏ పండుగ ఎప్పుడు? ఎలా? జరుపుకుంటున్నామో తెలుస్తుంది. ఈ ఆచారాలకు సంబంధించిన సామెతలు ఒక్కొక్కసారి నిబంధనలుగా కూడా ఉంటాయి.

ఉదా: దారి గడప త్రొక్క రాదు

నట్టింట్లో జుట్టు విరబోసుకోకూడదు. మొ॥వి.

1. ఇల్లలికితే పండగ
2. ఏరు ముందా? ఏకాశి ముందా?

పై సామెతలలో మొదటిది పూర్వకాలం మట్టితో కట్టిన పూరి గుడిసెలు ఉన్నప్పుడు వాడుకలోకి వచ్చి ఉండవచ్చు. ఆ ఇల్లులు పేడతో అలికి, ముగ్గులు పెట్టుకుంటే పండుగ వచ్చినట్టే అని భావించే వారు.

2. అలంకరణకు సంబంధించిన సామెతలు:

ఆనాటి ప్రజల వేషధారణ, వస్త్రాలు, ఆభరణాలు అప్పటి సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. అవి నేటికీ వాడుకలో ఉన్నాయి. ఒక విధంగా చెప్పాలంటే మిగిలిన దేశాలలోని స్త్రీలతో పోల్చుకుంటే భారత స్త్రీని ప్రత్యేకంగా నిలిపేది ఆమె చీరకట్టు దీనికి సంబంధించిన సామెతలు కూడా ఉన్నాయి.

ఉదా: చీర సింగారిచేటప్పటికి పట్నం కొల్లపోయినట్లు.

ఈ సామెత ద్వారా చీరకట్టుకొనే విధానం అర్థమౌతుంది. ముఖ్యమైన అలంకరణ సామాగ్రి అయిన బంగారం, నగలు ఇవన్నీ కూడా సామెతల్లో స్థానం సంపాదించుకున్నాయి.

ఉదా: 1. అందానికి పెట్టిన సొమ్ము ఆపదకు అడ్డు వస్తుంది.

2. కంచు మోగినట్టు కనకంబు మ్రోగునా?

ఇక్కడ బంగారు నగలు చేయించుకుంటే అందంగా అలంకరించుకోనూ వచ్చు. ఆపదలు ఎదురైనప్పుడు ఆ నగలను ఉపయోగించుకొని ఆపద నుండి బయటపడనూ వచ్చని అర్థమవుతుంది. అలా రెండవ సామెతలో బంగారానికున్న విలువ తెలుస్తుంది. ఈ సామెత అనేక అర్థాలలో మనము ఉపయోగిస్తున్నాము.

3. బాంధవ్య సూచక సామెతలు:

వీటిలో అనేక బంధుత్వాలను సూచించే సామెతలు ఉన్నప్పటికీ అత్తగారికి సంబంధించిన సామెతలే ఎక్కువ ప్రాచుర్యాన్ని పొందాయి. ఈ సామెతలు సమాజంలో అత్తకు ఉన్న స్థానం ఎలాంటిదో తెలియజేస్తాయి.

ఉదా: అత్త చేసిన పనులకు ఆరళ్ళు లేవు

అత్తలేని కోడలుత్తమురాలు, కోడలులేని అత్త గుణవంతురాలు.

అత్తగారి సాధింపు

అత్తసొమ్ము అల్లుడిదానం

అత్తా ఒకరింటి కోడలే

అమర్చిందానిమీద అత్తగారి చేయి.

మొదలైన సామెతలు అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా ఆలూ మగలకు సంబంధించినవి. తల్లీ బిడ్డలకు సంబంధించినవి బావా మరదళ్ళకు సంబంధించినవి ఇలా అనేక రకాలైన సామెతలు ఉన్నాయి.

4. ఆహార పదార్థాలకు సంబంధించిన సామెతలు:

మన సంస్కృతిలో ముఖ్య భూమిక పోషించే ఆహార పదార్థాలకు సంబంధించిన అనేక విషయాలు సామెతల రూపంలో పొందుపరచబడ్డాయి. ఇవి ఆహార అలవాట్లలో మార్పులు, ఎలాంటి విషయాన్నైనా ఇష్టమైన అంశాలకు జోడించి చెప్పడం ద్వారా త్వరగా మనసుకెక్కుతాయనే స్పృహను తెలుపుతాయి. ఈ సామెతలలో తిండికి సంబంధించిన అంశాలతో అనేక నీతి బోధకాలను జోడించి సమాజానికి అందించారు పూర్వీకులు.

ఉదా: 1. అరటిపండు వలచి చేతిలో పెట్టినట్లు

2. అన్నదీక్షయే గాని అక్షర దీక్షలేదు

3. ఆహారమందు వ్యవహారమందు సిగ్గుపడకూడదు

4. ఇంగువ కట్టిన గుడ్డ

5. ఉల్చి చేసిన మేలు తల్లి తేయదు

6. కంటికి ఇంపైతే కడుపుకి ఇంపు

7. చింతచచ్చినా పులుపు చావదు
8. తింటేగాని రుచి తెలియదు. దిగితే గాని లోతు తెలియదు
9. తింటే గారెలే తినాలి, వింటే భారతం వినాలి మొ॥వి

5. వివాహానికి సంబంధించిన సామెతలు:

ఎక్కువమంది ఎంతో ఆనందంగా జరుపుకునే వేడుక వివాహం. అయితే చూసేవాళ్ళకి ఇది ఒక వేడుకగా మాత్రమే కనిపిస్తుంది. కానీ ఆ కార్యక్రమన్ని జరిపించే వారికి ఎన్నో ఈతి బాధలు ఉంటాయి. ఆ బాధలన్నింటినీ భరిస్తూ సంతోషంగా నిర్వహించే సాంప్రదాయ వివాహానికి సంబంధించి ఎన్నో లోకోక్తులు పుట్టాయి. ఇవి పెళ్ళిని గురించే కాక ఆలూమగల అనురాగం, దాంపత్యంలోని కష్టసుఖాలను కూడా చెప్తాయి.

ఉదా: 1. ఇల్లు కట్టి చూడు. పెళ్ళిచేసి చూడు
2. కతికితే అతకదు
3. చిలకముక్కుకు దొండపండు
4. అరుంధతి కనబడదు కాని అరవైవేల అప్పు కనబడుతోంది
5. ఆలూమగల పోట్లాట అద్దం మీద పెసరగింజ
6. పెళ్ళాం బెల్లం, తల్లి అల్లం మొ॥వి

6. గృహోపకరణాలకు సంబంధించిన సామెతలు:

ఇంటిలోని వస్తువులు, వసతుల గురించి, ఒంటిని గూర్చి అనేక సామెతలు రూపొందాయి.

ఉదా: 1. ఇల్లు ఇరకాటం ఆలు మరుకవాటం
2. ఇల్లు విప్పి పందిరి వేసినట్లు
3. ఎంతబోతే మంచమంతా కంతలే
4. చిన్నయింట్లో పెద్ద కాపురం చేయాలి.

7. వ్యవసాయ సంబంధ సామెతలు:

మనదేశ ప్రధాన వృత్తులలో వ్యవసాయం ప్రముఖమైనది. అలాంటి వ్యవసాయ అభివృద్ధికి, మంచి దిగుబడులు పొందడానికి పెద్దలు తమ అనుభవ పూర్వకంగా ఎన్నో సామెతలు ఏర్పాటు చేశారు. వీటిని తెలుసుకొని అనుసరిస్తే మేలైనా ఫలితాలు పొందవచ్చు.

ఉదా: 1. ఆరుద్ర వాన అరుదు వాన
2. ఆశ్లేష వాన అరికాలు తేమ
3. ఉత్తర చూసి యెత్తర గంప

4. ఎంత చెట్టుకి అంతగాలి

5. చిత్త కురిస్తే చింతపండును

8. కట్టుబాట్లకు సంబంధించిన సామెతలు:

కొన్ని కట్టుబాట్ల వలన మానవ జీవితం నియమానుసారంగా నడుస్తుందనే ఉద్దేశ్యంతో ఈ సామెతలు ఏర్పడి ఉండవచ్చు.

ఉదా: 1. అడుసుత్రొక్కనేల కాలుకడుగనేల

2. అనువుగాని చోట అధికులమనరాదు

3. అపకారికైనా ఉపకారమే చేయాలి.

4. ఈత క్రింద పాలు తాగినా కల్లే అంటారు.

పై విధంగా అనేకమైన సామెతలు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తూ భాషలో అంతర్భాగమైనాయి. రోజు రోజుకీ సంఘంలో జరిగే మార్పులు, వివిధ వ్యక్తులతో ఏర్పడే పరిచయాలు వలన కలిగే అనుభవాలను మానవులు సామెతల రూపంలో వ్యక్తం చేశారు. ఇవి ఏ సందర్భంలో పుట్టినప్పటికీ అనేక సమయాల్లో వీటిని ఉపయోగించుకోవచ్చు. సామెతలు అనేక అంశాలను చెప్తాయి. తరతరాల అనుభవసారానికి సూత్ర రూపంగా ఉండేవి సామెతలు.

ఇలాంటి సామెతలను పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత సమాజంలో మారుతున్న పరిస్థితుల వలన మనం జానపద సాహిత్యంలోని ఎన్నో అంశాలను కోల్పోతున్నాము. వాటిలో సామెతలు కూడా ఉన్నాయి. ఇలా కోల్పోవడానికి కారణం పెరుగుతున్న నాగరికత, ఆంగ్లభాషపై ఉన్న ఆసక్తి మొ॥వి ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. ఆధునిక జీవన విధానం, వ్యవహార శైలిలో మార్పులు కూడా కారణం కావచ్చు. మనకు తెలియని ఎన్నో అంశాలకు చెందిన విషయజ్ఞానాన్ని సామెతల ద్వారా సంపాదించవచ్చు. కనుకనే వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. దానిలో భాగంగా పెద్దలు స్వేచ్ఛగా, ఆనందంగా తెలుగు మాట్లాడుతూ, తమ పిల్లలను కూడా చిన్నప్పటి నుండే మాటల్లో సామెతలను ఉపయోగించే విధంగా ప్రోత్సహించాలి.

ఉపయుక్తగ్రంథ సూచి:

1. ఆంధ్రుల జానపద విజ్ఞానం – డా॥ ఆర్వీయస్ సుందరం

2. లోకోక్తి ముక్తావళి – విద్వాన్. పి. కృష్ణమూర్తి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

వల్లభాంబా పరిణయుం - నరిసింహకవి చిత్తూరి సుకుమార్ రెడ్డి సంశోధిత గ్రంథం - విశ్లేషణ

డా॥ టి. మాల కొండయ్య
హెచ్.ఓ.డి.
రీడర్. ఇన్. తెలుగు
యన్.బి.కె.ఆ ర్. సైన్సు , ఆర్ట్స్ కళాశాల
విద్యానగర్, నెల్లూరు జిల్లా.
సెల్ : 9885762976
Email : dr.mk.talari@gmail.com

డా॥ చిత్తూరు సుకుమార్ రెడ్డి శ్రీ కాళహస్తిలో పుట్టారు. తల్లిదండ్రులు సరోజనమ్మ, సుబ్బారెడ్డి, వారి సహధర్మచారిణి సాయి ప్రభ వారి వృత్తి అధ్యాపక వృత్తి, వాణిజ్య శాస్త్రవేత్త కాని ప్రవృత్తి మాత్రం సాహిత్య సేవ. ఉత్తమ నాటక రచయిత, ఉత్తమ అధ్యాపక బహుమానాలు పొందారు. వీరు సాహితీ నీరాజనం, కౌసల్యా సుప్రజారామా, పౌరాణిక - పద్యనాటిక (అముద్రితము). ఇంకా వ్యాసాలు రాశారు. వీరు అక్కెనపల్లి నరసింహకవి రచనమైన “వల్ల భాంబా పరిణయము” అనే ప్రబంధకావ్యానికి సంశోధన చేసిన తాళ పత్ర గ్రంథం, మరియు ఆముద్రిత మగు ఈ గ్రంథాన్ని ముద్రితం చేయడం, దీనికి తగిన పరిష్కారం, సమీక్ష, ప్రచురణం చేయడం ముదావహం అంతేగాదు, మరుగున పడిన గ్రంథాన్ని వెలువరించి సాహిత్యలోక వెలుగు కల్గించడం నిజంగా సాహిత్యానికి ఆయన చేయు సేవ నిరుపమానం సంశోధిత ముద్రణ విధానాన్ని ఉస్మానియా, ఆంధ్ర, వెంకటేశ్వర విద్యాలయాల వారు మును ముందుకు తీసుకెళుతున్నారు. దివాకర్ల వంటి వారు మహా భారతానికి సంశోధన విధానాన్ని సమకూర్చినారు. సాహిత్యానికి ఇదొక క్రొత్త మార్గం. ఈ కావ్యం వినాయక పరిణయ గాథ. దీన్ని వారు లోక విధితం చేయడానికి చేసిన సంశోధక పరిష్కార విధానం సదా ముదావహం.

ఇతివృత్తం :- మైనాక రాజుకు సంతానం లేదు. దాని కొరకు అతడు లక్ష్మీ దేవిని ప్రార్థించడం, ఆమె వారికి కుమార్తెగా పుట్టి బాల్యం గడపడం, మొదటి ఆశ్వాసం. రెండవ అశ్వాసంలో భృంగి తపస్సు, వల్ల భాంబాని గమనించడం భృంగి ఆమె గురించి పార్వతీ పరమేశ్వరులకు చెప్పడం నారదుడు గణపతిని గురించి వల్లభాంబాకు తెలుపుట ఆమె గణపతిని ప్రేమించడం, సుర్యాస్తమయం, కోళ్లకూయడం, మన్మథపూజ వివరించబడింది.

మూడవ ఆశ్వాసంలో గణపతికి వల్ల భాంబ సౌందర్యాన్ని గణపతికి తెలుపుట గణపతి సిద్ధుని రూపంలో హిమాలయాలకు పోవడం, గణపతికి లేక రాయడం, నారదమూలంగా వారికి ఏండ్లుజరగడం వారికి గర్భాదానం చేయడం. పరమేశ్వరుడు దేవతలందరికి బహుమతు లివ్వడం ఈ కావ్యలోని ఇతివృత్తం.

పాత్రల ప్రశంస : - భృంగి భృంగి గణపతికి చెలికాడు. భృంగి సంగీతాభినయనాటక శాస్త్రలు తెలిసిన వాడు ఈ కథలో నాయకా నాయకలకు ప్రేమ భావల్ని కల్పించిన వాడు. ఏకోరసః శృంగర యేవః" అన్నట్లు

సముఖి :- ఈమె శృంగార నాయిక వల్లభాంబ చెలికత్తె. సమయస్ఫూర్తిదాయక, ఈమె చతురబుద్ధి ఈమె వినాయక రెండవ భార్యగ చెప్పము- సుముఖిని బుద్ధి"

వల్లభాంబ:- మైనాకుడు కుమార్తె మైనాకుడు హిమవంతుడు కుమారుడు

రగుచర్చ :- రసాల్లో కెల్లా శృంగార రసం గొప్పది. "శృంగార యే వరసః" పరిప్లాదనోరసః" అన్నది అలంకారుల మతం అ కావ్యంలో శృంగార రసము అంగరసం. వల్లభాంబ వినాయకుల శృంగార రసొపద్ధీ పనయేదీనికి మూలం.

నారాద పాత్ర, పార్వతీ పరమేశ్వరుల పాత్ర, వినాయక పాత్రలోని ఈ కావ్యం రాయబడింది. సంశోధకుడు పరిష్కార మార్గంలో వల్లభాంబ విరహపు పద్యాన్ని వివరించారు.

ఉ॥ కంతు శరాగ్ని సంభవ శిఖాపుట పాక శరీరహమమై
యంతట శయ్యపై ‹ బొరలు "హా" యని చెక్కిట చేయి‹ జేర్చు । వి
భ్రాంతి మునుంగు లేచుదన భావముతో ‹ గిలికించితరి బెయం.
తంతుకు‹ బూనుగ్లాని‹ దను వాస దొలంగు‹ గలంగు వంతచేన్,
అని పద్యాన్ని ఉదాహరించడం ముదావహం.

ఈ కావ్యంలో వియోగ సంయోగ శృంగార రసం చెప్పబడింది. లీలా మాత్రంగా చంద్రుడి గుణపతుల యుద్ధం చెప్పబడింది. భృంగి సంభాషణ హాస్యరసపోషకం. నాయుడు, నాయకులు ప్రబంధం నిర్మాణానికి చెందిన వారు "విభావాను భావ వ్యభిచారి సంయోగాత రస నిష్పత్తిః" "రసావైసోః అన్నది రసశాస్త్రం, నాయిక మదన, విరహవేదన సృష్టిని ఆవిష్కరించబడింది. గణపతి విరహాన్ని చిత్రించడం జరిగింది. వల్లభ మన్మథ స్థితిని సంశోధకుడు వివరించారు.

ప్రకృతి వర్ణన - 1-56-65-పదాల వరకు, గిరివర్ణన 1-51 నుండి 55 వరకు ఋతువులు 2-51, నుండి 62 వరకు, సముద్రము 3-116 నుండి 118 వరకు, సూర్యవర్ణన 2-79 నుండి 87 వరకు , ఉదయం 2-148 వరకు, చంద్రవర్ణన 2-88 నుండి 92వరకు, వర్ణలు చేసినట్లు సుకుమార రెడ్డి గారు వివరించారు.

స్త్రీ పురుష సంబంధాలు, పెంపకం, నామకరణోత్సవం, ప్రసవ వేదన, శైశవ బాల్యదశలు, మానసికస్థితిని, మద్యపానము, జలక్రియ, మన్మథ అవస్థలు మొదలైన విషయాల్ని సంశోధకుడు వివరించారు. వల్లభాగణపతుల వివాహం 31-127 నుండి 154 వరకు చెప్పబడింది. ఊరేగింపు 130-133 -పండ్లు విడుడి 137 సంప్రదాయ వివాహం - 143 -151 పండ్లి భజనం 152 -వసంత లాట 154 అప్పగింతలు 156-161 మొదలైన విషయాల్ని వివరించారు. వదూవరసంగం గర్భాదానం 169-173 వరకు వివరించబడిందంటారు.

అప్పగింత :- గారవమున ‹ బెరిగినదే

తిరుపు లెఱుగ, దిక, కరుణ - దీపింప మదిన్

నేరపు నేరము లెన్నక

తీరుచుకొని బ్రోవమ్మ - తేకువదనరన్"

అని బిడ్డని పార్వతి కప్పగించారు.

అలంకార శైలి :- నన్నయ అక్షర రమ్యత, నాచన సోముని నవ్య రీతులు, శ్రీనాధుల పద పద్యశిల్ప నిర్మాణ ప్రభావం ఈయన రచనల్లో కనిపిస్తోంది అంటార సుకుమార రెడ్డి గారు కర్త కవిత్వం "అమృతం ధారోపమని తానె తెలిపినట్లు సంశోధకుడు వివరించారు. ద్రాక్షాపాకాన్ని అనుసరించారు. 475 గద్య పద్యాల్లో నాలుగవో వంతు వృత్తాలు, మూడవ వంతు జాతి, కందం, ఉపజాతులు సీస గీతాలు మొదలైన రీతుల్ని వీరు ప్రస్ఫుట పరిచారు అంటారు. సంశోధకులు" కవి విశేష వృత్తములను వాడుట ముందు అనవసర ప్రీతిని కనుబరుపలేదు." అని సుకుమార్ రెడ్డి గారు అంటారు.

సమాసరచన :- సంశోధకులు మచ్చునకు కొన్ని సమాసగమనాల్ని వివరించారు. "భూ బృందారక, బృందావన తుందిల గుణవల్లికా ప్రదోహలుడు" -26

"రాజిత కీర్తి సోమ జ్యోత్స్నా వృతది ఘ్నాయా కుచతారహార పటలుడు -38

"ఆకాశగంగాల సత పులిన వ్రాత విహార దేవవనితా పుంజాస్య చంద్ర ప్రభావళి -51

అచ్చుతెలుగు పదాల్ని సంశోధకులఋ కావ్యము నుండి పరికూర్చడం ముదావహం. ఉదా

క॥ చిక్కిలి ‹జక్కెర మొక్కెడు,

జిక్కి న్వెసనెక్కురౌతు జిక్కిని నిమ్మె

జిక్కం దక్కిలి మక్కువ !‹

గొక్కుందగ నెక్కుజోదు - గూరిమి వలనన్"

అనుప్రాసల, - యమకములు :- ఈయన కావ్యములోని ప్రాసా, యమ కాలంకారాలు వాడినట్లు వివరించారు.

భారతీస్తుతి :- కీర వాణి, ఘనవేణి, చతుర్ముఖురాణి, జితైణి, అంచిత - పాణి - వాణి - 6వ, 6

విరహ తాపకారణం :- పికావళి కూస, రంతులు చెస, శిఖడాస ఆలులు మ్రోస -మందత వాస సుకుమార్ రెడ్డి గారు, కావ్యంలోని సంగీత రహస్యాన్ని వివరించారు. "గననమ్ త్రాయితేయిత గాత్రం" గదా, శంకరాభరణ, చక్రవాక, పున్నాగవరాళి -2-73

"శంకరాభరణ ప్రచారంబు - బూపయో!

మలయానిలునకు బెగ్గిలగ నేల!

గద్యరచన వివరణ :- సాంద్ర చంద్రికలను వర్ణించు ఘట్టంలో (2-92) కవి ఇరువది పాదముల సుదీర్ఘ సదన మొకటిని రాసినట్లు సంశోకలు వివరించారు. అంటారాయన" ఈవచన మంతయు రాజుధర్మంబు ఛాతి -అను శ్లిష్టోపమపై ఆధారపడియున్నది" అంటారు.

యతులు : వివరణ

ఏరమతి, ఉభయమతి, ప్రాదిమతి, కాకుస్వరయతి, అఖండయతి - మొదలైన యమలను ఆయన పేర్కొన్నాడు.

ప్రాస విశేష వివరణ :- లగు అలఘు రేఫములకు ప్రాస చేయడం అప్పకవికి తగనది -కాని కవి ప్రయోగాల్లో ఇవి విరివిగా వాడినట్లు సంశోధకుడు వివరించారు.

వ్యాకరణ విశేషాలు :-

సంధులు :- కావర్ణక - ఇకారసంధి, ద్రుత, ద్విత్వసంధి, మొదలైన సంధులు వాడారు.

తత్సమాలు :- తత్సమపదాలు వాడారని వీరు వివరించారు.

"మణి" సంబోధనమున మహతి వాచకమునకు, మహద్వాచకమునకు నురూ అగును.

సుకుమార్ రెడ్డి వారు స్వతాహగా కవి, విమర్శకులు, సంగీతం తెలిసిన వారు కావ్య ప్రక్రియలో తెలిసిన వారు కావున ఈ కావ్యానికి చెందిన అనేకానేక కోణాలు ఆవిష్కరించారు. ఉదాకృతులు చెప్పబడ్డవి. వారి పరిశోధిత సంశోధిత ప్రక్రియ తెలుగు కావ్యాలకు వెలుగు

కావాలనీ బావి సాహిత్య వేత్తలు అనుసరణీయ మార్గం అవుతుందని నేను భావిస్తున్నాను. ఈ జిల్లా రచయితలు భారతికి చేసిన సేవ నిరుపమానం.

పరిష్కరం :- ప్రాచీన సాహిత్య తాళపత్ర లేఖనాన్ని వీరు పరిష్కరించారు. కాలోనికల్ మెకన్జీ మహాశయుడు తాళ పత్రాదులను పరిశ్రమించి సేకరించెను. సి.పి. బ్రేన్ పత్రాల్ని కూడా వీరు పరిష్కరించారు. అట్లే పదవర్ణ లోపాల్ని సవరించి సుకుమార్ రెడ్డి గారు ఈ సంశోధిత గ్రంధాన్ని వివరించారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

సాహితీ పురస్కార నవలలు – పరిశోధన అధ్యయనం

డా॥ లింగాల మంగమ్మ,
పోస్టు-డాక్టొరల్ ఫెలో,తెలుగుశాఖ,
హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం
సెల్ – 9652009764

ఆధునిక సాహితీ ప్రక్రియలలో నవలా ప్రక్రియ బహుళ ప్రజాదరణ పొందడమే కాకుండా సమకాలీన సామాజిక సమస్యల్ని. ఆర్థిక రాజకీయ పరిస్థితుల్ని, సాంస్కృతిక, చారిత్రక అంశాలను చిత్రించడంలో ప్రముఖపాత్ర వహించడం వల్ల తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాహితీ పురస్కారం పొందిన నవలలపై పరిశోధన చేయడం జరిగింది. నవలలకు సాహితీ పురస్కార బహుమతులు రావడంవల్ల, ఆ నవలలు కొంత వైశిష్ట్యం కలిగి వుండడంవల్ల, తెలుగు ప్రాంతాల రచయిత (త్రు)లు రాయడంవల్ల మనకు ఆయా ప్రాంతాల సమస్యలు తెలుస్తాయి. రచయిత(త్రు)ల వైవిధ్యం కూడా తెలుస్తుంది. ఇలాంటి విశేషాలు కలిగివుండడం వల్ల "తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కార నవలలు-పరిశీలన"(1986-2010) అనే పరిశోధన అంశాన్ని పరిశోధనకు గ్రహించడం జరిగింది. ఈ పరిశోధన ఆధ్యయనం చేయడం ఈ పత్ర ఉద్దేశం.

"తెలుగు విశ్వవిద్యాలయం-ఆవిర్భావ వికాసాలు, లక్ష్యాలు"లో జస్టిస్ ఆవుల సాంబశివరావుగారు అందజేసిన నివేదికను ఆమోదిస్తూ 1985 డిసెంబరు 2న తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిందనీ, శాసనసభ ప్రత్యేకచట్టం నెం27 ప్రకారం ఏర్పడిన తెలుగు విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన, శిక్షణాభ్యసన, ప్రచురణ లక్ష్యాలను ఏర్పరచుకుందనే విషయాలు వివరించడం జరిగింది. అంతేగాక మొదటి అధ్యాయంలో వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పూర్వం అకాడమిలు పురస్కారాలు అందజేసేవనీ, అకాడమిలు రద్దు అయ్యి, తెలుగు విశ్వవిద్యాలయంలో విలీనం అవ్వడం వల్ల విశ్వవిద్యాలయం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తుందనీ వివరించడం జరిగింది. తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారాలు, ప్రతిభా-కీర్తి పురస్కారాలు, ధర్మనిధి-విశిష్ట పురస్కారాలు, మండలి వెంకట కృష్ణారావు స్మృత్యర్థం పురస్కారాలను అందిస్తుంది. సాహితీ పురస్కారాలు వివిధ ప్రక్రియలలో అనగా కథ, నవల, నాటకం, నాటికల సంపుటి, పద్యకవిత, వచన కవిత, సాహిత్య విమర్శ, బాలసాహిత్యం, అనువాదం, వచనరచన, రచయిత్రి ఉత్తమ గ్రంథంగా ఎంపికైన గ్రంథాలకు ఇస్తారు. మంచి పుస్తకాలు రావడానికి రచయిత (త్రు)లకు ప్రోత్సాహం ఎంతో అవసరం. మంచి పుస్తకం ఆయా ప్రక్రియల్లో సాహిత్య ప్రమాణాలను పెంపొందిస్తుంది వంటి విషయాలను వివరించడం జరిగింది.

"తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కార నవలా గ్రహీతలు-నవలల పరిచయం"లో నవల అన్న పదం ఆంగ్లంలోని 'నావెల్' అనే పదానికి పర్యాయపదంగా తెలుగులో వాడబడుతుందనీ, కాల్పనిక కథా సాహిత్యమంతా నవలా ప్రక్రియగా వాడబడుతుందనీ వివరిస్తూ, కొంతమంది ప్రముఖులు చెప్పిన నవలా నిర్వచనాలను కూడా ఈ అధ్యాయంలో పేర్కొనడం జరిగింది. 1985లో స్థాపించబడిన తెలుగు విశ్వవిద్యాలయం 1986 నుండి ప్రస్తుతం వరకు కూడా ప్రతిసంవత్సరం ఉత్తమ నవలగా ఎంపికైన నవలా రచయిత(త్రు)లకు సాహితీ పురస్కారాలను అందించింది, అందిస్తుంది.నా పరిశోధన నిమిత్తం 1986-2010 వరకు మొత్తం 25 మంది నవలా రచయిత(త్రు)లకు సాహితీ పురస్కారాలను అందించిందని వివరిస్తూ, నవలా రచయిత(త్రు)ల జననం, తల్లిదండ్రులు, వారి పురస్కారాలు,అవార్డులు, బిరుదులు మొదలైన అంశాలతోపాటు వారు ఇతర సాహితీ ప్రక్రియలను కూడా స్పృశించారనే విషయాలను సంక్షిప్తంగా వివరించడం జరిగింది. ఈ పరిశోధనలో 25 నవలన్నింటిని సంక్షిప్తంగా పరిచయం చేయడం జరిగింది.

"సాహితీ పురస్కార కుటుంబ జీవన చిత్రణాత్మక నవలలు"లో కుటుంబ జీవన చిత్రణ విషయాలున్న సాహితీ పురస్కార నవలల్ని మూడో అధ్యాయంలో కూలంకషంగా చర్చించడం జరిగింది. మానవుని మనుగడలో కుటుంబ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యం వుంది. వైయక్తిక సమస్యలు, స్త్రీ పురుష సంబంధాలు, వైవాహిక సంబంధాలు, ఉమ్మడి కుటుంబ జీవనం, ఆస్తిప్రాధాన్యం మొదలైన వాటికి ప్రాముఖ్యం ఇచ్చి రాసిన నవలలుగా అంతస్స్రవంతి, నన్ను వెళ్లిపోనీరా, కొత్తబంగారులోకం వంటి సాహితీ పురస్కార నవలలను ఆయా కోణాల నుండి పరిశీలించి వివరించడం జరిగింది. దాంపత్యంలో అనురాగం, అనుకూల్యత ఎంతవున్నా, నిత్య జీవితంలో ఎలాంటి సన్నివేశాలు దంపతుల మనస్సుని బాధిస్తాయో చిత్రించిన నవలగా, కాలేజి అవ్యవస్థ గూర్చి సమగ్ర చైతన్య స్వరూపాన్ని దృశ్యమానం చేసిన నవలగా నవీన్ 1994లో రాసిన అంతస్స్రవంతిని వివరించడం జరిగింది. మాతృమూర్తి మమత అతి సామాన్యంగా సహజ సుందరంగా చిత్రించిన నవలగా, భాషరాకపోయినా మనసు స్పందన తెలిసి, మనుషులు ఒకరికొకరు తోడైన విధానాన్ని వివరించిన నవలగా కె.రామలక్ష్మి 1995లో నన్నువెళ్లిపోనీరా నవలను పేర్కొనడం జరిగింది. కనుమరుగవుతున్న మానవతా విలువల్నీ, ఆప్యాయత అనురాగాలను, క్రమంగా కోల్పోతున్న జ్ఞానవిజ్ఞాన సంపదను వివరించిన నవలగా 2008లో టి.ఎస్.ఎ.కృష్ణమూర్తిగారు రాసిన కొత్తబంగారులోకం నవలను పేర్కొనడం జరిగింది. ఈ నవలలపై వెలువడిన ప్రముఖ సాహితీవేత్తల సమీక్షలను కూడా తెలియజేయడం జరిగింది.

"సాహితీ పురస్కార సామాజిక జీవన చిత్రణాత్మక నవలలు"లో సామాజిక జీవన చిత్రణ అంశాలువున్న సాహితీ పురస్కార నవలలను సామాజిక జీవన చిత్రణాత్మక నవలలుగా పేర్కొని వివరించడం జరిగింది. సంఘ సమస్యలకు, దేశ ఆర్థిక, రాజకీయ పరిస్థితుల ఆటుపోట్లకు స్పందించి సాహితీ పురస్కార రచయిత(త్రు)లు రచనలు చేశారని ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది. అంతేగాక ఈ అధ్యాయంలో విజ్ఞానశాస్త్రంలో సైన్సును ప్రాధాన్యంగా తీసుకొని రాసిన వైజ్ఞానిక నవలను కూడా వివరించడం జరిగింది. స్వాతంత్ర్యానికి ముందూ వెనుకవున్న శ్రీకాకుళ ప్రజల జీవితాన్ని వివరించిన నవల బలివాడ కాంతారావు 1986లో రాసిన వంశధార. అటు అడవితో ఇటు సమాజంతో సంబంధంవుండి సమాజంలో అస్తిత్వాన్ని నిల్పే పెంపుడు జంతువుకోసం, అడవితో అడవి జీవితాలతో ప్రకృతితో ఒక వృద్ధుడు చేసే నిష్ఫల పోరాటంగల నవలగా కేశవరెడ్డి 1987లో రాసిన అతడు అడవిని జయించాడు నవలను వివరించడం జరిగింది. సమాజంలో మూఢాచారాలను, బ్రాహ్మణ ఆధిపత్య భావజాలంను, పిల్లలులేని స్త్రీల కడగండ్లను వివరించిన నవలగా 1989లో బోయజంగయ్య రాసిన జాతరను తెప్పవచ్చు. సమాజంలో మానవత్వ విలువలు రోజురోజుకీ తగ్గిపోతున్న నేపథ్యంలో రాసిన నవలగా ఉన్నవ విజయలక్ష్మి 1991లో రాసిన మనుషులు మారాలి నవలను పేర్కొనవచ్చు.

అట్టడుగు జీవితాల్లోన్ని మంచితనం, మానవతా లక్షణాలు, శవవాహకుల జీవితం, వారి సహాయసహకారాలు మొదలైన అంశాలు ఇతివృత్తంగా వివరించిన నవల కాటూరి విజయసారథి 1992లో రాసిన పితృవనం. సమాజంలో పరిస్థితుల ప్రభావం వల్ల దొంగగామారిన వ్యక్తికి పరిష్కారాన్ని ఆర్థిక విధానంలో కాకుండా సాంఘిక విధానం గుండా ఆలోచింపజేసిన నవలగా హేమలతాలవణం 1993లో రాసిన జీవనప్రభాతం నవలను పేర్కొవచ్చు. ఆనాటి కమ్యూనిస్టు ఉద్యమాలు, వాటి వెనుకవున్న సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకొని 1996లో మహీధర రామమోహనరావు రాసిన నవలగా జ్వాలాతోరణం చెప్పవచ్చు. సమకాలీన సమాజంలో పోలీసు వ్యవస్థనూ, కుల, మత, ఆర్థిక, రాజకీయ సమస్యలనూ, దళిత జీవితాన్ని చిత్రించిన నవలగా 1997లో జి.మోహనరావు (స్పార్టకస్)రాసిన ఖాకీబతుకులు నవలను పేర్కొనడం జరిగింది.

సమాజంలో వివాహబంధం లేని స్త్రీ, పురుష సంబంధాలు నాలుగు రోజుల ముచ్చటేననీ, దాంపత్య జీవితంలోని బలహీన అంశాలు, నేటితరం పిల్లల స్పందనలు, సాటి ఆడదానికి తోటి స్త్రీ అందివ్వ వలసిన సానుభూతి సహాయ సహకారాలు మొదలైన అంశాలను వివరించిన నవలగా 1999లో జి.కామేశ్వరి రాసిన ఎండమావులు పేర్కొనవచ్చు.తెలంగాణ పల్లె జీవితంలో వస్తున్న మార్పులను వివరించిన నవలగా 2001లో కాలువమల్లయ్య రాసిన బతుకుపుస్తకం చెప్పవచ్చు. శతాబ్ది మొదటి నుంచీ శతాబ్ది చివరి వరకు స్త్రీల జీవితంలో వచ్చిన మార్పులను తెలియజేసిన నవలగా 2002లో మాలతీచందూర్ రాసిన శతాబ్దిసూరీడు

నవలను వివరించడం జరిగింది. జీవితంలో మార్పు సహజమేనంటూ, ఆ మార్పును స్వీకరించాలంటూ, ప్రాణంకన్నా సంప్రదాయాన్ని కొనసాగించడమే మిన్నగా భావించే ఓ శ్రీవైష్ణవ కుటుంబంలో నాలుగు తరాల కాలంలో అనివార్యంగా వచ్చిన మార్పును వివరించిన నవలగా 2003లో గొల్లపూడి మారుతీరావు రాసిన సాయంకాలమైంది నవలను పేర్కొనడం జరిగింది. ముస్లిం స్త్రీల బాధలను, వారి జీవన విధానాన్ని, ఆచార వ్యవహారాల్ని, దూదేకుల వారి దయనీయ స్థితిని వివరిఇచిన నవలగా 2004లో సలీంరాసిన వెండిమేఘం నవలను చెప్పవచ్చు.

బిన్‌లాడెన్ ఉగ్రవాదిగా మారడానికి గల కారణాలను, అంతర్జాతీయ ఉగ్రవాదంలో పాకిస్థాన్ పాత్రనూ, నాగరిక సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ళనూ, వర్తమాన సామాజిక, రాజకీయ ఆర్థికాంశాలను వివరించిన నవలగా కె.రామచంద్రమూర్తి 2005లో రాసిన కాలమేఘంను చెప్పవచ్చు. తెలంగాణ ప్రాంతంలో దళిత మహిళల జీవితాలను నరకంగా మార్చిన జోగిని దురాచారాలను 2006లో వి.శాంతిప్రబోధ రాసిన జోగిని నవల వివరిస్తుంది. సాధారణంగా స్త్రీలోని అసాధరణ శక్తిని బయటకుతీసి, సమాజంలో ఆమె ఎదుర్కొన్న పరిస్థితులను వివరించిన నవలగా 2009లో కేశవరెడ్డి రాసిన మునెమ్మను పేర్కొనవచ్చు. 1975 నాటి ఎమర్జెన్సీ చీకటి రోజుల నేపథ్యంలో విప్లవ విద్యార్థి నాయకుడు, ప్రజా గాయకుడైన గోపిని కేంద్రబిందువుగా తీసుకొని ఆనాటి సామాజిక, రాజకీయ పరిణామాలను చిత్రించిన నవలగా గూడ అంజయ్య 2010లో రాసిన పొలిమేర నవలను పేర్కొనవచ్చు.

స్త్రీ తన గర్భాన్ని అద్దెకు ఇవ్వడంలో సైన్సు ప్రాధాన్యాన్ని వివరిస్తూ, సైన్సు ద్వారా మానవుడు తనకు అసాధ్యమైన దానిని సుసాధ్యం చేసుకోగలుగుతున్నాడనే విషయాన్ని 2000లో కె.కె.మీనన్ రాసిన క్రతువు నవల వివరిస్తుంది. ఈనవలలపై సాహితీ ప్రముఖుల సమీక్షలను వివరించడం జరిగింది.

"సాహితీ పురస్కార సాంస్కృతిక, చారిత్రక నవలలు"లో తరతరాల ఒక జాతి యొక్క వైజ్ఞానిక, నైతిక, సామాజిక నిజాయితినిగాని, ప్రగతిగాని నిరూపించే సమయాల సంప్రదాయాల సమాహార స్వరూపం సంస్కృతనీ, సంస్కృతిని గ్రహించడానికి చరిత్ర చెలియవలసిన అవసరం ఎంతైనా ఉందనీ, పరంపరాగతమైన విజ్ఞానమే మానవ సంస్కృతికి మొదటిమెట్టనీ, అటువంటి చరిత్రకు ప్రాధాన్యం ఇవ్వడం విస్మరించకూడదంటూ సంస్కృతికి, చిరిత్రకి గల పరస్పర సంబంధాన్ని వివరిస్తూ, సాహితీ పురస్కారం పొందిన నవలలను సాంస్కృతిక, చారిత్రక నవలలుగా వివరించడం జరిగింది.

క్రీ.శ.10వ శతాబ్దానికి ముందుకాలంలోవున్న తిరుపతి క్షేత్ర స్వరూపాన్ని, విజయనగర రాజులలో సంగమ సాళువ వంశాల జయాపజయాలను వివరిస్తూ, శ్రీవేంకటేశ్వరునికి నేడు తిరుపతిలో జరుగుతున్న అనేక ఉత్సవ సంప్రదాయాలను అన్నమయ్యే ప్రారంభించారని తెలియజేస్తూ, అటు సంస్కృతికి, ఇటు చరిత్రకుగల సంబంధాన్ని వివరించే నవలగా 1988లో ముదిగొండ శివప్రసాద్ రాసిన శ్రీపదార్చన నవలను పేర్కొనచ్చు. కృష్ణా, గోదావరి ప్రాంతాలలో సాగిన అభినవ కురుక్షేత్ర సంగ్రమాన్ని, మహాభారతాంధ్రీకరణానికి కారణమైన చారిత్రక సంఘటనలనూ, తెలుగువారి సంస్కృతిని మొదలైన విషయాలను వివరించిన నవలగా 1998లో పాలంకిసత్య రాసిన యుగాది చెప్పవచ్చు. నాలుగు వందల సంవత్సరాల చరిత్రవున్న చార్మినార్, గోల్కొండ మొదలైన కట్టడాల గురించీ, స్వామి పాత్ర ద్వారా అతని జీవితంలో జరిగిన సంఘటనలను ఆ కట్టడాల సాక్షిగా వివరిస్తూ, వాటి సంస్కృతిని కూడా మనకు వివరించిన నవలగా 2007లో లోకేశ్వర్ రాసిన సలాం హైద్రాబాద్ నవలను పేర్కొనవచ్చు. ఈ నవలలపై వెలువడిన సాహితీ ప్రముఖుల సమీక్షలను కూడా వివరించడం జరిగింది.

"సాహితీ పురస్కార నవలలు - రచనా శిల్పం"లో సాహితీ పురస్కార రచయిత(త్రు)ల రచనా విన్యాసాన్ని 'రచనాశిల్పం' అన్న పేరుతో నవల శీర్షికలు-తీరుతెన్నులు, ఇతివృత్త వైవిధ్యం, పాత్రపోషణా వైశిష్ట్యం, సన్నివేశ కల్పనాచాతుర్యం, సంభాషణా చాతుర్యం, వర్ణనా వైవిధ్యం, కథాప్రారంభాలూ-ముగింపులు, భాషాశైలి, మాండలికాలు, జాతీయాలు, సామెతలు, సూక్తిముక్తావళి మొదలైన విషయాలను విశ్లేషణ చేయడం జరిగింది. ముగింపు, అనుబంధం, ఉపయుక్త గ్రంథసూచికతో ఈ అంశాన్ని పూర్తి చేయడం జరిగింది.

ముగింపు : సాహితీ పురస్కార నవలా రచయిత(త్రు)లు తమ జీవితానుభవాల్ని, సమాజంలో తాము పరిశీలించిన వ్యక్తుల జీవన విధానాల్ని, తమ మనస్తత్త్వాల్ని, ప్రవృత్తుల్ని, తమ కుటుంబ సభ్యులు, హితులు, మిత్రుల అనుభవాల్ని నేపథ్యంగా గ్రహించి వాస్తవికతకు ఆలంబనగా నవలలు రాశారు. అంతేగాక వారు తాము తీసుకున్న ఇతివృత్తానికి తగిన చక్కని వర్ణనలు, సందర్భోచిత సంభాషణలు జోడించి, భిన్న ప్రవృత్తులతో కూడినటువంటి ఎన్నో పాత్రల్ని సృశించి తమ శిల్ప విజ్ఞానంతో తెలుగు నవలా ప్రక్రియలో తమదంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.ఈ నవలల్లో ఎక్కువ ఇతివృత్తాలు అట్టడుగు వర్గాల, మధ్య తరగతి వర్గాల సమస్యల్ని చిత్రించినవిగా, ఆంధ్ర ఆంధ్రేతర ప్రాంత సమజాన్ని విశ్లేషించినవిగా, సమకాలీన భారతదేశ సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్ని ఆకలింపుచేసుకున్నవిగా, ప్రవాసాంధ్రుల సమస్యల్ని, సైన్సుకు సంబంధించిన విషయాలను తెలియజేస్తున్నాయి.

తెలంగాణ, రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల జీవన విధానాన్నీ, వారి సమస్యల్ని కథా వస్తువుగా తీసుకుని సాహితీ పురస్కార రచయిత(త్రు)లు నవలలు రాశారు. పొలిమేర, జాతర, అంతస్స్రవంతి, బతుకుపుస్తకం, కాలమేఘం, సలాం హైద్రాబాద్ నవలలు తెలంగాణ ప్రాంత ప్రజల జీవన విధాన్ని కథా వస్తువుగా తీసుకుని రాసిన నవలలు. కొత్తబంగారులోకం, మునెమ్మ, అతడు అడవిని జయించాడు నవలలు రాయలసీమ ప్రాంత ప్రజన జీవన విధానాన్నీ తెలియజేస్తున్నాయి. పితృవనం, జీవన ప్రభాతం, ఖాకీబతుకులు, శతాబ్దిసూరీడు, వెండిమేఘం, జ్వాలాతోరణం నవలలు కోస్తాంధ్ర ప్రాంత ప్రజల జీవన వైవిధ్యాన్ని తెలియజేస్తున్నాయి. వంశధార, కాంతారావు, సాయంకాలమైంది నవలలు ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల జనజీవన విధానాన్ని, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను తెలియజేస్తున్నాయి.

సాహితీ పురస్కార నవలా రచయిత(త్రు)లు అన్ని వర్గాల ప్రజలను కథా వస్తువుగా తీసుకుని నవలలు రాశారు. అందరి సమస్యలను, ఆకలి పోరాటాలను, సామాజిక సమస్యలు ప్రధానంగా వర్ణించబడ్డాయి.స్త్రీల సమస్యలను ప్రధానంగా తీసుకుని కూడా నవలలు రాయబడ్డాయి. అంతేగాక దేవదాసీలను, నక్సలైట్స్‌ను కూడా కథావస్తువుగా చిత్రించారు.తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభ, కీర్తి, విశిష్ఠ, మండలివెంకట కృష్ణారావు పురస్కారాలను ప్రధానం చేస్తుంది. మిగతా పురస్కారాలు వ్యక్తుల కృషిని గురించి ఇచ్చేవిగాకా, సాహితీ పురస్కారాలు వివిధ ప్రక్రియలలో ఉత్తమంగా ఎంపికైన గ్రంథాలకు ఇస్తారు. మంచి పుస్తకాలు రావడానికి రచయితలకు ప్రోత్సాహం ఎంతో అవసరం. మంచి పుస్తకం ఆయా ప్రక్రియల్లో సాహిత్య ప్రమాణాలను పెంపొందిస్తుంది.

సాహితీ పురస్కార నవలలను పరిశీలన దృష్టితో పరిశీలించడం వల్ల భవిష్యత్తులో ఎంతోమంది పరిశోధకులు ఈ సంస్థచే సాహితీ పురస్కారం పొందే ప్రక్రియలపై పరిశీలన లేదా పరిశోధన చేయడానికి ఒక నమూనా అవుతుంది. దీనివల్ల ఈ సంస్థ మరియు ఇతర సంస్థల ద్వారా పురస్కారాలు పొందుతున్న సాహిత్య ప్రక్రియలపై పరిశోధన చేయడం వల్ల తెలుగు సాహిత్య వాఙ్మయానికి ఎంతో సేవ చేసినవారం అవుతాం. సాహితీ పురస్కారం పొందిన నవలా ప్రక్రియపై పరిశోధన చేయడం ఎంతోమంది ఇతర ప్రక్రియలపైన అనగా కథ, నాటకం, నాటికల సంపుటి, పద్య కవిత, వచన కవిత మొదలైన ప్రక్రియలపై పరిశోధన చేయడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వ సంస్థలు లేదా ఇతర సంస్థలు సాహిత్యాభిరుచిగల రచయిత (త్రు)లను సాహితీ పురస్కారాలు ఇస్తూ ప్రోత్సహించడం వల్ల సాహిత్యానికి ఎన్నో విలువైన ప్రక్రియలు అందించబడతాయి. ఈ విలువైన సాహిత్య ప్రక్రియలపైన పరిశోధన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

రాజకీయ నగ్న చిత్రం–వృషభ పురాణం

(Rajakeeya Nagna Chitram-Vrushabha Puranam)

Dr Chintham Praveen Kumar
Post Doctoral Fellow,
Dept of Telugu,
Kakatiya University
Warangal, Telangana

తెలుగు సాహిత్య రంగంలో ఆరె జానందుల జీవితాన్ని, సాహిత్యాన్ని పరిచయం చేసిన పరిశోధకుడిగా చేతనావర్తం కవిగా స్వార్థ రాజకీయాలను తీవ్రంగా నిరసిస్తూ అధిక్షేప కవిగా పేర్వారం జగన్నాథం గారు సుప్రసిద్ధులు వరంగల్ జిల్లా జనగామా తాలుకా ఖిలాషపురం గ్రామంలో 1934 లో జన్మించిన పేర్వారం గారు సాగర సంగీతం, వృషభపురాణం, గరుడ పురాణం, వక్రభాష్యం, ప్రసవ వేదన, మహా విష్ణుమరణం, సాహితీ వసంతం మొదలైన రచనలు గావించెను. అయితే కుటిల రాజకీయాలను, నాయకుల నీచ ప్రవృత్తిని తన వృషభ పురాణం అనే కావ్యం ద్వారా ఎక్స్ – రే తీసి దాని నగ్నత్వాన్ని మన కళ్ళకు కట్టినట్లు చూపించాడు. కావ్యంలోని ఒక్కొక్క ఖండిక చదువుతూ పోతుంటే ప్రస్తుత సన్నివేశాలకు అక్షర రూపం ఇచ్చాడు. అనే భావాన్ని కలిగిస్తూ పాఠకులను ఔను నిజమే అని అనిపించేతటి శక్తి కలిగిన కావ్యం వృషభ పురాణం.

పేర్వారం జగన్నాథం గారు చేతనావర్తంలో రెండు కవితా సంపుటాలలోని తన కవితలను వృషభ పురాణం పేరుతో మొదటి సారిగా 1984 లో ప్రచురించెను. ఈ వృషభ పురాణంలోని కవితల రచనాకాలం 1967 నుండి 1970 మధ్యకాలం నాటి సామాజిక పరిస్థితులు ఐతే నాటికి కావ్యంలోని ప్రతి అక్షరం ప్రస్తుత సంఘటనలకు ప్రతి రూపంగానే ఉంది. వృషభ పురాణం వచన కవితా సంపుటి రాజకీయ నాయకుల అవినీతి మొదలైన అవలక్షణాలను చిత్రించింది.

ఆధునిక సాహిత్యంలో అధిక్షేపాత్మక కవితా రీతిలో వెలువడిన కావ్యాల్లో ప్రథమ గణ్యమైన కావ్యం వృషభ పురాణం కేవలం అదిక్షేపకతే కాక వ్యంగ్యంతో కూడిన హాస్యం జోడించి నాయకుల నిజ స్వరూపాన్ని మన ముందుంచాడు కవి. ఇందులో దాదాపు అన్ని కవితలు రాజకీయాలను తీవ్రంగా విమర్శించనవే. స్వలాభమే ఏకైక ధ్యేయంగా ప్రవర్తించే కుహాన రాజకీయ నాయకులకు ప్రతీక వృషభం ఆ వృషభరాజు సాగించిన పాలన, ఆ పాలనలో ప్రజలు, వారి బాగోగులు, నాటి పరిస్థితులను క్రింది ఖండికలో చాలా చక్కగా వివరించాడు.

సదరు వృషభరాజం ....
పరిపాలన సాగించింది లగాయతు
సామాన్యుడు అంతకన్నా తక్కువవాడు
పస్తులున్న దినం లేదు
ప్రాణం అంతకన్నా లేదు.

వృషభరాజు పాలనలో ఇక సామాన్యులు పస్తులుండడానికి కనీసం ప్రాణాలైన మిగిలేటట్టు లేదనడంలో పేద ప్రజల జీవితాల పట్ల కవిగా గల వాస్తవికత దృష్టి కనిపిస్తుంది.

నాయకులు తమ మాటల్లోను తమ ప్రచారంలోను గాంధేయత్వం కనిపించేలా కేవలం ప్రచారం కోసం మాత్రమే ప్రవర్తిస్తారని నిజానికి వారి చేతుల్లో గాంధీగారి సిద్ధాంతం ఒక్కటి అమలు జరగదని మేక వన్నే పులి లాంటి వాళ్ళు అని కవి అంటాడు. మాటలకు మాత్రం గాంధీ సూత్రాలను వల్లే వేస్తూ అందినంత దోచుకు తినడానికి వెనుకరాదని అదిక్షేపిస్తాడు. కవి ఉదాహారణకి ....

ఇంటి ముందు కట్టేసిన ఒక్కటెద్దుల్ని
గంగిరెద్దుల్లా అలంకరించి
బసవా ! బసవా ! వృషాదిపా ! అంటూ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

స్వాగతం పలికినాడు.

ఇక్కడ వృషభ రాజుకు స్వాగతం పలకడానికి వెళ్లాడనడంలో గాంధీ గావి భావాలను తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించే సిగ్గుమాలిన రాజకీయ నాయకుల తీరును అదిక్షేపించడం గమనించవచ్చు. అదే విధంగా గుడివే మింగిన వానికి అనే కవితా ఖండికలో ....

ఏమైంది మన దేశానికీనాడూ
నమ్మి వాన బోస్తే
పుచ్చి బుర్రెలైనాలు కందులు
మంత్రి పదవి లేనప్పుడల్లా
వృద్ధవారి పతిపుతా అంటాడు కవి.

ఏవరైతే నమ్మి మనం వాళ్ళకు పదవుల్ని కట్టబెట్టామా వాళ్ళు మనకు సేసిందేమి లేక పోగా దేశాన్నే దోచుకువాలనుకున్న స్వార్థంతో ప్రవర్తిస్తున్నారని పదవి లేనప్పుడు దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా నీతులు చెప్పుకోస్తారని వారి నిజాయితీని ఎండగట్టాడు కవి.

కవి పల్లెటూరి ఒక్క రైతుల్ని గురించి చిన్న నాటి నుండి తెలిసిన వాడు రాజకీయ నాయకుల వాగ్దానాలు ఎండమావులు కాగా రైతులు పడే కష్టాలను గురించి తెలంగాణా నుడికారంతో చాలా చక్కగా వివరించాడు. జగన్నాథం గారు.

ఉదాహారణకి॥ పొద్దస్తమానం మోటకోట్టినా

దోనె ఆరదు దొయ్య బారదు అని రైతుల వెతలను తెలిపాడు. సమాజంలోని అవినీతిని, స్వంత ప్రయోజనాల కోసం అధికారాన్ని వాడుకుంటున్న రాజకీయ నాయకులను విమర్శించి అంతటితో ఆగక కవి మహోద్రేకంతో కొన్ని చోట్ల ఇలా ప్రభోదిస్తాడు.

సుశిక్షుతుడైన సైనికుడు వదిలిన
తుపాకి గుండులా ప్రయాణించు
అటో, ఇటో తేల్చుకోవలసిన సమయం
అసన్నమైంది సుమా
గురి తప్పదు – అని అంటాడు.

ఈ సమాజం అసమంగా ఉన్నదనీ ఇక్కడ జీవితాలు అసంతమైన ఆర్థిక దారిద్ర్యాన్ని భావ దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నాయనీ, దేశంలో తొంభైశాతం భూ భాగం అంధకారంలోనే ఉందనీ దానికి కారణం దేశాన్ని పాలించే రాజకీయ నాయకులేననీ నమ్ముతూ ఈ వ్యవస్థ మారాలని ప్రగాఢంగా కోరుకుంటున్నాడు కవి. ప్రజలు చైతన్య వంతులై అన్యాయం మీద తిరగబడాలని సూచిస్తారు. జగన్నాథం గారు వృషభ పురాణంలోని ఏ కవితా ఖండిక తీసుకున్న చమత్కార యుక్తంగా తీర్చిదిద్దినాడు కవి. అంతే కాకుండా సంఘటనల్ని సామాజికాంశాల అన్వయిస్తూ అనేక కవితల్ని చమత్కరించాడు. కవితంలో కవి వాడిన పదాలన్నీ జన జీవంలో ప్రజలు నిత్యం మాట్లాడుకునే వాడుక పదాలే.

ఉదా॥కి
ఈ మగడు నాకొద్దు
వీడసలే తుమ్మమొద్దు
వీడి వల్ల దేశానికరిష్టం
ఈ వంశాన్ని మరోతరం పొడిగించకూ .....

ఈ కవితంలో అంత్య ప్రాసలతో చమత్కారాన్ని సృష్టించాడు. సమాజంలోని రాజకీయ నాయకులను ఉద్దేశిస్తూ వాడి పుట్టుకయే దేశానికరిష్టం అని చెప్పివాడి సంతానాన్ని పెంచకనీ, ఈ వంశాన్ని మరో తరం పొడగించకని సూచిస్తాడు.

సమాజమునకు వ్యక్తి ముఖ్యమని, వ్యక్తి శ్రేయస్సే దేశ శ్రేయస్సని, అలాంటి వ్యక్తులు ఒక నిర్దిష్టమైన జీవన విధానాన్ని, ఆలోచన సరళిని కలిగి ఉండక పోవడం వలన ప్రజలు నాయకుల చెప్పు చేతుల్లో ఉండాల్సి వస్తుందని కనుక ఇకనైనా ఈ రక్తి కట్టని నాటకం లాంటి జీవితాన్ని ఆపివేయాలన్నాడు. కవి సమాజంలోని సామాజిక పరిస్థితులు

మనిషి యొక్క ప్రవర్తన ఒక క్రమ పద్ధతిలో ఉండడం లేదని తెరదించాలి. అనే ఖండికలో ఇలా అంటాడు.

ఈ నాటకం రక్తి కట్టడం లేదు
పోని పేరైనా బాగా లేదు
ఈ నాటకం నాటకమే కాదు
అసలు దశ రూపకాల్లోనే చేరదు.

జగన్నాథం గారి కవిత్వంలో పురాణ ప్రతీకలు ఎక్కువగా కనపడుతాయి. కవి మంచి, చెడులను చేప్పేటప్పుడు పురాణాలలో రామాయణ, భారత, భాగవత గ్రంథాల్లోని పురాణ పురుషుల పేర్లను, స్థల నామాలను, ప్రాచీన కవుల పేర్లను, వారి కవిత్వపు పదాలను ప్రతీకలుగా తీసుకొంటాడు. నేతల గురించి బొంబై తమాషాలో ఈ విధంగా తెలియజేస్తాడు.

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనిషి కూడా కాదు
ఏదేశమేగినా ఎందెందు వెదికినా
లేరురా ఇటువంటి నేతలింకెందు
దేశమంటే నువ్వు కావు నేను కాదు
దేశమంటే మన నెత్తి మీది నేతలోయ్.

అంతే కాకుండా

అదిగో ఆ పొదల్లో నివశిస్తున్నది.
పన్నెండు తలల నాగుబాము
రావణ పరబ్రహ్మకు
అది పునర్జన్మ రూపం

స్వార్థ రాజకీయ నాయకులకు ప్రతీకగా ఈ పదాలను కవి వాడెవాడు. సాధారణ మానవున్ని రాజకీయ నాయకులు ఏ విధంగా కాటేస్తారో తెలియని విధంగా ఉందని చెప్పడం దీనిలోని వ్యంగ్యార్థం.

కనకపు సింహాసనమున అను ఖండికలో రాజకీయ నాయకుని స్వభావాన్ని చిత్రించాడు. రాజకీయ నాయకుడు తాను రాజకీయాల్లోకి రాకమునుపు ఉండేటటువంటి వికృత రూపాన్ని కవి వర్ణించాడు. ఎన్నీ ఎత్తుగడలైనా పారించి రాజకీయాల్లోకి అడుగు పెట్టి ప్రజలను మభ్యపెట్టి చివరికి ఆ ప్రజలనే పట్టించుకోక గాలికొదిలేస్తున్న వైవాన్ని పేర్వారంగారు. కళ్ళకు కట్టినట్టు చూపించారు.

ఈ కుక్క నిన్నటి దాకా
ఎక్కడెక్కడో తిరిగి ఏమేమో తిన్నది
ఎదురైనా వాడినల్లా కరిచింది.
ఎగబడి ఒళ్ళంతా గీకింది
ఛీ ! ఛీ ! పెంచిన వాళ్ళను కరిచే కుక్క
దొంగలు పడితే మొరుగని కుక్క అదేం కుక్క

ఈ విధంగా కనకపు సంహాసనమున అనే ఖండికలో కవి కుక్క యొక్క లక్షణాలను, పోలికనలను చెబుతూ రాజకీయ నాయకునికి ప్రతీకగా చెప్పినాడు. వారి సిగ్గుమాలిన జీవితాన్ని తూర్పార పట్టడం ఇందులో కనిపిస్తుంది.

చమత్కారాలు ప్రతికలే కాకుండా లోకంలో ఉన్న సామెతలను వివిధ శీర్షికల్లో కవి వాడినాడు. ప్రసిద్ధంగా ప్రజల వ్యావహారికంలో నిత్యం ఉపయోగించే సామెతలను తీసుకొని ప్రతి సామెతలో నాయకుల చిత్తవృత్తిని వారి కుటీల ఆలోచనలను బయట పెట్టాడు కవి. సామెతలను ఉపయోగించి సామాన్య పాఠకులకు సైతం కవిత్వం చేరేలా ప్రయత్నించి సఫలీకృతుడైనాడు కవి.

ఉదాహారణకి ॥ చిత్తశుద్ధి లేని శివ పూజ
కుక్క కాటుకు చెప్పు దెబ్బ

కనకపు సింహాసనము పై శునకం కూర్చున్న తీరు
అక్కరకు రాని చుట్టం
అంగట్లో అన్నీ ఉన్నా
అల్లుడి నోట్లో శని ఉన్నట్లు
గుడినే మ్రింగిన వానికి
గుళ్ళో లింగం వో లెక్కా –

మొదలైన సామెతలను సమయ సంధార్భానుసారంగా ఉపయోగించి

సామెతలే కాకుండా జాతీయాలు, మాండలికాలు, అన్న దేశ్యాలు, దేశ్యాలు, మొదలైనవి వాడి విషయ ప్రధానంగా వృషభ పురాణం వ్రాసి నాయకులనే లక్ష్యంగా గురి పెట్టి విజయవంతంగా కావ్యాన్ని వ్రాసారు.

ఉదాహారణకి ॥ తేనే పూసిన కత్తులు,
కుక్క మూతి పిందెలు
వంటింటి కుందేలు
పప్పులో కాలు వేయు.

లాంటి జాతీయాలు వాడి ఈ కావ్యానికి రసపుష్టి కలిగించడంతో పాటు వేడిపందు లాంటి రాజకీయ నాయకుల జీవితాలను తెలియజేశాడు. తేనే లాంటి తియ్యని వారి మాటలకు పడిపోయి పప్పులో కాలువేసి తప్పుచేసి వారికి అధికారం కట్టబెడితే తేనే మాటున దాగియున్న కత్తికి బలికాక తప్పదని హెచ్చరిస్తున్నాడు కవి.

స్వాతంత్ర్యానంతరం వెలువడ్డ కవిత్వంలో వ్యావహారికమే కాక, మాండలికాలు కూడా చోటు చేసుకున్నాయి. ఉదాహారణకి ఐరేని కుండలు, దీగుట్లో, దోనే, దండెద, సందెన, బుక్కట, గుంజి, తాళింపు మొదలైనవి. అంతేకాకుండా లేటెస్ట్, ఔట్ ఆఫ్ డేట్, రిట్రెచ్‌మెంట్, ధీసెస్, మార్కెట్, డిపార్ట్‌మెంట్, ఇంక్రీమెంట్, బివేర్ ఆఫ్ డాగ్స్ వంటి ఆంగ్ల పదాలను, దర్బారు, రివాజు, అందర్ సేదేభో, తమాషా, సవారీ, కార్ఖానా మొదలైన ఉర్దూ పదాలను తీసుకొన్నాడు. పల్లె ప్రజలకు ప్రతినిత్యం సుపరిచితమైన వస్తువులు, జంతువులు, పరికరాలు, వృషభ పురాణంలో కనిపిస్తాయి. ఇవే కాక ముష్టికాయలు, తునికి పండ్లు అటుకు, రాట్నం, పందిరిగింజ, కుడిత మొదలైన దేశ్యాలకు ఉపయోగించాడు. తీసుకొన్న పదాలు ఏవైనా సందర్భానుసారంగా ఉపయోగిస్తు రాజకీయపు నీలి నీడలను ప్రశ్నించి ప్రజలను చైతన్య వంతులను చేయడంలో పేర్వారం గారు సఫలీకృతులైనారని చెప్పవచ్చు.

ముగింపు : –

వృషభ పురాణం కావ్యం ఆనాటి సమాజంలోని సామాజిక పరిస్థితులు మరియు అవినీతి పరులైన రాజకీయ నాయకునికి వృషభాన్ని ప్రతీకగా తీసుకుని రచన సాగించాడు. అయితే కవి రచన కావించి నాలుగు దశాబ్దాలు గడుస్తున్న, నాటి నుండి నేటి వరకు సమాజంలోని పరిస్థితి, దేశ రాజకీయాల పరిస్థితి, నాయకుల అవినీతి ఏ మాత్రం మారకపోగ వారిలో నీచత్వం రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. రోజు రోజుకు ప్రజలకు రాజకీయాలంటేనే ఏవగింపు కలుగుతోంది. నాలుగు దశాబ్దాలు కావస్తున్న ఈ కావ్యం నిలబడటానికి ప్రధాన కారణం ఇదే. ప్రతీతరం వారు ఇప్పటి పరిస్థితి కి సంబంధించింది అని అనుకునేంత ముందు చూపుతో, నిశిత పరిశీలనా దృష్టితో ఈ కావ్యాన్ని వ్రాసిన పేర్వారం జగన్నాథం గారు సదా స్మరణీయులు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

గిరిజన కథా సాహిత్యం – పరిశోధన తీరుతెన్నులు

డా॥ నూనావత్ రాంబాబు
పోస్టు-డాక్టొరల్ ఫెలో,తెలుగుశాఖ,
హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం

మనదేశం భిన్నత్వంలో ఏకత్వం వల్ల వివిధ మతాలకు, కులాలకు, తెగలకు ప్రధాన ఆవాసం. తమ సంస్కృతీ, సంప్రదాయాల్ని పరిరక్షించడానికి గిరిజనులు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఏవో కొన్ని భాషలకు తప్ప చాలా గిరిజన భాషలకు లిపిలేదు. అందుకే లిఖిత సాహిత్యం కూడా లేకపోయింది. గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను కొంతవరకైనా నిలబెట్టుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. గిరిజన జీవితం నాగరిక జీవనానికి భిన్నంగా ఉంటుంది. అందుకే గిరిజన జీవితంతో ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ సంబంధం కలిగిన కథా రచయితలు లిఖిత సాహిత్యం ఉన్న తెలుగు భాషలో తమ రచనల ద్వారా గిరిజన జీవితాలను ప్రతిఫలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి ప్రయత్నం ఫలితంగానే గిరిజన జీవితం తెలుగు భాషా సాహిత్యంలోకి ప్రవేశించిందనే చెప్పాలి. తెలుగు సాహిత్యంలో గిరిజన సాహిత్యం రెండు రకాలుగా ఉంది. 1. మౌఖిక సాహిత్యం. 2. లిఖిత సాహిత్యం. లిఖిత సాహిత్యాన్ని గిరిజనేతరులు, గిరిజనులు కూడా రాశారు. వీరు రాసిన లిఖిత సాహిత్యంలోని కొన్ని గిరిజన కథలను పరిశోధనకు తీసుకోవడం జరిగింది. 'గిరిజన కథా సాహిత్యం – పరిశోధన తీరుతెన్నులు' అనే అంశంపై పరిశోధనను వివరించడం ఈ పత్ర ఉద్దేశం. ఈ పరిశోధన గ్రంథాన్ని తెలుగుశాఖ, కేంద్రీయ విశ్వవిద్యాలయం వారికి 2012లో సమర్పించబడింది. ఈ పరిశోధనను కింది విధంగా ఐదు అధ్యాయాలుగా వివరించడం జరిగింది.

'గిరిజనులు – జీవన నేపథ్యం' లో గిరిజనుల పరిచయం, నిర్వచనాలు, వారి పుట్టుపూర్వోత్తరాలు, చారిత్రక నేపథ్యం, భారతదేశంలో ముఖ్యమైన గిరిజన తెగలను రాష్ట్రాల ప్రకారంగా, తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన గిరిజన తెగలను వివరించడం జరిగింది. తెలుగు రాష్ట్రాలలోని 35 తెగలలో భాగంగా గిరిజనులు నివసించే ప్రదేశాలు, వారు మాట్లాడే భాష మొదలైన విషయాలను పట్టిక రూపంలో వివరించడం జరిగింది. అంతేగాక తెలుగు రాష్ట్రాలలో రెండు రకాల గిరిజనులు ఉన్నారు. వారు 1. మైదాన ప్రాంత గిరిజనులలో బంజారాలు (లంబాడీ,సుగాలి), యానాది, ఎరుకల, నక్కల. ఈ జాతులు గ్రామీణ, పట్టణ, ప్రాంతాలకు దగ్గరగా, సంచార జీవులుగా, స్థిర వ్యవసాయం కలవారుగా జీవిస్తున్నారు. వీరేకాకుండా గిరిజనులలో మూలవాసులుగా ఉండి కొండకోనల్లో జీవిస్తూ, వేట, పోడు వ్యవసాయం చేసుకుంటున్న రెండవ రకమైన ఏజెన్సీ గిరిజనులైన కోయలు, కొండరెడ్లు, గొత్తికోయలు, కొండదొరలు, చెంచులు, గోండులు, సవరలు, ఖోండులు, బగత, నాయక్‌పోడు, జాతపులు, గదబ, కొలాములు, కొటియా, అంధ్, కమ్మర, గౌదు, తోడా, భిల్లులు, వాల్మీకి మొదలైనవారు తెలుగు రాష్ట్రాలలోని వివిధ జిల్లాల్లో అటవి ప్రాంతాల్లో నివసిస్తున్న కొన్ని ప్రముఖ గిరిజన తెగలను, వారి జీవన నేపథ్యంను వివరించడం జరిగింది.

అంతేగాకుండా మొదటి అధ్యాయంలో గిరిజనుల జీవన రీతులు, సంప్రదాయ నృత్యాలు, పండుగలు, వివాహ వ్యవస్థ, వారి వృత్తి, పరిపాలన వ్యవస్థ, ఆచార వ్యవహారాలు, దేవతలు, కట్టుబాట్లు, మూఢనమ్మకాలు, గృహనిర్మాణం, సామాజిక వ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, గిరిజనుల సమస్యలు, గిరిజన స్త్రీ సమస్యలు, వారి భాష మరియు తెలుగు సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావన, ఆధునిక సాహిత్యంలో గిరిజన కథా రచయితలు రాసిన కవిత్వం, నవలలు, కథలు, గిరిజన జీవిత సమస్యలపై వెలువడిన కొన్ని ముఖ్య గ్రంథాలు, నిఘంటువులు, అధ్యయన శాఖలు మొదలైన విషయాలను గిరిజన జీవన నేపథ్యంలో వివరించడం జరిగింది.

'గిరిజన కథలు – సంక్షిప్త సమాచారం' ఈ పరిశోధన కోసం సేకరించిన తెలుగు సాహిత్యంలో గిరిజనుల ప్రస్తావన వున్న లిఖిత కథలైన 126 కథలను సంక్షిప్తంగా, అకారాది క్రమంలో పొందుపరచడం జరిగింది.

'గిరిజన కథలు వస్తు, వైవిధ్యం' లో వస్తువుకు సంబంధించిన నిర్వచనాలను వివరించడం జరిగింది. అంతేగాక గిరిజన జీవితాలను, వారి సమస్యలను కథా వస్తువుగా చిత్రీకరిస్తూ వచ్చిన కథలలో ప్రధానంగా కింది విషయాలను రచయితలు కథావస్తువుగా స్వీకరించడాన్ని తెలియజేయడం జరిగింది. **ఆచార సంప్రదాయాలు కథావస్తువుగా** వచ్చిన కథలు కాక్లా, కాయిదా, జెండాకథ, దండారి, పెళ్ళికావాలి మొదలైనవి. **ఆడపిల్ల పుట్టుక వస్తునేపథ్యంగా** ఇప్పపూలు, కంసావతారాలు, నమ్ముకున్నరాజ్యం మొదలైన కథలు. **గిరిజన శ్రేయోభిలాషులు కథావస్తువుగా** గోండ్వానా భీష్ముడు, చెట్టుకింద ఆఫీసు, తండ్రి, ప్రొఫెసర్ హేమండార్ఫ్, మనలోమాట, రాజాసాబ్, శాస్త్రిగారు మొదలైనవి.

గిరిజనేతరుల మోసం కథావస్తువుగా ఎర, కొండమల్లె, కోయకన్నె, గోరపిట్ట, చెంచి, దొంగతనం, నమ్మిక, పేరెంట్, వేటకుక్క, శిలకోల, సుక్కి, హత్య మొదలైనవి. **నక్సలైట్ కథావస్తువుగా** అడవిలో వెన్నెల, అన్నలొస్తున్నారు, ఆర్తి, గంగజిమ్మ, గెరిల్లా, తగువులు, తుడుం, ప్రజాకోర్టు, మళ్ళీనచ్చులైట్లు, మాబడి, ముట్టడి, రాగాలచెట్టు, సావుకర్చు మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **నాగరిక సమాజ దోపిడి వస్తు నేపథ్యంగా** అడివంటుంకుంది, ఊరిమీదకథ, ఒక పొట్టివాడూ – కొందరు పొడవువాళ్లకథ, ఒక భీకరయుద్ధం తర్వాత, పోడు–పోరు, మలుపు, విత్తనం మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **నేరం–శిక్షలు కథా వస్తువుగా** కలలోనివ్యక్తి, 512 మొదలైన కథలు కనిపిస్తున్నాయి. గిరిజన స్త్రీ అమాయకత్వం వల్ల కష్టాలను, పేదరికాన్ని ఆసరాగా చేసుకొని **పడుపువృత్తిలోకి దిగడం కథావస్తువుగా** బురద, వెలుగుదారి, శనీచరి మొదలైన కథలను చెప్పవచ్చు. పేదరికం వస్తునేపథ్యంగా ఆకలి, ఉరులు, కూసున్న కొమ్మ కొట్టుకొంటామా సారూ?, కొమురంభీం, ఘర్మజలానికి....ఖరీదుకట్టేషరాబు....?, నిర్ణయం, పనిపిల్ల, పుడింగి, బతుకాకు, బియ్యం, యాడి, రక్తపింజెర, సుగాలీ కుటుంబం మొదలైన కథలను చూడవచ్చు. **ప్రకృతి వైపరీత్యాలు కథావస్తువుగా** ఇటుకిన్నెరసాని–అటుకిన్నెరసాని, రోడ్డుమీదలాంచి!, ఆకాశవాణి నందిగామ!, వరదలలో నారాగం మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **ప్రకృతి కథావస్తువుగా** కన్నీటికథ–నీటికథ, కొండఫలం, చింతాసాలక్క, నువ్ మంచిగుండు మామా..., భూమికోసం, రాకితల్లి మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **ప్రపంచీకరణ ప్రభావం వస్తునేపథ్యంగా** కలలు కాలుతున్న వాసన, పొరలు మొదలైన కథలు చూడవచ్చు. **ప్రభుత్వ పథకాలు కథావస్తువుగా** అడవిపూలు, అరణ్యపర్వం, అక్షరాలదారిలో, ఉద్ధరింపు, కుబుసాలు, కొండకు కట్టెలు మొయ్యమంటారా సారూ?, గూడు, చెలగాటం, జీవితఖైదీ, దారి, నామొకం మల్లొచ్చిందిసారూ, పయనం, మకర సవర, రక్తాశ్రువు, రాజులమడుగు, వేట, సంబూఅక్క మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **ప్రాజెక్టుల నిర్మాణం కథావస్తువుగా** అరణ్యరోదన, నెగడు, పోటెత్తిన జనసంద్రం, షా మొదలైన కథలు చూడవచ్చు. భూమి సమస్య వస్తునేపథ్యంగా అన్నలొచ్చిన్రు, ఎన్‌కౌంటర్, చీకటిమండలం, తల్లీకూతుళ్లు, దాడి, దారి, పంట, బిగిసిన ఆ పిడికిళ్లు, బుగతోడు గూడుబండి, బెడ్డశిస్తు, భూమికొరకు, మరుట్ తుడుం పాయానా, రగల్‌రాజ్జెం మైసివాకట్ (ఎర్రరాజ్జెం గెలిచివస్తాం) మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **రాజకీయం కథావస్తువుగా** ఫిరంగిలో జ్వరం కథ కనిపిస్తుంది. **రుణభారం వస్తునేపథ్యంగా** అనామతుఖాతా,ఇదేదారి, ఐదు రూపాయాలకథ, కొండపందికొక్కు, ఖడ్డగుత్త, తీర్పు, సికాకులం మొదలైన కథలను చెప్పవచ్చు. **ఆచారాలలో స్త్రీ వస్తునేపథ్యంగా** ఇద్దరుండాల సారూ, గాయం, చెంచురాణి, జంగుబాయి, మూగబోయిన శబ్దం, వాళ్ల అల్లుళ్లూ వద్దూ– కోడళ్ళూ వద్దూ, సీతమ్మకు ఒకసారే – చెంచితకు ప్రతిరోజు మొదలైన కథలు కనిపిస్తున్నాయి.

ఈ విధంగా సంస్కృతీ సంప్రదాయాలు, ఆచారాలు, పేదరికం, రాజకీయం మొదలైన అనేక విషయాలున్న గిరిజన జీవితాలను కథావస్తువుగా తీసుకొని అట్టాడ అప్పల్నాయుడు, వంగపండు, గంటేడ గౌరునాయుడు, బమ్మిడి జగదీశ్వరరావు, భూషణం, మల్లిపురం జగదీష్, సువర్ణముఖి, ఆప్తచైతన్య, పతంజలి, వాడ్రేవు వీరలక్ష్మి (ఉత్తరాంధ్ర), గూడూరు రాజేంద్ర, కేశవరెడ్డి, పోట్లూరి సుబ్రహ్మణ్యం, ఎ.విద్యాసాగర్, గోపిని కరుణాకర్, నల్లూరి రుక్మిణి, సుంకోజు దేవేంద్రాచారి, కరుణకుమార, శ్రీరామ కవచంసాగర్ (కోస్తాంధ్ర), చింతాదీక్షితులు, వి.ఆర్.రాసాని, శాంతినారాయణ, సింగమనేని నారాయణ (రాయలసీమ), అల్లంరాజయ్య, ఉప్పల నరసింహం, కాలువ మల్లయ్య, గీతాంజలి, జాతశ్రీ, జీవన్, బోయజంగయ్య, బి.ఎస్.రాములు, ముదిగంటి సుజాతారెడ్డి, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, దిలావర్, పి.చంద్, పైడి చంద్రలత, శిరంశెట్టి కాంతారావు, శనిగరం వెంకటేశ్వర్లు (సాహు), పెద్దింటి అశోక్ కుమార్, గోపి భాగ్యలక్ష్మి, భూక్యాతిరుపతి నాయక్, పద్దం అనసూయ (తెలంగాణ) మొదలైన రచయిత(త్రు)లు కథలు

రాశారని వివరించడం జరిగింది.

'గిరిజన కథలు – శిల్ప వైవిధ్యం'లో శిల్ప నిర్వచనం, కథాకథన పద్ధతులలో పరిశోధనకు స్వీకరించిన కొన్ని గిరిజన కథలు కనిపిస్తున్నాయి. **ఉత్తమ పురుష కథాకథనం**లో మూగబోయినశబ్దం, పొగలు, జంగుబాయి, కొండకు కట్టెలు మొయ్యమంటారా .....సారూ?, కొండఫలం, కన్నీటికథ-నీటికథ, గంగజిమ్మ, అరణ్యరోదన, కాక్లా, కొండమల్లె, రక్తాశ్రువు, ఇటూ.. కిన్నెరసాని-అటూ...కిన్నెరసాని, రోడ్డుమీదలాంచీ!ఆకాశవాణి నందిగామా!,మనలోమాట, చెట్టుకింద ఆఫీసు, ఇద్దరుండాల సారూ, భూమికోసం, కోయకన్నె, కూసున్నకొమ్మ కొట్టుకుంటామా..సారూ, చీకటిమండలం, నామొకం మల్లొచ్చింది సారూ?, వరదలలో నాగారం, నువ్ మంచిగుండుమామా, చింతాసాలక్క గోండ్వానా భీష్ముడు, రాజాసాబ్, ఆకలి, రాకితల్లి, రాజులమడుగు, శాస్త్రిగారు, సంబూఅక్క, వాళ్ల అల్లూళ్లూ వద్దూ-కోడళ్లువద్దూ మొదలైన కథలను చెప్పవచ్చు.

ప్రథమపురుష కథాకథనంలో నిర్ణయం, చెంచిరాణి, రక్తపింజెర, 512, గోరపిట్ట, ఆర్తి, కలలోనివ్యక్తి, గూడు, బిగిసిన ఆ పిడికిళ్ళు, దారి, దాడి, బతుకాకు, రాగాలచెట్టు, సావుకర్చు, తగువులు, బెద్దశిస్తు, అన్నలొస్తున్నారు, కొండపందికొక్కు, యాడి, తండ్రి, కాయిదా, అనామతుఖాతా, ఇప్పపూలు, చెంచి మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **ఫ్లాష్‌బ్యాక్ కథాకథనం**లో పెళ్లికావాలి, పొరలు, గాయం, అరణ్యపర్వం, కొండఫలం, కలలోనివ్యక్తి, అరణ్యరోదన, ప్రొఫెసర్ హేమండార్ఫ్, నామొకం మల్లొచ్చింది సారూ, జీవితఖైదీ, మరట్ తుడుంపాయానా మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **సందర్శన పద్ధతి**లో జీవితఖైదీ మొదలైన కథలు కనిపిస్తున్నాయి. కొన్ని గిరిజన కథలు ప్రథమపురుష, ఫ్లాష్‌బ్యాక్ రెండూ కథన పద్ధతులలో ఉన్నాయని వివరించడం జరిగింది.

ఈ అధ్యాయంలో కొన్ని గిరిజన కథలలోని వర్ణనలు సూక్ష్మంలో మోక్షంలాగా ఉన్నాయని వివరించడం జరిగింది. ఇవి చాలా వరకు విషయానికి ప్రాధాన్యం ఇచ్చేవేతప్ప, విషయాన్ని తప్పుదోవ పట్టించేవి కావు. గిరిజన కథా రచయితలు వర్ణనలు అవసరమైనంత మేరకు మాత్రమే చేశారు. పరిశోధనకు తీసుకున్న రక్తపింజెర, కన్నీటికథ-నీటికథ, గంగజిమ్మ మొదలైన గిరిజన కథలలో **సన్నివేశ వర్ణనలు** చూడవచ్చు. **స్వరూప వర్ణనలు**గా 512, చెంచి మొదలైన కథలు కనిపిస్తున్నాయి. **ప్రకృతివర్ణనలో** చీకటిమండలం, గాయం, చెంచురాణి, అరణ్యపర్వం, జెండాకథ, అడవిలో వెన్నెల, బెద్దశిస్తు, జంగుబాయి, ఆర్తి, ఇప్పపూలు, పోటెత్తిన జనసంద్రం, దారి, కొండమల్లె, రాగాలచెట్టు, రక్తాశ్రువు, చెట్టుకింద ఆఫీసు, సావుకర్చు, అన్నలొస్తున్నారు, సుక్కి మొదలైన కథలు ఉన్నాయని వివరించడం జరిగింది. పాత్రచిత్రణశిల్పం, కథాప్రారంభం, కథాముగింపు మొదలైన విశేషాలను కూడా ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది.

'గిరిజన కథలు – భాషా విశేషాలు'లో పరిశోధనకు ఎన్నుకున్న కథలు రాసిన కథారచయితలు తెలుగు రాష్ట్రాలలోని నాలుగు ప్రాంతాలకు చెందినవారు కావడంవల్ల ఆయా రచయితల వైయక్తిక, ప్రాంతీయ శైలులు కథల్లో కనిపిస్తున్నాయి. ప్రత్యేకించి గిరిజన తెగలైన కోండు, లంబాడీ, కోయ, గోండు పదాలు తెలుగు సాహిత్యంలో కనిపించడం విశేషం. ఈ కథలలో వెర్రి, ఆవలి, ఎండ, తుడుం, గుడిసె, దెయ్యం, గుడ్డ, ఊసులు మొదలైన **దేశ్యపదాలు**, పుష్కరిణి, లావణ్య, దేవత, వృత్తాంతం, కిరణం, గంగ, ప్రయాణం మొదలైన **తత్సమ పదాల**ను, ఉజ్జోగం, ఇంస, నాయం, సమచ్చరం, దేముడు,లచ్చిదేవమ్మ, ఉజ్జోగత్తుడు మొదలైన **తద్భవాలను**, అపార్టుమెంట్, ఎయిర్‌కూలర్, ఓల్డు, ఫిఫ్త్‌క్లాస్, కృశ్చన్స్, క్యాంపు, డ్యూయెట్ట్ మొదలైన **ఆంగ్ల పదాలను**, గల్లీ, దో ఫలస్, అల్మారా, ఫర్మా, బాసాన్లు, రివాజు, లడాయి, ఖమీజు, కబ్జా మొదలైన **హిందుస్థానీ, పార్సీ, అరబిక్ పదాలను** ఆ అధ్యాయంలో వివరించడం జరిగింది.

ఈ అధ్యాయంలో లంబాడీ, నక్కలోళ్ల, గోండుల **వాక్యాలను**, కిచకిచ, జలజల, లబోలబో, నీలినీలి, కితకిత, దడదడ, పిచ్చిపిచ్చి, బిలబిల, బలబల, గిలగిల, ధగధగ, రెపరెప, బరబర మొదలైన **ధ్వన్యనుకరణ పదాల**ను తెలియజేయడం జరిగింది. సాధారణంగా గుర్రంగిర్రం, తిండిగిండి వంటి పదాల్లో 'గి' చేరుతుంది. అయితే ఈ గిరిజన కథలలోని **అనుకరణ పదాల**లో 'మి' చేరడం విశేషం. ఇల్లుమిల్లు, తిండిమిండి, పెండ్లిమిండి, రొట్లుగిట్లు మొదలైన వాటిని వివరించడం జరిగింది. ఇంకా ఇందులో పిల్లాపీచు, మూటముల్లె, పిల్లామేక, దొంకాడోలు, పెట్టిబేడా, పుల్లాపుడక, ఆకుఅలము, చెట్టాపట్టా, దూరంబారం వంటి **జంటపదాల**ను,

గిరిజన తిట్లను, అన్న, అయ్యా, ఓలే, ఒరే వంటి **సంబోధన పదాల**ను, గిరిజనుల వ్యక్తినామాలు, గోండుల ఇంటిపేర్లు, స్త్రీనామాలు, స్థలనామాలు, జంతుజాలం, భూసంబంధ పదజాలం, వృక్షసంబంధ పదజాలం, గృహోపకరణ పదజాలం, సంఖ్యావాచకాలు, ధనసంబంధి వాచకాలు, కాలవాచకాలు, పరిణామ వాచకాలు మొదలైనవాటిని వివరించడం జరిగింది. అత్తసొమ్ము అల్లుడుధారవోసినట్టు (పోరు-పోడు) మొదలైన **సామెతల**ను, అంబలేల (పదిగంటలు), అగ్గిమీద గుగ్గిలం (కోపం), అడ్డికి పావుసేరు (చవక), కడుపుకోత (బాధ) మొదలైన **జాతీయాల**ను, ఈడవాలు -వివరాలు, కవళం- అన్నం, కాయిదా -ఆచారం, బుగత- రైతు, బురిడీ -మోసం మొదలైన **నిత్యవ్యవహారంలో** వాడే గిరిజన పదాలను ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది.

ఈ పరిశోధనకు అవసరమైన **పాదసూచికల**ను ఏ అధ్యాయానికి సంబంధించిన పాదసూచికలను ఆ అధ్యాయం చివర పొందుపరచడం జరిగింది. ఈ పరిశోధనలో అనుబంధం-1, 2 ఇవ్వడం జరిగింది. పరిశోధనకు స్వీకరించిన గిరిజన కథలను పట్టికలో క్రమసంఖ్య, కథకునిపేరు, కథాసంపుటాలు, కథలు వెలువడిన సంవత్సరం మొదలైన విషయాలతో కూడిన 126 కథలను పట్టికరూపంలో ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు వివిధ విశ్వవిద్యాలయాలలో గిరిజనులపై జరిగిన కొన్ని పరిశోధన గ్రంథాలను వివరించడం జరిగింది.

ముగింపు : పరిశోధనకు గ్రహించిన గిరిజన కథల్లో ఎక్కువభాగం గిరిజన జాతులైన గోండులు, సవరలు, చెంచులు, కోయలు, లంబాడీలు, నక్కల, యానాది, ఎరుకల, కొండరెడ్డి, గొత్తికోయలు, కొలాములు, అంధ్, భిల్లులు, పరధాన్లు, నాయక్‌పోడు, జాతపులు, ఖోండులు, ముండాజాతి, మేరియాజాతి మొదలైన జాతులకు సంబంధించిన సంస్కృతీ సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, వారి కష్టనష్టాలను మొదలైన అంశాలను రచయితలు ఎక్కువగా కథావస్తువులుగా తీసుకొని కథలు రాశారు. అయితే గిరిజన జాతుల్లో అడవుల్లోవున్న మారుమూల ప్రాంతాల్లోవున్న జాతులు, ఉపజాతులు గురించి కథా సాహిత్యం తక్కువగా ఉంది. దానికి కారణాలు అనేకం ఉండవచ్చు. ఈ పరిశోధన రోబోయే రోజుల్లో మరికొన్ని గిరిజన తెగలు, ఉపతెగలు సాహిత్యంపై పరిశోధనలు రావడానికి మార్గదర్శకం అవుతుందని ఆశిస్తున్నా.

ఉపయుక్తగ్రంథసూచి :

1. అప్పారావు,జ్రా. విశాఖపట్నం జిల్లా గిరిజన విజ్ఞానం-ఒక పరిశీలన. హైదరాబాదు: (అముద్రిత సిద్ధాంత వ్యాసం), హైదరాబాదు విశ్వవిద్యాలయం, 2003.
2. తిరుమలరావు, జయధీర్, ఇప్పపూలు కథాసంపుటి. ఖమ్మం : ప్రతిభా ప్రచురణలు, 2009.
3. నదీం హస్‌నైన్. భారతీయ గిరిజనులు. హైదరాబాదు : ఓరియంట్ లాఙ్మన్ లిమిటెడ్, 1995.
4. మధుసూధనరావు, త్రిపురనేని. సాహిత్యంలో వస్తుశిల్పాలు (సాహిత్య విమర్శ వ్యాసాలు). హైదరాబాదు: నవోదయ పబ్లికేషన్, 1993.
5. రమేష్,భట్టు. జానపద విజ్ఞానంలో పరిశోధనలు సంక్షిప్త వివరణ. వరంగల్ : ఆంధ్రప్రదేశ్ దాక్షిణాత్య జానపద విజ్ఞాన సంస్థ, 2004.
6. రాంబాబు, నూనావత్. తెలుగులో గిరిజన కథలు - వస్తు,శిల్ప వైవిధ్యం. హైదరాబాదు : అముద్రిత గ్రంథం. హైదరాబాదు విశ్వవిద్యాలయం, 2012.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

సాహిత్యంలో సైన్స్

(Science in Literature)

Dr. Kappaganthula Madhu Sudan
Principal
Sri Sadhana Degree College
Markapur ,Prakasam District (AP)

Abstract:- సార్వకాలీన సత్యాలు శాస్త్రాలుగా చెప్పబడుతుంటాయి. నిరూపణల ద్వారా రుజువు చేయడాన్ని శాస్త్రీయత అంటాం. సమజఅధ్యయనం ద్వారా కొంతమేర శాస్త్రీయవిజ్ఞాన బీజాలు ఏర్పడి వికసన చెందుతుంటాయి.విజ్ఞానంవ్యక్తుల విషయ అవగాహననుబట్టి, వివేచన శక్తి బట్టి, అనేక విధాలుగా విస్తృతమౌతూ ఉంటుంది. శాస్త్రీయ భావనలు సాహిత్యంలో కనుపించడం ఆశ్చర్యకరం కావచ్చేమోగానీ అసాధ్యం మాత్రం కాదు. సకల శాస్త్రాలకూ సాహిత్యమే ఆలంబనం. సాహిత్యంలో కనుపించే శాస్త్రీయతా కోణాలకు ఈవ్యాసం ఒక రేఖా సూచి మాత్రమే. విస్తృతపరిశోధన జరగాల్సిన విషయాలకు ఇదిఒక భూమిక. క్రీస్తుకు పూర్వమే భారత దేశంలో లభించిన అద్భుత ఆవిష్కరణలు మనకు గర్వకారణమని చెప్పడానికి ఇదొక ఆనవాలు.

భాగవతంలో ఒక కథ ఉంది. రైవతుడు అనే రాజుకు కుమారుడు కుకుద్మి. ఇతని కుమార్తె రేవతి. ఈమె చాలా పొడగరి. అందమైనది కూడా. ఆమెకు యుక్త వయసు వచ్చాక ఎత్తుక తగిన వరుని కోసం దేశవిదేశాలు వెదకి,ప్రయోజనం కనుపించక కుకుద్మి సరాసరి తన కూతుర్ని తీసుకొని సాక్షాత్తు సృష్టికర్తను అడగడం కోసం బ్రహ్మలోకంవెళతాడు. కుకుద్మి వెళ్ళేసమయానికి బ్రహ్మలోకంలో సంగీత సభ జరుగుతూ ఉంటుంది. బ్రహ్మాదుల తోపాటు కుకుద్మి కూడా పాటను ఆస్వాదిస్తూ ఉండిపోతాడు. ఆతర్వాత బ్రహ్మదేవునితో తనకుమార్తె వివాహవిషయమై సలహాకోరతాడు. “ఓ రాజా నీవు ఇంతసేపు ఈ సభలో పాట వింటూ ఆనందించావు కదా! సరిగ్గా ఈ సమయంలో భూలోకంలో 27 చాతుర్యుగాలు గడచిపోయాయి. ఇప్పుడు 28 వ చాతుర్యుగంలో ద్వాపరయుగం చివరిభాగం నడుస్తోంది. వ్రేపల్లెలో శ్రీకృష్ణుని సోదరుడైన బలరామునికి మీ అమ్మాయిని యిచ్చి వివాహం చెయ్యి మేలు జరుగుతుంది. అంతే కాదు నీతోపాటు మీ అమ్మాయిని కూడా బ్రహ్మలోకానికి తీసుకొచ్చావు కాబట్టి ఆమెవయసులో కూడా మార్పుండదు. మంచిపనిచేశావు” అంటూ ఆశీర్వదించి పంపుతారు.

దేశకాలాలు సాపేక్షకాలు ప్రాంతీయదూరాలమీద, ఇంకా వేరువేరుగ్రహాల ఆకార,భౌగోళిక,స్థితుల ఆధారంగా,కక్షల ఆధారంగా కాలగమనం మారుతూ ఉంటుంది. పెద్ద గ్రహావరణంలోని కాలగమనవేగం తక్కువగా ఉంటుంది. చిన్న గ్రహాల మీద కాలగమన వేగం ఎక్కువంగా ఉంటుంది. అలాగే సూర్యునికి దగ్గరగా ఉండే గ్రహాలకాలగమన వేగానికి, దూరంగా ఉండే గ్రహాల కాలగమనానికి వ్యత్యాసం ఉంటుంది. గ్రహాలు తమ చుట్టూ తాము తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరిగే గమనంలో ఉండే వ్యత్యాసాన్ని బట్టి కాలవ్యవధి ఆధారపడి ఉంటుందన్నమాట. వాతావరణఆవరణలు కూడా జీవరాసులపై ప్రభావంచూపుతాయి. ఒక వ్యక్తి వెలుతురువేగంతో ప్రయాణించి తిరిగివస్తే అతనిలో సంభవించే మార్పులకన్నా భూమి వీదనే గడచిపోయేవారికి సంభవించే మార్పులు ఎన్నోరెట్లు అధికంగాఉంటాయి. ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతానికి ముందే మన పురాణాలు, ఇతిహాసాలు, సాహిత్యం సైన్స్ ప్రభావాల్ని చెప్పాయని అర్థమౌతుంది. వివిధ ప్రాంతాల్లో జన్మించిన, జీవిస్తున్న వారి జీవన చిత్రాలు వేరుగా ఉండటానికి సాపేక్షతే కారణం.

శుక్రాచార్యులు రచించిన శుక్రనీతి, వైశంపాయనుడు రచించిన నీతి ప్రకాశిక, అగ్నిపురాణం, నటదీపిక, మహాభారతం, కౌటిల్యుడు రచించిన అర్థశాస్త్రం ప్రాచీన కాలంనాటికే మన వారి శాస్త్రీయ దృక్పధానికి క్షిపణి విజ్ఞానానికి అద్దంపడుతున్నాయి. 1799లో టిప్పుసుల్తాన్ భారతీయుల రాకెట్‌విజ్ఞానాన్ని బ్రిటీష్‌వారికి చూపించాడట.టిప్పుసుల్తాన్ వాడిన రాకెట్‌ను బ్రిటీష్ వాళ్ళు ఇంగ్లండుకు తీసుకెళ్ళి మ్యూజియంలో భద్రపరచారు. క్షిపణి పితామహునిగా మనందరిచే నీరాజనాలందుకొనే మన అబ్దుల్‌కలాంగారు బ్రిటీష్ మ్యూజియంలోని టిప్పుసుల్తాన్‌రాకెట్‌ను సందర్శించి దాని నమూనాపై పరిశోధన చేసి ఆశ్చర్యపడ్డట్లు స్వయంగా ఆయనే తెలియ జేసారు.*(History of Indian Racketery by APJ Abdul Kalam)*

<u>యంత్ర శాస్త్రం:</u>

కౌటిల్యుని అర్థశాస్త్రంలో మన వారి యంత్రపరికరాల వివరాలు కనుపిస్తాయి.

"దణ్డైశ్చక్రైశ్చ దన్తైశ్చ సరణి భ్రమణాదిభి:

శక్తేరుత్పాదనం కిం వా చాలనం యన్త్ర ముచ్యతే"

<u>దండ</u> అంటే లివర్ అనే భాగం

<u>చక్ర</u> అంటే దాన్ని నడిపించేది అంటే *Pulley* అన్నమాట

<u>దంత</u> అంటే చక్రపు పళ్ళు *(Toothed Wheel)*

సరణి అంటే అది తిరిగే పద్ధతి

భ్రమణ అంటే తిరగడం అంటే *Screw*

శక్తిని జనింపచేయడానికి, శక్తి దిశను మార్చడానికి యంత్రాలు ఎలా ఉపకరిస్తాయె ా "యంత్రార్ణవం" వివరిస్తుంది.

సూర్యసిద్ధాంతం, యంత్రసర్వస్వం అనే గ్రంథాల్లో కూడా 31 రకాల యంత్రాలు., విమానంలో వాటి పాత్ర అవి నిర్వహించే విధులు చెప్పబడ్డాయి.

రామాయణం సుందరకాండలో రావణుని విమాన ప్రసక్తి కనుపిస్తుంది.

"ఘన ఘనాఘన కలితరూపము, కాంచనాంచిత చారురూపము

దనుజనాధ బలాను రూపము, ధాత్రి నప్రతిరూప రూపము

గగనమన గ్రహచంద్ర చిత్రము గనె విమానము రత్నచిత్రము"

రావణుడు ఆవిమానాన్ని కుబేరుని దగ్గర నుండి తెచ్చుకున్నాడు. దేవతలకు, సంప న్నులకు గగనమార్గంలో ప్రయాణించగల వాహనాలు ఉన్నట్లు మనం ఇతిహాసాల ద్వారా తెలుసుకుంటున్నాం. అప్పటి వారి వాహనాల సాంకేతిక విషయాలు తెలియకపోయినా వాస్త వాలను అంగీకరించాల్సిందే.

సంస్కృత భాషలో సూత్రవిధిలో ఆనాటి విజ్ఞాన విషయాలు చెప్పబడడం., మౌఖి క విద్యావిధానం వల్ల పాఠాంతరాలు ఏర్పడి ఆనోటా ఆనోటా కథలుగా పరిణమించడం వల్ల ఇవాళ్టి మనం మన దేశీయ ప్రాచీన వైభవాన్నిసత్యదూరాలుగా భావిస్తున్నాం.

సాహిత్యంలో విమాన శాస్త్రం:

మధుసూదన సరస్వతి అనేపండితుడు"ఇంద్రవిజయము"అనే గ్రంథం వ్రాశారు. ద ానికి ఋగ్వేదం ఆధారం.

అందులో మూడు చక్రాలు కలిగి అంతరిక్షంలో విహరించే రథం ప్రసక్తి ఉంది. దాని న వసువులు, దేవతలు, యక్షులు, విద్యాధరులు మొదలైనవారు వాడేవారుట.

కృతత్రేతా యుగాలలోనూ మాంత్రిక, తాంత్రిక, కృతిక అనే విమానాలుండేవని, పురా ణాలద్వారా తెలుస్తోంది.

రామాయణంలో సుందర కాండలో వాల్మీకి పుష్పక విమానాన్ని గురించి చెప్పారు . అది కుబేరునిదని, రావణాసురుడు కుబేరుణ్ణి జయించి పుష్పక విమానాన్ని స్వాధీన పరుచుకున్నాడని రామాయణ కథ

"నారీ ప్రవేకైరివ దీప్యమానం
తటిద్భి రంభోదవ దర్చ్యమానమ్
హంస ప్రవేకైరివ వాహ్యమానం
శ్రియా యుతం భే సుకృతాం విమానమ్"

సుందర కాండలో హనుమంతుడు చూసిన పుష్పక విమానమది. మెరుపు తీగల్లాంటి నారీ రత్నాలతో ఉన్నదట. విద్యుల్లతతో కూడిన మేఘంలా ఉందిట. రాజహంసలచే మోయబడు తున్న బ్రహ్మాది దేవతల విమానంలా ఉందిట. ఇక్కడ '3' విషయాలున్నాయి.

1) నారి అంటే తీగలు: అంటే విమానం తీగలతో అనుసంధానం చేయబడి ఉన్నదన్నమాట.

2) విద్యులతలతో కూడిన మేఘంలా ఉందట: విద్యుల్లతలంటే మెరుపులు. మెరుపులు శక్తి కి సంకేతాలు. అంటే విమానం శక్తి ఆధారంగా గగన మార్గాన సమున్నతంగా ప్రయాణించగల దన్నమాట.

3) రాజహంసలచే మేయబడే దేవతా విమానాల్లా ఉందట: విమాన రెక్కల్ని చెప్పడంలో కవిమాటలివి. హంస దేవలోక పక్షి విమాన రెక్కలు హంస రెక్కలంటారు. వాల్మీకి రెక్కల గురించిన ప్రసక్తి యిది.

విమానాల గురించి భాగవతంలో కూడా ఆసక్తికరమైన విషయాలు కనుపిస్తాయి.

ఛేది దేశరాజు శిశుపాలుడి యొక్క స్నేహితుడు "శల్యుడు" ఉండేవాడు. తన స్నేహితుడి శత్రువు కాబట్టి కృష్ణుణ్ణి తనక్కూడా శత్రువుగా భావించి శల్యుడు యుద్ధం చేస్తాడు.

యుద్ధసమయంలో శల్యుడు వాడిన విమానం పేరు "సౌభ" ఆ విమానం శతృదుర్భేద్యమైనదట.

క్షణంలో మాయమై మరో క్షణంలో ప్రత్యక్షం కాగలదట. మనోవేగంతో ప్రయాణించగలదట.

"ఫ్లయింగ్ సాసర్స్" అంటూ మనం చెప్పుకునే అత్యాధునిక అంతరిక్షవాహకాల పూర్వ రూపంగా శల్యుని "సౌభ" ను చెప్పుకోవచ్చు.

రామాయణంలో భౌతిక శాస్త్రం:

సుందర కాండలో హనుమంతుడి లంకా ప్రయాణం... సముద్రాన్ని దాటాలి. హనుమ మహేంద్రగిరినిఎన్నుకున్నాడు. అది ఎత్తైన పర్వతం. దూరం వెళ్ళాలంటే ఎత్తైన ప్రాంతం నుండి దుమకాలి. పీడనంతో ఎగరాలంటేఎగరడానికి ఎంచుకున్న ప్రాంతం దృఢంగా ఉండాలి.

"బాహుభ్యాం పీడయామాస చరణాభ్యాంచ పర్వతమ్"

హనుమ చేతులతో.. కాళ్ళతో మహేంద్రగిరిని బలంగా అదిమాడట.

"గిరిణా పీడ్యమానేన పీడ్యమానాని పర్వత:

గుహావిష్టాని భూతాని వినేదుర్వికృతై: స్వరై:"

హనుమంతుడి పీడనతో అనేకమైన రాళ్ళుచూర్ణమైనాయి. పర్వతగుహలు శిధిలమైనాయి. చెట్లన్నీ కంపితమై పూలు రాలిపోయాయి కలుగుల్లో గుహల్లో ఉన్న ప్రాణులు వాటి ఆవాసాలు లేక పరుగులు పెట్టాయి.

న్యూటన్ 3వ గమన నియమం చూడండి.

"For every action there is an equal and apposite reaction" అంటారు కదా న్యూటన్.

వేగంగా పైకి కదిలేటప్పుడు ఎంత బలంగా అయితే భూమిని అదుముతామో అంతే బలంతో అది భూమికి దూరంగా జరుగబడుతుంది. వేదిక దృఢత్వం-పీడన వేగం ఈ రెండవా చాలా కీలకం.

హనుమంతుడు లాంచింగ్ ప్యాడ్ సిద్ధంచేసుకున్నాడు. ఎత్తైన మహేంద్రగిరి ఎత్తుపల్లాలను కలుగులను సరిచేసుకుని దూర ప్రాంతానికి దుమకడానికి సిద్ధమైనాడు. దుమకడం అనేది కావ్య సంబంధం అయినప్పటికీ అందుకు చేసిన ప్రయత్నమంతా శాస్త్రసంబంధంగానే ఉంటుంది. అదే సాహిత్యం గొప్పదనం.

"<u>బాహూ సంస్తంభయామాస మహాపరిఘసన్నిభౌ</u>

<u>ససాదచ కపి: కట్యాం చరణౌ సంచుకోచచ</u>"

చక్రాకృతిలో తోకను చివరవంకరగాను మొనలునిటారుగాను ఉండేలా సిద్ధంచేసుకొని, పెద్ద ఇనుపమొద్దుల్లాఉన్న తన బాహువులను స్థంభింపజేశాడట.బాగా గాలిపీల్చి ఊపిరి బి

గబట్టి, మెడను, భుజాలను, పాదాలను కుదించిఆకాశ మార్గానికేసి చూస్తూ.. దూరాన్ని పరిశీలిస్తూ లంఘన చేశాడట.

లంఘన సమయంలో ఆంజనేయుని అవయవవిక్షేపాలు రాకెట్‌లాంచింగ్ విధానాన్ని కళ్ళముందు ప్రత్యక్షంచేస్తాయి కదూ.....

గమనం స్థిరంగా ఉండడానికి తోక ప్రధానం.గమనదిశను మార్చుకోవడానికి కీలకంకవాడా జంతువుల, పక్షులగమనంలో దీన్ని మనం గమనించగలం.

"తస్యాంబరగతౌ బాహూ, దదృశాతే ప్రసారితౌ

పర్వతాగ్రాత్ వినిష్క్రాంతౌ, పంచాస్యావివ పన్నగౌ"

విస్తరించిన చేతులు కలిగి పెద్ద పర్వతం మీద నుండి దూకుతున్న 5 తలల పాములా ఉన్నాడట హనుమంతుడు.

విమానాల్లో కూడా అంతే. హనుమంతుడు విమానం అనుకుంటే బాహువులు రెక్కలు, శిరోభాగం కాకపిట్, తోకభాగం విమాన *Balancing tile.*

<u>శరీర భాగలను కుదించడం కూడా సైన్సే</u>

ఐన్‌స్టీన్ ప్రత్యేక సాపేక్షతా సిద్ధాంతం పొడవులో తరుగుదల గురించి <u>వస్తువు ప్రయాణిస్తున్న దిశలో పొడవుతగ్గినట్లుగా కనబడుతుందని</u> చెబుతుంది. $L = Lo\sqrt{1-V^2/C^2}$

హనుసంతుని ప్రయాణ వేగానికి సముద్రం నీరు రెండు పాయలుగా చీలినట్లు రావణాయణం చెబుతుంది.

సముద్రానికి దగ్గరగా రాకెట్ ప్రయాణించినప్పుడు రాకెట్ శక్తి పీడనకు నీరు చీలడం మనం అంతర్జాలం ద్వారా చూడగలం.

సైన్స్ ఇంత వృద్ధి చెందక పూర్వమే కవి అలా వ్రాయడం ఆశ్చర్యం కలిగించే అంశం.

"ఊరు వేగోత్థితా వృక్షా: ముహూర్తం కపి మన్వయు:

ప్రస్థితం దీర్ఘ మధ్వానం స్వ బంధు మివ బాంధవా:"

హనుమంతుడు పర్వతం మీద నుండి ఎగరగానే అక్కడి చిన్న చిన్న చెట్లు లాంటివి కొద్ది ప్రాంతం అనుసరించాయట. ఆత్మీయుల వీడ్కోలు సమయంలో బంధువులు

అనుసరించినట్లుగా అంటున్న ఈ సందర్భంలో కవి శాస్త్రీయ అవగాహన ఆశ్చర్యం కలిగిస్తుంది.

బల్లను గట్టిగా చరిస్తే బల్ల మీది తేలిక పాటి వస్తువులు పైకి ఎగురుతాయి. న్యూటన్ 3 వ లా ప్రకారం చర్యను ప్రతిచర్య అనుసరిస్తుంది.

హనుమ నేలను గట్టిగా అదిమి పైకెగరడం వల్ల కలిగినపీడిన ఫలితంగా తేలిక పాటి వృక్షజాతులు గాలిలోకిలేచాయి. అవి హనుమ మను వీడ్కోలుపుతున్నట్లున్నాయి. భౌతిక శాస్త్ర ధర్మాన్ని వాల్మీకి ఎంత సున్నితంగా చెప్పారోచూడండి.

<u>సాహిత్యంలో జన్యుసిద్ధాంతం:</u>

"రతి సమయంబున సతిమతి
కుతుకముతో యెట్టిరూపుగనునో
యదియే సుత సుతుల రూపురేఖల
ప్రతి బింబమ్మగునటంచు పలికెదరార్యుల్"

నది చెప్పనికథ అనేకావ్యంలో ప్రముఖకవి డా॥ నాగభైరవ కోటేశ్వరరావు గారు చెప్పిన మాటలివి. గుళ్ళకమ్మకథల్లో... నాగభైరవ చెప్పిన 'నందిపాడు' కథయిది.

గ్రామంలో గుడి నిర్మాణం - స్థపతి - గ్రామపెద్ద కోడలుప్రసవించడం - స్థపతి పోలికలు - అనుమానం - స్థపతిహత్య.

నంది - నంది రూపలావణ్యం - ఆవులు సమ్మోహిత మవ్వడం - ఆవుల బిడ్డలు - నంది పోలికలు - గ్రామ పెద్దల పశ్చాత్తాపం.

"శాస్త్రములు ఊహింపజాలని సంగతులు కొల్లలు జగంబున" అంటారు నాగభైరవ.

భారతంలో కూడా ఇలాంటి ఆశ్చరకరమైన విషయాల ప్రసక్తి ఉంది. వ్యాసుడు అంబికకు, అంబాలికకు, అంబికయొక్క దాసికి సంతానాన్ని అనుగ్రహిస్తాడు. అలాఅనుగ్రహిస్తూనే ఎవరికి ఎలాంటి బిడ్డ పుడతాడో చెబుతాడు.అంబిక వ్యాసుణ్ణి చూసి భయపడింది కాబట్టి పుట్టబోయే బిడ్డడి గురించిచెబుతూ ఆమె మన: స్థితిపిండంపై పడడంవల్ల గుడ్డి వాడు పుడతాడని, ఐతే మహా బలవంతుడనీ అంటాడు. అలాగే అంబాలిక కలిసినప్పుడు ఆమె వ్యాసునిచూసి మనోవికారానికి లోనై తెల్లబోయినందువల్ల పాండుదేహంగల పరాక్రమవంతుడు కలుగుతాడని చెబుతాడు.ఆపైఅంబిక చెలికత్తె నిశ్చలమనస్సుతో మునీశ్వరుడన్న భక్తిభావంతో వా

్యసుణ్ణి కలిసింది. తేజోవంతుడు,ధర్మనిష్ఠాపరుడు,శాంతస్వరూపి కలుగుతాడని వ్యాసుడు చెబుతాడు.

కథవిషయం అటుంచితే "రతి సమయంబున సతిమతి..." బిడ్డలపై ప్రభావం చూపుతుంది అని శాస్త్రం ధృవీకరించిన సత్యం ఆనాటికవులుస్కానింగ్ పూర్వకాలంలోనే వ్యాసునిచే చెప్పించారు.

సైన్స్ప్రకారం స్త్రీలోనైనా.. పురుషుల్లోనైనా ఒక్కొమనిషిలో 33 వేల లక్షణాలు ఉంటాయి. అండం-శుక్రకణం కలిసే స్థితిలోఎవరి హార్మోన్స్లోని ఏలక్షణాలు బలంగా ఉంటాయో పిండం ఆ లక్షణాలతో వృద్ధిచెందుతుంది.

33 వేల లక్షణాల్లో ప్రపంచంలో మనం చూసే లక్షణాలన్నీ ఉన్నట్టే సాధారణ బలం ఉన్న హార్మోన్లతో పాటువివిధ సంఘటనలు, ఇష్టాలు, వ్యక్తులు అనుభూతులు, భావనలు ప్రేరేపించడం ద్వారా నిద్రాణంగా ఉన్న మరికొన్నిహార్మోన్లు బలీయం కావడం (*Activate*) సంతానంపై ప్రభావం చూపుతుందని ఆధునిక విజ్ఞాన పరిశోధనలు సమర్ధిస్తున్నాయి.

కెనడాకు చెందిన మానసిక శాస్త్రవేత్త "డా॥ థామస్ వెర్నే" గర్భస్థదశ శిశువు ఎదుగుదల, గుణగణాలు విషయమైన మనప్రాచీనులు చెప్పిన విషయాలను సమర్ధిస్తూ "ద సీక్రెట్స్ ఆఫ్ ది అన్బోర్న్ ఛైల్డ్" అనే గ్రంథం వ్రాశారు. అందులో గర్భసమయంలోని తల్లిమనోగత పరిస్థితులు బిడ్డలపై ప్రభావం చూపుతాయని ధృవీకరించారు.

<u>సాహిత్యంలో గర్భస్థ శిశువును గురించి చెప్పిన విధానం</u>:

మహాభారతంలో అష్టావక్రుని కథ ఉంది.

ఏకపాదుడు అనే మహామునికి, ఆయన భార్య సుజాతకు కలిగిన కుమారుడు అష్టావక్రుడు.

ఏకపాదుడు విద్యార్థులకు నిరంతరం వేదపాఠాలు చెబుతూండేవాడు. గురుపత్ని సుజాత గర్భందాల్చింది. బిడ్డడుతల్లి గర్భంనుండే తండ్రిచెప్పే వేద పాఠాలు వింటున్నాడు. కొన్నాళ్ళకు తల్లి నిద్రిస్తుండగా గర్భంనుండే తండ్రివిధ్యాబోధనను తప్పుపట్టాడట. పిల్లలకు విరామంలేకుండా విద్యలు నేర్పడం మంచిదికాదని, అలా నిర్విరామ బోధనవల్ల మందమతులౌతారని చెప్పాడట. ఏకపాదుడు కోపించి పుట్టముందే నాకు వంకలుపెడుతున్నావు నువ్వు అష్టావక్రుడివై పుడతావు అని శపించాడట - ఇదీ కథ.

సైన్స్ ప్రకారం గర్భం దాల్చిన సమయంలోని తల్లి మనో వికారాలు సంతానంపై ప్రభావం చూపుతాయని ధృవీకరణైంది. కథ-శాపాలు అటుంచితే గర్భస్థశిశువు 5వ నెల నుండి

గ్రహణశక్తి పొందుతాడని, తల్లి మానసిక స్థితి బిడ్డడి పుట్టుక - ఎదుగుదల - జ్ఞానం పై ప్రభావం చూపుతుందని అందుకే కుటుంబవాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా,సంగీత,సాహిత్యాలను వినేలా లేదా మౌలిక, విలువలుండే పుస్తకాలు చదివేలా గర్భిణిని చూసుకోవాలని గర్భిణి సమయంలో మానసిక ఒత్తిళ్ళు లేకుండా చూడాలని ఇవాళ్టి వైద్యశాస్త్రం చెబుతోంది.

అష్టావక్రుని కథలో పిల్లలలకు నిర్వరామ పాఠాలు చెప్పడం - పిల్లల అలసట చూసి నిజానికి బాధపడింది గురుపత్ని సుజాత. ఆమె అనుభవించిన మానసిక ఒత్తిడి బిడ్డపై ప్రభావం చూపింది.

అర్జునుడు చెబుతుండగా సుభద్ర గర్భంలోని అభిమన్యుడు పద్మవ్యూహం గురించి వినడం.

హిరణ్యకశిపుని భార్య లీలావతీదేవి గర్భం నుండే ప్రహ్లాదుడు నారదుని ద్వారా విష్ణుమహిమలు వినడం... కథా కల్పనలు అటుంచితే గర్భస్థ శిశువు గ్రహణ శక్తిని గురించి చెప్పిన సాహిత్య సాక్ష్యాలు.

<u>సాహిత్యంలో మనస్తత్వ శాస్త్రం:</u>

అసలు సాహిత్యం అంటేనే ఒక సాగరం లాంటిది. దాన్ని పుక్కిడి కథలుగా తీసి పారెయ్యకుండా కథల మాటున నిగూఢంగా,లేదా ఉద్దీపనంగా చెప్పిన మౌలికవిషయాలను చూడగలిగితే శాస్త్రవిజ్ఞాన మూలాలు పుష్కలంగాకనుపిస్తాయి.

"కవయ: క్రాంతదర్శిన:" అంటారు సాహిత్య విశ్లేషకులు. ప్రాపంచిక అనుభవాలను మధించి.... జ్ఞాన తపస్సుతో శాశ్వత ధర్మాలను కవులు అక్షరీకరిస్తారు.

వీక్షకుల దృక్కోణం బట్టే అందులోని మంచిచెడులు మనం గ్రహించగలుగుతుంటాం.

పసితనం నుండి మానసిక ఒత్తిళ్ళు... తద్వారా జరుగుతున్న దారుణ సామాజిక పరిస్థితులు రోజూ మనం వింటున్నాం.

తల్లిదండ్రులు., ఆపై గురువులు పిల్లల్ని అర్థంచేసుకొని తగువిధంగా ప్రోత్సహించగలిగితే పిల్లలు అద్భుతాలు సాధించగలరు.

ఆత్మ విశ్వాసంతో ఎదగగలరు. అమలులో పరిస్థితి ఎలా ఉన్నా విద్యావిషయకంగా మనస్తత్వ శాస్త్రం ఇదే చెబుతోంది.

రామాయణంలో విశ్వామిత్రుని యాగ సంరక్షణకు వెళ్ళిన రామలక్ష్మణులు బాగా అలసి కటిక శిలలపై నిద్రిస్తూంటే తెల్లవారుఝామున సద్గురువువిశ్వామిత్రుడు పిల్లల్ని నిద్ర లేపిన విధానం ఇవాల్టి గురువులు గ్రహించాలి.పిల్లల్ని చైతన్యవంతులుగా., విజేతలుగా నిల బెట్టగలిగేది గురువులే. వాల్మీకి మహర్షికి మనస్తత్త్వ శాస్త్రంపై ఎంత పట్టుందో.... "కౌసల్యా సుప్రజా రామా... పూర్వా సంధ్యా ప్రవర్తతే ఉత్తిష్ఠ నరశార్దూల.. కర్తవ్యం దైవమాహ్నికమ్" అంటారాయన.

తల్లిపేరువింటే చాలు ఎంత నిద్రనుండైనా బిడ్డలు చైతన్యవంతులౌతారట. తూరుపు తెల్లబడుతోందనడం., పురుషసింహంగా మెచ్చు కోవడం.. కర్తవ్యం విలువ చెప్పడం ఈ ఒక్క శ్లోక సారాంశం ఇవాల్టి "బి.యిడి" విద్యలో దాదాపు ఒక పరీక్షాశం.

విద్యా వైజ్ఞానిక శాస్త్ర పరమ ప్రయోజనాన్ని భాగవతంలో పోతన ప్రహ్లాదచరిత్ర ఘట్టంలో హిరణ్యకశిపునిచే పలికిస్తారు. చదవమని అంతకు ముందు చెప్పిన వాళ్ళు చాలా మందే ఉండొచ్చుగాని చదువుల ప్రయోజనాన్ని మొట్టమొదట చెప్పింది మాత్రం పోతన మహాకవే.

"చదువని వాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక చతురత కలుగున్
చదవగ వలయును జనులకు
చదివించెద నార్యులొద్ద చదువుము తండ్రీ!"

"చదువక పోతే మూర్ఖుడంటారని, చదువుకున్నందువల్ల ఏదిసత్యం, యేది అసత్యము అని తెలుసుకోగల బుద్ధి కుశలత కలుగుతుందని అందుకే మనుషులు చదువుకొని తీరాలని" పోతన గారి మాట.

భాగవతమే విద్యాశాస్త్రంలోని మరొక ముఖ్యకోణాన్ని ప్రస్తావించగా తర్వాత కాలంలో బోధనా శాస్త్రంలో అది ఒక అధ్యాయంగా రూపుదాల్చింది.

బిడ్డకు అవసరమైతే కఠినంగానైనా చదువుచెప్పి తాను కోరుకున్న విధంగా తీర్చిదిద్దేందుకు హిరణ్యకశిపుడురాక్షస గురువు శుక్రాచార్యుని కుమారుణ్ణి ఎన్నుకున్నాడు. అతని పేరు ఛండా మార్కుడు. అతనికి తన బిడ్డను అప్పగిస్తూ విద్యావిషయమై అవసరమైతే దండించమని చెబుతాడు. తల్లిదండ్రుల తర్వాత అంతటి బాధ్యత గురువుదేనని, పిల్లల ఎదుగుదలలో గురువులు స్వతంత్రులుగా వ్యవహరించవచ్చని నాటి రాజైన హిరణ్యకశిపుని ద్వారా పోతన చెప్పించారు. ఇప్పటి విద్యా స్వరూపం పూర్తిగా మారిపోయినా, విద్యా శాస్త్రంలో "ఛం

డామార్క్ పద్ధతి" ప్రధానఅధ్యయనాంశమైంది. నవీనసాహిత్యం ఆధునిక పోటీప్రపంచంలోని మనిషి ఆరాటంతాలూకు మానసిక సంఘర్షణనువొడిసి పట్టింది.

ఆశ - నిరాశ

సామర్థ్యం - బలహీనత

ఆదర్శం- స్వార్థం ... అవసరాలను బట్టి, సమయానుకూలంగా పరిస్థితుల ప్రభావాన్ని అన్వయించుకుంటూ మనసు ఊగిసలాడుతుంటుంది.

చేతన, అచేతన, సుప్త చేతనావస్థలు వాస్తవ జీవనాన్ని, ఆశలను, కోరికలను చిత్రిక పడుతుంటాయి.

తీరని కోరికలు లేదా తీర్చుకోడం సాధ్యంకాని కోరికలు సుప్తచేతనలో కలలుగా సాంత్వన పొందుతుంటాయంటాడు ప్రసిద్ధి మనోవిశ్లేషణ సిద్ధాంతకర్త "సిగ్మండ్ ఫ్రాయిడ్".

దీనినే.. "అలసిన కన్నులు కాంచే దేమిటి

తోణికిన స్వప్నం

తొలగిన స్వర్గం" అంటారు శ్రీశ్రీ పరాజితులు అనే కవితలో...

"ఒక క్షణంలో

మనసులో ఏదో స్మృతి

తటిన్మణి.. మణీ ఘృణి

ఏదో మతి వికాసించి....

క్షణంలో అదేపరుగు మరేడకో

ఆకులలో చీకటిలో.. ఇరుల ఇరుకులలో చినుకులలో

యేడనో మరపులలో.. మరపుల మడతలలో" మానసిక సంఘర్షణను ఒక క్షణంలో అంటూ శ్రీశ్రీ చెప్పిన మాటలివి.

<u>సాహిత్యంలో ఖగోళ శాస్త్రం:</u>

సూర్యుని చుట్టూ భూమి పరిభ్రమించే కక్షలో సూర్యునికి - భూమికి మధ్య ఉండే దూరం ఒక్కొక్క దగ్గర ఒక్కొక విధంగా ఉంటుందని దాన్ని కాలాన్ని బట్టి ఏయే నెలల్లో ఎంత దూరం ఉంటుందో చెప్పొచ్చని మన సాహిత్యకారులు ముందుగానే తెలిపారు.

సూర్యుని చుట్టూ గ్రహాలు తిరిగే మార్గం నేరుగా గుండ్రంగా ఉండదని కోడిగుడ్డుల ా దీర్ఘవృత్తంలో వర్తులాకారంగా కక్షలు ఉంటాయని గ్రహగమనాలలోని గురుత్వాకర్షణ శక్తి, ఆవరణ శక్తి వంటివి గ్రహ జీవాలను ప్రభావితం చేస్తాయని మనవాళ్ళు వివరించారు. అంతరిక్ష పరిశోధనలకు ముందే

"జుగసహస్రయోజన పరభాను

లీల్యోతాహి మధుర ఫలజాను" అంటూ సూర్యునికి భూమికి ఉండే దూరం తులసీ దాస్‌హనుమాన్ చాలీసాలో చెప్పారు.

సంఖ్యామానంలో జుగ అంటే 12000

సహస్ర అంటే 1000

యోజన అంటే 8 మైళ్ళు/13 కిలో మీటర్లు =1.6 కె.ఎమ్.

భానుడు మనకు జుగసహస్రయోజనాలు అంటే కిలోమీటర్లలో 12000X1000X13

అంటే 15 కోట్ల 36 లక్షల కిలోమీటర్లన్నమాట.

ఇవాల్టి పరిశోధనలు సూర్యుడికి భూమికి మధ్య ఉండే దూరాన్ని 14 కోట్ల 97 లక్షల కిలోమీటర్లుగా చెబుతున్నాయి. మన కవుల లెక్క, పరిశోధనల లెక్కకు సమాంతరంగా ఉండడం మనందరికీ గర్వకారణం.

రామాయణ యుద్ధకాండలో కనుపించే మనవారి సంఖ్యా శాస్త్ర విజ్ఞానం ఆశ్చర్య పరుస్తుంది.

కోటి మహౌఘములు అంటే 10^{69} దాకా మనవాళ్ళు సంఖ్యలను గణించారు.

- కోటి అంటే నూరు లక్షలు $1 X 10^{7}$ - అంటే 10 మెగా
- శంఖము అంటే = లక్ష కోట్లు $1 X 10^{7} X 10^{5}$ - అంటే ఒక టెరా
- మహా శంఖము = లక్ష శంఖాలు $10^{12} X 10^{5} = 10^{17}$
- బృందము = లక్ష మహా శంఖాలు $10^{17} X 10^{5} = 10^{22}$
- మహా బృందము = లక్ష బృందాలు $10^{22} X 10^{5} = 10^{27}$
- పద్మము = లక్ష మహా బృందాలు $10^{27} X 10^{5} = 10^{32}$
- మహా పద్మము = లక్ష పద్మాలు $10^{32} X 10^{5} = 10^{37}$

- ఖర్వము = లక్ష మహా పద్మాలు 10^{37} X 10^{5} = 10^{42}
- మహా ఖర్వము = లక్ష ఖర్వాలు 10^{42} X 10^{5} = 10^{47}
- సముద్రము = లక్ష మహా ఖర్వాలు 10^{47} X 10^{5} = 10^{52}
- ఓఘము = లక్ష సముద్రాలు 10^{52} X 10^{5} = 10^{57}
- మహౌఘము = లక్ష ఓఘాలు 10^{57} X 10^{5} = 10^{62}
- కోటి మహౌఘాలు 10^{62} X 10^{7} = 10^{69}

ఎంతటి అసామాన్య విజ్ఞానమో కదా... అందుకే సాహిత్యం సాగరంతో సమానం. ప్రయత్నిస్తే ఊహలకందని విజ్ఞానం తాలూకు బీజాలు మొత్తం అక్కడే దొరుకుతాయి.

Reference books:

1) శ్రీ వాల్మీకి రామాయణం - గీతా ప్రెస్ ప్రచురణలు

2) శ్రీమదాంధ్ర మహాభాగవతం -

3) శ్రీమదాంధ్ర మహా భారతం - తి.తి.దే. ప్రచురణలు

4) శ్రీమదాంధ్రవాల్మీక రామాయణం - వావిలకొలను సుబ్బారావుగారి వాఖ్య

5) భారతీయ ప్రతిభా విశేషాలు -
వివేకానంద లైఫ్ స్కిల్స్ అకాడమీ ప్రచురణ

6) శ్రీ సుందరోత్సల రామాయణం - గాడేపల్లి సీతారామ్మూర్తి

7) పురాణాల్లో సైన్స్ - పోలిశెట్టి బ్రదర్స్ ప్రచురణ

8) భారతీయ ఉజ్జ్వల వైజ్ఞానిక పరంపర - నవయుగ భారతి ప్రచురణ

9) చరిత్రగతిని మార్చిన విజ్ఞాన శాస్త్రం - తుమ్మల శ్రీ కుమార్

10) నది చెప్పని కథ - డా॥ నాగభైరవ కోటేశ్వరరావు

11) ఆధునికాంధ్ర సాహిత్యం - డా॥ సి. నారాయణ రెడ్డి
సంప్రదాయాలు - ప్రయోగాలు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

RECENT TRENDS AND ISSUES IN HIGHER EDUCATION

B. Subhashini
Lecturer in English
A.N.R. College
Gudivada

The importance of higher education in the words of our first Prime Minister Mr. Jawaharlal Nehru: "A university stands for humanism, for tolerance, for reason, for the adventure of the ideas and for the search of truth. It stands for onward march of human race towards even higher objectives. If the universities discharge their duties adequately, then it well with the nation and the people". It indicates that higher education occupies a crucial position in education system of a nation as it affects the overall development of a country.

The term Higher Education is ambiguous in nature because it is used in variety of way by different people, different country and in different point of time. Internationally after school education can be divided into Higher Education and Further Education. The National Policy on Education (1968) demanded for qualitative improvement at higher education level. The National Policy on Education (1986) recommended 10+2+3 pattern of educational system. The effects of the recommendation of such commissions can be observed from the present status of higher education in India. The development of higher education in India after independence has been remarkable. India is after the China and the United States in terms of size of higher education.

There are some issues like Quantity of Institution, Fields of Education, Enrolment Pattern, Teacher Availability, Constitutional Provision on Higher Education, Disparity in Access to Higher Education, Governance Practice, Quality Control Mechanism and Trend in Finance. Recent trends are like privatization and globalization emerging in the field of Indian higher education.

Universities which have been given the status of a university with the power to award their degrees by central government notification are known as Deemed Universities. Prestigious institutions recognized as higher educational institutes by Parliament are known as Institutes of National Importance. These Institutions may be both

government-aided – unaided and public –private. The constitution of India through its fundamental right and directive principles of state policy guarantees equal right and opportunities to women. Article 14, Article 15(3), Article 39(e) and Article 51 A (e) confers equal opportunity to women in political-economical-social sphere, means of livelihood, pay and dignity etc. Gender discrimination in education has been national concern since independence. In this connection some important commission like Durga Bai Deshmukh commission (1958-59), Hans Meheta Comission (1962-64), N.P.E (1986) and P.O.A (1992) was appointed. There was a pronounced policy shift from equalization of educational opportunity to women empowerment.

Ministry of Human Resource Development (MHRD) is the highest body of governance. Actually University Grants Commission controls higher education in India. The accreditation to the institutes for higher education is given by 12 autonomous institutions Under University Grants Commission. Quality control implies maintaining certain levels of quality. After evaluating the higher educational institution the status of the institution is determined. If the institution qualifies for certain status regarding quality accreditation may be given for the institution itself. This accreditation process is consisting of two activities: one is quality assurance; determining standard of quality and performance for minimum acceptability in the interest of public; and the other is quality improvement; providing the service that is designed to improve institution and programmes through an external review process.

Higher education is the most developing sectors of the education system in India. This development can't be possible without financial assistance of government. Government is the major financier of higher education. As education is basically a public goods markets cannot ensure the equity and efficiency alone. In a full-fledged market economy governments bears large part of cost of public institutions and as well as some part of the cost of private institutions. This is because education generates externalities necessary for economic development.

Recent trend in Indian higher education is Privatization. Privatization means initiation of private ownership, management and control of organizations. The control is in terms of decision making and responsibility of money and administration. In education privatization can be seen as expansion of private sector's control. Privatization of

higher education has emerged in several forms and types in the recent decade in India. Converting government aided private institution in to private self financing institution.

Need to privatize higher education:

- To increase competitive efficiency of public sector.
- To meet the growing demand of higher education with rapid growth in population.
- To reduce financial burden on government and for decentralization of educational institutions.
- For imparting quality education and training and shaping of the curriculum according to global, national and local needs.
- To fulfill the need for skilled manpower and to fulfill the need of the country in liberalization, privatization, and globalization.
- To facilitate technological developments and information based economic development In India

Another trend in higher education is Globalization. The term globalization and internationalization is used interchangeably. Globalization refers to involvements of large number of countries and internationalization refers to involvement of two or more countries. With the developments of information and communication technology the barriers of national boundary has been broken. As a result there has been considerable development in the social, economical and educational fields at international and global level. This is termed as internationalization and globalization. The development in education has resulted in the following events:

- Increased practice of international comparison of educational development.
- Mobility of students from one country to another.
- Mobility of scholars from one country to another.
- Setting up of educational institution from one country to another.
- Marketing of education world wide.
- Development of framework for globalization of education.

Though India has a long heritage of quality higher education system it has failed to solve the problems of Access, Equity, and Quality until recent past. The deteriorating administration, unproductive practice, corruption and fund availability leads to break down of indigenous educational system. Recently with the introduction LPG i.e. liberalization, privatization and globalization an avenue to revive the system has evolved. On the one hand globalization may help to improve the quality of education it can also affect the indigenous development of educational sector. A domestic regulatory mechanism should be put into place to avoid negative impact of globalization.

Indira Gandhi Scholarship for Single Girl Child for pursuing higher and technical education -To support higher education through scholarships to such girls who happen to be the only child in their families and also to promote small family norms.Colleges Capacity Building for Women Managers in Higher Education The overall policy goal is to increase the participation of women in higher education management including in faculty, administration and staff for better gender balance, to sensitize the higher education system through policies and procedures which recognize gender equity and to involve women capable of becoming administrators for the qualitative development of higher education.

Colleges with Potential for Excellence:

To achieve excellence mainly in teaching and inculcate the research culture, UGC has initiated the scheme of "Colleges with Potential for Excellence" (CPE). The scheme intends to identify potential colleges across the country and to support them financially to improve their academic/ physical infrastructure, adopt innovation in teaching, modern methods and learning/evaluation, and to enhance the quality of the learning and teaching process by introducing a flexible credit based modern academic system.

Faculty Improvement Programme (FIP) :

Enhancing the academic and intellectual environment in the institutions by providing faculty members with enough opportunities to pursue research and also to participate in seminars/conferences/workshops for updating their research and pedagogy skills. The main objectives are to provide an opportunity to the teachers of Universities and Colleges to pursue their

academic/research activities leading to the award of M.Phil/Ph.D. degree. Research Awards /Projects/ Fellowships/Scholarships Major and Minor Research Projects To promote excellence in research in universities and colleges in all disciplines, UGC provides financial support to permanent teachers whether working or retired. Research projects may be under taken by an individual teacher or a group of teachers.

Few trends:

- American Interest in Indian Education is growing rapidly.
- American universities, while expanding their global reach, want to explore the potential in the fast growing Indian education market.
- There is also an urgent need in India to meet the rising demand for higher education.
- Since the law in India is still vague on how foreign educational institutions can operate, foreign Universities are cautious in their approach
- Most American institutions are opting to join hands with existing Indian institutions.

References:

1. National Knowledge Commission, Report to the Nation (2006), New Delhi (2007). National Knowledge Commission

2. Agarwal P. (2006). Higher Education in India: The Need for Change, ICRIER Working Paper, Indian Council for Research on International Economic Relations, 180.

3. Joshi K.M. (2010). Indigenous children of India: enrolment, gender parity and drop-out in school education, International Journal of Sociology and Social Policy, 30, 9/10, 545–558.

4. Stella A. (2002). External Quality Assurance in Indian Higher Education: case study of the National Assessment and Accreditation Council. Paris: International Institute for Education Planning, UNESCO.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

నిర్బంధపు నీడ నుండి నింగి దాకా ఎదిగిన స్త్రీ 'విద్య'

Dr. M. Vijayasree,
HOD in Telugu,
JKC College, Guntur-6.
Mobile : 9704074386
Email : vijayasree.mattal@gmail.com

భారతీయ సంస్కృతిలో వేల సంవత్సరాలుగా శూద్రులతో పాటు స్త్రీజాతి మొత్తానికి విద్య నిషేధింపబడింది. స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాలలు లేవు. క్రైస్తవ మిషనరీ 1810లో భారతదేశంలో ఆడపిల్లల కోసం ప్రత్యేకంగా కొన్ని పాఠశాలలను ఏర్పాటు చేశాయి.

ఆధునిక విద్యావిధానంలో చైతన్యవంతులైన భారతీయ మేధావులు, పాశ్చాత్య దేశాల్లో వచ్చిన నూతన సాంఘిక, రాజకీయ భావాల ప్రభావం పడిన శక్తులు వ్యక్తులు కలిసి దేశవ్యాప్తంగా పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రారంభించారు.

పునరుజ్జీవనోద్యమంలో భాగంగా బ్రహ్మసమాజం, ఆర్య సమాజం లాంటివి ఏర్పడ్డాయి. సమాజ స్థాపకులు ఆడపిల్లల కోసం పాఠశాలలను స్థాపించారు.

మహారాష్ట్రకు చెందిన జ్యోతీరావుపూలే 1852లో పూనా నగరంలో ఆడపిల్లల కోసం మూడు పాఠశాలలను, అస్పృశ్యుల కోసం ఒక పాఠశాలనూ స్థాపించారు.

ఆంధ్రరాష్ట్రంలో కందుకూరి మొ॥ సంఘ సంస్కర్తలు స్త్రీ విద్యను ప్రోత్సహించారు. ఆడపిల్లల తండ్రులలో చైతన్యం కలిగించేందుకు ప్రయత్నించారు. ఎందరో స్త్రీలు విద్యావంతులైనారు. అంతేగాక వారు, ఆ సంఘ సంస్కర్తలైన తమ భర్తలతో కలిసి ఉద్యమాలలోనికి వచ్చారు.

20వ శతాబ్దాల ప్రారంభంలో కొందరు స్త్రీలు ఈ విధంగా విద్యావంతులైతే, మరికొన్ని సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబాలలోని ఆడపిల్లలు లింగ వివక్షకు గురి అయ్యారు. మగపిల్లలు చదువుకుంటే చాలని, ఆడపిల్లలకు చాకలిపద్దు చూడడం వరకు చదువు వస్తే చాలనీ వీరు భావించేవారు. వీరిలో మూఢభావాలను సంస్కరించాలనే ప్రయత్నం చేసిన రచయితలు ఎందరో ఉన్నారు.

కందుకూరి- చిలకమర్తి- చలం- శ్రీపాద- మల్లాది వంటి వారందరూ స్త్రీ విద్యను, తద్వారా వారి అభ్యుదయాన్ని కాంక్షించారు.

వారితో పాటు విద్యావంతులైన, రచయిత్రులైన రంగనాయకమ్మ-వాసిరెడ్డి- వంటి తొలితరం రచయిత్రులున్నారు. వారితోపాటు, స్త్రీ సమస్యలను, స్త్రీ స్వేచ్ఛను గురించి, స్త్రీ చదువు గురించి, సున్నితంగా, తన రచనల ద్వారా చర్చించిన మరొక రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి గారు. ఈమె బహుముఖ ప్రజ్ఞావంతురాలు.

తండ్రి ఆదిపత్య ధోరణి క్రింద.. కరేపాకు కొనాలన్నా దమ్మిడి చేతిలో లేదని, నచ్చిన చీర కట్టుకోవడానికి వాపోయే తల్లి నీడలో పెద్దగా నవ్వడానికి కూడా వీల్లేని పరిస్థితుల్లో నుండి తనలో లోపలి ఆసక్తులను యిష్టా యిష్టాలను కాపాడుకుంటూ, ఆత్మగౌరవాన్ని నిలుపుకుంటూ, తన ప్రతిభకు, తానే పదును పెట్టుకుంటూ తనకుతానుగా కృషి చేసి సాహిత్యలోకంలో ఆకాశమంత ఎత్తున నిలబడి, ఎందరికి మార్గదర్శకమైన, అభ్యుదయ రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి.

ఆమెని పరిచయం చేయడమంటే నిస్సందేహంగా సూర్యుడి ముందు దివిటీలు పట్టడమే....

"ఛాయ" అంటే నీడ అని అర్థం.

ఛాయాదేవి మాత్రం స్త్రీని వంట యిల్లు అనే చీకటి చాయ నుండి తప్పింటి, ఆరుబయట విశాల ప్రపంచంలో ఏం జరుగుతున్నదో చూడమన్నారు. ఆ స్త్రీలను తన రచనల ద్వారా చైతన్య పరిచారు. ఆమె రాసిన మొదటి నాటకం "పెంపకం" కూడా తండ్రి నియంతృత్వాన్ని గురించే.... "బేరెట్స్ ఆఫ్ విమ్ ఫోల్స్ట్రీట్" అన్న ఆంగ్ల నాటకానికి అనుసరణ అది. తండ్రి పట్ల భయమే తప్ప ప్రేమ లేకపోవడమన్నది ఆ కౌమార ఛాయాదేవిని చాలా బాధించేది. అందుకే తొలినాళ్ళలో అదే సాహిత్యవస్తువైంది.... అయితే ఆధునిక భావాలు కలిగి మార్క్సిస్టు భావజాలంతో ప్రభావితుడయిన తన అన్న గోపాలకృష్ణ మూలంగా ఆమె చదువు కొనసాగింది.

ఆధునిక కథా సాహిత్యపు తొలి దశలో స్త్రీల ప్రాతినిధ్యమే తక్కువగా వున్న రోజుల్లో, అసలు అక్షరాస్యతే అరుదయిన కాలంలో ఎం.ఎ. పొలిటకల్ సైన్స్ చదివి, లైబ్రరీ సైన్సెస్‌లో డిప్లొమో తీసుకొని సమాజాన్ని, సాహిత్యాన్ని కూడా లోతుగా అధ్యయనం చేసిన రచయిత్రి అబ్బూరి ఛాయాదేవి. ఆ క్రమంలో ఆంగ్ల సాహిత్యాన్ని కూడా బాగా అధ్యయం చేశారామె.

"కథలు, వ్యాసాలు సామాజిక వ్యవస్థని మారుస్తాయా? దుష్ట సంప్రదాయాలను రూపు మాపుతాయా? ఎందుకొచ్చిన రాతలు అనినిస్పృహ కలుగుతుంది, అప్పుడప్పుడూ కొందరికి... కానీ పదునైన కలంతో సామాజిక రూపురేఖల్ని సరిదిద్ద వచ్చుననీ, కలం అనే హలంతో మనుషుల మెదళ్ళను దున్ని కలుపు మొక్కల్లాంటి భావాలను ఏరి పారేసి, మంచి పంటలు పండేలా సారవంతం చేయవచ్చుననీ నిరూపించారు సంఘ సంస్కరణాభిలాషులయిన రచయితలు కొందరు"... ఇదీ సాహిత్యం యొక్క ప్రయోజనం.

తమ మీద తమకు తెలీకుండానే అమలు కాబడుతున్న వివక్ష గురించి స్త్రీలకు పూర్తిగా అవగాహన రాకముందే, స్త్రీవాదం అన్నపదం ప్రాచుర్యంలోకి రావడానికి చాలా ముందే స్త్రీ పక్షాన నిలబడి కథలు రాశారామె. ఆమె కథలన్నీ "తన మార్గం.... అనే కథ పేరుతో ఒకే సంపుటంగా ముద్రించారు.

"తన మార్గం....లో ప్రచురింపబడిన "బోనసాయ్ బ్రతుకులు" అనే కథ ఒకటి. "ఏ ఉమెన్ కెన్ రీచ్ ఏ మ్యాన్ హార్ట్ త్రూ హిడ్ స్టమక్" అని ఆంగ్లంలో ఒక సామెత. అనాదిగా స్త్రీలను బయట ప్రపంచం తెలీనివ్వకుండా వంటిళ్లకి మాత్రమే పరిమితం చేసి గృహలక్ష్మి, అన్నపూర్ణ అన్న

పొగడ్తలతో ఆమెకి చదువు, ఆర్థిక ప్రతిపత్తి లేకుండా చేసి పురుషుని మీద ఆధారపడేలా చేసి ఆమెని మానసికంగా ఎదగనీయని ఈ పితృస్వామ్య సమాజాన్ని బెత్తం చూపి నిలదీసిన కథ "బోన్సాయ్ బతుకులు".

స్త్రీ పురుషుల పెంపకంలోని తేడాలవల్లనే యిట్లా స్త్రీల జీవితాలు ఎదగకుండా బోన్సాయ్ బతుకులవుతున్నాయన్న మౌలిక సత్యాన్ని, జండర్ వివక్షని యిద్దరు అక్కచెల్లెళ్ళ జీవితాల్లోంచి సరళంగా చెప్పిన విధం ప్రశంసనీయం. ఈ కథలో అక్క పాత్ర చదువుకోలేదు. తండ్రి 5వ తరగతిలోనే చదువు మాన్పించేస్తాడు. ఆడపిల్లకి చదువేమిటి? చాకలి పద్దు రాయగలిగితే చాలదా అనుకుంటారు. ఆ తర్వాత ఒక దశాబ్ధానికి పుట్టిన చెల్లెలికి చదువు, అవసరమా, అనవసరమా అనే మీమాంస తగ్గిపోయింది. కాలంతో పాటు తండ్రి స్వభావంలోనూ మార్పు వస్తుంది. ఆ ఆడపిల్లని కాలేజీలో చేర్పించడానికి కూడా వెనుకాడలేదు. పెద్ద చదువు చదివింతర్వాత పెళ్ళి చేసుకుని, ఇల్లూ వాకిలీ చూసుకుంటూ, కేవలం గృహిణిగా ఉండిపోవడానికి ఏ ఆడపిల్లకి మనస్కరించదు. చదివిన చదువు సద్వినియోగం చేసుకోవాలనీ, జీవితంలో స్వయంగా ఏదో సాధించాలనే తపన బయలుదేరుతుంది. అదే తపనతో, చెల్లెలు, భర్త ఉద్యోగం చేస్తున్నప్పటికీ, తను ఉద్యోగంలో చేరుతుంది.

అక్కకి చదువు లేకపోవటంతో పల్లెటూరి సంబంధం కుదిరి, ఆ పల్లెకే అలవాటు పడిపోతుంది. ఉద్యోగస్తురాలయిన నువ్వెంత అదృష్టవంతురాలివి... చదువుకొని మగవాడితో సమానంగా ఉద్యోగం చేసి చేతినిండా సంపాదిస్తున్నావు. 'దేవీ' అని ఒకళ్ళని అడుగవలసిన పని లేదు. దర్జాగా బతగ్గలవు" అంటుంది. ఆమెకు మొదటి నుండి చదువంటే ఇష్టమే, కాని తండ్రి ఆమెకు చదువు చెప్పించక, కొడుకు చదువు మీదే దృష్టి పెడతాడు.

చెల్లెలింటిలోని పూల కుండీల్లో తురాయి చెట్టునీ, దానిమ్మ చెట్టునీ మరుగుజ్జుల్లాగా ఉండటం చూసిన అక్క "నిక్షేపంగా కింద పెరట్లో పెరగనివ్వాల్సిన చెట్లని పూల మొక్కల్లా కుండీల్లో వేస్తే ఇక అవి ఎట్లా పెరుగుతాయి ! అని ప్రశ్నించింది.

చెల్లెలు నవ్వి "అదొక స్పెషల్ పద్ధతి. దాన్ని "బోన్సాయ్" అంటారు జపాను దేశంలో. మర్రిచెట్టు లాంటి మహావృక్షాన్ని కూడా పూలకుండీలో పెంచవచ్చు. ఊడలు కూడా దిగేటట్లు పెంచవచ్చు. చిన్నపూల తొట్టెలో దానిమ్మ మొక్కని ఎప్పటికప్పుడు కొమ్మలు కత్తిరిస్తూ మధ్య మధ్య తొట్టె మారుస్తూ చిన్నసైజు చెట్టును కోసి కాయలు కాయనిస్తే చూడటానికి ఎంత ముచ్చటగా ఉంటుందనుకున్నావ్ ! "బోన్సాయ్" ఒక గొప్ప కళ అంటుంది.

అంతలో ఒక పెద్ద గాలి దుమారం, వాన రావడంతో, ఈ ప్రాంతంలో ఇది సహజమేనంటూ, బాల్కనీలోని బోన్సాయ్ పూలకుండీలను, లోపలకు చూరు క్రిందికి లాగుతుంది చెల్లెలు. కిటికీలోంచి విధివైపు చూసిన వారికి, దారి పక్కన చెట్టు క్రింద చూచుకున్న ప్రజలను చూసి ఒక వినూత్న విషయాన్ని చెప్తుంది అక్క... ఆకురాయి చెట్టు ఎంత పెద్ద చెట్టు అయిందో చూడు...

బయట విశాలంగా ఉన్నచోట స్వేచ్ఛగా పెరిగింది కదూ .... ఎంతటి గాలి దుమారం వచ్చినా అది కించిత్తు చలించలేదు. పైగా అంతమంది జనానికి ఆశ్రయం కల్పించి వాళ్ళకి ఆసరాగా నిలిచింది. ఎండవేళల ఎంతమంది దాని నీడలో సేద తీర్చుకుంటూ ఉంటారో ! అంటుంది.

"నువ్వు అపురూపంగా పెంచిన బోన్‌సాయ్, ఎంత సుకుమారమో చూడు. వెయ్యి కళ్ళతో కాపాడాలి దాన్ని - కాస్త తుఫానికి కూడా తట్టుకోలేదు. తనే ఒకరిమీద ఆధారపడినప్పుడు మరొకరికి నీడ కూడా ఏమివ్వగలదు? మగవాడికి, ఆడదానికీ పెంపకంలో ఉన్న తేడా వల్లనే, ఆడదాని బతుక్కూడా బోన్‌సాయ్ మాదిరి అయింది అంటుంది. చదువు మాన్పించి, అక్కను బోన్‌సాయ్‌ని చేశారు.

చెల్లెలు మనసు అర్ధమయి పంజరంలో బంధించిన చిలకని విడిచిపెట్టి స్వేచ్ఛా విహంగాన్ని చేసినట్లుగా బోన్‌సాయ్ చెట్లకి పూలకుండీల్లోంచి విముక్తి కలిగించాలన్నంత ఆవేశం కలుగుతుంది చెల్లెలుకు.

ఈ కథ ద్వారా ఆడపిల్లకు కూడా మగపిల్లవాడితో సమానంగా చదువుకునే అవకాశం కల్పించాలని రచయిత్రి తన 'బోన్‌సాయ్' కథ ద్వారా ప్రబోధించారు. చదువుకున్నట్లయితే, చెట్టులాగా ఎంతోమందికి నీడను ఇవ్వగలిగేది.

ఆధునిక స్త్రీలు ఎన్నెన్నో భయాలను, సంకోచాలను, అనవసర లజ్జనీ, ఆంక్షలనీ, నిషేధాలనీ అధిగమించి ఏ శరీరంలో అయితే తాము బందీలయి వున్నారో దాన్నుంచి విముక్తమై యుగయుగాల భ్రమలనీ బద్దలు కొట్టగలిగారంటే, దానికి కారణం, స్త్రీ విద్యావంతురాలవ్వడమే. ఉన్నత విద్యనవలంబించడమేనని వీరి రచనల ద్వారా మనకు అవగతమవుతుంది.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

తెలుగు కావ్యవ్యాఖ్యానాలు – పాశ్చాత్య విమర్శ

యం. శివప్రవీణ్,
పరిశోధక విద్యార్థి,
తెలుగు శాఖ,
ద్రావిడ విశ్వవిద్యాలయం,
కుప్పం – 517426

భారతీయ సాహిత్య విమర్శ ఒక విధంగా చెప్పుకుంటే వ్యాఖ్యానంతోనే ఆరంభమైందని చెప్పవచ్చు. శ్లోకం/పద్యం యొక్క అర్థ వివరణ ప్రధానంగా సాగేది వ్యాఖ్యానం. ఇది విమర్శకు ప్రథమసోపానం వంటిది. పద్యం యొక్క అర్థం తెలుసుకోకుండా దాని గురించి సుదీర్ఘమైన చర్చను చేయడం కుదరదు. కాబట్టి ముందు పద్యార్థ వివరణను ప్రథమ కర్తవ్యంగా భావించి పూర్వులు అనేక కావ్యాలకు, శాస్త్రాలకు టీకాతాత్పర్యాలతో కూడిన వ్యాఖ్యానాలు రాశారు. అయితే ఈ వ్యాఖ్యానాలు కేవలం ప్రతిపదార్థ, తాత్పర్యాలను మాత్రమే వివరించి ఊరుకోకుండా అలంకారము, ధ్వని, ఛందస్సు, వ్యాకరణాంశాలు మొదలైన విశేషాలతో విమర్శకు దారిదీపంలా ప్రకాశించాయి.

సాయణభాష్యం లేకుంటే వేదార్థం దురవబోధం అయ్యేది. ఆచార్య పురుషుల భాష్యాలు లేకుంటే బ్రహ్మసూత్రవేదాంతం మనకు నామమాత్రంగానే అనిపించేది. మహాభాష్యం లేకుంటే పాణినీయం మనకు కేవలం ప్రత్యాహారరూపంగానే భాసించేది. మహాభాష్య ఆవిర్భావంతో వ్యాకరణశాస్త్ర స్థాయి మిన్నుముట్టింది. 'మహాభాష్యంవా పఠయేత్, మహారాజ్యం వా పాలయేత్'' వంటి సూక్తులు అలా వెలిసినవే. అభినవగుప్తపాదులవారి లోచనవ్యాఖ్య లేకుంటే ధ్వన్యాలోకం పూర్తిగా మనకు అవగతమయ్యేది కాదు. భరతుని నాట్యశాస్త్రం కూడా అభినవభారతి వ్యాఖ్య లేకుంటే ఏమిటి అనేది శేషప్రశ్నే.

కావ్యవ్యాఖ్యానాలు లేకుంటే శాకుంతలాది మహానాటకాలు, నైషధాది కావ్యాలు ఇంతగా సజీవచైతన్యంతో పాఠకుల మదిలో మెదిలేవి కావు. జర్మన్ పండితుడైన 'గేథే' కాటయవేమారెడ్డి రాసిన వసంతరాజీయ వ్యాఖ్యతో శాకుంతలాన్ని చదవడం వల్ల ఆనందపరవశుడయ్యాడని చెబుతారు. ఇలా ఏ భాషలోనైనా వ్యాఖ్యాతలు మూలగ్రంథాలకు ఆయుష్షును పొడిగించారు. తెలుగు కావ్యవ్యాఖ్యానాలను గమనిస్తే వేదంవారి వలన నైషధం, ఆముక్తమాల్యదలు సాహిత్య ప్రేమికుల మదిలో చిరాయువులైనాయి. తాపీధర్మారావుగారి వలన విజయవిలాసం సరసార్థభాండమైంది. ఇలా తెలుగుకావ్యవ్యాఖ్యానాలు తనదైన ముద్రతో మూలగ్రంథాలను భాసింపచేశాయి.

తెలుగు కావ్యవ్యాఖ్యాతలందరికీ మల్లినాథుడే ఒరవడి. మల్లినాథునిలా శాస్త్ర వైదుష్యంతో పాటు కావ్యహృదయాన్ని ఆవిష్కరించడం పాఠకునికి అవసరమైన సమస్త శాస్త్ర సామగ్రిని అందించడం, సంస్కృత వ్యాఖ్యాన సంప్రదాయం నుండి తెలుగు వ్యాఖ్యాతలు స్వీకరించారు.

తెలుగులో వెలసిన తొలితరం వ్యాఖ్యానాల కాలానికి మనం ఆధునికంగా చెప్పబడే విమర్శ (Criticism) వంటి పదాల పరిచయమే లేదు. సి.పి.బ్రౌన్ కాలం నుండి మనకు ఆంగ్ల ప్రభావం స్పష్టంగా తెలుస్తుంది. సి.పి.బ్రౌన్ ఒక విధంగా తెలుగు వ్యాఖ్యానాలకు పథనిర్దేశకుడయ్యాడు. మనకు అంతవరకూ లేని పాఠపరిష్కరణ, గ్రంథపరిష్కరణ పద్ధతుల్ని ప్రవేశపెట్టి, సాధుపాఠాలతో శుద్ధప్రతులను తయారుచేయడం నేర్పింది ఆయనే. గ్రంథపరిష్కరణ విమర్శ విషయంలో అప్పటికే ఆంగ్ల సాహిత్య విమర్శకులు చాలా కృషి చేసి ఉండడం,

సువ్యవస్థితమైన పద్ధతులు ఉండడం కనిపిస్తుంది. మన తెలుగునాట మానవల్లి రామకృష్ణకవి, కందుకూరి వీరేశలింగం, వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి ఉద్దండులైన గొప్ప పరిష్కర్తలైతే ఉన్నారు కాని, గ్రంథపరిష్కరణ పద్ధతులను తెలిపే గ్రంథాలుకాని, పద్ధతులు కాని ప్రసిద్ధంగా లేవు. అప్పుడే మనకి అచ్చుయంత్రం వ్యాప్తిలోకి వచ్చిన కాలం కావడంతో సి.పి. బ్రౌన్ చూపిన ఒరవడి బాగా పాతుకుపోయింది.

తెలుగు వ్యాఖ్యాతల్లో ఎక్కువ మందికి ఆంగ్లసాహిత్య పరిచయం లేదు. అందువలన సి.పి.బ్రౌన్ చెప్పిన విషయాలను పాటించి, వ్యాఖ్యానాలు రచించిన జూలూరి అప్పయ్యశాస్త్రి వంటి వ్యాఖ్యాతలు తరువాతి వ్యాఖ్యాతలకు ఆదర్శంగా నిలిచారు. ఉదాహరణకు అప్పయ్యశాస్త్రిగారి మనుచరిత్ర వ్యాఖ్యానానికి ఇటువంటి చారిత్రకమైన ప్రాముఖ్యతేగాని తరువాత కాలంలో వచ్చిన వెంపరాలవారి వ్యాఖ్యానంతో పోల్చి చూసినపుడు పెద్ద విశేషంగా ఏమీ కనిపించదు. శాస్త్ర రచనతోపాటు వ్యాఖ్యానాల రచన కూడా సరళగ్రాంథికం లేదా శిష్టవ్యావహారికంలో ఉండడం మనకు అప్పటి ధోరణిలా కనిపిస్తుంది. దానిని సి.పి.బ్రౌన్ యుగం పాటించింది. పద్యాన్ని నాలుగు చరణాలుగా విభజించి ముద్రించడం సి.పి.బ్రౌన్ ప్రభావంతోనే అనే విషయం తత్పూర్వ వ్యాఖ్యాన ప్రతులను గమనిస్తే అర్థమవుతుంది. మూలాన్ని సుబోధకం చేసి, పాఠకుని శ్రమను తగ్గించే విషయంలో వ్యాఖ్యానం అవసరం అవుతుందన్న విషయాన్ని మన సనాతనపండితులు అంతగా పట్టించుకోలేదు. వ్యాఖ్యానం పేరుతో తమకు తెలిసిన పాండిత్యం మొత్తాన్ని చొప్పించే ప్రయత్నం చేశారు. ఆ విషయం మీదనే సి.పి. బ్రౌన్ ప్రత్యేక శ్రద్ధను పెట్టాడు.

వేదం వేంకటరాయశాస్త్రిగారు వ్యాఖ్యాన సంప్రదాయంలో నవ్యసంప్రదాయమార్గవాదిలాగా కనిపిస్తారు. ఎందుకంటే ఆయన కూలంకషంగా ఆంగ్లసాహిత్యాన్ని చదువుకుని, శుద్ధసంప్రదాయ పండితునిలా వ్యాఖ్యాన రచన చేసి, మల్లినాథాదుల వ్యాఖ్యాన సంప్రదాయల్ని పటిష్టంగా అమలు చేసి ఆ సంప్రదాయానికి అవిచ్ఛిన్నతను కలిగించారు. వారి వ్యాఖ్యానాలలో అక్కడక్కడ ఆంగ్ల నిఘంటువులకు సంబంధించిన రెఫరెన్సులు కనిపిస్తాయి. పాశ్చాత్య విమర్శకులు చెప్పిన విమర్శ పద్ధతులను సంప్రదాయపద్ధతిలో చెప్పినట్లు కనిపిస్తుంది. తాపీ ధర్మారావుగారి హృదయోల్లాసవ్యాఖ్యానంలో కూడా పాశ్చాత్యవిమర్శను హృదయంగా పెట్టుకొని, కావ్యరసాస్వాద దృష్టితో వ్యాఖ్యానించడం కనిపిస్తుంది. ఐ.ఎ. రిచర్డ్స్ ప్రతిపాదించిన “Readers Response Theory”ని అమలుచేసినట్లుగా కనిపిస్తుంది. ఎందుకంటే తన వ్యాఖ్యానాన్ని ఊరూవాడా తిరిగి, సహృదయులైన శ్రోతలు, పాఠకులు, పండితులమధ్య పరీక్షించుకొని, ఆతరువాతనే ప్రకటించారు. వారి వ్యాఖ్యానంలో కొన్ని చోట్ల పాశ్చాత్య సాహిత్యంతో తులనాత్మకంగా పోల్చి చెప్పటం కనిపిస్తుంది. తుమ్మపూడి కోటీశ్వరరావుగారి సౌందర్యలహరి వ్యాఖ్యానంలోనయితే పాశ్చాత్యవిమర్శ సంప్రదాయాలనన్నీ ఆపోశన పట్టినట్లు కనిపిస్తుంది. వీరి వ్యాఖ్యానం పొడవునా పాశ్చాత్య విమర్శ సంప్రదాయం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

ప్రతి వ్యాఖ్యానంలో కవిజీవితాన్ని, కావ్యరచనా కాలాన్ని చర్చించడం తప్పనిసరిగా కనిపిస్తుంది. కృతిపతి వంశ్యావళి వర్ణన, కావ్యకర్త వంశ వివరాలు ప్రతికవి చెప్పడంచేత వ్యాఖ్యాత వాటిని వ్యాఖ్యానించవలసిన అవసరం అపరిహార్యమయ్యింది. ఆ సందర్భంలో ఆయా కవులు, కృతిపతుల కాలనిర్ణయాదికాలను వ్యాఖ్యాత చర్చించి, నిర్ణయాన్ని ప్రకటించవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది. ఇది ప్రతి వ్యాఖ్యానంలో అంతో ఇంతో కనిపించే విషయమే. అంతమాత్రం చేత పాశ్చాత్యులు చెప్పిన ఏ కవిజీవిత విమర్శనో, చారిత్రక విమర్శనో చదివి, మనవాళ్ళు ప్రభావితమయ్యారనో, ఆ ప్రభావం వీళ్ళ మీద ఉన్నదనో చెప్పలేము. వీరు చేసిన

వ్యాఖ్యానపద్ధతిని ఆ విమర్శపద్ధతికి సమన్వయించుకోవడం తప్ప, ఆ ప్రభావం మన వ్యాఖ్యాతలపై ఉందని చెప్పడం సరికాదు.

అయినప్పటికీ వ్యాఖ్యానాలలో కనిపించే వివిధ విమర్శధోరణులను గమనిద్దాం.

6.1. గ్రంథపరిష్కరణ విమర్శ :

గ్రంథపరిష్కార విమర్శనుBibliographical Criticism, Exegetical Criticism అని ఆంగ్లంలో పేర్కొంటారు. ఒక రచనకున్న వివిధ ప్రతుల్ని సేకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, అసలు ప్రతి ఏదో నిర్ణయించడానికి చేసే విమర్శగా కొందరు భావిస్తే, వ్రాత ప్రతి దశనుండి పుస్తకరూపంలోకి వచ్చేటప్పటికి, ఆ రచనలో చోటుచేసుకున్న మార్పులూ, చేర్పులను గురించి, రచయిత ఉద్దేశించిన అర్థాలను గురించి చెప్పే విమర్శనాపద్ధతి అని మరికొందరు భావించారు. రచయితల రచనలకు గల మూలాలను, ఆకరాలను అన్వేషించడం, కాలనిర్ణయం చేయడం, పూర్వాపర విచారణ చేయడం, గ్రంథ పరిష్కారం చేయడం మొదలైనవి ఈ విమర్శలో కనబడే అంశాలు. గ్రంథ పాఠాల నిర్ణయం, మార్పులను, చేర్పులను, కూర్పులను, ప్రక్షిప్తాలను, గ్రంథపాఠాలను, వ్రాత దోషాలను, చివరకు ముద్రారాక్షసాలను గురించి కూడా పాఠపరిష్కర్తలు ఇందులో వివేచించవలసి ఉంటుంది.

సాధుపాఠనిర్ణయ విషయంలో దారి చూపే ఎటువంటి శాస్త్రాలు లేకున్నా తెలుగు కావ్యవ్యాఖ్యాతలు తమ విచక్షణాశక్తితో అద్భుతమైన పాఠపరిష్కరణను చేశారు. తెలుగులో గ్రంథపరిష్కరణ శాస్త్రానికి ఉంబంధించిన పుస్తకాలేవీ లేవు. ఇంగ్లీషులో ఎస్.ఎం. కత్రే రచించిన An Introduction to Indian Textual Criticism అనేది భారతదేశంలో గ్రంథ పరిష్కరణపై వచ్చిన మొట్టమొదటి గ్రంథం. అది ఇటీవల కన్నడం, మరాఠీ వంటి అన్ని దేశీయభాషలలోనూ, సంస్కృతంలోకీ అనువదించబడింది. తెలుగులో ఈ గ్రంథాన్ని ఆచార్య బూదాటి వేంకటేశ్వర్లుగారు అనువదించారు. ప్రతివ్యాఖ్యాత తాము సాధువనుకున్న పాఠాన్ని గురించి చర్చించారనే విషయాన్ని గత అధ్యాయంలో ప్రస్తావించాను. అందువలన తెలుగు కావ్యవ్యాఖ్యానాలలో కనిపించే గ్రంథపరిష్కరణ విషయంలో సి.పి.బ్రౌన్ వంటి పండితులు చూపిన ఒరవడి మాత్రమే దారిచూపిందని చెప్పగలము. ఆయా గ్రంథాలకు పరిష్కర్తలు వెలయించే పీఠికల్లో పాఠనిర్ణాయకాంశాలకు కాక గ్రంథానుశీలనాంశాలకు అధికస్థానం ఉంటే అప్పుడే అది సాహిత్యవిమర్శ అవుతుంది. ఈ పాఠభేద చర్చలో రచన భౌతికస్వరూపాన్ని చూడ్డమే కాని కథా వస్తువుకు సంబంధించిన అంశాలకు ఎటువంటి వ్యాఖ్యానమూ, విమర్శ చేసినట్లు తెలుగు వ్యాఖ్యానాల్లో కనిపించదు. అందువలన దీనిని విమర్శకు పనికివచ్చే ఒక ప్రాథమిక కృషిగానే విమర్శకులు భావించారు.

ఇలాంటి గ్రంథపరిష్కరణ విమర్శవిధానం వేదంవారిలో, వెంపరాలవారిలో, తుమ్మపూడి వారిలో, అందరిలోనూ కనిపిస్తుంది.

6.2. ఆలంకారిక విమర్శ

భరతుని నుండి జగన్నాథపండితరాయల వరకు ఉన్న ఆలంకారిక శాస్త్ర గ్రంథాలు కావ్యలక్షణ వివేచన చేసి, కావ్య గుణగణాలను చర్చించాయి. భామహుని అలంకార వివేచన, ఆనందవర్ధనుని ధ్వని ప్రస్థావన, కుంతకుని వక్రోక్తి ప్రస్థానం, క్షేమేంద్రుని ఔచిత్య విచారచర్చ, విశ్వేశ్వర కవిచంద్రుని చమత్కార వైభవం

వంటివన్నీ ప్రసిద్ధసాహిత్య ప్రస్థానాలు. వీటి ఛాయలో సాగే విమర్శే ఆలంకారిక విమర్శ.

మనకు భరతుని నాట్యశాస్త్రం వంటి ఆలంకారిక గ్రంథాలు పరమ ప్రామాణికమైనట్లుగా పాశ్చాత్యుల్లో కూడా అరిస్టాటిల్ 'పొయెటిక్స్' ప్రామాణికమైనది. రాజానక కుంతకుడు భామహానుసారంగా ప్రతిపాదించిన వక్రతావాద స్పర్శ – రిచర్డ్స్ చెప్పిన Emotive Word (వక్రోక్తి), బ్లాక్‌మర్ వ్రాసిన Word as a gesture – శ్రీశంకుకుడు కావ్యశబ్దం అభినయాత్మకమని చెప్పినదే. కెథార్సిస్ వాదం రసవాదమే. ఇలా చూస్తే ఆలంకారిక విమర్శ ప్రాచ్య పాశ్చాత్య భాషా సాహిత్యాలన్నిటా ఉన్నదే. కాకపోతే మన భారతదేశంలో వ్యాకరణ వేదాంత శాస్త్రాల్లాగా, ఈ సౌందర్య మీమాంస ఒక నిర్దిష్ట సిద్ధాంత ప్రతిపాదనలతో ప్రణాళికాబద్ధంగా వచ్చింది. ఆంగ్లంలో జాన్సన్ ఈ ఆలంకారిక శాస్త్ర నికషంపై కావ్యాన్ని ఉరిశిక్ష విధించే న్యాయాధికారిలాగా పరిశీలించాడు. కాని ఎక్కువమంది అలా లేరు. మన తెలుగు వ్యాఖ్యానకారులంతా పై అలంకారశాస్త్ర ప్రమాణాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవలసిన అవసరం ఏర్పడింది. అందువలన తమ కావ్యవ్యాఖ్యానాలలో ఈ అంశాలను సమన్వయించి చూపారు. ఈ చూపడంలో చాలా కావ్యవ్యాఖ్యానాలపై పాశ్చాత్య ప్రభావం కనిపించదు.

ఆముక్తమాల్యదకు తుమ్మపూడి వారి సౌందర్యలహరీ వ్యాఖ్యానంలో గోదా సౌందర్యవర్ణన విషయంలో తుమ్మపూడి వారు చేసిన వ్యాఖ్యానాన్ని గమనించండి. ఇది అలంకార శాస్త్రాలను అధిగమించి మెటాఫిజికల్ ఇమేజరీస్‌తో నిండి ఉన్నవిధానాన్ని వ్యాఖ్యానించిన తీరు చూస్తే మన సంప్రదాయ శాస్త్రాలు వ్యాఖ్యాతలపై ఎలాంటి ప్రభావాన్ని చూపాయో తెలుస్తాయి. అలాగే ప్రతి వ్యాఖ్యానంలో సంస్కృత అలంకార శాస్త్ర గ్రంథాల ప్రమాణోక్తులతో చేసిన సమన్వయాలు కొల్లలుగా కనిపిస్తాయి. ఆముక్తమాల్యదకు తుమ్మపూడి వారి వ్యాఖ్యానంలో ఇటువంటి సందర్భాల్ని విరివిగా మనం గమనించవచ్చు.

వేదం వేంకటరాయశాస్త్రిగారి శృంగారనైషధం సర్వంకషావ్యాఖ్యలోని నలదౌత్యంలోని ఈ పద్యాన్ని గమనించండి.

ఉ. ఆరతి బోటికిన్ విభున కప్డు .... గొబ్బున మండిన దీపమో యనన్ ॥

(శృంగార.3-116)

ఈ పద్య వ్యాఖ్యలో అలంకారశాస్త్ర చర్చ ఇలా కనిపిస్తుంది.

"దీపసామ్యమాత్రము చెప్పక 'దీపమో' అని యధ్యవసాయము చేసినందున ఉత్ప్రేక్షాలంకారము. వారిమనస్సులు ప్రమిదలవంటివి, విప్రలంభ శృంగారము దీపము వంటిది, కౌఁగిలింతల వేడ్క ఘృతము వంటిది, శమిల్లు చుండుట కునుకు చుండుట వంటిది, మఱి పొంగుట గొబ్బున మండుటవంటిది.

ఇచట 'విప్రలంభశృంగార' మని రసమును స్వశబ్దముచేతఁ జెప్పుట దోషము.–

'రసాదేః స్వశబ్దోక్తి క్వచిత్సంచారివర్జ్యందోషః । ...

తత్ర రసస్య స్వశబ్దేన శృఙ్గారాదినా వాభిధానం యథా.–

'శృఙారీ గిరిజాననే, సకరుణో రత్యాం, ప్రవీరః స్మరే,

భీభత్సోస్థిభి, రుత్పణీచ భయకృ, న్మూర్త్యా ద్భుత స్తుఙ్గయా,

రౌద్రో దక్షవిమర్దనేచ, హసకృన్నగ్నః, ప్రశాన్తశ్చిరా,

దిత్థం సర్వరసాత్మకః పశుపతి ర్భూయాత్ సతాం భూతయే.'   కావ్యానుశాసనము."

ఈ విధంగా అలంకారశాస్త్ర ప్రమాణాలతో రసాది చర్చలు మన కావ్యవ్యాఖ్యానాలలో కనిపిస్తాయి.

6.3. చారిత్రక విమర్శ :

కావ్య రచనాకాలంలోని చారిత్రక అంశాలు, కావ్యగతమైన ఇతివృత్తంలో ఎంతవరకు ప్రతిబింబిస్తున్నాయో, వివరించే విమర్శ ఇది. ఏ రచయిత అయినా నేల విడిచిన సాముచేయలేడు. తనకాలంనాటి సమాజంచేత కొంతైనా ప్రభావితం కాకుండా ఉండలేడు. అటువంటి ప్రభావాన్ని గుర్తించి తెలియజెప్పడమే చారిత్రక విమర్శ. ఆయా రచనాకాల సాంఘిక రాజకీయ, ఆర్థిక మత సాంస్కృతిక పరిస్థితుల ప్రభావం చేతనే రచయిత వ్యక్తిత్వం తీర్చిదిద్దబడుతుంది. రచనలో ఆ వ్యక్తిత్వం తప్పనిసరిగా ప్రతిబింబిస్తుంది. కాబట్టి వాటిని బాగా తెలుసుకొంటేనేగానీ కావ్యావగాహన బాగా కలుగదు. అటువంటి పరిస్థితుల్ని ప్రతిబింబింప చేయడంలో కవి ఎంతవరకు కృతకృత్యుడైనాడో, ఎక్కడ పొరబడ్డాడో వంటి విషయాలను చర్చించడం ఈ విమర్శ లక్షణం. ఆంగ్లసాహిత్య విమర్శలో ఇలాంటి విమర్శ విరివిగా వచ్చింది.

కవులను వారి కళాత్మక వైదగ్ధ్యం ఆధారంగా కీర్తించడం మాత్రమే మన పనికాదు. ఆ కవిని అలా తయారుచేసిన సామాజిక నేపథ్యం కూడా ముఖ్యమే. ఆ కవి నిర్వహించే పాత్రా ముఖ్యమే. అది తెలుసుకోవడానికే చరిత్ర కావాలి. ఆ చరిత్రను, చారిత్రక వాతావరణాన్ని తాను వ్యాఖ్యానించే గ్రంథం ద్వారా పట్టుకొని చూపి, చెప్పడం ఈ చారిత్రక విమర్శలో ప్రధానం. అయితే మన తెలుగు కావ్యవ్యాఖ్యానాలలో ఈ ధోరణి ఎంతవరకు ప్రతిఫలించింది అనడంలో సందేహమే. వేదంవారి సంజీవని వ్యాఖ్య, తాపీ వారి హృదయోల్లాసవ్యాఖ్యల్లో కొంత, తుమ్మపూడి వారి సౌందర్యలహరీ వ్యాఖ్యానంలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది.

ఆనాటి సమాజానికి సంబంధించిన సమాచారాన్ని పాఠకుల కళ్ళముందుంచి, ఆనాటి సామాజిక వాతావరణాన్ని తమ వ్యాఖ్యానంలో వ్యాఖ్యాతలు ప్రత్యక్షీకరిస్తారు. ఉదాహరణకు విజయవిలాస వ్యాఖ్యానంలో కస్తూరి వీణె అంటే ఏమిటో చేసిన వివరణ, 1-43, 2-90, 2-144, 2-157, 3-26 పద్యవ్యాఖ్యానాలు ఇటువంటి చారిత్రక విమర్శకు లక్ష్యప్రాయాలు. ఇలాగే తుమ్మపూడి వారి వ్యాఖ్యానంలో కూడా విలిపుత్తూరు, మధురానగర వర్ణనల్లోని అంశాలన్నీ ఆనాటి విజయనగర సామ్రాజ్య వైభవంతో పోల్చి స్ఫురణకు తేవడం, చారిత్రకుల రాతలతో పోల్చి చెప్పడం, ఆనాటి సాంస్కృతిక వాతావరణాన్ని వివరించడం కూడా ఈ విమర్శలోనికే వస్తుంది. ముఖ్యంగా ఆముక్తమాల్యదలో కనిపించే గజవర్ణనలను, అశ్వవర్ణనలను చారిత్రకాంశాలతో పరిశీలించి, వ్యాఖ్యానించి చెప్పడం వ్యాఖ్యాత యొక్క చారిత్రక దృష్టికి పరాకాష్టగా చెప్పాలి. ఆముక్తమాల్యదలోని 4-210, 4-211 పద్యాలను తుమ్మపూడి వారు వ్యాఖ్యానించిన తీరు కూడా చారిత్రక విమర్శ క్రిందికే వస్తుంది.

6.4. తులనాత్మక విమర్శ :

ఏ రెండు సాహిత్యాంశాల మధ్యనైనా తులనాత్మకంగా చేసే విమర్శనే తులనాత్మక విమర్శ అంటారు. ఆ అంశాలు రెండూ ఒకే సాహిత్యానికి సంబంధించినవయి కూడా ఉండవచ్చు. మానవ అనుభూతులకు సృజనాత్మకమైన అభివ్యక్తీకరణ భాషారూపంగా ఇవ్వడమే సాహిత్యమయితే, ఆ సాహిత్యానికి కళలు, సామాజిక

శాస్త్రాలు, విజ్ఞానశాస్త్రాలు, మతము మొదలైన వాటన్నింటితో గల సంబంధాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పరిశీలించే విధానమే తులనాత్మక సాహిత్యము. 'తులనాత్మక అధ్యయనం' అంటే విభిన్న వైజ్ఞానిక క్షేత్రాలకు సంబంధించిన అధ్యయన సంబంధమైనది. తులనాత్మక అధ్యయనం, వివిధ సంస్కృతులకు ప్రాతినిధ్యాలైన సాహిత్యాలమధ్య చేసే సాహిత్య విచార చర్చే ఈ తులనాత్మక సాహిత్యం.

తులనాత్మక సాహిత్యం అనే అర్థంలో మాథ్యూ ఆర్నాల్డ్ 1848లో "Comparative Literature" అనే పదాన్ని వాడారు. తొలుత భాషాశాస్త్రానికి మాత్రమే పరిమితమైన ఈ పద్ధతి క్రమంగా సాహిత్యానికి వర్తింపచేయబడింది. 1873 ప్రాంతంలో బంకించంద్ర ఛటర్జీ రాసిన శకుంతల – మిరండా అండ్ డెస్డిమోనా, భవభూతి – షేక్స్పియర్ నాటకాలు, కుమారసంభవం, ప్యారడైజ్ లాస్ట్ వంటి వ్యాసాలు తులనాత్మక అధ్యయనంలో తొలి ఆనవాళ్లు. విశ్వకవి రవీంద్రుడుComparative Literature అనే పదానికి 'విశ్వసాహిత్యం' – అనే పదబంధాన్ని వాడాడు. తరువాత విశ్వవిద్యాలయాలలో అది 'తులనాత్మక సాహిత్యం'గానే ప్రాచుర్యం పొందింది.

రామాయణం, భారతం, నైషధం వంటి అనువాదాలు తప్ప మిగిలిన తెలుగు కావ్యాలన్నీ సంస్కృతాన్ని దగ్గరపెట్టుకొని రాసిన కథనాలే. ఇలాంటి సందర్భంలో వ్యాఖ్యాతలు మూలాన్ని అవసరమైన చోట్ల ఉట్టంకించడ జరుగుతుందని ఇంతకు ముందే వివరించాను. అయితే ఆంగ్ల విమర్శ ప్రవేశపెట్టబడిన తరువాత ఆధునిక వ్యాఖ్యాతల్లో ఈ తులనాత్మక విమర్శ కనబడుతుంది.

ఉదాహరణకు తాపీధర్మారావు గారి హృదయోల్లాస వ్యాఖ్యలోని ఈ క్రింది పద్యాన్ని గమనించండి.

ఉ॥ గుట్టసియాడ, గబ్బి .... మృగేక్షణ సూచె నాతనిన్ ॥ (వి.వి. 1-126)

విజయవిలాసంలోని ఈ పద్యవ్యాఖ్యలో తాపీ వారు ఉలూచి అర్జునుని తొలిచూపులోనే వలచి, వరించిన సందర్భంలో ఆమె మానసికస్థితిని వర్ణిస్తూ చేసిన తులనాత్మక వివేచన ఇలా కనిపిస్తుంది.

"ఈ మానసిక పరిణామాన్ని మన చేమకూర కవి క్రీ. శ. 1600 ప్రాంతములో వర్ణించాడు. 1900 ప్రాంతంలో ఎచ్, జి. వెల్సు అన్న మహామేధావీ, రచయితా, తన 'లవ్ అండ్ లూయిషామ్' అన్న నవలలో ఈలాటి వర్ణనే చేశాడు; తర్కబలానికి రక్తబలము లభించినప్పుడే కర్తవ్యం నిర్ణయించడం జరుగుతుందని చెప్పాడు. ఆ వర్ణన :

(Youthful blood took up the suggestion.)

The thought of Bonover (the obstacle) arose only to be dismissed and besides -

Yes, he would go out and find her and speak to her. Nothing could stop him.

Once that suggesion was taken, his imagination became riotous with things he might say, attitudes he might strike and a multitude of vague fine dreams about her. He would say this, he would say that; his mind would do nothing but circle round this wonderful pose of lover.

What a cur he had been to hide from her so long ! What could he have been thinking about ?........"

నిన్నమొన్నటి ఎచ్.జి.వెల్సు మహామేధావికీ, మున్నూటయాభై సంవత్సరాల నాటి చేమకూర కవికీ ఉన్నటువంటి భావసాదృశ్యము గుర్తించడం మనకు గర్వకారణం కాదా !"

అలాగే "కన్నియఁ గాని వేఱొకతెఁ గాను;" 1-162, "అనిన 'ఫణిజాతి వీ, వేను మనుజజాతి" (1-165) అనే పద్యాలలో కూడా ఈ తులనాత్మక విమర్శ ధోరణి కనిపిస్తుంది.

ఏమైనా ఈ తులనాత్మక ధోరణి తెలుగులోని ఇతర కావ్యాలతో, సంస్కృత కావ్యాలతో పోల్చి చెప్పినంతగా, పాశ్చాత్య సాహిత్యంతోగాని, పాశ్చాత్య కావ్యాలతో పోల్చి చెప్పడం కనిపించదు.

6.5. మనోవిశ్లేషణాత్మక విమర్శ :

ప్రసిద్ధ మనస్తత్వశాస్త్రవేత్తలయిన సిగ్మండ్ ఫ్రాయిడ్, ఆడ్లర్, యూంగ్ మొదలైనవారు ప్రతిపాదించిన మనస్తత్వసిద్ధాంతాలను ఆధారం చేసుకొని చేసే సాహిత్య విమర్శ.

శ్రీనాథుడు–

ఉ॥ పాడయినట్టి చిత్తమొక పాటున నిల్వక మాటి మాటికూ
టాడుచు నుండు గాన దన యాత్మయునుం దనకిట్టి దౌననం
గూడునొకూడదో, యెదిరి కోర్కియెఱుంగుట యెట్టు ? కుట్టియన్
చూడగదోసకాయలె విశుద్ధయశోధన! యన్యచిత్తిముల్ ॥ (హ.వి. 2-64)

– అని అన్న మాటలు మనిషి ప్రవర్తనను సమగ్రంగా తెలుసుకోకుండా అతని వ్యక్తిత్వాన్ని సమగ్రంగా చెప్పలేమనే మాటకు ఉపబలకంగా నిలుస్తాయి.

సాహితీ సృజనకూ, మనోవైజ్ఞానిక దృక్పథానికీ మధ్యగల ఈ అవినాభావ సంబంధమే కాలక్రమంలో ఆధునిక సాహిత్య విమర్శలో మనోవిశ్లేషణాత్మక విమర్శ (Psycho Analytical Criticism) అనే ధోరణి పుట్టడానికి మూలమైంది.

మనస్తత్వ శాస్త్రవేత్తలు మనిషి మనస్తత్వాన్ని సముద్రంపై తేలియాడే 'ఐస్‌బర్గ్'తో పోలుస్తారు. 'ఐస్‌బర్గ్' సముద్రం మీద తేలుతూ ఉన్నప్పుడు పదింట ఒక వంతు మాత్రమే కనబడుతుంది. మిగతా తొమ్మిది వంతులు కనబడకుండా నీటిలోనే ఉంటుంది. పైకి కనబడే భాగాన్ని 'చేతన' (Conscious) గానూ, కనబడకుండా నీటిలోనే ఉండిపోయిన భాగాన్ని 'అచేతన' (Unconscious) దానూ చెబితే – మానవుడి మానసిక, శారీరక ప్రవర్తనా వైచిత్రికి మూలకారణం 'అచేతన'లో దొరుకుతుందని చెప్పవలసి ఉంటుంది. ఫ్రాయిడ్ (Sigmund Freud) ప్రతిపాదించిన 'మనోవిశ్లేషణా సిద్ధాంతం' (Theory of Psycho-Analysis) ఈ 'అచేతన'కు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. చేతన, ఉపచేతన, సుప్తచేతన వంటి చైతన్యవిశ్లేషణ నేపథ్యంలో వ్యక్తుల్ని సమాజాన్ని అధ్యయనం చేయడం ఈ విమర్శకు ప్రధానమైన అంశం.

తుమ్మపూడి కోటీశ్వరరావుగారి ఆముక్తమాల్యద సౌందర్యలహరీ వ్యాఖ్యానంలో విలుపుత్తూరు – మధురా నగరాలను పోల్చి చేసిన వివరణలోను, పాండ్యరాజు వర్ణన సందర్భంలో ఆనాటి రాజుల లక్షణాల్ని చెప్పటంలోనూ ఈ మనస్తత్వశాస్త్ర విమర్శ లక్షణాలు కనిపిస్తున్నాయి.

ప్రతికవీ మానవ మనస్తత్వాన్ని గురించి అంతో యింతో మధించినవారే. మానవ స్వభావాలు తెలియకుండా ఏ కవి సమర్థంగా పాత్రలు చిత్రించలేదు. వాటిని వ్యాఖ్యాత పట్టిచూపే సందర్భంలో మానవ

స్వభావం తెలిసి ఉండాలి. ఈ విషయంలో పాశ్చాత్య మనస్తత్వశాస్త్ర ప్రభావం తెలుగు వ్యాఖ్యాతలపై తుమ్మపూడి కోటీశ్వరరావు, తాపీ ధర్మారావు వంటి ఒకరిద్దరు వ్యాఖ్యాతలపై తప్ప దాదాపు లేదనే చెప్పాలి.

6.6. ప్రాగ్రూప విమర్శ :

మనోవైజ్ఞానిక సిద్ధాంతం నేపథ్యంతో సాహిత్యవిమర్శలో ప్రవేశించిన ఈ విమర్శనా పద్ధతిలో ప్రాచీనకాలపు కథనపద్ధతి, పాత్రల రకాలూ, ఇతివృత్తాలూ వంటి సాహిత్య అంశాలు సాహిత్యంలో తిరిగి తిరిగి ఎలా కనిపిస్తాయో పరిశీలించడం ఈ విమర్శ ధోరణి. ఈ విమర్శనా సిద్ధాంతం ప్రకారం ప్రతీవ్యక్తికీ తనకు తెలియకుండానే వారసత్వంగా కొన్ని లక్షణాలు భావచిత్రాల రూపంలో నిక్షిప్తమై ఉంటాయి. అలా అంతఃచేతనలో ఉన్న ఈ జ్ఞాపకాలే పురాణాలకీ, మతాలకీ కారణమవడమే కాకుండ సాహిత్యంలోనూ ప్రతిబింబిస్తాయి. సాహిత్యంలో ఇతివృత్త రూపంలోనూ, పాత్రల రూపంలోనూ ప్రతిబింబించే ఈజ్ఞాపకాలు పాఠకుడిలో ఉండే ప్రాచీనభావచిత్రాలను కదిలిస్తుంది. రచయిత చిత్రించే సంఘటనలకూ, పాత్రలకూ అతనిలో ఉండే ఈ భావచిత్రాలే (జ్ఞాపకాలే) కారణమవుతాయి. అవే వివిధ రూపాల్లో వ్యక్తం అవుతాయి. వాటిని సాహిత్యంలో గవేషించడమే ఈ విమర్శ చేసే పని.

అటువంటి ప్రాగ్రూపాలను గురించిన వివేచన మన వ్యాఖ్యానాల్లో గమనిస్తే తుమ్మపూడి వారి వ్యాఖ్యానంలోనే కనిపిస్తుంది. ఉదాహరణకు

చ. సగరు నలుం బురూరవు cత్రిశంకుసుతు న్బురుకుత్సుcగార్త వీ
ర్యు గయు cబృథుం భగీరథు సుహోత్రు శిబిం భరతుం దిలీపునిన్
భృగుకులు యౌవనాశ్వు శశిబిందు ననంగుని నంబరీషుc బూ
రు గురుని రంతి రాఘవు మరుత్తుని cగాలము కోలుపుచ్చదే ॥ (ఆముక్త 2-80)

ఈ పద్య వ్యాఖ్యానంలో "గయుడు, అంబరీషుడు, శశిబిందుడు, అనంగుడు, పృథుచక్రవర్తి, మరుత్తుడు, భరతుడు, సుహోత్రుడు, దిలీపుడు, రాముడు, నృగుడు, రంతిదేవుడు, యయాతి, మాంధాత, భగీరథుడు – ఈ పదహారుగురు షోడశమహారాజులు. వీరి కథలే ప్రాచీన పురాణేతిహాసాలలో బహుధా ప్రశంసింపబడ్డవి. ఆదర్శ చక్రవర్తులైన వీరే తరువాతి వారికి మార్గదర్శకులైనారు. షోడశమహారాజుల చరిత్ర మహాభారతంలో చాలా చోట్ల వస్తుంది. తిక్కనగారు షోడశ మహారాజులను 16 సీసపద్యాలలో అద్భుతంగా వర్ణిస్తాడు. (చూడు. శాంతిపర్వం). అక్కడ కూడ చనిపోయిన వారి కోసం ధర్మరాజు దుఃఖిస్తుంటే శ్రీకృష్ణుడు ఈ షోడశ మహారాజుల కథలను చెప్పి వారిని కూడా కాలం క్షమించలేదయ్యా! కాలస్వభావమింతే! అని ఓదారుస్తాడు. అదే మార్గంలో ఇక్కడ రాజు కూడా బాధ పడుతున్నాడు. ఈ ధర్మ చక్రవర్తులు ప్రాగ్రూప ప్రతిమలు. పురాణకథలంటే ప్రాగ్రూప చరిత్రలే" అని ప్రాగ్రూప చర్చ చేశారు.

6.7. కవిజీవిత విమర్శ :

కవిజీవిత విశేషాలాధారంగా అతని కావ్యాన్ని అవగాహన చేసుకొని విలువకట్టడం ఈ విమర్శలో ప్రధానాంశం. కవి కుటుంబం, దాని నేపథ్యం పరంపరానుగత ఆచార వ్యవహారాలు, వైయక్తిక స్థితిగతులు, ఆతని స్నేహితులు, వృత్తి, ప్రవృత్తులు, ఆతని శీలం, నమ్మకాలు, వ్యసనాలు, ఆశలు, ఆశయాలు మొదలైన

వాటిని కూలంకషంగా గ్రహించి అవి అతని రచనలో ఏ విధంగా ప్రతిబింబిస్తున్నాయో, ఎంత నిపుణంగా కవి వాటిని సూచిస్తున్నాడో వివరించే విమర్శ.ప్రాచీనకవులు తమ వ్యక్తిగత విషయాలు ఎక్కడా సూచించక పోవడానికి కారణం, పాఠకుని మనస్సు కావ్యేతర విషయాలపై లగ్నం కాకుండా ఉండాలని కోరుకోవడం. కావ్యాధారం (Text base)గానే ఏ విమర్శ అయినా సాగాలి. కావ్యాన్ని బట్టి కవిజీవితాన్ని అనుమానించవచ్చుగానీ, కవిజీవితాన్ని బట్టి కావ్యాన్ని అవగాహన చేసుకోవడం, అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం సమంజసం కాదు.

తెలుగులో ఈ విధమైన విమర్శ తక్కువగానే వెలువడింది. కవిని కేంద్రీకరించే విమర్శ ప్రాచీన సాహిత్యానికి వీలుకాదు. ఎందుకంటే కవులు రచించిన కావ్యావతారికలు, ఇతర కవులు ప్రస్తావించిన అంశాలు, సంస్థానాలు, రాజాస్థాన వివరాలు, జనకథనాలు మాత్రమే కవుల జీవితచరిత్రను పునర్నిర్మించడానికి ఆధారాలు. ఇటువంటి కవిజీవిత విమర్శ మన తెలుగు కావ్యవ్యాఖ్యానాల్లో ఎలా ప్రతిబింబించిందో గమనిద్దాం.

తుమ్మపూడి కోటీశ్వరరావుగారి సౌందర్యలహరీవ్యాఖ్యలోని ఈ క్రింది పద్యవ్యాఖ్య కవిజీవిత విమర్శకు సరైన ఉదాహరణ. చూడండి.

శా॥ పోవం బోలు లఘుప్రయాణత దినంబుల్ గొన్ని, యొండొంటనే
కా; వైరిక్షతి, కంబువు ల్వఱద రాఁగా నిల్చు జాలుంబలెం,
ద్రోవన్ సైన్యము గూడ; వైరి బలసాంద్రుండైనఁ బూజాదులం
బోవం బోలుఁ, జరోక్తి చేత నసదేఁ బో కావరింపం దగున్ ॥ (ఆముక్త. 4-247)

ఈ పద్య వ్యాఖ్యలో భాగంగా తుమ్మపూడి వారి వివరణ ఇలా ఉంది. "ఇది దండయాత్రా స్వరూప వర్ణన. రాయల వారు కళింగ జైత్ర యాత్రను నిర్వహించిన తీరును మనుచరిత్రాదులు వర్ణించాయి. బెజవాడ దగ్గర కొండపల్లెను పట్టుకొన్నాక రాయల సేనావాహిని ఒకటి తెలంగాణా మీదుగా ఆయా దుర్గాలను జయిస్తూ జమ్మిలోయలో చిత్తాపుఖాను ధానుష్కులతో ఎదురిస్తే అతనిని జయించి, వేంగిదేశం వచ్చిందట. మరొక సేన బెజవాడ నుండి తూర్పుకోస్తా మీదుగా నడిచిందట. రెండూ గోదావరి దగ్గర ఏకమై విడిది చేస్తే గజపతి బలవంతుడు – జయించటం కష్టం కనుక తిమ్మరుసు భేదోపాయం పన్ని పాత్ర సామంతులను 16 మందిని గూఢలేఖలు వ్రాసి అవి గజపతి కంటపడేటట్లు చేస్తే అతడు వారిని చంపించి రాయలకు కూతురు అన్నపూర్ణాదేవినిచ్చిన కథ చరిత్ర కెక్కినదే. ఈ పద్యంలో వున్న రాయలస్వానుభవమయే రాజనీతి సూత్రంగా వచ్చింది"

6.8. ప్రక్రియా విమర్శ :

ప్రతి ప్రక్రియకు కొన్ని లక్షణాలు ఉంటాయి. స్థూలదృష్టికి ఇతిహాసం, పురాణం ఒకటిగానే కనిపించినా ఇతిహాసం వేరు, పురాణం వేరు. మన భారతీయమైన Epic నిర్మాణరీతి, పాశ్చాత్యుల Epic నిర్మాణరీతి వేరు వేరు. ఇటువంటి ప్రక్రియల ఆవిర్భావవికాసాల్ని చెప్పడమంటే పరోక్షంగా సాహిత్యచరిత్రతోపాటు సామాజిక చరిత్రను కూడా చెప్పడమే. వస్తు రూపాల్ని వ్యక్తీకరణను బట్టి నిర్ణయించబడే ప్రక్రియలలో ఏవి సాధారణ ప్రక్రియలు, ఏవి మిశ్రప్రక్రియలు అనేవి విమర్శకుడు పట్టించుకుంటాడు.

ప్లాటో, అరిస్టాటిల్ గ్రంథంలో ప్రక్రియావివేచన కొంత కనిపించినప్పటికీ నియోక్లాసికల్ విమర్శలోనే ప్రక్రియాపరమైన విమర్శకు దారికనిపిస్తుంది. హెన్రీజేమ్స్ "The Art of the Novel"లో చేసిన చర్చ ఈ ప్రక్రియా సంబంధమైన విమర్శకు మలుపు లాంటిది. ఐ.ఏ. రిచర్డ్స్, రెనెవెలెక్, అస్టిన్ వారెన్, అలిస్టర్ ఫౌలర్‌లు ఈ మార్గాన్ని ప్రతిష్ఠపరిచారు.Theory of Literature, Kinds of Literature, Contemporary Criticism వంటి గ్రంథాలు ఈ విమర్శలో చెప్పుకోదగినవి.

ఉదాహరణకు తుమ్మపూడి కోటీశ్వరరావుగారి ఆముక్తమాల్యద సౌందర్యలహరీ వ్యాఖ్యలోని ఈ పద్యవ్యాఖ్యను గమనించండి.

తే॥ ప్రభువు లరిగిరి క్రమ్మఱ .... జేసికొనుచు దత్పరత నుండె ॥ (ఆముక్త 4-37)

"కథ ఇక్కడ ముగిసిపోతున్నది. ఈ ముగింపులో మహోదారమైన పౌరాణికధోరణి యున్నది. పూర్వకాలం శ్రోతలు వినేవారు. నేటికాలంలో పాఠకులు. ఆనాడు శ్రోతలు నేటికి పల్లెలో హరికథలు చెప్పబడుతున్నవి. ఆ ముగింపు భక్తిమయంగా ఉంటుంది. ఇక్కడ కూడా ఆ లక్షణముంది. కథా ప్రారంభాంతాలు పద్యప్రారంభాంతాలులాగానే సాంద్రసుందరంగా చేయబడడం మహాకవులకు మాత్రమే చేతనైన విద్య. విలిపూత్తురు వర్ణనతో ప్రారంభమైన ఈ కథ ఇక్కడ ముగిసింది. ఆ ముగింపు శౌర్యంతో పాటూ ఉదాత్తత ఉన్నది. ఇదే ఐతిహాసిక లేదా పౌరాణికమైన ముగింపు.

కథలు అనేక రకాలుగా చిత్రచిత్రంగా విష్ణుచిత్తుడు కట్టే తులసి ఆకులదండవలె గ్రుచ్చబడటం చూడదగ్గ విషయం కనుక పాఠకులు వీటిని జాగ్రత్తగా గుర్తించాలి."

ఇటువంటి ప్రక్రియాపరమైన విమర్శ మన తెలుగు వ్యాఖ్యానాల్లో స్వల్పంగానే కనిపిస్తున్నాయి. ప్రబంధాలకు వెలిసిన వ్యాఖ్యానాల్లో ప్రబంధలక్షణాలను సమన్వయిస్తూ, పీఠికల్లో చేసిన విమర్శ తప్ప వేరే విధమైన ప్రక్రియా సంబంధమైన విమర్శ కనిపించదు.

ఇలా తెలుగు కావ్యవ్యాఖ్యానాల్లో ఆంగ్ల విమర్శప్రభావాన్ని గమనిస్తే తాపీధర్మారావుగారి హృదయోల్లాసవ్యాఖ్య, తుమ్మపూడి కోటీశ్వరరావుగారి సౌందర్యలహరీవ్యాఖ్యలలో మాత్రమే ఈ ఆంగ్ల విమర్శప్రభావం కనిపిస్తుంది. "సంవాదిన్యో మేధావినః బుద్ధయః,Great Men Thinking Alike" వంటి సుభాషితాల తాత్పర్యంగా ఆంగ్లవిమర్శ ధోరణులు ఆయా వ్యాఖ్యానాల్లో కనిపించినప్పటికీ, అది తెలిసి చేసిన ఆంగ్ల విమర్శ ప్రభావం కాదు. స్థూలంగా గమనించినపుడు తెలుగు వ్యాఖ్యానాలలో ఆంగ్ల విమర్శ ప్రభావం తక్కువేనని చెప్పాలి. తెలుగు కావ్య విమర్శ పైన ఉన్నంత ఆంగ్ల విమర్శ ప్రభావం, తెలుగు కావ్యవ్యాఖ్యానలపై లేదని స్పష్టంగా చెప్పవచ్చు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

" స్త్రీ సాధికారతే నేటి అభివృద్ధికి సూచిక "

యమ్. ఉమాదేవి, MA., Ph.D.,
తెలుగు భాషోపన్యాసకురాలు
SGHR & MCMR College, Guntur.

స్త్రీలను మొదట్లో ఆదిశక్తిగా, వేదస్వరూపిణిగా వేదకాలం ముందు నుండి పూజించేవారు. మాతృస్వామ్య వ్యవస్థలో స్త్రీ ఆరాధ్యదైవం. మాతృస్వామ్య వ్యవస్థ నుండి పితృస్వామ్య వ్యవస్థలోకి మారిన సమాజంలో స్త్రీ నిరాదరణకు గురవుతూ ఉంది. బానిసత్వంలో ఈనాటికీ మ్రగ్గిపోతూనే ఉంది. ఈ పరిస్థితే వారిని చివరికి అజ్ఞానాంధకారంలో అణగద్రొక్కబడేట్లు చేశాయి. సాటి మానవజాతి స్వార్థపరత్వంతో స్త్రీలకు రాను రాను విద్యను దూరం చేశారు. ప్రస్తుతం నేటి ఆధునిక సమాజంలో ఉన్నత విద్యలో ఆకాశాన్నంటిన స్త్రీ **'ఆకాశంలో సగభాగాన్ని'** హక్కుగా అడిగే స్థాయికి చేరింది. ఉద్యోగం పురుషలక్షణం అనేది ఒకనాటి మాట కానీ, ఉద్యోగం ఈనాటి స్త్రీకి తప్పనిసరి లక్షణమనేది నేటిమాట.

"ముదితల్ నేర్వగరాని విద్యకలదే ముద్దార నేర్పించినన్" అని ముద్దుగా అన్నాడు **చిలకమర్తి కవి.** మానవజన్మలో పురుషుడెంతో స్త్రీ కూడా అంతే. పురుషుడికున్న తెలివితేటలు, శక్తి సామర్థ్యాలు స్త్రీకి కూడా సహజంగానే ఉంటాయనడం నిర్వివాదాంశం. కాకపోతే సంతానాన్ని కనటమనే ధర్మం ప్రకృతి స్త్రీకే విధించటం చేత స్త్రీకి అబల అనే పేరు వచ్చి, పురుషుడి కంటే కొంత బలహీనురాలవటం చేత శారీరకంగా స్త్రీ పురుషుని కంటే తక్కువ అనే భావం ఏర్పడి వుంటుంది. స్త్రీ పురుషులు కూడా జంతువులు అనుకున్నప్పుడు పురుషుడు స్త్రీ కంటే అధికుడు కావచ్చేమో గానీ మానవులకున్నప్పుడు మాత్రం ఏ విధమైన వ్యత్యాసమూ లేదు. పైగా నవమాసాలు మోసి సంతానాన్ని కనిపెంచి పెద్ద జేసేభారం స్త్రీకి ప్రత్యేకించి ఉండడం చేత స్త్రీయే పురుషుడి కంటె అధికురాలని చెప్పవచ్చు కూడా. అందుకనే **"యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్రదేవతా:"** ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు విహరిస్తారనే సూక్తి ఏర్పడింది.

విద్య అంటే తెలుసుకోవలసింది, తెలుసుకోబడేదీ అని అర్థం. అదే జ్ఞానం. ఈ జ్ఞానాన్ని ఆర్జించడంలో పురుషునికెంత అవసరం-అర్హత-అధికారం ఉన్నాయో సరిగ్గా స్త్రీకి కూడా అంతే వున్నాయి. ఆ విధమైన సమాన ప్రతిపత్తి కొంతకాలం సాగింది కూడా. వేదకాలం నాటి స్త్రీలైనా **గార్గి, మైత్రేయి, చూడాల,**

లోపాముద్ర మొదలైన స్త్రీలు వేదాంత విద్యలో గొప్ప **విదుషీమణులనీ, యాజ్ఞవల్క్యుడు** అనే మహర్షితో శాస్త్రవాదనలు కూడా చేశారనీ మనకు **వాఙ్మయం** చెబుతున్నది. అట్లాగే **రాముడు, సత్యవంతుడు** ఎంత విద్యావివేకులో, **సీత, సావిత్రి** కూడా అంతటివారే అని వారి కథలే చెబుతున్నాయి. **కైకేయి, సత్యభామ** తమ భర్తలకు యుద్ధంలో సాయపడ్డారని కూడా కావ్యాలు చెబుతున్నాయి కదా !

ఎటు తిరిగీ మధ్యయుగ కాలంలోనే స్త్రీ యొక్క విద్యావివేకాలకు ప్రకాశం లేకుండా పోయింది. **"న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి"** – స్త్రీ కి స్వాతంత్ర్యం తగదు అనే నియమం చేయబడింది. అంటే పురుషహంకారం అనే పాశవిక గుణం ప్రబలింది. దాంతో స్త్రీ జన్మంతా ఎవరో ఒకరి అదుపాజ్ఞల్లో సాగిపోయింది. కన్యగా ఉన్నప్పుడు తండ్రి అదుపు, వివాహం అయ్యాక భర్త అదుపు, అతడు పోయిన తర్వాత కొడుకు అదుపు ఇట్లా ఒక పురుషుడికి బానిసగానే బ్రతుకును ఈడ్చింది. అక్షరజ్ఞానానికి నోచుకాలేదు. ఆడపిల్ల చదువుకుని "ఉద్యోగం చెయ్యాలా? ఊళ్లేలాలా?" అనే దౌర్భాగ్యపు వాదం తాండవించింది. ఇందువల్ల భారతదేశం ఎంతగా స్త్రీ మేధాసంపదను కోల్పోయిందో! అంధకారయుగంలో కూడా **సుల్తానా రజియా రుద్రమదేవి, రెడ్డినాగమ్మ** వంటి వీరవనితలు, **మొల్ల** వంటి కవయిత్రులు పుట్టి స్త్రీ శక్తిని మెరిపించకపోలేదు.

ఇక ఆధునికయుగంలో ఈ అంధకారమంతా పటాపంచలైంది. రాజారామ మోహనరాయ్, దయానంద సరస్వతి, కందుకూరి వీరేశలింగం వంటి మహానుభావులెందరో స్త్రీ జాతి సముద్ధరణకై నడుం కట్టారు. అందుకు ప్రధానంగా స్త్రీ విద్యను గూర్చి ఎంతో శ్రద్ధ వహించారు. దాంతో మగపిల్లలతో పాటుగా ఆడపిల్లలు కూడా పాఠశాలలకు వెళ్లి చదువుకునే స్థితి వచ్చింది. కాలక్రమంలో ప్రత్యేకంగా వారికి పాఠశాలలు నెలకొల్పబడ్డాయి. ఈ రోజు ఆడపిల్లలు కూడా మగపిల్లలకు ఏ మాత్రం తీసిపోని విధంగా **'ఉన్నత విద్య'**ల నభ్యసిస్తున్నారు. పోటీ పరీక్షల్లో సత్ఫలితాలను అందచేస్తున్నారు. ఊళ్ళేలుతున్నారు కూడా. శాసనసభలలో ప్రవేశం, డాక్టర్లుగా ఇంజనీర్లుగా, న్యాయవాదులుగా, పర్వతారోహకులుగా, అంతరిక్షయానకులుగా, ప్రభుత్వ కార్యనిర్వాకులుగా, ఇట్లా ప్రతి ఒక్క రంగంలోనూ పురుషులతో సమానమైన శక్తియుక్తులతో పనిచేస్తున్నారు. ఇటు తమ సంసారాలను నడుపుతూ కొడుకులచే వెలివేయబడినా, ఏ ఇతర ఆధారం లేని తల్లిదండ్రులను తమ పిల్లలతో సమానంగా చూసుకునే దిశగా స్త్రీలు రాణించారు.

స్త్రీ శక్తికి నిదర్శనాలుగా పారిశ్రామికాభివృద్ధి **ఇందిరాగాంధీ** పరిపాలనలో జరిగినంతగా ఏ ప్రధానమంత్రి కాలంలో జరిగింది? శాస్త్రవిజ్ఞానంలో **మేడమ్ క్యూరీ**లో ఏ పురుషశాస్త్రజ్ఞుని కంటే తక్కువ?

అంతరిక్ష పరిశోధనలో **కల్పనాచావ్లాని** ఏ పురుషుడు మించగలడు? ఇంక ఆపద్బాంధవియై అనాధ రక్షణలో జగన్మాతయైన **'మదర్‌థెరిస్సా'**తో సమానుడైన పురుషుణ్ణి చూపగలమా....!?

కాబట్టి స్త్రీలు, పురుషులు సర్వవిధాలా సరిసమానులు ఎక్కువ తక్కువలు ఏ విషయంలోనూ పాటించనవసరం లేదు. పురుషుడే తన అహంకారంతో అణగార్చిన స్త్రీ శక్తిని తిరిగి ఉద్దీపింపజేయాలి. బూజు పట్టిన భావాల్ని దులిపి వేయాలి. ఇందుకు ఆడపిల్లల తల్లిదండ్రులు ఎంతో వివేకంతో ప్రవర్తించాలి. విద్యా సముపార్జనలో మగపిల్లల విషయంలో ఎంత శ్రద్ధవహిస్తారో అంతే శ్రద్ధ ఆడపిల్లల చదువు విషయంలో కూడా వహించాలి. ప్రభుత్వం కూడా స్త్రీ విద్యకు తగిన ప్రోత్సాహకాలు కల్పించాలి. కుటుంబాల్లో పురుషుడు చదువుకుంటే అతడొక్కడే చదువుకున్నట్టు; **'స్త్రీ చదువుకుంటే కుటుంబమంతా చదువుకున్నట్టు'** అన్న గొప్పసూక్తిని అందరూ మనసులో దృఢంగా నిల్పుకుని స్త్రీ విద్యకు తమవంత సహాయ సహకారాలు అందించాలి. అప్పుడే భారతజాతి సంపూర్ణ వికాసాన్ని పొంది ప్రపంచంలో అన్ని రంగాల్లోనూ రాణించగలదు.

స్త్రీ విద్యావంతురాలైతే మెరుగైన సమాజం ఏర్పడి, స్త్రీ పురుష సమానత్వానికి ఉన్నత కాలానికి దారితీస్తుంది. స్త్రీ పురుషులు చెరిసగంగా చేయి, చేయి కలుపుకుని జీవితం కొనసాగిస్తే సంసారరథం ఆపైన సమాజం బాగుపడుతుందని మన వేదాలు, పురాణాలు ఘోషిస్తున్నాయి. **"భారతీయ మహిళలు ఏ మేరకు అభివృద్ధి చెందుతారో, ఆ మేరకు భారతదేశం పురోగమిస్తుంది"** అన్నాడు **జవహర్‌లాల్**. **"ఏ ఆడదైతే అర్థరాత్రిలో ఒంటరిగా, క్షేమంగా ఇంటికి తిరిగి రాగలదో ఆనాడే మనకు నిజమైన స్వాతంత్ర్యమొచ్చినట్లు"** అని నుడివిన **గాంధీ** గారి వాక్యాలు ఏనాటికైనా మాయని అక్షర సత్యాలు.

<u>ఆధార గ్రంథాలు :</u>

1. సామాజిక పరిణామంలో స్త్రీ : మూర్తి, డి.బి.ఎస్.ఆర్.సి.హెచ్.
2. మహిళల పరిస్థితి – నాడు – నేడు : మల్లాది సుబ్బమ్మ
3. తొలి వెలుగులు : ఓల్గా
4. స్త్రీ వాద కవిత్వ పరిశీలన : పి. విజయలక్ష్మి

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

EDUCATION BEYOND KNOWLEDGE SKILL ORIENTED EDUCATION AN INSIGHT INTO SOFT SKILLS

Y.Mani Kumar
Lecturer in English
T.J.P.S. College, Guntur

Dr.N.B. Shama Bharathi
Lecturer in English
S.V.G.N. Govt. Degree College
Kalyana Durgam
Ananthapur(Dist.)

"Globalization" the term most discussed in the modern days has its impact even on education system especially on Higher Education. The rapid social transformation forced the system to introduce skill oriented education system. For the past few years administrators, educationists are emphasizing the importance of fostering a set of non-academic attributes such as generic or soft-skills in higher education unlike academic or disciplinary knowledge which is content based and formally assessed keeping in mind the changed scenario of the working culture.

Though there is a slight opposition from various student organizations and political parties , there is growing acceptance for the idea that soft skills may help the students to achieve not only academic but also occupational goals after graduating. The latest researchers in higher education tell that there is often a gap between what we require of students in assessment tasks and what occurs in the world of work. As a part of Globalization the world of work is shifted from hard skills to additional skills which include soft skills.

Before discussing in detail the importance of soft skills in higher education clarifying the definition of soft skills is more important. The perception of what is soft skills differs from context to context. The internationally renowned encyclopedias have little to say about soft skills. The online encyclopedia "Wikipedia" gives a very broad definition of soft skills which leaves much room for discussion.

"Soft skills refer to the cluster of personality traits social graces, facility with language, personality habits friendliness and optimism that mark people varying degrees. Soft skills complement hard skills. Which are a technical requirements of a job".(Wikepedia,2007)

According to career management consultant Challa Ram Phani in his article" The top 60 soft skills at work" he says "the personal traits and skills that employer state are the most important when selecting employee for jobs of any type" (Phani 2007).

Depending o both the definitions to keep things simple we can observe the need of three very different skill categories i.e.

- Personal qualities.
- Inter personal skills.
- Additional skills/knowledge.

The importance of soft skills depends very much on the context and one's personal perception. However, there is one property that immediately comes to most people's mind when soft skills are mentioned: those are the communication skills. And indeed, it is the talent of communication skills, which is mostly lacking among graduates from colleges and universities.

Minimum requirements for a graduate should be ample proficiency in spoken and written language, a certain amount of self-esteem that will be reflected in conversation skills and body language, adequate discussion skills, and of major importance, good presentation skills in order to be able to market oneself and one's ideas. However, communication skills are not only necessary for a person's professional career, but are even more contributing to one's so-called social competence, a fact which applies to many other soft skills, too. Good social skills are also reflected at the working place and hence recursively further the career. However, if we continue to study deeper into Communication skills the issue will become even more complex. In the English speaking world "Language proficiency is the ability to speak, read, and write Standard English in a businesslike way. One may have the 'hard' skill of knowing what usage is correct and what is incorrect, but lack the 'soft' skills of knowing when to use only standard forms and in what tone to use them." (Waggoner,2002). In this definition our basic soft skill "Communication Skills" itself is divided into a "soft" and a "hard" part. Furthermore, adequate communication skills are a prerequisite for a range of other soft skills like moderating discussions or conflict management. Another pair of soft skills frequently lacking is critical and structured thinking. Both go

hand in hand with problem solving abilities. Especially in today's information society it is of high importance to critically filter the endless stream of incoming data, analyze it, and make informed decisions based on it. Analytical skills also form the base for developing solutions to any kind of problem. And also in this case the soft skills are of equal usefulness in a person's professional and private life. A last soft skill that should be highlighted here is creativity. This skill is often misinterpreted as being only useful for artists, whereas in the science or business arena only structured logical thinking should be applied. However, this perception is wrong. Applying creativity results in "thinking out of the box", which means that given conventional rules and restrictions are left aside in order to find innovative approaches to problem solving. If Albert Einstein had not bypassed the guidelines of Newton's old established physics, and even discarded a bit of common sense, he probably would not have arrived at his revolutionary new view on physics. Brainstorming and mind mapping are well known applications of creativity in the business world.

There are numerous reasons for having a critical look at a person's soft skills. One straightforward reason is today's job-market, which in many fields is becoming ever increasingly competitive. To be successful in this tough environment, candidates for jobs have to bring along a "competitive edge" that distinguishes them from other candidates with similar qualifications and comparable evaluation results. And where do they find this competitive advantage? In bringing along additional knowledge and skills, added up by convincing personal traits and habits. This sounds familiar. Understandably, employers prefer to take in job candidates who will be productive from a very early stage on. If a graduate from university first has to be trained on putting more than three sentences together, how to do a proper presentation, or how to chat in a pleasant and winning manner with colleagues and customers, this graduate will not qualify as a quick starter. Also basic knowledge in business management, project management and general economy will improve the chances of a job candidate considerably. Already during the job interview itself good communication skills are invaluable. They can even serve to successfully cover up weaknesses on the hard skills side. Don't we all know colleagues who are splendid talkers, but there is no action forthcoming from their side? The advantages of displaying positive traits like courtesy, honesty, flexibility, common sense, flawless appearance, etc. during a job

interview have not even to be discussed. Vice versa, it unfortunately happens very seldom that a job candidate who was rejected because of inadequate soft skills is told the truth about the reason for rejection, e.g. "Your body language showed that you seemed to feel very insecure, and you had problems to express yourself and present yourself in a convincing manner". Even so this evaluation may sound harsh at first glance; this kind of feedback would help a job seeker a lot in improving his/her style for oncoming interviews. However, instead employers usually give no reason or even vague misleading reasons for rejections, which are of no help at all for the unlucky candidates. Once employed, the success story of people who know how to master soft skills continues because of much better career opportunities. Simple fact, which can be verified in daily business life, is that employers prefer to promote staff members with superior soft skills. Good hard skills alone are not necessarily enough anymore to be a first choice when it comes to promotion. Soft skills are shaping human beings' personality. Any educator's dream is that graduates should not only be experts in a certain field but matured personalities with a well balanced, rounded off education. However, this characteristic is reflected in soft skills, not in hard skills. Soft skills are playing an important role in shaping a person's personality, they enable social competence, and they complement the hard skills, which are the technical requirements of a job. As such, soft skills stand with equal importance beside hard skills, but they should not be misused to camouflage a person's lack of expertise in particular areas.

A first step in improving soft skills of students is to raise their awareness about the importance of soft skills and the consequences of shortcomings in this regard. Students should be encouraged to enhance their soft skills by applying the methods we mentioned before, e.g. reading dedicated books, attending courses, and joining clubs or societies to broaden their horizon, like debating societies. A formal approach to the problem would be to incorporate soft skills subjects into a programme's curriculum. On graduate level a course on management skills, including e.g. some communication skills together with the management of time, conflict, cultural issues, and of major importance, oneself, has in practice been well received by students. A very elegant way of offering soft skills training to students is to embed it into the teaching of hard skills. This way, no changes to a programme's curriculum are necessary; instead the change will be

reflected in the lecturers' teaching methodology. Increase in group discussions, letting students do presentations, and using special methodologies like 1.De Bono or 2. Neuro- Linguistic Programming (NPL) can be applied throughout a course. This approach to practice soft skills requires some re-thinking and re-planning of existing hard skill courses.

Considering the fact that during the last decades in society the apparent importance of soft skills has increased significantly, it is of high importance for everyone to acquire adequate skills beyond academic or technical knowledge. This is not particularly difficult. Once a shortcoming in a certain area of soft skills has been identified at oneself, there are numerous ways of rectifying such a deficiency. Educators have a special responsibility regarding soft skills, because during students' School and University time they have major impact on the development of their students' soft skills. Besides raising awareness regarding the importance of soft skills and encouraging students to improve their skills, lecturers should actively practice soft skills with their students. A very effective and efficient way of doing this is to include soft skills training into the teaching of hard skills. As a positive side effect the lessons will become more attractive, which in turn will increase the success rate of learners. Soft skills fulfill an important role in shaping an individual's personality by complementing his/her hard skills. However, over-emphasizing it to such an extent should not taint the importance of soft skills, that hard skills, i.e. expert knowledge in certain fields, are demoted to secondary importance.

Notes

1. Edward De Bono, Ph.D., D.Phil., developed a range of thinking methodologies, commonly known under the name "lateral thinking". He has written 62 books with translations into 37 languages.
2. Neuro-linguistic programming (NLP) is an interpersonal communication model and an alternative approach to psychotherapy based on the subjective study of language, communication and personal change. NLP aims to increase behavioural flexibility (i.e. choice) by the manipulation of subjective experience.

References

- Ihsen, Susanne. *Gefragt: Tüftle und Rede! ZEIT Chancen, 18, 24*, Germany: ZEIT Verlag, 2003.
- Krueger, Rob. *Strategies for Student Engagement: A Case Study from WPI.* Presentation at the Polytechnic of Namibia, 04 April 2007. Schwanitz, Dietrich. *Bildung.* Frankfurt am Main: Eichborn, 1999. Snow, C.P. *The Two Cultures.* USA: Pinguin Group Inc., 1968. Tracey, W.R. *The Human Resources Glossary.* USA: CRC Press, 2004.

Internet Resources

- British Association of Graduate Recruiters (AGR): www.agr.org.uk
- Horton W., Horton K.: www.horton.com
- Iyer, Rukmini: http://us.rediff.com/getahead/2005/jun/30soft.htm
- Phani, Challa Ram: http://in.re diff.com/getahe ad/2007/ja n/08s oft.htm
- PISA: www.pisa.oecd.org
- Waggoner, Jaqueline: http://moun tainris e.wc u.e du/htm l/wag goner.pdf.
- Wikipedia: www.en.wikipedia.com

అమెరికా తెలుగు కథానిక – వస్తు విశ్లేషణ

పలివెల చిరంజీవి రావు
తెలుగు ఉపన్యాసకులు
ఆంధ్ర క్రైస్తవ కళాశాల
గుంటూరు

తెలుగు కథాసాహిత్యంలో అమెరికా తెలుగు కథ పెద్ద పీటను ఆక్రమించుకుంటుంది. 1964 నుంచి చూసినట్లయితే ఒకప్పుడు అమెరికా తెలుగు కథలు రాసేవారు బహుతక్కువ. తర్వాత తర్వాత అనేక కథా రచయితలు పుట్టుకొచ్చారు. ఇప్పుడు అమెరికా తెలుగు కథలు తెలుగులో కథలకంటే విభిన్నంగా రాస్తున్నారు. అమెరికా తెలుగు కథా సాహిత్యం రెండు భిన్న సంస్కృతులతో అప్పుడూ, ఇప్పుడూ బలంగానే కొనసాగుతున్నది. ఒక్కప్పుడు పత్రికలలో మనదేశంలో అమెరికా తెలుగు కథలు అతితక్కువగా ముద్రించారు. కాని ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు అంతర్జాలంలో పత్రికలు వచ్చాయి. అనేక పత్రికలను ఆన్ లైన్ ద్వారా మనకందరికి అందిస్తున్నారు. ఒక్కొక్క పత్రికలో ఒక్కొక్కసారి అమెరికా తెలుగు కథలను మన తెలుగు పత్రికల్లో ఎక్కువగానే వేస్తున్నారు. కథానిక భారతదేశంలోనే కాక, అమెరికాలోనూ కూడా ఎక్కువ ప్రచారంలో ఉన్న ప్రక్రియ.

అమెరికాతెలుగుకథాపరిణామాన్నేఅమెరికాతెలుగుసాహిత్యపరిణామంగాచెప్పవచ్చు. అమెరికాతెలుగుకథపుట్టుపుర్వోత్తరవికాసాలనుపరిశీలిస్తే 1965 ప్రాంతపుతొలిదశలోఅమెరికాగడ్డపైకాలుమోపినతెలుగువారు, ఆసరికొత్తవ్యవస్థలోసర్దుకుపోలేకవిపరీతమైనఒత్తిళ్ళకులోనైసాహిత్యంజోలికిపోలేదు. కాని 1970 ప్రాంతంలోఈపరిస్థితులుమారిసాహిత్యసృజనకుఅనుకూలమైనవాతావరణంఏర్పచుకున్నారు. దీంతోఅంతకుముందురచనావ్యాపకంకలిగినవారేకాకకొత్తవారుకూడాకలంపట్టితమసంఘర్షణలనుకథలుగామలచడంప్రారంభించారు.

తొలిదశలోఅక్కడికివచ్చినవారువేరువేరుసంవత్సరాలలోరావడంచేతనే, వేరువేరుప్రాంతాలలోస్థిరపడటంచేతనే, మొదటిలోవారిమధ్యపరిచయాలుఅంతగాలేకపోవడంచేతనేఅమెరికాలోవెలువడినతొలికథఏది? తొలికథకులుఎవరు? అనేప్రశ్నలకుస్పష్టమైనసమాధానంచెప్పడంవీలుకాదు. కానిఅమెరికాలో తొలి తెలుగు కథ ఉత్తరఅమెరికా తెలుగు కథా రచయిత "స్వర్గీయ పులిగండ్ల మల్లికార్జునరావు" కెనడాలో "వాహిని" ఆంధ్రసచిత్రవారపత్రికఏప్రిల్ 24, 1964 సంచికలోముద్రించబడింది. ఈవిషయాన్నివెలుగులోకితెచ్చినవారు "రచన" శాయిగారు. డెబ్బయ్యోదశకంనాటికిఅమెరికాకువచ్చేతెలుగువారిసంఖ్య క్రమంగాపెరగడంతోఅక్కడిముఖ్యనగరాలన్నింటిలోనుతెలుగుసంఘాలుఏర్పడటం, ఆతర్వాతఆసంఘాలేచిన్నవో, పెద్దవోలిఖితపత్రికలుప్రచురించడంఆరంభమైంది. ఆతర్వాత కొంతకాలనికి అచ్చు పత్రికలు కూడా వెలువడ్డాయి. తెలుగుభాషాపత్రిక, మధురవాణి, తెలుగుఆమెరికాపత్రికల్లోఇక్కడున్నతెలుగుకథకులకథలుప్రచురించబడేవి. తొంబయ్యోదశకప్రారంభంతోతెలుగువెలుగు, తెలుగుపలుకు, ఇంద్రధనస్సు, తెలుగువాణి, పత్రికలువెలుగుచూసాయి. ఈపత్రికలన్నీఅమెరికాతెలుగుకథకుఅగ్రతాంబులాన్నిఇచ్చాయి.

అమెరికా ఆంధ్రుల జీవితంలో తటస్థపడే సమస్యలపై సగం కథలొచ్చాయి.1994లోఏర్పడినవంగూరిఫౌండేషన్ఆమెరికాతెలుగుకథకురాజగౌరవాన్నితెచ్చింది. ఈఫౌండేషన్కృషితోనే 1995 జులైలోహ్యూస్టన్ నుంచి అమెరికాతెలుగుకథానికమొదటిసంకలనంవచ్చింది. అమెరికాతెలుగుకథలన్నిక్రమంగాపరిశీలిస్తేమొదటితరంకథల్లోముఖ్యంగాకల్పర్గాక్కథలు, తెలుగుజీవనానికిసంబంధించినకథలు, స్త్రీ సమస్యలకు సంబంధించిన కథలు, పిల్లల పెళ్ళిళ విషయంలో తల్లితండ్రులు ఎదుర్కొన్న సమస్యలకు సంబంధించిన కథలు, పరిహాసానికి సంబంధించిన కథలు,మనుషుల అంతరంగాలను విప్పి చెప్పే కథలు, మానవనైజాలను చీల్చి చూపించే కథలు, జ్ఞాపకాలతో, నిట్టూర్పులతో, అనుభవాలతో, అసంతృప్తులతో, అమెరికాతెలుగుకథలన్నిఅమెరికాలోనివివిధప్రాంతాలనుంచిపుట్టుకొచ్చినవి.

ఆరాటాలనుంచి, బెంగలనుంచి, స్పృశించిపోయేఅనుభావాలనుంచిఇవిపుట్టుకొచ్చాయి. సుమారుగతపదిహేనుసంవత్సరాలుగాఅమెరికాతెలుగుకథలుపలువన్నెలు, చిన్నెలుఅలవరుచుకుంటున్నాయి. ఈకథలలోమనుషులమనస్తత్వాలుఎలావున్నాయోమనకుకళ్ళకుకట్టినట్లుకనిపిస్తాయి. అంతేకాకమానసికఘర్షణలు ,వాళ్ళఅంతర్గతంగాఎదుర్కొనేసమస్యలుకనిపిస్తాయి. అలాగేఆదర్శాలను, జీవనపరిణామాలనువెల్లడిస్తాయి. ఈకథలన్నిఆంధ్రప్రదేశ్లోవస్తున్నకథలకుభౌతికంగా, మానసికంగాభిన్నమైనవస్తువులనుతీసుకొనిరాసినకథలుఅనేకంఉన్నాయి. ప్రతి సంవత్సరం పత్రికల్లో అచ్చయ్యే కథలును, తానా, ఆటాలో బహుమతి పొందిన కథలను, వంగూరి చిట్టెన్ రాజు నిర్వహించే వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి రచనల పోటీలో బహుమతి పొందిన కథలను సంకాలనాలుగా ముద్రిస్తూన్నారు. అమెరికా తెలుగు కథలు, మన దేశంలో ఉన్నవారి కంటే భిన్నమైన వస్తువైవిధ్యంతో కథలు వస్తున్నాయని నేను చెప్పగలను.

నేను 1995 నుంచి వచ్చే అమెరికా కథా సాహిత్యాన్ని గురించి చెప్పదలిచాను. “ఉష్ణం ఉష్ణేణ శీతలం” కథలో వస్తువు అత్తమామల నుంచి కనీసం గుర్తింపు, గౌరవంలేని ఓ కోడల్ని గురించి తెలుగుతుంది. ఆమె మేనరికపు పెళ్ళి చేసుకుంటుంది. ఆమె, ఆమె భర్త ఇద్దరూ అమెరికాలో ఉద్యోగాలు చేసి సంపాదిస్తారు. కానీ ఆ సంపాదించిన ధనమంతా, ఆమె భర్త తల్లిదండ్రులకు పంపుతూ ఉంటాడు. అత్త ఆమెను రాచి రంపాలు పెట్టినా జోక్యం చేసుకోవడానికి భర్త ఒప్పుకోడు చివరికి చాకచక్యంతో ఉత్తరం రాసి దాని ద్వారా ఆమె అత్తమామల బారినుంచి ఆమెనీ, తన కుటుంబాన్ని రక్షించుకుంటుంది. ఇందులో అత్తాకోడళ్ళ వైరుధ్యాలు అనాదిగా వస్తున్న వైనాన్ని, అమెరికా వచ్చిన తర్వాత కూడా యదావిధిగా కొన సాగుతున్నాయని కుటుంబాలలో ఉన్న వైరుధ్యాలను తర్కంతో పరిష్కరించారు. రాణీ సంయుక్త రాసిన “వంచన” కథలో ఇండియాలో డాక్టరు చదివిన యువతీయువకులు ప్రేమించుకుంటారు. కాని డబ్బుకాశపడి డాక్టరబ్బాయి. అమెరికాలోని ఐశ్వర్య వంతులైన తెలుగు కుటుంబం వాళ్ళ హతాశురాలైన డాక్టరమ్మాయి ఉద్యోగం కోసం తను కూడా

కొంతకాలం తర్వాత అమెరికాకు వెళ్ళి పోతుంది. మొదట్లో అమెరికా అంటే ఏహ్యాభావం కలిగినా మంచి వాడైన ఒక తెల్ల డాక్టరుతో పరిచయమేర్పచుకొని, ప్రేమించుకొని వారిద్దరు పెళ్ళికి దారితీస్తుందనే వస్తువుతో రాసారు ఈ కథ. అయితే ఇందులో భిన్న సంస్కృతులలో పెరిగిన వారి మధ్య ఎలాంటి సంబంధాలు ఏర్పడతాయి. భిన్నమైన విలువల మధ్య ఉండే వైరుధ్యాలు ఎలావుంటాయో మనకు తెలుస్తాయి. పూడిపెద్ది శేషుశర్మ రాసిన "నిర్ణయం" తొమ్మిది సంవత్సరాల అమ్మాయిని భారతీయ సంప్రదాయాలతో పెంచడానికి ప్రయత్నం చేస్తారు. ఆ అమ్మాయి కొన్ని పద్దతులనుఇష్టపడినా, స్వేచ్ఛ లేకుండా పెరిగుతున్నానన్న అభిప్రాయం నుంచి బయటపడ లేకపోతుంది. డాక్టరు చదువుతున్న సమయంలో పూర్వీకుల్లో ఎవరో భారతీయుడన్న ఒక అబ్బాయితో స్నేహమేర్పడుతుంది. ఇంట్లో వాళ్ళు పెట్టిన కట్టుబాట్లనే, పరిమితి వల్ల ఆ అమ్మాయి అతని ప్రేమకు దూరంగా ఉండాలనుకుంటుంది. పై చదువుల కోసం అమెరికాకి వచ్చిన తెలుగు అబ్బాయితో పెళ్ళి జరుగుతుంది. సంకుచితత్వాన్ని వదులుకోలేని భర్తకు విడాకులిచ్చి తనను ప్రేమించిన అబ్బాయికి దగ్గరవడం వల్ల ఆ అమ్మాయి తన సమస్యకు పరిష్కారం చూసుకున్నదనే వస్తువుతో రాసారు ఈ కథ. వేలూరి వేంకటేశ్వరరావు రాసిన "మెట మార్ఫసిస్"కథకు వస్తువు కొంత మందిలో కనబడే అనుకరణ సంస్కృతీ, పై పై ఆంగ్లీకరణతో, ఆంధ్రలోని సామాజిక నేపథ్యంతో అమెరికాకు వచ్చిన వాళ్ళకు ఈ సమాజంతో మొదటిసారి సంపర్కం కలిగినప్పుడు తగిలే షాక్ ఎలా ఉంటుందో చెప్పుతూ, అలా వచ్చిన వాళ్ళలో కొంతమంది అదే పనిగా ఆంగ్లం మాట్లాడంతోపాటూ కొత్త కొత్త వేషాలు వేసికోవడంలో నిమగ్నమవుతారని, కానీ మన దేశ వంటకాలన్న అందులో ఆవకాయన్నా, గోంగూరన్నా వాళ్ళకు ఎంత కోరికో అనిచెప్పుతూ, ఎంత ఇంగ్లీషు మాట్లాడినా ఆ ఇంగ్లషును తెలుగులానే మాట్లాడతారనీ తెలుపుతూ ఈ కథరాసారు.ముత్యాల సీత రాసిన "అలవాట్లు పొరపాట్లు" లో తెలుగు దేశానికి ఎక్కవ కాలం దూరంగా ఉండటం వల్ల, మన సంస్కృతి, సాంప్రదాయాలు మరిచే ప్రమాదం ఉంది. అలా మరవకూడదనే ఆవేదన ఇందులో కనిపిస్తుంది. నోరి రాధిక రాసిన "పొరిగింటి పుల్లకూర"ఒంటరితనం గురించీ, అమెరికా సంస్కృతిలో ఇమడలేకపోయిన ఇద్దరి స్త్రీల గురించీ, పెరుగుకున్న కూతురి వాలకం అర్ధంకాక అమెరికాలో ఉన్న వనిత జాబురాస్తే,

ఇండియాలో ఉన్న స్నేహితురాలు బావిలో కప్పలాంటి తన పల్లెటూరి జీవితం గురించీ, చదువులేని పిల్లల గురించి రాస్తుంది. ఇండియాలోనూ దూరంగా విడిగా జీవించే స్నేహితురాళ్ళకు మధ్య జాబులు రూపంలో ఈ కథ సాగుతుంది. దూరపు కొండలు నునుపు అన్న నానుడికి ఉపయోగించుకొని రాసిన కథ ఇది. ఆంధ్రదేశంలో ఉన్న వనితకు అమెరికా జీవితం కల్పితంగా కనబడుతుంది తప్ప అక్కడ నిత్యజీవితంలో ఉన్న సాధక బాధకాల గురించి అమెకు అవగాహన లేదు. అలాగే అమెరికాకు వచ్చిన వనిత జాబులో తన చిన్నతనపు పల్లెటూరి జీవితం కనిపిస్తుంది.

కె. వి. యస్ రామారావు రాసిన "అదృష్టవంతుడు" కథలో వస్తువు సగటు మనిషి డబ్బుమనిషి. వాడికి జీవితం వ్యాపారం లాభనష్టాలు బేరిజు వేసుకోవడంతోటే సరిపోతుంది. ఆఖరికి జీవిత భాగస్వామిని ఎన్నుకోవడం కూడా. అటువంటి వాళ్ళని గ్రీడి లని స్వార్ధపరులని అందామా? వాళ్ళు చుట్టూ ఉన్న అందర్లోనూ తమ ప్రతిబింబాన్నే చూసుకుంటారు. ఉత్తరం రూపంలో కథ చకచకా సాగిపోయింది. పెళ్లి విషయంలో తప్పటడుగు వేయడం పెళ్లిచేసుకున్నా నీలిమతో విడాకులు తీసుకోవడం, మళ్ళీ పెళ్లి చేసుకోవాలనుకున్న సంధ్య తిరగబడి అతనికి బుద్ధి చెప్పి వెళ్ళిపోవడం జరుగుతుంది. ఈ కథలో పురుషాంకారం కన్పిస్తుంది. కట్నంకోసం ఉద్యోగం కోసం ఆశపడి చేసుకున్న సంబంధాలు ఎక్కువగా నిలవవు అని తెలుపుతుంది. నిర్మలాదిత్య రాసిన "ఎక్కడి నుంచి" కథలో చికాగోలో బాలాజి గుడిలో ఆయన మిత్రుడు విస్సుని చాలా ఏళ్ళ తర్వాత కలుసుకున్నాడు. తన టీనేజి కొడుకు చంటి నాస్తిక వాదం గురించి చెప్పుకొని బాధ పడ్డవిస్సుకి తమ టీనేజి గురించి గుర్తు చేసాడు. కానీ విస్సుకది రుచించదు. తర్వాత ఆయన తన కొలీగ్ లిండాను ఫ్రెండైన సిండిని కలుసుకుని-వైద్యానికి లొంగని జబ్బుతో చివరి దశలో ఉన్న రోగులకు మానవతా దృక్పధంతో మనోల్లాసం కలిగించే సేవాసంస్థ హాస్పిసు గురించి విని చూడబోతే అతడు విస్సు కొడుకు చంటి. ఈ కథ మూడు భాగాలుగా ఉంటుంది. దీనిలో జరిగిన మానవ సంబంధాల చర్చ అందరికీ ప్రయోజనాత్మకం మనకు తెలియని విశేషాలెన్నో చెప్పే ఈ కథలో హాస్పస్ విశేషాలు ముఖ్యంగా తెలుసుకో దగ్గవి మానవ సేవయే మాధవ సేవన్న ప్రబోధాన్ని అంతర్లీనం చేసిన

విధానం కన్పిస్తుంది ఈ కథలో. సత్యం మందపాటి రాసిన “తూర్పు పడమర” కథలో వర్ణ వ్యవస్థ, మతాల ప్రాతిపధికగా సంఘంలో కట్టుబాట్ల ప్రసక్తి ఉంది.మనదేశంలో ఒక అగ్రకులం వాడు తక్కువ కులం వారితో వియ్యమొందకూడదు. అలాగే ఈ అగ్రకులాల వారే అమెరికా వెళ్ళి ఆదేశం వారికి అంటరాని వారౌతారు. చిన్న చేప పెద్దచేపకు లోకువ అంతే. మాచిరాజు వెంకటరత్నం రాసిన “పిల్లలూ వెళ్ళొస్తాం” వివాహమై మనవల నెత్తుకునేవరకూ అమెరికాలోనే గడపిన శాంతమ్మకు తనవాళ్ళందర్నీ వదలి ఇండియా వెళ్ళడం ఇష్టంలేదు. భర్త రాజశేఖరం మొండిపట్టు పడితే తప్పని సరైవెంటవెళ్ళింది. ఇండియాలో తన వ్యాపారానికి పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా అక్కడ కొనసాగాలనుకున్న భర్తతో నిత్యం వాదనకు దిగేదామె. ఐతే తన కొడుకు, మనవడు ఆక్సిడెంటుకు గురయ్యారని తెలయగానే భర్తతోడు కూడా లేకుండా అమెరికాకు ఒంటరి ప్రయాణానికి సిద్ధపడిందామె. ఆమె ప్రాధాన్యం తెలుసుకున్న రాజశేఖరం కూడా తనమనసు మార్చుకొని అమెరికా వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఆమెను ఒంటరిగా పంపడం ఇష్టం లేక ఐదువేల డాలర్లు వెచ్చించి తనకూ ఓ టికెట్టు సంపాదించాడు. భర్త తనకిచ్చిన ప్రాధాన్యం గ్రహించి శాంతమ్మ అతడితో ఇండియాకు వెళ్ళడానికి కూడా సిద్ధపడింది. స్త్రీకి డబ్బు కంటే మమతానుబంధాలు ముఖ్యమని తెలుపుతుంది ఈ కథ. నిడదవోలు మాలతి రాసిన “ఉభయ భాషాప్రవీణ” కథలో ఈనాటి తెలుగు నిర్లక్ష్యం చేస్తున్నారనీ,ఇంగ్లీషు బడిలో చదువుతున్న తెలుగు పిల్లలు తెలుగు మాట్లాడం నేరంగా భావించిశిక్షిస్తున్నారని తెలుపుతూనే, అమెరికాలో నేటివ్ ఇండియన్స్ ని తెల్లవారు ఎలా హింసించారో కూడా తెలుపుతుంది. అంతేకాక బైలింగ్వల్ చదువుల మీద ఉన్న ప్రభావాన్ని గురించి మాలతిగారు తెలిపారు. “డాలరుకో గుప్పెడు రూకల” కథలో అమెరికాకు వెళ్ళిన కొంతమంది ప్రతిదాన్ని డబ్బుతో కొలవడం, తమకెలా లాభంవస్తుందని చూస్తూ ఉంటారని తెలిపేకథ. దారా సురేంద్ర రాసిన కథ “అతనినవ్వు” లో ఆనందం ఎక్కడో లేదు, మనస్సులోనే ఉంది. దాన్ని గుర్తించడం, వెలికితీయడం ద్వారా ఉన్న దానితోనే తృప్తికరమైన, సంతోష ప్రదమైన జీవితాన్ని సాగించాలనేది. Laugh to live ప్రధానమైనది. అలాగే సాపేక్ష సిద్ధాంతమనేది సంతోషం విషయంలో ప్రధానపాత్ర పోషిస్తుంది. ఏమిలేని ఇథియోపియన్ చిన్న ఉద్యోగంలోఉన్నాకూడా సంతోషంగా వుండడానికీ, ఎన్నో సాధించి

కూడా కథానాయకుడు తృప్తి, ఆనందంలేకుండా ఉండడానికీ అదే కారణమని చెప్తూంది ఈ కథ. శ్యామ్ సోమయాజులు రాసిన "హుండీ" కథలో దొరికితేనే దొంగలు న్యాయాన్ని నిర్వచిస్తుంది. తను నిజంగా నిజాయితీ పరుడా లేక పట్టుబడతానన్న భయానికి నిజాయితీకతకు పూసిన మసో రచయిత మాటలు గమనించాలి మరి.

భట్టిప్రోలు అక్కిరాజు రాసిన "నందిని" మధ్యతరగతి కుటుంబానికి చెందిన అమ్మాయి కథ. తన సిద్ధాంతాలపై గట్టినమ్మకం కలిగి ఉండటం, ఆ నమ్మకాలపై తపనతోపాటు నిలదొక్కుకోగలనన్న ధైర్యముండటం, మన వివాహ వ్యవస్థను అంగీకరించక పోవడం, తన శరీరాన్ని, ఆలోచనల్నీ, జీవితాన్ని,ఎవరిష్టం కోసమో ఆడించడం తనకు కుదరని పనని నిస్సంకోచంగా చెప్పడం, ఆకలీ, దహం లాగానే సెక్సు కూడా తనకు అవసరమేనని నిరభ్యంతరంగా ఒప్పుకుంటుంది. ముఖ్యంగా కథాంతంలో వివాహానికి ఒప్పుకుంటుంది.చివరకు కావాలంటే పిల్లల్ని కంటాననంటుంది నందిని. ఈ మార్పు నందినిలో ఎందుకు వచ్చిందోనన్న ప్రశ్నకు సమాధానం దొరకదు. ఈ కథ ముగింపు మనకు అంతుబట్టదు. ఎస్. నారాయణ స్వామి రాసిన "తుపాకీ" భారతీయులకు అమెరికన్ నల్లవారికి మధ్యమైత్రి సహజమని చెబుతూ అమెరికాన్ తో స్నేహానికి వెంపర్లాడి నల్లవారిని నిర్లక్ష్యం చేయడంలో ఉన్న ప్రమాదం గురించి ఒక పాఠశాలలో జరిగిన గాధను చిత్రిస్తూ, అమెరికాలో ఉన్నసామాజిక సమీకరణలో తమస్థానం గురించి ఎంతో రాజకీయ స్పృహతో ఆలోచించి రాసిన కథ ఇది."వీరిగాడి వలస" కథలో సంకుచిత్వాన్ని వీడని చిన్న తరాన్ని, దాన్ని తోసి రాగల మధ్యవయసు తల్లి దండ్రుల తరాన్ని మన ముందుచారు రచయిత. "సాయం సేయరా డింభకా" కథలో మనం పరస్పరం సాయం చేసుకోవడానికి మనవాళ్ళే కానక్కరలేదు. మనపర భేదంలేకుండా సహాయం చేయవచ్చునని తెలుపుతుంది. వేలూరి వేంకటేశ్వరరావు రాసిన "అంటూ అత్తగారూ" కథలో మారుతున్న ఆచారాలమీద అక్కడ సంగతులూ, ఇక్కడి సంగతులూ ఓ చోట చేర్చి చమత్కరించి రాసారు రచయిత. "యాది" కథలో సాహిత్యంతో గల పరిచయాన్ని గొప్పగా ఉపయోగించుకుంటూ, అతి ముఖ్యమైన సాంస్కృతిక పరమైన విషయాన్ని పాఠకుల ముందుంచుతూ, మనిషికి కావల్సింది. యాస

కాదు ముఖ్యం అని తెలపుతూ రాసారు. వంగూరి చిట్టేన్ రాజు రాసిన కథ "అమెరికాలో వాహనయోగం" హాస్యాన్ని జోడించి రాసారు. కారులేందే అమెరికాలో మనిషి మనిషికాడు కారున్నవాడు ఏదేశంలోనైనా మెకానిక్ మాయజాలంలో పడి పోవల్సిందేననే వస్తువుతో రాసారు. అలాగే "దంతవేదాంతం" కథలో అమెరికా దేశంలో అడుగుపెట్టిన మనవాళ్ళేకాదు ఎవరైన పళ్ళుపీకించి, కట్టించు కోవడానికి ఎవరైనా డబ్బులు దండుకుంటారనీ, నాణ్యతలో మాత్రం చైనావాళ్ళే దంతవైదులుగా మేలని నిక్కార్సుగాచెప్పేసారు వంగూరి. "అతిధి భాగోతం" కథలో వంగూరి అమెరికా దేశవాళీ సభలకు వెళ్ళిన భారతీయ అతిధుల ప్రవర్తన మీద వదిలిన వ్యంగ్యాస్త్రం అతిధులుగా వెళ్ళకుండా కాసులకోసం, స్కాచ్, విస్కీల కోసం వెంపర్లాడే మనస్తత్వాలను బయటపెడుతూ కడుపుబ్బ నవ్వించే రీతిలో చెప్పారు.

మన తెలుగు భాషను అంతగా ఉపయోగించకపోయిన తెలుగును మరచిపోకుండా ఏదోరకంగా తమ జీవనవిధానంలో కొన్ని కార్యక్రమాలలో తెలుగుకి ఒక ప్రత్యేకత ఏర్పరచడానికి మన ప్రవాసాంధ్రులు కృషిచేస్తున్నారు. వారు చూసినవి, అనుభవంలోకి వచ్చినవి, ప్రకృతిలోని సౌందర్యాన్ని ఇతరులతో పంచుకోన్నవి తెలపడానికి కుతూహల పడుతున్నారు. అమెరికా తెలుగు కథలకు ప్రత్యేకమైన గుర్తింపు కలిగించి మన సంస్కృతిని, ఆచార వ్యవహారాలను, మత సంప్రదాయాలను భావితరాలవారికి చాటిచెప్పే విధంగా భిన్నమైన వస్తువైవిధ్యాలతో కనిపిస్తున్నాయి. వీరి రచనలు వస్తువిషయంలో విస్తృతంగా ఉన్నాయి. అమెరికా కథా సాహిత్యంలో ఇంత వైవిధ్యభరితంగా ఎన్నో వ్యథలును, సమస్యలను సమకాలీన ప్రజాజీవితాలను తెలియజేస్తూ అమెరికా నుంచి వచ్చిన కథా సంకలనాలు చాలానే ఉన్నాయి. ఏదేమైనప్పటికి కొంతమంది రాసిన కథలు సంభాషణల్లోనూ, సన్నివేశాలల్లోనూ సహజత్వం కనిపించదు. కథల్లో పాత్రల మధ్య సంబంధాల చిత్రణలో లోతుకూడా కనిపించదు. అయితే వీరు చేస్తున్నా కృషిని మాత్రం ప్రశంసించవలసిందే.

ఆధార గ్రంధాలు:

1. అమెరికా తెలుగు కథానిక – మొదటి సంకలనం, 1995

2. అమెరికా తెలుగు కథానిక – రెండవ సంకలనం, 1995
3. అమెరికా తెలుగు కథానిక – ఐదవ సంకలనం, 1998
4. అమెరికా తెలుగు కథానిక – ఆరవసంకలనం, 2000
5. అమెరికా తెలుగు కథానిక – ఏడవ సంకలనం, 2002
6. అమెరికా తెలుగు కథానిక – ఎనిమిది సంకలనం, 2004
7. అమెరికా తెలుగు కథానిక –తొమ్మిదవ సంకలనం, 2006
8. అమెరికా తెలుగు కథానిక – పదవ సంకలనం, 2008అమెరికా తెలుగు కథానిక – పదకొండవ సంకలనం, 2010
9. 20వ శతాబ్దంలో అమెరికా తెలుగు కథానిక మరియు అమెరికా సాహితీ వ్యక్తుల పరిచయ గ్రంథం, 2009

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

LANGUAGE POLICY FOR NAVYANDHRA NEED OF SCHOOL/UNIVERSITY OF LANGUAGES

Dr. Bodepudi Venkateswara Rao
Reader in Hindi
Andhra Muslim College, Guntur

In the present age of globalization we need to levy linguistic emergency and teach the languages to cater the intra land and inter land needs of our students. Our student must be multi-lingual. In the context of *Navyaandhra*, thousands of our students are migrating to other states in India (intra land) and other countries on the globe (inter land) for their education and employment. At this stage the first problem they face is of languages. So we should teach them Hindi and English for their intra and inter land needs in addition to their mother tongue i.e. Telugu and Chinese & Japanese for their future needs and Sanskrit to know philosophy of life & culture of India. It is possible to teach all these languages with proper planning.

In this context proper place may be provided for the development of four skills i.e. speaking, listening, reading and writing. Mere explanation of content i.e. poems and short stories in the learners mother tongue can't be the language teaching, however comparative & contrastive study of mother tongue & other tongue is necessary . The language teaching should be in such a way that the learner must be able to speak the target language with full confidence using words and sentences according to context with proper pronunciation, intonation and stress on par with the native speaker of that language after completion of course.

For which we should design a separate pattern of teaching for language unlike other subjects. The language teacher may be given a special training that the teacher should be capable of making learner acquainted with pronunciation of various accents, meanings, contexts, dialects, cultures, etiquettes, beliefs and all that of the target language that the learner should become that language user as if a native speaker of that language.

Teaching of language and teaching of literature are two tasks. We should draw a clear cut line between these two. In present system

the content (syllabus teaching in schools & colleges can't improve the speaking & listening skills of the second language. We should reset the syllabus and orientation of above courses. We should not appoint a person who just completed his post graduation in that subject. The language teacher should have trained for that language teaching. 50% of the syllabus may be meant for the teaching and skill development of that language in the post graduation level of a language instead of literature.

The language is the threshold of knowledge. This is the time for us to equip our Indian student with various skills, of which language proficiency in mother tongue, Hindi, Sanskrit, English and also Japanese & Chinese, if possible, to place him at the fore front to face the global challenges and grab the opportunities emerging and to conquer the world with knowledge and become *vishwaguru*.

For this we need to start a School/University of Languages at the Capital of A.P. and also to constitute a committee with experts to study language issues.

Sanghika Duracharalapai Tripuraneni Tirugubatu
(సాంఘిక దురాచారాల పై త్రిపురనేని తిరుగుబాటు)

K V Padmavathi,
H OD,Dept of Telugu,
VSR & NVR College,
Tenali,Guntur

త్రిపురనేని రామస్వామి చౌదరి కృష్ణా జిల్లా అంగలూరులో ఒక మధ్యతరగతి కుటుంబంలో ఐదవ వాడిగా 15-01-1887న జన్మించాడు. చిన్ననాటి నుండి తోటివారితోనూ, పెద్దలతోనూ ఆయా అంశాల మీద వాదోపవాదనలతో ఢీ అంటే ఢీ అన్నట్లుగా వ్యవహరించేవారు. సంవత్సరానికి పుట్టెడొడ్లు లెక్కన మంగయ్య పంతులు దగ్గర ప్రాథమిక విద్యనభ్యసించారు. తరువాత గుడివాడలో ఇంగ్లీషు పాఠాలు నేర్చుకున్నారు. 1905లో ఉన్నత విద్యకు బందరు అనుకూలమని ఉన్నత పాఠశాల విద్య ప్రారంభమైంది. 1911వ సంవత్సరమున మెట్రిక్యులేషన్ పాసయ్యారు. 1914 నుండి 1917 వరకు డబ్లిన్‌లో బారిష్టర్ పూర్తి చేశారు.

ఆ తరువాత బందరులో లాయర్‌గా ప్రాక్టీసు ప్రారంభించారు. హోం రూల్ ఉద్యమం, వందేమాతరం మనదే రాజ్యం అంటూ గంభీరమైన ఉపన్యాసాలతో ప్రజలను ఆకట్టుకుంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. ఆ సమయంలో 1920వ సంవత్సరం జనవరి 15న త్రిపురనేని భార్య పున్నమాంబ చనిపోయింది. దాంతో బందరు వదలి బెజవాడలో ప్రాక్టీసు పెట్టాడు.

ఆ సంవత్సరమే తెనాలి దగ్గర కూచిపూడికి చెందిన ఆమెతో రెండవ వివాహం చేసుకున్నారు. అందువలన 1922 నుండి తెనాలి స్థానికులు పాములపాటి వెంకటకృష్ణయ్య మొదలైన వారి బలవంతం మీద తెనాలిలో ప్రాక్టీసు పెట్టారు. ఆ విధంగా రెండవ రంగస్థలంగా తెనాలి పట్టణం వేదికయింది. 1925వ సంవత్సరంలో తెనాలి పురపాలకాధ్యక్షుడు (ఛైర్మన్)గా ఎన్నికైన్నారు. నాటి నుండి మొత్తం మూడు పర్యాయాలు తెనాలి పురపాలకాధ్యక్షుడు (ఛైర్మన్)గా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. చివరకు 1943వ సంవత్సరం జనవరి 16న మరణించారు. సంస్కృత, తెలుగు సాహిత్యాలను చదివి ప్రాచీన సంస్కృతిని అవగాహన చేసుకున్నారు. హిందూమతంలో పరమ పవిత్రంగా చెలామణి అవుతున్న అనేకమంది పురాణ పురుషులను, వారి నిజ స్వరూపాలను రచనల ద్వారా బహిరంగం చేశారు.

హేతువాద దృష్టితో సాంఘిక న్యాయ సాధన కోసం మానవతా విలువలను పెంపొందించడం కోసం త్రిపురనేని కలం పట్టాడు. అమానవీయ సంఘటనలను, అందలి లోపాలను ఎత్తి చూపించారు. అవి సమాజానికి కలిగించిన గాయాలకు శస్త్ర చికిత్స చేసిన గొప్ప సంస్కర్త త్రిపురనేని. కరుడుగట్టిన మూఢ విశ్వాసాలను, ఛాందసాచారాలను నిర్మూలించి భావ విప్లవాన్ని సాధించిన మానవతావాది త్రిపురనేని.

హేతువాద దృక్పథం :

హేతువాదమంటే మనలోని "వివేచనాశక్తిని మానవ వ్యవహారాలకు, సమస్యలకు అన్వయింపజేయటమే హేతువాదమని" ఎలెన్‌రాయ్ అనే గొప్ప పరిశోధకుని అభిప్రాయం. ప్రతి విషయాన్ని ఎందుకు ? ఏమిటి ? ఎలా ? అని ప్రశ్నించి దాని ద్వారా వచ్చే సమాధానాన్ని బట్టి అది సరైనదా ? కాదా ? అని నిర్ణయింపబడుతుంది. ఇది ఒక ఉద్యమంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది. అలాగే ఆంధ్ర దేశంలో కూడా ఉద్యమ రూపంలో ముందుకు వచ్చింది. దానికి ప్రధాన వ్యక్తులు నలుగురని చెప్పవచ్చు. వారు - వేమన, కందుకూరి, గురజాడ, కవిరాజు ముఖ్యులు. వీరిలో భావ విప్లవానికి తమ జీవితాన్నే అంకితం చేసిన వారిలో కవిరాజు త్రిపురనేని రామస్వామి ముఖ్యులు.

సుమారు మూడు వేల సంవత్సరాల క్రితం బుద్ధుడు బోధించిన బోధనలకు ప్రభావితులై ఆయనకు వారసుడుగా త్రిపురనేని ముందుకు నడిచారు. కర్మ, పునర్జన్మ వాదాలు, విప్లన్న చెప్పిందే వేదం అనే వాదనలను తిప్పికొట్టారు. పాత పురాణాలకు 'సూత పురాణ' రచన ద్వారా ప్రత్యామ్నాయాన్ని సృష్టించారు. పురణాల్లోని పరస్పర ఘోర విరుద్ధ గాథలను, అసంబద్ధతలను స్పష్టంగా హేతువాద దృక్పథంతో చూపించారు.

మనుధర్మ సూత్రాలలోని ధర్మం నేతిబీరకాయలోని నెయ్యి చందంగా ఉందని హేతువాదిగా సవాల్ చేశారు. కర్మభూమిలో దేవుడి నిష్పాక్షికతను, బుద్ధుడ్ని కూడా దేవుడ్ని చేయడాన్ని హేతువాదిగా తూర్పారబట్టారు. రామాయణంలోని అనౌచిత్యాలను, అస్తవ్యస్తాలను ఎత్తి చూపారు. రాముడు పితృవాక్య పరిపాలకుడు కాదని, ఏకపత్నీవ్రతుడు కాదనీ వివరించాడు. అలాగే రావణుడు దశకంఠుడు కాదని అలాగైతే ఆయనకు ఎన్ని చేతులుండాలి ? అని ప్రశ్నించాడు. 'సూతపురాణం'లో దేవునిలోని అస్తవ్యస్తాలను, అసంగతులను ప్రశ్నించారు. అన్నమో రామచంద్ర అన్న రాజ్యం ఆదర్శరాజ్యం ఎలా అవుతుందని ప్రశ్నించాడు. అలాగే 'ఖూనీ'లో వేనరాజు ఖూనీని ఆర్య మునులు ఎలా సమర్థిస్తారు ? అని ప్రశ్నిస్తూ కవిరాజు తన భావాలను వేనుడి ద్వారా వెల్లడిస్తారు.

'భగవద్గీత'లో కవిరాజు హేతువాద దృక్పథం పరాకాష్ట నందుకొన్నది. కులాలను, వర్గాలను, భగవదవతారాలను, శ్రీకృష్ణుడి మీద ప్రశ్నల వర్షం కురిపించాడు. భగవద్గీతలో పాత "గీత"లోని గీతలు చెరిగిపోయినవి. పాత భగవద్గీత తల్లక్రిందులై పోయిందని వివరించారు. భావాల పునర్జన్మ జరిగింది అంటూ కొత్త గీతికను పల్లవించారు. మతము పేరిట జరిగే అనేక కర్మకాండలను, మోసాలను వ్యతిరేకించారు. హేతువాదిగా జీవించారు, హేతువాదిగా మరణించారు.

మూఢవిశ్వాసాల పై తిరుగుబాటు :

త్రిపురనేని రామస్వామి నాటికి తెలుగు సమాజంలో సాంఘిక దురాచారాలు, మూఢాచారాలు మిక్కిలిగా రాజ్యం చేస్తున్నాయి. 'వర్ణాధిక్యం' జాత్యాహంకారం వికటాట్టహాసం చేస్తున్న రోజులవి. పీఠాధిపతుల, పూజారుల నిరంకుశత్వం హెచ్చుమీరి ప్రజలను నరకయాతన పెడుతున్న రోజులవి. బ్రిటీషు వారు కూడా ఈ దుస్థితిని రూపుమాపుటకు ప్రయత్నించలేదు. ఎందుకంటే ఆంగ్లేయులు హిందూ మత వ్యవహారాలలో తలదూర్చినట్లవుతుందని వారు చూస్తూ ఉండిపోయేవారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

జంతు, నర బలులను వ్యతిరేకించేవారు. అలాంటి సంఘటన ఎక్కడైన జరుగుతుందని తెలిసినా వెంటనే అక్కడికి వెళ్ళి ఖండించి ఆ జంతువుని వదలి పెట్టించేవారు. మూఢాచారాలను, చేతబడులను, దేవుళ్ళ పేరు మీద జరిగే తతంగాన్ని అసహ్యించుకునేవారు. మతం పేరున కొనసాగే మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా చైతన్యజ్యోతిని వెలిగించారు. అంధ విశ్వాసాల పై, దురాచారాల పై ధ్వజమెత్తారు. మంత్ర తంత్రాలలో మహత్తులు లేవని, భూత ప్రేత పిశాచాలు నిజంగా లేవని, బాల్య వివాహాలు కూడదని, వీటిని ప్రోత్సహిస్తున్న ప్రాచీన సాహిత్యాన్ని ఎండగట్టారు.

ఆచరణవాది :

హేతువాద సిద్ధాంత బలంతో కవిరాజు త్రిపురనేని ప్రాచీన సాంప్రదాయాలను, ఆచారాలను, సంస్కృతులను తీవ్ర స్వరంతో ఖండించేవారు. రచనలలో స్పష్టంగా విమర్శించేవారు. సుతపురాణంలోను, భగవద్గీతలోను బూజుపట్టిన పురాణాలను తూర్పారబట్టేవారు. ఆయనతో వాదించేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. పద్యాలలోనైనా, వచనాలలోనైనా, వాదనలోనైనా ఆయనకు ఆయనే సాటి.

అలాంటి వీరు ఆచరణలో త్రికరణశుద్ధిగా ఉండేవారు. ఎంతో దీర్ఘ దృష్టితో స్పష్టమైన అవగాహనతో ముందుచూపుతో వ్యవహరించేవారు. తెనాలిలో ప్రతి సంవత్సరం గంగానమ్మకు, పోతురాజుకు కొలుపులు చేస్తుండేవారు. త్రిపురనేని మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న రోజులలో ఒకసారి ఈ కొలుపులు వచ్చాయి. అప్పటి ఆచారం ప్రకారం కొలుపులలో జంతుబలి తప్పనిసరిగా చేసేవారు. అయితే పద్ధతి ప్రకారం కొలుపులు జరుపుకునేందుకు అక్కడి ప్రజలు చైర్మన్‌ను అనుమతి కోరగా త్రిపురనేని జంతు బలులతో కూడిన కొలుపులకు అనుమతి ఇవ్వడం వీలు కుదరదని ఖచ్చితంగా చెప్పారు. అందుకు అక్కడి కౌన్సిలర్లు ఆయన మీద అవిశ్వాస తీర్మానం పెట్టినా భయపడలేదు.

అలాంటి మరో సందర్భంలో తెనాలిలోని మారీసుపేటలో బ్రాహ్మణులు యజ్ఞం చేస్తుండగా త్రిపురనేని అక్కడికి వెళ్ళి యజ్ఞ యాగాదులు హింస మార్గాన చేయరాదని చెప్పారు. అక్కడ యజ్ఞంలో బలి ఇవ్వడం ద్వారా కట్టేసిన 'మేక'ను తాడు ఊడదీసి తోలేశారు. ఆ విధంగా ఆ యజ్ఞాన్ని భంగం చేశారు. ఈ విధంగా బ్రాహ్మణులు అహింస పేరుతో చేసే హింసను ఎండగట్టాడు.

ఒకసారి అష్టావధానం సందర్భంగా అవధానిని త్రిపురనేని, రాముడు సీతకు జరిగిన సంవాదాన్ని గురించి ఒక పద్యం చెప్పమన్నారు. ఏది చెప్పినా కవిరాజు గారితో వాదనకు నిలవలేక "ఇప్పడది చెప్పట వీలు కాదని" అష్టావధాన కార్యక్రమాన్ని ఆపేసి అక్కడ నుండి పారిపోయారు.

ఒకసారి శ్రీరామనవమికి ఉపన్యాసమివ్వమని రామస్వామి గారిని ఆహ్వానించారు. ఆ సందర్భంలో కవిరాజు ఉపన్యాసమిస్తూ "రాముడు ప్రతి సంవత్సరం పెండ్లి చేసుకుంటాడేమిటి ? ఇతనికి నీతి నియమం లేదా ఏమి ?" అంటూ రామునిలో గల లోపాలన్నింటిని సవివరంగా చెప్పి, ఇవన్నియు బ్రతుకు దెరువు కొరకు బ్రాహ్మణులు కల్పించినవేనని" ఉపన్యాసించి సభికులను ఆలోచింపజేశారు.

1930లో ఉప్పు సత్యాగ్రహం సమయంలో తెనాలి పట్టణానికి ఛైర్మన్‌గా ఉంటూ, జంపని నుండి తెనాలికి కాలి నడకన బయలుదేరిన 30 మంది సత్యాగ్రహ దళానికి చినరావూరు వరకు ఎగురేగి

"వీరగంధము తెచ్చినారము
వీరుడెవ్వడో తెల్పుడీ
పూసిపోదుము
మెడను వైతుము
పూలదండలు భక్తితో" గీతాన్ని పాడి స్వాగతించారు.

త్రిపురనేని తన సొంత ఇంటిని సూతాశ్రమంగా మార్చిన ధీరుడు. బ్రాహ్మణులు అర్థం పర్థం లేని సంస్కృత శ్లోకాలతో ఎవరికీ అర్థం కాకుండా చేసే పెండ్లిని తిరస్కరించి తానే స్వయంగా పెళ్లిళ్ళు చేయడం ప్రారంభించిన ఆదర్శవాది, ఆచరణవాది త్రిపురనేని.

ఆదర్శ రచయిత :

1828వ సంవత్సరంలో బ్రహ్మ సమాజ స్థాపనతో భారతీయ సామాజిక జీవన స్థితిగతులను మార్చి వేసిన రాజా రామమోహనరాయ్ (1774 - 1833), మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ (1817 - 1905), ఈశ్వరచంద్ర విద్యాసాగర్ (1820 - 1891), దయానంద సరస్వతి (1827 - 1883), స్వామి వివేకానంద (1863 - 1902) మొదలైన వారి ప్రభావం వలన దేశంలో ఎంతో సామాజిక చైతన్యం ప్రజ్వరిల్లింది.

వీరి ప్రభావంతో ఆంధ్ర దేశంలో కూడా బ్రహ్మసమాజ సిద్ధాంతం వెల్లువిరిసింది. దీనికి కారణంగా కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, రఘుపతి వేంకటరత్నం నాయుడు, కాశీనాథుని నాగేశ్వరరావు, ఉన్నవ లక్ష్మీనారాయణ, గోపరాజు రామచంద్రరావు గార్ల వంటి ప్రముఖులు ఎందరో కలం పట్టారు. వీరిలో ముఖ్యులు త్రిపురనేని రామస్వామి గారు. వీరు పైన చెప్పిన వారి ప్రభావంతోను మరియు వేమన, పోతులూరి వీరబ్రహ్మం వంటి వారి ప్రభావంతో రచనలు చేశారు.

అతి ప్రాచీన కాలం నుండి మతం పేరున, రాజ్య పరిపాలన కొరకు అనేక నియమ నిబంధనలు రూపొందించి కట్టుదిట్టంగా అమలు జరుగుతున్న సిద్ధాంతం మీద, రామాయణ, భారత, భాగవత, పురాణాల మీద తిరుగుబాటు చేశారు. ఆయనలోని ప్రతి ఆలోచనకు అక్షర రూపంగా సూతపురాణం, ఖూని, భగవద్గీత, కుప్పస్వామి శతకం వంటి రచనలు చేసి ఇతర హేతువాద రచయితలకు ఆదర్శవాదిగా, ఆచరణవాదిగా నిలిచారు.

'సూతపురాణం'

ఇది నాలుగు అశ్వాసాల కావ్యం. ఇందు ప్రథమ, ద్వితీయశ్వాసాలలో యుగ విభజనలోని అసంబద్ధ స్థితిని, యుగాలకు, ధర్మ నడకకు సంబంధం లేని స్థితిని హేతుబద్ధంగా నిరూపించారు. తృతీయాశ్వాసంలో రామాయణ గాథను సున్నితంగా విమర్శించారు. వర్ణ వ్యవస్థను, ద్రావిడులను దక్షిణానికి తరిమిన విధానాన్ని విమర్శించారు. రావణుడు బ్రహ్మజ్ఞాని, వీరుడు, మహాభక్తుడు, జాత్యుద్ధారకుడు, తెలుగు వైయాకరణుడు అని ప్రశంసించారు.

చతుర్థాశ్వాసంలో యాదవుల గురించి, కృష్ణుని గురించి విపులంగా చర్చించారు. కృష్ణుని వంశ వృక్షం, ద్రుపద, కృపాచార్య, వంశ వృక్షం, చంద్ర వృక్షం గురించి కర్ణుడు, భీష్ముడు మొదలైనవి చర్చించారు.

'శంభూక వధ'

ఇది నాటకం. దీని ఉపోద్ఘాతంలోనే ద్రావిడ ఆర్య నాగరికతలను గురించి చర్చించారు. రామాయణ కాలంలో హిందూ దేశ వ్యవస్థను వర్ణించారు. వానరుల, రాక్షసుల ఆచారాలు, అలవాట్లు గురించి ప్రస్తావించారు.

'ఖూనీ'

ఇది మరొక నాటకం. దీని ఉపోద్ఘాతం చాలా విశిష్టమైనది. విశ్వనాథ సత్యనారాయణ గారి 'వేనరాజు'లో వేనరాజుకు మహాప్రచారం కలిగిందని భావించి, దానికి సమాధానంగా ఈయన ఖూనీ వ్రాశారు. ఉపోద్ఘాతంలోనే కవిరాజు గారు నాస్తికత్వం పై తమ అభిప్రాయాలను విశదీకరించారు, సమర్థించారు. ఆస్తికత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హిందువులు, మహమ్మదీయులు, ప్రొటెస్టెంటులు, కేథలిక్కుల మధ్య యుద్ధాలను పేర్కొని మతం పేరిట, దేవుని పేరిట జరిగిన క్రూర కృత్యాలను ప్రశ్నించారు.

'భగవద్గీత'

ఇందు కారెంపూడి యుద్ధం, కురుక్షేత్రాలను తులనాత్మకంగా ఉపోద్ఘాతంలోనే వివరించారు. భారత వీరులు - పల్నాటి వీరులు, ద్రౌపది - నాగసాని, శ్రీకృష్ణుడు - బ్రహ్మనాయుడు, భీమన్న - పెద్దన్నలు మొదలగు పాత్రలలోని విబేధాలను పరిశీలించారు. వర్ణ వ్యవస్థను శాస్త్రీయ దృష్టితో పరిశీలించి ఖండించారు. అలాగే ...

కుప్పస్వామి శతకం, దుర్తిమానవ, సూతాశ్రమ గీతాలు మొదలైన రచనల ద్వారా హేతువాదాన్ని ప్రచారంలోకి తెచ్చారు. పద్యాన్నీ, గద్యాన్నీ, విరివిగా వ్రాశారు. పురాణాల ద్వారా, ప్రబంధాల ద్వారా సూత్రాల ద్వారా, భాష్యాల ద్వారా, గేయాల ద్వారా సభా మండపాల నుంచీ, వివాహ వేదికల నుంచి, సూతాశ్రమం నుంచీ, భావ విప్లవాన్ని ప్రజ్వలింప చేశారు.

ముగింపు :

రామస్వామి గారు గొప్ప కవులే కాదు. గొప్ప చారిత్రక పరిశోధకులు కూడా. భారత భగవత రామాయణాలనే కాక మన దేశ చరిత్రను, ప్రపంచ చరిత్రను కూడా కూలంకుషంగా పరిశీలించారు. కాబట్టి సమకాలీన సమాజాన్ని పట్టి పీడిస్తున్న దుర్గతుల్ని ఎత్తి చూపి సంస్కరించే ప్రయత్నం చేశారు. ఈ కోవకు చెందిన వారు త్రిపురనేని ప్రభావంతో రచనలు చేసిన సమకాలికులు చాలా మంది ఉన్నారు. తాపీ ధర్మారావు, కొప్పారపు సుబ్బారావు వంటి వారు నాటి రచయితలలో చెప్పకోదగ్గవారు. కవిరాజు కార్యకలాపాల వలన, రచనల వలన ప్రభావితమై, చైతన్యవంతులైన గోరా, ఏటుకూరి వెంకట నరసయ్య, కొండవీటి వెంకటకవి, కొత్తా సత్యనారాయణ వంటి ప్రముఖులు ఎందరో ఆయన్ని అనుసరించిన వారిలో ఉన్నారని చెప్పవచ్చు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN : 2277-7881; IMPACT FACTOR – 4.527; IC VALUE:5.16; ISI VALUE:2.286
VOLUME 5, ISSUE 12(7), DECEMBER 2016

కాలాతీత వ్యక్తులు నవల – స్త్రీ సామాజిక చైతన్యం

Dr BUSI VENKATASWAMY
HOD & Research Supervisor,
Dept of Telugu, P A S College
Pedanandipadu,GUNTUR

స్వాతంత్ర్యానంతరం వచ్చిన నవలల్లో 5 నవలలను పంచ కావ్యాలుగా సాహితీ వేత్తలు గుర్తించారు. వాటిలో ఒకటి కాలాతీత వ్యక్తులు.కాలాతీత వ్యక్తుల నవల రచయిత డా॥ పి. శ్రీదేవి.

అకాశంలోను, అవకాశంలోను సగం కోరుకొనే స్త్రీ ఈ నవలలో కూడా సగం కంటే ఎక్కువ భాగాన్నే ఆక్రమించుకున్నది. ఈ నవలలో కథ అంతా స్త్రీల చుట్టునే తిరుగుతూ ఉంటుంది. భిన్న వ్యక్తిత్వాలు, భిన్న మనస్తత్వాలు కలిగిన స్త్రీల చుట్టూ ఈ కథ అల్లబడి ఉంటుంది. ఇందిర, కళ్యాణి, వసుందర ఈ ముగ్గురిని చిత్రించడంలో రచయిత యొక్క నేర్పు మనకి స్పష్టంగా కనబడుతుంది. సమస్యలు వస్తే వాటిని ఎదుర్కొని వాటితో పోరాడి విజయం సాధించాలని నిరూపించిన నవల కాలాతీత వ్యక్తుల నవల. మానవ జీవితంలో ఎన్నో సమస్యలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. కానీ సమస్యలకు తలవంచకుండా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని, పోరాడి విజయం సాధించిన వ్యక్తిని కాలాతీత వ్యక్తి అంటారు. ఈ నవలలో ఇందిర, కళ్యాణి, కృష్ణమూర్తి, చక్రవర్తి కాలాతీత వ్యక్తులు.

ఇందిర :

కాలాతీత వ్యక్తులు నవలలోని కథ ఇందిర పాత్ర చుట్టూ తిరుగుతుంది. ఒక మనిషి ఎలా జీవిస్తే విజయం సాధించ వచ్చో రచయిత్రి ఇందిర పాత్ర ద్వారా సూచించారు.

ఇందిరకు ధైర్యం ఎక్కువ. ఆమె ఎవరిన్నీ లెక్క చేయదు. తను ఏమి చేయాలనుకుందో అదే చేస్తుంది. లోకం గురించి ఆలోచించదు. ఏ సమస్య వచ్చినా భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొవడం ఆమెకి తెలుసు. తనకు నచ్చిన విధంగా ఉంటుంది. ఎదుటి వాళ్ళు ఏమనుకుంటారో అని బిడియపడే వ్యక్తి కాదు. వైదేహి తన అన్నలకు భయపడి పారిపోయి వచ్చినప్పుడు తన అన్నలను ఎదిరించి తనకు నచ్చిన వ్యక్తిని పెళ్ళి చేసుకోమని చెబుతుంది. అలాగే ప్రకాశం ఇంటి నుండి పారిపోయి వచ్చినప్పుడు కూడా అతనికి తన

మేనమామ శేషావతారాన్ని ఎదిరించి తన ఆస్తిని, తల్లి తీసుకుని రమ్మని ప్రకాశాన్ని చెబుతుంది. దీని వలన ఆమెకు ఎంత ధైర్యం ఉందో మనకు స్పష్టంగా అర్థమౌతుంది. దుర్వ్యసనాల పాలై ఉద్యోగం పోగొట్టుకున్న ఆనందరావు కూతురు ఇందిర. తన తల్లి చిన్నతనంలోనే చనిపోవడంతో ఎటువంటి ప్రేమాభిమానాలు పొందని స్త్రీ ఇందిర. చదువును మధ్యలోనే ఆపి వేసి ఉద్యోగం చేస్తూ తను బ్రతుకుతూ, తన తండ్రిని కూడా బ్రతికిస్తూ చాలా బాధ్యతగా ఉంటుంది.

ఎటువంటి మోహమాటం పడకుండా అందరితో చక్కగా మాట్లాడగలిగే స్త్రీ ఇందిర. కొంచెం పరిచయం ఉంటే చాలు గంటలు తరబడి మాట్లాడుతుంది. ఎంతటి మగవాడైనా ఇట్టే ఆకర్షించే స్త్రీ ఇందిర. తన అందంతో తన ఆఫీసరును తనకు అనుకూలంగా మార్చుకుంటుంది. ప్రకాశాన్ని తనకు అనుకూలంగా మార్చుకుంటుంది.

స్త్రీకి సహజంగా ఉండే అసూయ కూడా మనకు ఇందిరలో ఒక్కొసారి కనిపిస్తుంది. ప్రకాశానికి దగ్గరవుతున్న కళ్యాణిని చూసి అసూయ పడుతుంది. ప్రకాశాన్ని తన అందానికి బందిగా చేసుకుంటుంది. కళ్యాణి గురించి చెడుగా ప్రచారం చేస్తుంది. తన ఇంటి నుండి పంపిస్తుంది. అనుకున్నది సాధించే వరకు ఏ పని చేయడానికైనా వెనకాడదు.

చిన్నప్పటి నుండి డబ్బు లేకపోవడం వలన ఆర్థిక సమస్యలను ఎదుర్కొవటం వలన డబ్బు అంటే వ్యామోహం ఎక్కువ ఇందిరకు. ప్రకాశాన్ని రెచ్చకొట్టి తన ఆస్తిని, తల్లిని తీసుకురమ్మని చెబుతుంది. కానీ ప్రకాశం ఆస్తిని వదులుకొని వస్తే తనను పెళ్ళి చేసుకోను అని చెప్పి పంపించి వేస్తుంది.

ఇందిరకు కొన్ని విషయాలలో నిశ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యంగా పెళ్ళి విషయంలో "నా బాధ్యత తీసుకుని నా మీద ఆధారపడకుండా ఉండే బలవంతుడయిన మగవాడు. నీ సమస్యలను, బరువులు అన్నీ నా మీద పడేయ్ అనగలిగే మగవాడు, అవసరమయితే, అన్నీ నాకోసం వదులుకునే మగవాడు దొరికితేనే పెళ్ళి" అని పెళ్ళి విషయంలో ఒక అభిప్రాయం ఉంది ఇందిరకు. తన ఆశయాలకు తగిన కృష్ణమూర్తి లభించిన వెంటనే కృష్ణమూర్తిని పెళ్ళి చేసుకున్నది ఇందిర "ఏపని చేసినా భయపడదు, ఏదైనా తెలుసుకునే చేస్తుంది, ఏడుస్తూ చెయ్యదు, ఏది జరిగినా ఏడవదు" ఇటువంటి గొప్ప వ్యక్తిత్వం గల స్త్రీ ఇందిర. ఈలాగా ఆలోచించే వ్యక్తులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. ఇందిర లేకపోతే ఈ నవలే లేదు.

కళ్యాణి :

కళ్యాణిలో తెలుగు యువతి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. సాధారణంగా యువతిలో ఉండే వినయ, విధేయతలు, మంచి మర్యాద, అణకువ, నెమ్మది తనం, మృధుస్వభావం అన్ని లక్షణాలు కలిగిన స్త్రీ కళ్యాణి.

కళ్యాణి ఈర్ష్య, అసూయల లేని స్త్రీ. తనను మోసం చేసిన ప్రకాశాన్ని, తన గురించి చెడుగా ప్రచారం చేసిన ఇందిరను మన్నిస్తుంది. కళ్యాణి తన ప్రవర్తన, మంచితనంతో అందిరిని ఆకట్టుకుంటుంది. ఆమె మంచితనం వలనే కృష్ణమూర్తి ఆమెను సహాయం చేయాలనుకుంటాడు. ఆమంచి ప్రవర్తన వలనే వసుంధర కళ్యాణికి ఆశ్రయమిస్తుంది. కళ్యాణిలో ఉన్న మంచితనం, సత్ప్రవర్తనను ఇష్టపడి చక్రవర్తి కళ్యాణిని వివాహం చేసుకుంటాడు.ఇతరుల దగ్గర నుండి ఉచితంగా కానుకలు తీసుకునే గుణం కళ్యాణికి లేదు. కృష్ణమూర్తి సహాయం చేస్తానన్నా, చక్రవర్తి బహుమతులు ఇస్తానన్నా, రామినాయుడు ఆర్థిక సహాయం చేస్తానన్నా కళ్యాణి ఒప్పుకోలేదు. ఆత్మ విశ్వాసంతో తను స్వతంత్రంగా తన కాళ్ళపై నిలబడి పిల్లలకి ట్యూషన్స్ చెబుతూ జీవిస్తుంది.

తన గురించి ఎవరైనా తప్పుగా మాట్లాడితే బాధపడే స్వభావం కలిగినది కళ్యాణి. ఇందిర తన గురించి చెడుగా ప్రచారం చేసినప్పుడు, వసుంధర పిన్ని అసహ్యంగా దెప్పి పొడిచినప్పుడు తీవ్రంగా బాధపడుతుఒంది. ఎన్ని కష్యాలు ఎదురైనా, ఎన్ని ఇబ్బందులు కలిగి ధైర్యంగా నిలబడి ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతుంది.

తన మీద జాలితో కాక తన వ్యక్తిత్వాన్ని అభిమానించే వ్యక్తినే పెళ్ళి చేసుకోవాలని, వివాహం అయిన తరువాత కూడా తన ఆర్థిక స్వతంత్ర్యాన్ని విడిచి పెట్టకూడదని నిర్ణయించుకున్న ధీశాలి కళ్యాణి.

వసుంధర :

ఎటువంటి బాధలు లేని సంపన్న కుటుంబానికి చెందిన యువతి వసుంధర. కళ్యాణితో పాటు ఆనర్సు చదివే అమ్మాయి. స్నేహం కోసం ప్రాణం ఇచ్చే అమ్మాయి. అందరికి సహాయం చేసిన మనిషి. కళ్యాణితో మాట్లాడే వరకు జీవితంలో కష్టాలు ఉ ంటాయని తెలియని వ్యక్తి.

తండ్రిపోయిన దుఃఖంలో ఉన్న కళ్యాణిని ఆదరించి, ఆమెకు ఆశ్రయమిస్తుంది. కళ్యాణితో పాటు రైలులో వచ్చేటప్పుడు ఒక ముసలావిడ నిలబడి ఉంటే వసుంధర నిలబడి

ఆమెకు సీటు ఇస్తుంది. కళ్యాణిని చూడడానికి రామినాయుడు వచ్చినప్పుడు అతనికి గుండె నొప్పి వస్తుంది. ఆ సమయంలో కూడా వసుంధర కళ్యాణి ప్రక్కనే ఉంటుంది.

వసుంధర కృష్ణమూర్తిని ఇష్టపడుతుంది. కానీ కృష్ణమూర్తి తను వసుంధరకు తగిన వాడిని కాదని ఇందిరను వివాహం చేసుకోవడానికి నిర్ణయించుకుంటాడు. వసుంధర చక్రవర్తి ద్వారా కృష్ణమూర్తి వివాహం తిరుపతిలో జరుగుతున్నది అని తెలుసుకొని మనస్ఫూర్తిగా వారి వివాహానికి వెళుతుంది. ఇందిర పట్ల అసూయను చూపదు, అదే విధంగా కృష్ణమూర్తి పట్ల కోపాన్ని కూడా చూపదు. అటువంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన యువతి వసుంధర.

వైదేహి :

ఈ నవలలో మరొక పాత్ర వైదేహి. ఈమె ఇందిర వాళ్ళ ఆఫీసులో ఉద్యోగం చేస్తుంది. వైదేహి తన ఇష్టాఇష్టాలను ధైర్యంగా తన అన్నయ్యలకు చెప్పడానికి భయపడే వ్యక్తి. తనకు పెళ్ళి ఇష్టం లేక, ఇంట్లో వాళ్ళకు చెప్పలేక పిరికిదానిలా ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. కానీ వైదేహికి ఇందిర ధైర్యంగా నీ ఇష్టాన్ని నీ అన్నయ్యలకు చెప్పమని ధైర్యాన్ని తనలో నింపుతుంది.

వసుంధర పిన్ని :

ఈ నవలలో మరొక పాత్ర వసుంధర పిన్ని. ఈమె అతి సాధారణమైన స్త్రీ. సంప్రదాయపు కట్టుబాట్లలో పెరిగిన తత్త్వం. మంచిపేరు తెంచుకోవాలని ఆమె తాపత్రయం. సూటిపోటి మాటలను మాట్లాడటంలో నేర్పరి. వసుంధరకు సహాయంగా విశాఖపట్నంలోనే ఉంటుంది.

సూరమ్మ :

ఈ నవలలో మరొక పాత్ర సూరమ్మ. ఈమె ఇందిర ఇంట్లో పనిమనిషి.

ఈ విధంగా పి.శ్రీదేవి గారు ఒక్కొక్క పాత్రను ఒక్కొక్క వైవిధ్యంగా చక్కగా పాత్ర చిత్రణ చేశారు.